మొదటి ముద్రణ: 1917
రెండవ ముద్రణ: 1936
మూడవ ముద్రణ: 1949

అరుణా ప్రెస్, నెల్లూరు.

బాష్పాంజలి.

ఏడాలలేసగ వెలమి హృత్కుముదంబు
 వికసింపఁ జేయు చంద్రికలగుంపు,
ఏకందు మదనేందు వింపారనాకన్ను
 వెన్నెలపులుఁగులు గన్నవింపు,
ఏగోష్ఠి మధ్వంపు టీకాంబులు మేన
 మర్షించు మధుమృతంపు వాసనాలు,
ఏపాట మురిపెంపుఁ దీపు క్రొంబలుకులు
 వీనుల కపూర్వమైన ముదము,

అట్టిలావణ్యసీమ పుణ్యప్రకాశ
చిన్నిప్రాయంబున ద్దివిఁ జేరినట్టి
మత్సమదేహ చిన్నారి రుక్మిణమ్మ
నాముచెల్లెలి స్మరియింతు నాదరమున.

జలదమునందుఁ గ్రొమ్మెఱుఁగుచాడ్పునఁ గన్నులఁగట్టియంతలో
మఱియలఁ బోయితే ప్రకృతి జీవనమెంతయు మిష్టమంచు; నీ
కలికిమొగంబు నేఁటికిని గన్నులఁగట్టు, నమానభావనా
విలసితమూర్తివై; ప్రణయవేగము కాలమునెక్కఁ జేయునే?

నినుఁ దలపోసినయంతనె
కనుగొనలను దుఃఖబాష్పకణములు జాఱున్;
మనప్రేమ లతలఁ గాలం
బను ఖడ్గముగోయఁ జాల దనుజాతః పెనఁగా.

ఇరువదివత్సరంబులకె యేమనిదెల్పుదుఁజెల్లెలా! స్వప్నా
వశమునఁ గ్రుంగెఁజిత్తము; ప్రభాతమనోహరమయ్యు లోకము
త్కృరితియురావిలంబగు విధంబునఁదోఁచు; మహిం జరించుచే
వలసము నసహ్యమయ్యెఁ; జనగాఁదడవేలొకొ స్వర్గమాయెనా.

ప్రణయసూత్రంపు టురులలోఁ బడిలపించి
చేదికో నన్ను దివిసేర శీఘ్రగతిని
చెల్లెలా! యేమిచెప్పుదుఁ జిత్తమిపుడు
చెప్పరానట్టిశూన్యతఁ జెందెనేమొ!

కష్టసుఖవార్ధి కల్లోల కాండపములను
ముందువెనుకలు దెలియక మునుఁగ నేను
నంబరాపగా సికతాస్థలంబులందు
నాదరమ్మని పిలిచెదో యమ్మ! నీవు,

విమలసంధ్యామనోజ్ఞ పశ్చిమదిశాంచ
జాక్షీగర్భంబునందు గాఢాంధకార
సంతతులుపుట్టె చెల్లెలా, చతురసృష్టి!
చిత్రశల్యంబ యిజ్జగజ్జీవనంబు,

పుంజాలనందనాంతర సముంచితకల్పలతాపుటుంగ మణి
దంటిక. లేక రత్నరచితాయతవేదిక విశ్రమించి, గం
గం జరియించు చల్లనగు గాడ్పులసోక ముదంబునొందుచుగా
సంజమనోజ్ఞదీధితుల సఖ్యమునెంచెదు రుక్మిణమ్మ, బా
ష్పాంజలితోడనీకుఁ గృతి నంకితమిచ్చితిఁ గొమ్మ పేర్మిమీఁదగా.

ఇట్లు, నీ ప్రియసోదరుఁడు

సలజారమ్ము

శ్రీ సింహపురీ మండల
కాసార మరాళమనఁగఁ గాంతిల్లి రమా
వాసంబయి సతతంబును
వాసి స్థిరంబూరు మిగుల వర్ధిలుచుండున్.

ఖిలులను సంస్కరింపఁ దమకమ్మున శిష్టుల రక్ష సేయఁగా,
సిల సారి విగ్రహంబయి రహింపఁగ, సంత వికుంఠవిష్ణుఁడుం
బలరఁగ దేవతాయతన మన్యాని నా నుతికెక్కి సప్పరిం
గల ప్రతి దేవమందిరము కంద సమాశ్రిత గోపురంబుగన్.

నెఱకొని భూసురోత్తములు నీరజషండ పరాగ పూగ సం
కలిత జలప్రపూర్ణయయి కాలిలు జలాశయమందు వేకువన్
జలములాడి వేదవిధి సక్కఁగఁదీర్చి విధాతలో యనం
బలుపుగ వేదశాస్త్రములు సెప్పుచునుందురు శిష్యకోటికిన్.

జానపదులు గోరు చక్కెఱ బెల్లంబు
నువ్వు మిరపకాయ పప్పులాది
వస్తునికరమ్ము వైశ్యులాప్రోలను
నర్థనిధులఁగూర్చి యలరుచుండ్రు.

కుక్కుట జాలంబు కొక్కొరో యనికూయ
నీల్గుచు మూల్గుచు నిదుర వోచి
యతివల కౌగిళ్ళ నల్లన సడలించి
తల్పంబులన్ డిగి తడవికొనుచుఁ
బడకటింట్లను వీడి తమపుఁబాతయుఁ జేతి
కఱ్ఱయుఁ గైకొని కడు రయమున
కైరుపచ్చలుచూడఁ బసులను గాపాడ
మడవలుగట్టంగ మడులునున్న

నెండవాన లనాక యుద్దండలీలఁ
బ్రొద్దువొడిచిన దాదిగాఁ బ్రొద్దుగ్రుంకు
వఱకుఁ బొలములఁ గష్టించి వచ్చుచుందు
రప్పురంబున యువకులౌ హాలికవరులు.

పైరులుఁబంటలుంగలిగి పంటవలంతికిఁ బచ్చకాల బం
గారపుఁ గొప్పుబిళ్ళలనఁగాఁ జెలువొప్పును సప్పురంబు ము
క్కారులు పండుచేలు, మును గాఁపులొసంగిన యప్పునిప్ప స
ప్తారుణి ధాన్యరాసులను దాఁచిన గాదులనంగ మీఱుచున్.

ప్రోలికి దక్షిణంపుదిశఁ బుష్కరపుష్కలమై, ప్రకంపనాం
దోళిత వీచికానికర తుందిలమై, కలహంసచక్రమీ
నాలయమై, విశుద్ధ సలిలాశయమై తనరుం దటాక ము
త్తాల తటావృతంబునను తగ్గక నీరు నిదాఘకాలమేన్.

చెఱకు గానుగలను జిందిన రసబిందు
లాన నీఁగలు జుమ్మురంచుమూఁగ;
చెఱకుఁబిప్పిని మేసి చెలువాఱు నెలపెయ్య
దాటులు బీళ్ళకుఁ దరలుచుండ;
నెమరుమోసులు తుంగ కుదురులు పెగమెక్కి
యూరపందులబారు పేరితిరుగ;
గళమునందున వ్రేలు గంటలుమ్రోయంగ
మేఁకమందలు పచ్చ మేఁతకేగఁ

బనికిఁ గొంబగాని సోమరి పసుచుపాంగ్రసు
తిరుగుచుండఁగ బాజారు తెరువులయుఁ,
బస్తైటుగారి మిటారులు పణ్యవీథ
జేరమాడఁగ నవ్వెడు గోరమలను.

ఆపురమందునఁ గాఁపుల
కాఁపురములు పెక్కుగలవు కంజాలయుకుం
గాఁపురములు, నతిథులకుఁ
దాపురమైనట్టి యన్నదానపుటిక్కల్.

అప్పటి కాపుమేటులందు.

కొలిచిన మూరకెక్కుడగు గొప్పయురంబును, మాంసలంబులై
మెలికలుకొన్న బాహువులు, మిట్టనొసల్, రుదురాకవన్నె గా
నొల్లసెపు మేనినిగ్గుగల యొక్కఁడు వెంకటరెడ్డినాఁగఁ బే
ర్వెలసెను గష్టజీవియయి పెద్దలనాఁటి ధనంబు లొప్పఁగన్.

వాయురోగంబునందాను బాల్యమందు
వనర, నతనికి జనయిత్రి పసపుఁ జేత
నుదుటఁ గాల్చిన మచ్చసొంపొందవుచుండు
నిటలలోచను మూఁడవ నేత్రమనఁగ.

చెరువునీటనుమున్గఁ జేవురించెనెగాని
పెన్నెరి విప్పిన వెన్నుదాఁటు;

స్ఫోటకచిహ్నాలు వాటిల్లెనేగాని
మొలకనవ్వులుగుల్కు ముద్దుమోము;

కావడిమోఁతలఁ గాయగాచెనెగాని
భుజపాళి యుబ్బి సొంపులుఘటించుఁ;

జదువురాకుండుటఁ గొదుకుమాటలెకాని
చతురత సూక్ష్మైన సందువోదు;

మడనకట్టుగాండ్ర మడవవ్యాజ్యములలోఁ
దనదె పెద్దగొంతు దనరుచుండు;
సేద్యమందు వళవుసెప్పఁజాలిన మేటి;
పట్టువిడుపుదెలియు దిట్ట యతఁడు.

"పరమారెడ్డి సువంశమందుఁగలిగెం బెంపార నొక్కత్తె ముక్
సిరివారాన్నిధి నుద్భవించినటులన్ శృంగారపుష్టివియో,
సరసంబౌ నవనీత విగ్రహము నా జానొప్పు నక్కన్యకన్
హరువొప్పారఁగఁ బెండ్లియాడె హాలికుం డానందనిర్మగ్నుఁడై.

నలజారమ్మయనంగను
సలలితమౌ పేరుగల్గి సారసముఖి, కాఁ
పుల పూఁబోణులఁ దానొక
తలమానికమట్టులఁ దనరెఁ దలమా పొగడన్

నిమ్మపండువంటి నెమ్మేని జిగితోడఁ
గురుల నీలిపసలు గునిసియాడ,
గంగ యముననీరు గలిసిపారినరీతిఁ
జెలియసోయగంబు చెలువుమీఱె.

కన్నుఁదమ్ములు పెద్దవేగాని, కొనలఁ
బచ్చవొడిచిన సోగలు పరిఢవిల్లఁ
గాంచువారికి మఱియింతగాఁగ, జిగులఁ
గ్రుమ్మరించుచుఁ గందోయి కులుకులెసఁగు.

సందిటఁ బచ్చలబాజీ
బందులపస నొసఁగుచుండుఁ బచ్చవొడుపుఁ బూ
వుందీవల యందము లా
కుందరదన బాహులతలకుం దొడవులన్.

పూవుఁగొమ్మల నెలదేంట్లు మూఁగి ఝుమ్మ
ఝుమ్మరంచని రవళించు జోకదోఁపఁ
గాంత మణిబంధయుగమునఁ గాంతిగొల్పు
జిలుఁగు నీలాలగాజులు నులివులొలయ.

నల్లబూసల పేరులో నాణెమైన
గిన్నెబొట్టు, కడానివంకీలు, మట్టె,
లంచుకమ్మలు, ముక్కర యందమెసఁగుఁ
గలికి నెమ్మోని నిగ్గుల చెలిమి కలిమి.

దైవభక్తిఁ గల్గి దైవాఱు నాసతి
పతియె దైవమంచుఁ బ్రణుతిసల్పుఁ,
దొలసి పూజసేయు దురితకార్యంబులఁ
జిత్తమందుఁ జింతసేయ దెపుడు.

ఇంటికి నమ్మ, భిక్షమని యెవ్వరువచ్చినఁ బొమ్ముపొమ్ము నీ
వంటిరుచాలమంది యని వాదులుసల్పక వడ్లో, బియ్యమో
వంటకమో తగుంగొలఁది వచ్చినయర్థుల కిచ్చి పంపు వా
ల్గంటి ప్రమోదచిత్తయయి, కల్గినదిద్దియె యంచుఁ జెప్పుచున్.

ఇరుగులనున్నవారి తగువెయ్యది యేమనితీర్ప నేగదా
పరమపతివ్రతామణి ప్రభాతమునందున గేహకృత్యముల్
సరసునఁదీర్చి రాట్నమును సజ్జనిత్రిప్పుచు వడ్కుచుండు సుం
దర బిసనాళ తంతువు లనందగు సన్నని నూలుపోఁగులన్.

పతి ప్రసన్నాస్యముం గనినఁ బద్మవిలోచన మోమువాంచుఁ; దాం
దరపని లేకయున్న నిలుఁ దా విడనాడదు; పోదు మాటికిం
బరగృహ పణ్యవీథులకు; బాదులఁ జూచినఁ దల్లిదండ్రులం
గరమనురక్తిఁ గాంచినటుగా మరియాదలు సల్పుఁ బ్రీతిగన్.

పతి చిత్తవృత్తిఁ గనుఁగొని
సతతము నతఁడాజ్ఞయిచ్చు చాడ్పున వ్యతిరే
కత లేక కార్యముల నా
సతి సేయుచునుండు భక్తి సౌశీల్యములన్.

ఈరీతిఁ గొంతకాలము
సైరిక మిథునంబు ముదము సంధిల్లఁగ సం
సారము సేయుచునుండెను
దూరీకృత దురితముగ నధోక్షజభక్తిన్.

పొలమున కేగియున్న పతి భోజనవేళకు రాకయున్న నా
వెలఁదియు రాట్నమున్ రవళివెట్టఁగఁ ద్రిప్పుచుఁ జూరునందుఁ గి
ల్కిలమని పల్కు పిచ్చుకల క్రీడలుసూచుచునుండ నంతలో
వెలుపలనుండి పిల్లలకు వేగమ మేఁతలు దెచ్చె తల్లియున్.

తల్లినిజూచి పిల్లలు ముదంబునఁ గంధరముల్ నిగుడ్చి సొం
పుల్లసిలంగఁ జంచువుల నొండొరు మీఱఁగఁ జాఁపి యొప్పునం
గిల్లని తల్లియున్నదెసఁ గ్రిక్కిఱియం, గలవింక మంత న
ల్లల్లన మేఁతవెట్ట నది యంతయుఁ గాంచుచునుండెఁ గాంతయున్.

ఔరా! సృష్టివిచిత్రిమెన్నఁదరమా? యంభోజగర్భుండు సొం
పారం బిట్టకునైన నిట్టి వలపత్యంతంబుఁ గల్పించి సం
సారాంభోధితరంగ డోలికల నూఁచంగల్గె నీ లోకమున్;
ఈ రీతిన్ విధిసేయకున్ననగునే యెందైన సంసారముల్.

రెక్కలు వచ్చినంతనె తఱిఁగని పాడఱ వీడి నీడ మే
దిక్కున నేకుజంబులనొ తేఁకువ గూండ్లు రచించి తల్లియున్
మక్కువలేకయుండు కసుమాలపుఁ బిల్లలమీఁదఁ బక్షికి
మక్కువయున్నదే! యిఁకను మానవులవ్వలపుంట దొడ్డయే?

పిట్టలకైనఁగాని యిటు పిల్లలఁజూచినయంత నుల్లమం
దెట్టులనుండునో మమతయెవ్వరికైనను జెప్పశక్యమే?
కట్టిడిగాఁడె బ్రహ్మయిటు కౌతుకయుక్తులఁజేసి పక్షులన్
దిట్టతనాన నన్నుఁ గడుదీనత స్రుక్కఁగఁజేసె నక్కటా!

మును బుడబుక్కవానికిని మోదమునన్ జరిచీరయీయ నా
కనువుగ వెండి తాయెతున యంత్రముసంఘటియించి యిచ్చెనా
యనఘుడ; దేమొకాని యటులైనను నొక్కయపత్యమింతకుఁ
బనవుకొకాని కల్గదుగ! ప్రాగ్భవ దుష్కృత మెంతగాఢమో?

నాసరివారిజాక్షులు మనంబునఁ బ్రేమతురంగలింప నా
శాసురు సన్నిభాత్మజుల జక్కిలిగింతలువెట్టి పాదవి
న్యాసవిలాసముం గనుచు నాననచుంబన మాచరించుచున్
వాసరముల్ తమింగడుప నాకిటు వంజతనంబు చెల్లునే?

పూర్వంబెట్టియఘంబు సల్పితినో? యేపుణ్యాత్ములన్ సాధులన్
గర్వాంధంబునఁ గష్టవెట్టితినో? యేకల్యాణి సత్పుత్రు నే
సర్వాంగంబుఁ గఠోరశస్త్రికలచే స్రగ్గించినానో? ననుం
బర్వెం దద్వృజినావళుల్ కటకటా! వంధ్యాత్వరూపంబునన్.

కలుగునో కల్గఁడో సుతుఁడు గన్నులకామొతగాఁగ; పాలజాల్
గులికెడు లేఁతబుగ్గలను గూరిమి ముద్దిడు భాగ్యమబ్బదో?
యిల సుతహీనయైన సతి కేమిసుఖంబగు? భోగభాగ్యముల్
దలఁకొనియున్ వృథాగద సుధాకరహీన నిశా విధంబుగన్.

అని యిటులఁదలపోయుచు దుఃఖాక్రాంతమానసయై.

కలువలజంటనుండి దొనకన్ దిగజాఱెడు కమ్మనీటికా
ల్వలవలె బాష్పపూరములు పైకొని లోలదృగంచలంబులం
దొలఁకి పయోధరాగ్రములతో నెకసక్కెములాడుభంగి, న
ప్పొలతుక వెక్కియేడ్చె నిజపూర్వకృతాఘ నిదాఘతప్తయై.

అంతఁ బొలంబెల్లఁ గలియంగ్రుమ్మరి యుస్సురనుచునాహాలికుండు.

పటు సూర్యాతప సంహతి
నిటలంబున ఘర్మబిందునికరమొలయ, నాఁ
కటితోఁ జని యింటికిఁ బ్రి
స్ఫుట దుఃఖవివర్ణవదన సుదతిని గాంచెన్.

కాంచి, విషాదమొదం దను
ముంచుకొనం బల్లవోష్ఠిముందుకుజని యూ
హించన్నెరక సేఁతువు
కొంచెముసేపూరకుండి గోఁరెఁగె నతండున్.

ఇరుగుపొరుగుగలిత లెవరైన నీతోడఁ
దగవుపెట్టుకొనిరో? తల్లిదండ్రు
లేమితిట్టినారో? లేమరో! సెప్పుమ
హృదయమందుఁ గుందు టుదుటుదీఱ.

విరిసిన తమ్మిఁ దేఁటిజత వేడ్కమరందములాని యొక్కటై
న రసముగ్రక్కెనోయనఁగ నాతిరో కన్నులబాష్పపూరముల్
పొరలఁగనేల? కేలనుగపోలము నూనఁగనేల? బేలవా?
చిరుతవా? చెప్పరాదో? యని చింతదొలఁగఁగ భర్త వేడినన్

విని, విరిబోణి లేచి మృదువీక్షులకాంతి విషాదతప్తమై
కణికలు గట్టెనోయనఁగ గజ్జలసమ్మిళితాశ్రుబిందువుల్
పొనఁక నిజాంగుళిం దొలగద్రోయుచు నిర్మల దంతదీధితుల్
ఘనముగనోష్ఠరాగమును గప్ప వచించె హృదంతకవ్యథన్

పిట్టలకైన సంతసము పేర్చును బిల్లలఁగూడియుంట; నా
కట్టిడి బ్రహ్మ యేలొకో సుఖంబులు సంపదలిచ్చి యొక్కనిం
బట్టినిగల్గఁజేయఁడు? ప్రపంచము నందిఁక నిట్టిజీవితం
బెట్టులఁబుచ్చనౌను; హృదయేశ్వర, యీశ్వరచిత్తమెట్టిదో!

అనవిని, భర్త యిట్టులను: నంబుజలోచన, యీశ్వరున్ వృథా
పనవుచు దూఱనేల!; మనపాపము కొండలమీఱ నూరకే
పనరిన నేమిసేయఁగల వారము? పారము ముట్టకుండునే
మనయభిలాష! వృద్ధులమె? మానుము శోకము; బూను మోరి
మిన్.

అనియిటు భార్యను హాలికుఁడు
చనవునఁదాగుస్తరించి సంతోషమునన్
మునుపటివలె సంసారం
బొనరుచుచుండంగ దైవయోగముచేతన్.

నెలమసలె; చీరచిక్కెను;
బులుసులపై నిచ్చగలిగెఁ; బొసఁగె గతులయం
దలసత; నెలఁతకు జెక్కుల
వెలిజిగి దలకొనియె; వళులు బెరసెను జదునై.

చను మొనలు నల్లవాఱెను;
మినమినవిడి పెదవులోలసె మృత్తికతావిఁ;
దనరెను జిట్టుము లరుచియుఁ;
దనువున శ్రమ హెచ్చెఁ; గాను తరుణికి బలిసెన్.

ఇటులనాఁటి దుర్భర గర్భాలసయైయుండ నొక్కనాఁడు.

కాలశాస్త్రేయుఁ డంధికాకాళి కధిక
భక్తిఁ గడసంజ తగరును బలిగనీయఁ
గ్రొత్తనెత్తుటిధారలు గురిసెననఁగఁ
జేవురించెను దిక్కులు చెలువుమీఱి.

పుడి యట్టులువచు పైరుజొంపములకు
జాళువాపూఁతలు గీలుకొల్పి,
కన్నెపయ్యెర కల్లఁ గదలచు దోఁగాడు
జలదబాలల కెఱ్ఱ కలప మలది,
కుజకోటరంబులఁ గూర్కెడు పెనుగుడ్ల
గూబల మాంద్యంబుఁ గొల్లగొట్టి,
మెండరాపిళ్ళకు నెరియు క్రొన్ననలకుఁ
బూర్వరాగంబును బొదలఁజేసి,

ఆలమందలఁగదలించి, హాలికులకుఁ
గనులు చాలింపఁ గనుసన్నఁబరగఁదెలిపి
భర్తలనుగూడ నుత్కంఠ భామినులకుఁ
గొలిపి, రజనీముఖంబునఁ గొఱలె నినుఁడు.

సాంధ్యరాగంబు వృక్షాగ్రశాఖలందు
నలమికొనినంత వహ్నికీలలుగనెంచి
పక్షులెల్లను గూయుచుఁ బఱచుచుండెఁ
గాలిపోవెను గూళ్ళంచుఁ గడురయమున.

తార లుల్లసిల్లె; జారుల మనములు
కలువలట్ల కాంతి గడలుకొనియెఁ
జక్రవాక కాంత స్వాంతంబుపోలికఁ
దమ్మి మోముమోడ్చె నుమ్మలించి.

అభ్ర కేదారమునఁ జంద్రుఁడనెడు గోప
బాలకుం డుడుగణమను పసిని మేవు
చుండు సోయగ మత్తఱినొప్పె; నటులఁ
గాక, చిహ్నమక్కొంగడి గలుగుటెట్లు?

హంసబాలిక లంబు విహారలీల
నంబరాపగ తరగల నాటలాడఁ,
గంపితంబయి యాంభోజకాండరజము
లలమికొనెనన వెన్నెల లలరెమింట.

అంత నాకాంత భర్తకు సన్నముసిడి
చంద్రికామోహనంబైన శర్వరి నటు
పవ్వళింపఁగ మంచము బయటనైచె
నవఁగువెట్టుట యామడ యట్లుఁగాఁగ.

పతియు భుజించివచ్చి 'సతి, పందులుదున్నలు గోవయాన్పుగాఁ
సతతము జొన్నచేలఁబడి సర్వమునాశముచేసెనంట; యా
వితమును నేఁటిరాత్రిఁగని వేకువవత్తు'నటన్న భర్త, యా
సతియిటుపల్కె 'నాథ, మదిసంధిలెఁగోర్కెయొకండుదెల్పెదన్.

ఊఁచబియ్యముమీఁద నాకూహ పొడమెఁ,
దిరిగివచ్చెడునప్పుడు తెమ్ము జొన్న
కంకు లొకపది' యనిచెప్పఁ గలికి, హాలికుఁ
డట్లనే యని తలయూఁచి యరిగెనపుడు.

పొలఁతి యొకింత సేపు కను మోడిచి, స్వప్నమురాఁగ లేచి యీ
కల ఫలమేమొ? మట్టియలు ఘల్లని వీడెను, క్రొత్తచీర నా
తలపయిఁ గప్పినట్లుపడె, దారుణ వహ్నిశిఖాముఖంబునం
బలుపురు దండసంభృతులు బల్మి ననుంబడద్రోచి రుగ్రులై.

సారసగంధి యిప్పగిది స్వప్నవిధంబును జింతచేసి 'యో
సారససంభవాది సురసత్తమవందిత పాదపద్మ, ని
ష్కారకృపాపరా, పతికి బాధయొకింతయు నెప్పుడేనియున్
గూరకయుండుఁగాత!'మని కూర్మిఁదలంచె రమామనోహరున్

నాటికి స్వప్నసంగతులు మానసవీథిఁగలంచఁ గాఁపు సీ
మాటి భయార్తచిత్తయయి మంచము గేహమునందు వైచి, దీ
గూటను దీపమున్నిలిపి కూర్కొనోకించుక, యంత శ్రావ్యమై
వాటిలెఁ గిల్కిలారవము పక్షికులాయములందుఁ బెల్లుగన్.

కొక్కొరోయని కూసెఁ గుక్కుట నికరంబు
ఱెక్కలు దట్టించి నిక్కినిక్కి;
చెరువునీటికిఁబోవు చేడెల యందెల
ఘల్ఘల్లురావము గడలుకొనియెఁ,

బైరుచేలకు నేగు సైరికప్రకరంబు
        లొండొరుఁ బిల్చు పెన్నులిపు లొప్ప,
గొఱ్ఱెమందలలోన గొల్లల పిల్లన
        గ్రోవిసంగీతంబు గొమరుమీఱె,

లేఁగదూడలు పల్పులు లాగికొనుచు
నట్టులెత్తుచుఁ దోఁకలు జిట్టకొట్టి
యంభరావంబు సల్పుచు నాలమందఁ
జాల కఱచుచునుండె నిబ్బరముఁగాఁగ.

కాముకేళుల నిశియెల్లఁ గడపి యొడలు
మఱచి నిదురించు యువతుల మందలింపఁ
జూరుసందులనుండి బంగారుసూదు
లవలె వ్యాపించె నరుణాంశులవని యిండ్ల.

ప్రకృతి చైతన్యభావమువాపినట్టి
సంతమసమును హరియింప సమయువైద్యుఁ
డలరు పారద సిందూర గుళికవైచె
ననఁగ నుదయించె రవిబింబ మరుణదీప్తి.

పడకలనుండి లేచి చలివాయుఁగఁ జీరలుగప్పి, చేతులం
దిడికొని పేఁడచేటలను, 'హే' యని బఱ్ఱెనదల్చి నాదియా
కడియని రొత్తఁబర్విడుచుఁ గాఁపులపిల్లలు బఱ్ఱెతండముల్
నడిఁజను వీధులందు నటువచ్చుచుఁ బోవుచునుండిర త్తఱిఁ.

దుర్భరంబగు గర్భంబుతోన నపుడు
కదలఁజాలక కదలుచుఁ గాఁపువెలది
ప్రాఁచిపనులెల్లఁ దీరిచి బఱ్ఱెదూడ
వదలి పాల్పిండె గంకణక్వణన మొలయ.

అంత వెడవెడ నొప్పులు గానిపించుటయు, గర్భవేదన
కాఁ దలంచి, నలజారమ్మ తన తల్లినిం బిలువనంప నామెయు
మంత్రసానింబిలిచికొని కూఁతురుంజూడవచ్చె. ఇట్లుండ మా
దిగ యొకండు, తనజొన్నచేనిలోఁ గంకులు విఱిచియుండుటఁ
గన్గొని చేనిపక్కన యాలమేపు మాలపిల్లల విచారించి, వెం
కటరెడ్డి గోసెనని తెలిసికొని, యిజారదారుఁడును నలజారమ్మ
తండ్రియునగు పెంచలరెడ్డిఁజేరి యిట్లని విన్నవించుకొనియె:

ఎన్నఁడెఱుఁగని మీయల్లుఁడేమొ కాని
నిన్నప్రొద్దునవచ్చి మా జొన్నమడికిఁ,
బెద్దకంకులు బుట్టెడు విఱిచెనంట!
కంచెయే చేనుమేసినఁ గలదె దిక్కు?

పిల్లలు పెండ్లము నేనును
నిల్లనకయు వాకిలనక యేఁగి మడులకుఁ
బెల్లుగఁ గష్టముచేసియుఁ
జెల్లించఁగలేము శిస్తు జేజే, సామీ.

మీరే తల్లులుదండ్రులు
మీరే బంధుగులు మాకు, మీసలవన మా
వారలు పిల్లాపిసుగులు
గారాబముతోడఁ బ్రతుకఁగలిగితిమయ్యా.

మీరు పెంచిన మొలకను మీరె గోట
వ్రక్కలించిన మాకేది దిక్కు తండ్రి?
కడుపులోపలి యంబలి గదలకుండఁ
సాఁకుచుండిరి మీతాత సాలినుండి.

పెంచలరెడ్డిమ, దణ్ణము,
కొంచెము మనసుంచి మాదుగోడు దుప్పుమి; వీరా
కుంచల నుందుముగద; ర
క్షించినఁ గష్టంబులిడినఁ గీంతిమీదే.

ఇవ్విధి జాలిపుట్ట వచియించిన మాదిగవానిఁ జూచి యీ
సవ్వడి యల్లునిఁబిలిచి చక్కవిచారణచేసి, యింక నీ
కెవ్విధమైన కష్టము రహింపకయుండెడు నట్లొనర్తు, నీ
వివ్వగ మాని పొమ్మ, మడిఁగేగుమ యన్న వినమ్రశీర్షుఁడై.

దండము దేవరా, సలవదాతలు కాఁపులు; బుద్ది బుద్ధి; మీ
యండలఁ గాక మాకడుపు టంగద దీరునె? గోవయాల రా
కుండగఁ జేయుమయ్య, యవియుక్కనఁ గంకులు మేసిపోవు; నా
దండుగనోర్వలేము; దయదప్పక మమ్ములఁ జూడు రెడ్డిమా.

ఇటుల శ్వబచుండు వచియించి యేఁగినంత
శోకసంతప్తచిత్తుఁడై స్రుక్కి రెడ్డి
గోడమోపునఁ గూర్చుండి కొంతసేపు
మనమునం దిట్లు తలపోసె మాన్యుఁడగుట:

మాలమాదిగవారల మందమతులఁ
గష్టపెట్టిన మనకేమి గలుగు సుఖము?
సర్వజనులను బాలించు జగదధీశుఁ
డరయుచుండఁడె సకలాంతరాత్మ యగుచు.

ఇప్పుడైనను రేపైన నెప్పుడైన
ననుభవింపక తీరునే యఖిలకర్మ
ఫలము? లటుగాన జనులకు భద్రమగును
న్యాయ్య మార్గంబుఁ దప్పక నడచుకొనుట.

సుతుఁడైనను హితుఁడైనను
సతియైనను నల్లుఁడైన సదమల ధర్మ
వ్యతిరేకత వర్తించిన
మతిమంతులు వారి పొత్తుమానుదురు ధరన్.

పెంచలరెడ్డి యల్లుఁడట! పెంపజి మాదిగ జొన్నచేనిలోఁ
గొంచెపు బుద్ధిఁగంకులను గోసినవాఁడఁట! యంచు నూరివా
రెంచరె? దుర్యశంబు నిపు డెవ్విధిఁ బోకడపెట్టనౌను; నే
మంచితనంబుఁబూన నిఁక మానముదక్కునె? కీర్తినిల్చునే?

అల్లుఁడటంచు నాతఁడు దయామతి మన్ననచేసెఁ, గాక తాఁ
బెల్లగ శిక్షసేయఁడె? విభేదము లెంతురె యోగ్యులంచు న
న్నెల్లరుఁ దూలనాడరె! యహీనయశంబెటు వీడనౌను? నా
కెల్లవిధంబులన్ విధిగ నేర్పడె నాతని శిక్షసేయఁగన్.

నలజారమ్మను గర్భిణిఁ
దలపోసిన నామనంబు తద్దయునీరౌ;
తెలుపక పతికృత్యము నే
నలహో యిమ్మాదు ధర్మసందేహమునన్,

అనియిటు లేవఁబోవు సమయంబున బల్లెతయొత్తు చేరవ
చ్చి నగుమొగంబునం బలికె చిన్నినిసూగు జనించె నిఘ్నకూఁ
తునకు నటంచు; నంత నెదఁ దోరము సంతసముప్పతిల్ల వే
చని పురిటింటిలోఁ గనియెఁ జక్కనిపాపను బొత్తిగుడ్డలన్.

నలజారమ్మయుఁ దండ్రి, గాంచి మది నానందమ్ము దైవాఱ వే
న్నెలఁగ్రొన్నిగ్గులుకన్నుఁదమ్ములోలయన్వీక్షించి యోతండ్రియా
జలజాతాక్షు కృపావిశేషమున మత్సర్వాఘములూాలి ము
ద్దులకందొక్కటిగల్గెఁ గాంచుమిటు సంతోషంబు దీపింపగన్.

అని పితచేతులన్ శిశువునాన్చిన గాంచి వచించునాతఁడో
తనయ స్వబాంధువర్గము ముదంబును బొందగఁ గందునోర్తు నా
వనజభవుండొసంగె; మునుభక్తి నొనర్చిన నోములియ్యెడం
దనుగ్రహించి కూతురుగ ధాత్రిజనించెనుగాక యన్యమే?

అనవిని నలజారమ్మయు
దనయను మంచమునబెట్టి తాను బరుండెన్;
జనకుండిట్లనె, మొగముం
గననీయక లోనివెతలు గనరానియటుల్.

నామదీ నొక్క సందియము నాటెను; బాటిగ దానిబుచ్చ స
త్యామల నీతివాక్యముల నమ్మ, వచింపుము యుత్తరంబుగన్;
ధీమహితుండ యేని యొకతీరునఁ జిత్తము తత్తరింపఁ దా
నేమియుఁ జేయఁజాలఁడు, మఱెవ్వరు యోచనసెప్పునంతకున్

చౌర్యము నీచకృత్యమని, శాస్త్రవిరుద్ధమటం చెఱింగియున్
దుర్యశమొప్ప నల్పు నతిదుష్టున కెమ్మెయి శిక్షసేయఁగా
నార్యులకున్ ముదంబగును న్యాయముసెప్పు; మిజారుదారు దు
ష్కార్యనియుక్తచిత్తులను గాఱియ వెట్టగ వీడవచ్చునే?

అని జనకుండువల్కఁ, వినయంబునఁ బుత్రి వచించు నాయనా,
మనము తురుష్కభూపతుల మాటలతిక్రమణంబు సేయఁగాఁ
జనదు; తదీయధర్మములె శాస్త్రములట్లు దలంచి శిక్షలం
బొనరుప శ్రేయమౌను; దలపోయుము వేఱువిధంబుగల్గినన్.

యవనుల న్యాయము దలఁప నారటగూరును జిత్తమందుఁ బ్రే
మవిలసనంబు శూన్య; మొకమానిసిచౌర్యముసల్పఁ గోత్తయే
దవిలిన శిక్షయంచుఁ బ్రథితంబుగఁ జాటును; పూర్వభూభుజుల్
సఫురుగ నిట్టిశాసనముల న్రచియించిరె క్రూరచిత్తులై?

అని యీరీతిగఁ బల్కెడు
తనయను దిలకించి తండ్రి ధర్మంబునకుం
దనవార లూరివారని
చనునే భేదంబు? నొడువు సత్యంబనఁగన్.

సరసిజబాంధవుఁడు కరజాలము లోకమునందు భేదముం
బొరయక సర్వవస్తువులఁ బూర్ణముగాఁ బ్రసరింపఁజేయు న
ప్పరుసున న్యాయదాత తమవా ర్పైఱవారను భేదబుద్ధి యొం
దరయక ధర్మరక్షణ నయంబుగఁ జేయఁదొలంగు నిందయున్.

మును రక్షోహృతయైన సీతను సతీమోహంబునన్ రామచం
ద్రనరేంద్రుండు గ్రహించెనంచు బలు నిందల్వల్కఁ బౌరుల్ధరా
జను గాంతారనివాసినిం సలుపఁడే శంకింప కారాముఖున్;
మనవారల్పైఅవారలంచు సుజనుల్ న్యాయంబు గోఁజూతురే!

మును గౌరవ్యులు ద్రౌపదింగినుకమై భూపాలసంఘంబు మూఁ
గిన పేరోలగమందుఁ జీరలొలువం గీడ్పాటు వీక్షించుచున్
ఘనులౌ పాండవులుండరే కనలియున్ న్యాయైకబద్ధాత్ములై,
జనకా, కూడవు పక్షపాతవిధముల్ సత్యంబుఁ బాలించుచో.

అని తనుజాత వల్క విని యాకటదోరముగూరఁ గన్నులం
జినుకఁగ బాష్పతోయములు చెప్పెడిదేమియులేక దీనతన్.
జనకుఁడు వెచ్చనూర్చుచు వనారెలుచుండఁగఁ జూచికూఁతు రీ
వనటకు హేతువేమి యని వందురుతండ్రిని బ్రశ్నచేయఁగన్.

అక్కట! యిట్టివార్త నెటులాడుదు? నాడకపోవరాదు; నే
నక్కటికంబుమాని యెటులాత్మజభర్తను జంపసేత్తు; నం
చొక్కెడఁ గూఁతుఁజూచు; మఱియొక్కెడ మోమునువాంచు
లేచునై
పెక్కనవానిపోల్కి నటులేఁగును వచ్చును, నేడ్పుఁబెల్లుగన్.

తినయూ, యుంచను, నేమియున్నవినుమాధర్మంబనుచు, ఏమినా నిను నెవ్వారలు పిల్చిరంచుఁ గినియుచు, నీ వేగదాయన్న ఏ మనుఁ;దండ్రీ,యిదియేమి వెఱ్ఱియనఁగా హాయంచునవ్వంగడుచు ఘనశోకావిలచిత్తుఁడై శిరము పీఁకందాకుఁ బెన్భిత్తికిచు.

మాటికి జొన్నకంకులన, మాదిగవాఁడనఁ గొర్తవేఁత ము మ్మాటికిఁ దప్పునేయన, క్షమాపణలేదన, నౌను గాదనం, బాటిలె దుఃఖమెట్లు విడఁబాటగు నంచనఁ దండ్రి, భీతి న ప్పాటలగంధి మోదము గభాలన గంటకితాంగవల్లియై.

నలజారమ్మ తండ్రిని బరికించి నాయనా, మాదిగవాఁ డెవాఁడు? జొన్నకంకు లెక్కడివి?. కొర్తవేఁత యేమి? యని ప్రశ్నించుచుండు నంత, వెంకటరెడ్డియు జొన్నకంకులు దుప్పటి యందుఁగట్టి భుజముపై నైచికొని యిలుసేరి, భార్య ప్రసవిం చుటవిని సంతోషించుచుఁ బురిటింటిలోనికి వచ్చె.

వచ్చినభర్తమూఁపుపయిఁ బట్టుగ మూఁటెను కంకులుంట నీ తెచ్చిన కంకులెచ్చటివి? తెచ్చితివో మన చేనినుండి, చే కెచ్చటనుండి తెచ్చితివి? యేమనఁగొయ్యలి, వెల్లబోయి రా పచ్చు పడంగఁజిత్తమున నచ్చటఁ గంకులువోసి భర్తయుచు.

జొన్నపాడుసేయు దున్నలఁ బందులఁ
దోలితోలి కొంతసోలి, రాత్రి
నిదురవోయి లేచి నిదురమత్తున మాది
గ చినవాని చేని కంచెదాటి.

నేనటు కంకులు గోయఁగ
మానసమునఁ దట్టెనదియు మాదిగచేనం
చోనలినాక్షిరో, యంతట
మానితిఁ గంకులను విఱువ; మడిపిడి వెసన్.

వచ్చితి; నని చెప్పుచు నేఁ
దెచ్చిన కంకులను జూడు తెల్లగ ముత్యా
లచ్చొత్తినట్లు సొంపగు;
గిచ్చినఁ బాల్గారుననుచుఁ గెలన నిలువఁగన్.

అంతఁ బెంచలరెడ్డి యిట్లనియె:

గొప్పవారికైనఁ జొప్పడుఁ బొరపాటు
ఇదియె తప్పుగాఁగ నెంచఁదగదు;
బుద్ధిదెలిసి యెవఁడు పొనరుచుఁ జౌర్యంబు
నట్టివాఁడ శిక్షకర్హుఁ డిలను.

అని జనకుండు పల్కు సుతన్యాయపురీతి వచించుఁ దండ్రి. నీ
వనుఁనుడికారమెంతయునయంబె? యశంబె? వెలుఁగునిప్పుకల్
గినకయుత్రొక్కినం బదము గాలకయుండునె? ధర్మమార్గముక్
మనసమెతొలంగినం బరులు మాన్యతఁ జూతురె? నిందదప్పునే?

ఇటులఁ బల్కుచు నలజారమ్మ, భర్తను విలోకించి,

విను హృదయేశ, నాపలుకు వీరుల వంశమునందుఁ బుట్టియీ
దినమున నిట్టి దుర్యశముదెచ్చిన యల్లుని శిక్షసేయకే
తనయునుజూచి స్నేహమొ నిజధర్మము పెంచలరెడ్డి దప్పినం
జను నపకీర్తిరాని విధి యారసి యట్లుచరింపఁబోపగుక్.

సతము శరీరమంచుఁ బెలుచం దలపోయుటెకాని, వృంత సం
చ్యుతకుసుమంబురీతి నెటనో యొకచోటను, నేఁడొ రేపొ, యీ
వ్రితమునన్నైన నేలఁబడు; విశ్వమునందు యశంబె నిత్యమై
పతి విలసిల్లు దిఙ్ముఖవిభాసితమై సుజనప్రపూజ్యమై.

నలజారమ్మయు నిట్లని
తళుకుల కడగంటి చూపు తనపతిఁ గప్పం
దిలకింప, భర్త యిట్లనెఁ
బొలఁతీ నిన్నెటుల వీడిపోఁ గలనొంటిక్!

శారికమిథునం బటువలెఁ
గూరిమి నివసింపఁజేసి క్రూరత నిపుడా
వారిజసంభవుఁ డేలో
దారుణ విరహంబుగూర్పఁ దలఁచెను గట్టా!

అని దీనగద్గదోక్తులు
మొనయగఁ వచియించు భర్త మొగమును గని,
మనివెదునాథా, నీసతి
నిను వీడునె స్వర్గమందు నిరయంబున నేన్?

అన విని, కన్నీరొలయగ
గొనబగు పసిపాప ముద్దుగొని పతిగోఁగన్
మనమున శ్రీహరిఁ దలఁచుచు
ననవుగ బాలెంత స్నానమాడి పసపునన్.

జాళువా బంగారు డాలుడీలఁగఁజాలు
హారిద్రచేలంబు నంతఁగట్టి;
పసపునిగ్గులుదేరు ఫాలభాగంబున
సిందూర తిలకంబు పొందుపఱచి;

కన్నుఁగల్వలుకొంత వన్నెమీఱఁగఁ గ్రొత్త
కాటుక రేఖలు నీటుపఱచి,
గుబగుబ నెత్తావి గుల్కెడు జవ్వాది
కలపంబు బాహులఁ గలయనలఁది;

సన్నజాజులు మల్లెల సరులుకీలు
గంటునకుఁ జుట్టి వాల్గంటి కరుణమెఱయఁ
బేర్చుఁడిప్పుడు గుండము భీతిలేక
యనఁగఁ, దండ్రియుఁ గడుభక్తి నట్లుచేసె.

అల్లుఁడు దుర్మరణంబు పెందెనని విలపించి పెంచలరెడ్డి భార్య, పుత్రికగూడ గుండంబునంబడ నుద్యమించెనని తెలిసి.

కన్నీరుమున్నీరు గాఁగ నేడ్చుచువచ్చి
సుతనుగౌఁగిటఁ జేర్చి వెతలఁబడుచుఁ,
గూఁతురా, మమ్మిట్లు గుందించి నీవేల
గుండాన దూకంగ? గుణమె చెప్పుము,

కూఁతురవై నను నీవె కొడుకవై నీవె, నాఁ
కెవ్వరున్నారిఁక నిజ్జగమునఁ
గాటికిఁగాల్సాచు కాలంబునఁ గానుమ్ము
దుఃఖాన ముంపఁగఁ దొడరితెంటఁ?

నన్నుఁగన్నతల్లి, నామాట వినవమ్మ,
కన్నకడుపు నిప్పు కలఁచిపోవ
ధర్మమగునె? యంచుఁ దల్లి యెలుఁగురాయఁ
బలికి, చెక్కునిమురఁ బడఁతి యనియె:

నాకొఱకుఁగాదె నాపతి
వీఁకను బ్రాణంబు విడిచి విశ్వమునందుం
బ్రాకట యశమును బొందెను;
నాకును నట్టిదియొసఁగవె న్యాయముతల్లీ.

నావుడు బంధుజాలము వనారితె, 'మాభవనంబు లమ్మరో!
పావనమౌను త్వల్లలిత పాదసరోజ పరాగసంపదన్
భావని, రమ్మ'టంచును సునాసిను లర్మిలి వేడ, నామె ప్రే
మావృతచిత్తమై కదిలె నందఱి బందుగులిండ్లకున్ వెసన్.

బందుగులఁ జెలిమికత్తెల
నందఱఁ గౌఁగిటను జేర్చి యాదరమున వా
రందందు నిచ్చు కానుక
లందుచుఁ జనుదెంచి చంచలాంగియు భక్తిన్.

తల్లిదండ్రులకుఁ బ్రమ్రొక్కి యుల్లమందు
దేవదేవుని జింతించి దీప్తిఁ జెలఁగి,
మందహాసము సెలవులఁ గ్రందుకొనఁగ
నగ్నిగర్భంబు సొచ్చె నయ్యతివమిన్న.

సాంధ్యరాగచ్ఛటా సంఛాదితాస్తాద్రి
కటకసంచర దభ్రఖండ మనఁగ,
జలజరాగ పరాగ కలితోర్మి మాలికా
డోలికా చంచ న్మరాళమనఁగఁ,
బల్లవితాశోక పాదపాశ్రయ నవ
ప్రసవభారానత వల్లియనఁగ,
గైరికసింధూర కలితపూర్వాచల
పీఠస్థ పూర్ణేందు బింబమనఁగ,

సతి రహించెను గుండానఁ జటులవహ్ని
శిఖలు నల్గడ వ్యాపించి చిటపటోగ్ర
శబ్దభీమంబులై ధూమచయముగ్రక్కఁ,
ప్రేక్షకావళిగుండెలు పెటిలిపోవ.

పంచభూతాత్మకంబైన పడఁతి మేను
ప్రకృతి లీనమై పూతమై పరిఢవిల్లె,
మిగిలియుండెడు సత్కీర్తిపగిది సాధ్వి
యాత్మసర్వంబు తానయై యతిశయిల్లె.



వనకుమారి

[పద్యకావ్యము]

1918 వ సంవత్సరపు టాంధ్ర కావ్యపరీక్షలో శ్రీ విజయనగర
సంస్థానముచే సమ్మానముఁ బడసినది.



సర్వస్వామ్యములు :
దువ్వూరి వేణుగోపాలరెడ్డివి.

★

మూల్యం :
ఒకటిన్నర రూపాయి.

వనకుమారి

★

కవికోకిల

దువ్వూరి రామిరెడ్డి

★

కవికోకిల గ్రంథమాల
పెమ్మారెడ్డిపాళెం — ఎల్లాయపాళెం (P. O.)
నెల్లూరు జిల్లా

ప్రథమ ముద్రణము : 1920
ద్వితీయ ,, : 1936
తృతీయ సంస్కరణము : 1955

★

ఉమా ప్రింటర్స్
నెల్లూరు.

వ న కు మా రి

౧

ఆటవులఁ లేఁ జివుళ్ళు తరుణా తప తాపము వెల్లడింప, బై
తటమున గోత్రాలన్విడిచి దప్పికవోసెలయేటి నీరు దో
సిటఁగొని త్రావివల్లికలు చిక్కఁగనల్లిన పూవుటోవరిం
గుటిల శిరోజయోర్తు కనుకూర్తు జనింపఁజేయించెఁ జల్లగన్.

సరగునఁ బత్రపుంజముల సందులదూరుచు సూర్యకాంతులం
తరమునుజొచ్చి, నూర్ధులలనామణి మోమున మొల్కలెత్తి పొం
పిరిగొని జాలు ఘర్మజలబిందువులం బ్రసరించె మిణ్గురుం
బురువులుసంచరించునను పోలికఁ బూఁబొద కంగుగూర్చెడిన్.

పవమాన చలితవల్లీ
నివహాము సుమరజమురాల్ప, నెలఁతుక కాంతి
ల్లై వసంతవనేందిర క్రొం
జివురాకుల సెజ్జఁదూఁగు చెలువువహింపన్.

ఈతరి నెండవేఁడిమి యొకింతశమింపఁగఁజూచి పుష్ప సం
ఘాతపరాగసమ్మిళిత ఘర్మ కణావళిఁ బైటనొత్తుచున్
నాతిసమీర పోతచలనంబున రేఁగెడు చూర్ణకుంతల
వ్రాతముకన్నులం దొరఁగఁ బైకెగఁద్రోయుచు లేచి,
చెంగటన్

పుష్పాడి కప్పురాలవలపుల్ చిలికించుచుఁ గోనలోన ఱా
తిప్పల జాఱుచున్ గలకదేఱు నెడన్ స్ఫటికద్రవంబు నా
నొప్పెడు చల్లనీటిమలయూఁట గనుఁగొని ముగ్ధ నిచ్చలోఁ
జిప్పిల నప్పలంతి మెయిచేలవదల్చి తటానదూఁకినన్,

జలజమరందమాను నళిసంతతి ఝుమ్మని రేఁగె ; తూఁగి జీ
బులనిమురించుచున్ బెదరి మోమెగఁ, జాపుచు
ఱెక్కలార్చుచున్.
వెలువడె టిట్టిభంబు లటవీజల కుక్కుటముల్ ; పాఱంగ సం
చలనము ముమ్మడింప జలజాతములుయ్యెలలూఁగ నిమ్ముగన్.

నెలఁత యురికిన యురవడి నీరమెగసి
శీకరంబులు జల్లుగాఁ జెదరిపడిన
వర్ష మనుభ్రాంతి, నంచులఁ బ్రాఁచి తెరల
బెక బెక విరావములు సల్పె ; భేకచయము.

అనుదినంబును నభ్రగంగాంబువులను
స్నానమాడెడు తెలగంటిచాన విసిగి
వ న్య ఝరమున నీరాడ వచ్చెననగ
అమల జలమునఁ జెలియ మే నందగించె.

ఒఱనుదూసిన కరవాలు నొఱపుదోప
వెండినాగు చోకారంబు వెల్లివిరియ
ప్రకృతి లతపూచు పువ్వ న వన్య రమణి
వాఁగునీటఁ దేలును సుఖస్వప్నమట్లు.

జననమాదిగనీత స్వాభావికంబన
మీలతోఁ బ్రతియొడ్డి లీలనీదు ;
జాతు చేపను బట్టుభాతిగాఁ దలముంచి
యడుగు నున్నని రాళ్ళ నంది తెచ్చు ;
కమలినీమండంబు కడ గూఢముగఁ బొంచి
నీటికోళులను వంచించిపట్టు ;
పుక్కిళ్ళనిండుగా బూరించినీరంబు
వారియంత్రము పోల్కి బైకిజిమ్ము

అట్టులలవోక జలకంబు లాడియాడి
గట్టునకు జేరిపుట్టంబు గట్టికొనగ
అతివగన్పట్టెc గ్రొంబాగ లావరింప
నడుమవెలుగొందు హోమాగ్ని నాల్కవోలె.

చికురముల వ్రేళ్ళ ద్రువ్వుచుc జిక్కుడుల్చి
మెల్లదడియార్పుకొంచుc బ్రఫుల్లవదన
గాలికెదురేగ రాహువు కబళనేచ్ఛ
చంద్రబింబంబు వెన్నాడు సరణిదోచు.

అఱగొఱచీర యంసముల నందియు నందని పైటచెంగ యా
తరుణికి లోకమిచ్చినయుదారపు నాగరికంబు ; శేష సుం
దరత సమస్తముం బ్రకృతి దానె యొసంగెను; నాగరాంగనా
పరిచితమైనలజ్జ యెటువంటిదొకన్న యెఱుంగ దింతకున్.

కరమునదోటికఱ్ఱ, మొలకట్టునc బిల్లనగ్రోవి, క్రొమ్ముడిన్
విరిపొరలందగింప నడవింజనుదెంచుచు నొక్కచోట ము
మ్మరముగ ఝుంకరింప మధుమక్షికముల్, తలయెత్తిచుట్టు ప
ట్లరయుచునుండెc దేనె పెరయాకుల దాcగెనటంచు
నెంచుచున్.

తరుశాఖలసందున న
క్షత్రతతిఁ దేనియ పెట్టెఁగాంచి తరుణియుఁగోలన్
గుఱిపెట్టి నొక్కి మధు రస
మురలఁగ జేకొంబు దొప్పనొడిచియానెన్.

ఆఁకలి శమింపనన్య ఫలాళిమెసవి
ప్రొద్దుఛాయలఁ దిలకించి పొలఁతిమిన్న
గోత్రమంద మరల్పంగఁ గోరిచనియె
వేణుగానంబు సేయుచు విపినసీమ.

అంతకుమున్న గోత్రాలు తృణాగ్రములన్ గ్రసియించుచుండి యు
ల్లసిల్లుచున్న ఈల్లుపొదనాకట బెబ్బులిగాంక్షిలన్ భయగా
క్రాంతమ్ములై సుతేయుడపు క్రన్నసదాటులొ జాడతేమునాత్
ప్రాంతశిలోచ్చయంబుల ఖురాంకము లేర్పడ పిలు లేచిచేన్.

లలితతరసార్ద్ర వేణుగానలాలితయైన కురంగకాంత కో
మల కిసలంబులన్ మెసవమాని చెవుల్ వెసనిక్కవెట్టి క
న్నులఁ బ్రణయావలోకములు నూల్కొనగన్ మెడయెత్తి
యల్లనఁ
గలికిచరించు మార్గమును గాంచుచునుండె విముగ్ధచిత్తయై.

మునుదామందనువదలిన
ఘనమగునెత్తంబుఁజేరి కలయం బరికిం
చిన నొక్క గొఱ్ఱెగానియు
గను పట్టకయున్న నబలకా తిరమతియై.

కొలఁకులఁ గోనలన్ గుహలఁ గ్రూరమృగాకుల కాననంబులన్
బొలఁతుకఁ చూచిచూచి యొఱపోయిన పోబడిగాంచలేక, బె
గ్గిలి నయనాంచలాశ్రువులు గీఁటుచు నేమిఁయుఁ దోప
కచ్చటం
గలవెలిజాల పేఁటుపయిఁ గంపితయై మెయినొప్పిచింతిలున్.

ఎచ్చటికేఁగెనో తెలియదియ్యెడ గొఱ్ఱెలమంద యింక నే
నెచ్చటఁజూతుఁ జూడఁగలవెల్లను జూచితిఁ గంటకాశ్మముల్
పచ్చికనుండగానకయ పాదమునెట్టిన గాయమాయె నై
హెచ్చెగతిప్రయాస, మిఁకనేగతిఁ బోగలదాన నింటికిన్.

జనకుఁడు నాదురాకకయి సాంధ్యరుచుల్ విలసిల్లినంతఁ ద్రో
వను దిలకించుచుండును కృపామయ బాష్పజలార్ద్ర
దృష్టులన్ ;
మనమునఁ జింతనొందఁడొకో మందలు లోయలునట్టిపోయెనం
చని వచియించినంత ; నెటులాయన మోముగనంగఁ
జాలుదున్.

ఇవముదారంగు పత్రముల నింపులుచిక్కు గును పూలగుత్తులఁ
నవసరసీజ బాంధవుని నందనలక్ష్మి సమర్చసేయు ప్రొ
ద్దువాడుపు వేళలఁ మురళితోడయి వీనులవిందుసేయ మం
దవనుల మేపుచుంటిని ముదంబలరం దోలిమంచు పచ్చికఁ.

ఇంక నే వ్యాజమునవచ్చి యీ ప్రదేశ
ములను దర్శింతుఁ – జెల్లెఁ బోమోహనంబు
లైనప్రకృతి విచిత్రంబు లరయుకోర్కె;
కాలమెవ్విధిఁ గడదాఁకఁ గడపికొందు.

చటులానిలమువీచి పెటపెటఁ దరుశాఖ
లొండొండు విఱిగి వనోర్వీజాలి,
నీడ జంబులుగట్టు నీడముల్ చిందఱ
వందతై పోవంగఁ బక్షిశాబ
కములుగాయములొంది 'కావుకా' వని కూయఁ
గరుణామై వృక్షకోటరములందుఁ
జివురుటాకులుపేర్చి చిన్నికూనలఁజేర్చి
కాచుచుంటిని గదాగహనసీమ

సత్క్రియానందమునకె నా కెట్టు లబ్బెఁ
గలలనై నను గొండలఁ గాసిసుఖము
బూవుఁబొదరిండ్ల సెలయేండ్లఁ బుష్పదళులఁ
దలఁగు సమయంబుఁ దెలుపనే తెలుపనైతి.

కొండనెత్తమ్ములఁ గోరాడుమబ్బుల
గమనసౌందర్యంబుఁ గాంచి కాంచి ;
మేఘోదయంబున మిసమిసపురివిచ్చి
యాడునెమ్మల యొప్పు లరసియరసి ;
యమృతధారలవలె నస్వన్నమై ప్రవహించు
సెలయేళ్ళలోఁ గ్రీడ సలిపిసలిపి ;
ప్రకృతిమంజులమైన పక్షులగానంబుఁ
దమిదీఱ వీనులఁ ద్రావి త్రావి ;

యెండవేళలఁ బూఁబొదరిండ్ల దూఱి
హరిణగర్భాలకుఁ జివురాకు లొసఁగి
ప్రసవమాలల ధరియించి ప్రతిదినంబుఁ
గాననంబున రాణినై గ్రాలుచుంటి.

తలఁచుచు నిట్టులా వికచతామర సాయతనేత్ర తారకా
చలన విహీనమై కనులజాఱెను నశ్రుల దానమాడు చూ
పులను నభోంతరాళమునఁ బూర్ణపు నైక్యముసల్పి భావని
శ్చలత వహించియుండఁ గడసంజవిలాసము లంకురింపఁగన్.

సమయపుఁ దూలికం బ్రకృతి సాంధ్యసువర్ణముగూర్చి యభ్రప
త్రమున వలాహకావృత ధరాధర శృంగములన్
నికుంజపుం
జములను శాద్వలంబులఁ బ్రసన్న ఝురంబుల ఖేచరంబులన్
రమదొలఁకన్ లిఖించెననరాజిలు నయ్యపరాశయయ్యెడన్.

నాటక దర్శనాంతరమునం బ్రతిసీర ఘటిల్లి రంగమున్
మాటునరీతి దిక్కుహారమండలి వ్రేలుతమంబు నల్లడం
బాటిలి దృశ్యలోక సుషమం దనకుక్షిమునుంగువెట్టి యె
ప్పాటను నద్వితీయమయి భాసిలె నూయకుఁ దోడఁబుట్టునై.

సకల జీవులకును వేడ్కసలుపు కొఱకు
నవని ఛోలిక చదలు చందువకుయామి
నీరమణి గట్టు రసగుండ్ల బారులనఁగఁ
దారకావళియుదయించెఁ దరళకాంతి.

కిల కిల కావు కావు కిలకించని పక్షులు నిదురించఁగా
జిలి బిలి కమ్మగానములు సేయుచునుండె ; సువర్ణపర్ణసం
కలితమ్ము దూర్వపై హరిణ కాంత శయించె ; గుసగుసల్ తోఁటలో
యల హరి పుండరీక నిచయంబులు సొచ్చె నెమ్మగాను సోకకా

విరహిణీ ప్రాణసామగ్రిమరుమ నేఁగ
వేదనా స్వప్నమును జేర్చ వేడ్క గొంటిని
నీల గగనాబ్ధి జలదకల్లోలములను
బాలశశి యానపాత్రంబు పరిఢవిల్లె.

వానేరతంబైన నంగిపుజము రేఁపు
రాపక్షికట్టను గనలదప్పు ;
అరకంట నిమురుచు చాఁకచలించిన
నులికిపాటొందు పక్షులులిపుదప్పు :
తోనికి బండలజూచి తొంపరముత్యాలు
వెదచల్లు సెలయేటి రొదలుదప్పు ;
పగలెల్ల గుహలలోఁ బడియుండి రాత్రిగ
ఎఱ కేఁగు మెకముల యెలుపుదప్పు ;

శాంతనిశ్శబ్దతా లక్ష్మిసంతసమున
గిరివనాంతర సామ్రాజ్యభరము మోచి
సకల జీవసుఖస్ఫూర్తి సలుపుచుండెఁ
జీమచిటుకని యన్నను శిక్షగలదు.

సంజ కెంజాయలుడుగుట, సంతమసము
లలమికొనుటయుఁ బక్షుల కలకలములు
శీతలానిల సంస్పర్శ శిశిరకరుని
రాకపోకలు నెఱుఁగ దారమణి యపుడు.

భావనారూఢ మిథ్యా ప్రపంచమందు
సంచరించుచునుండె నాచానమనము ;
బాహ్యవిషయానుభూతికి బాహ్యయాట
వానమబ్బులు గ్రమ్ముట గానకుండె.

కాంతె! యిదేమి చిత్రమో వియత్తల మంతయు నీల నీరదా
కరమయి తారకానికర కాంతుల నైతముగోలు పోయి శ
ర్వరిని మఱింత సాధ్వసకరంబుగఁ జేసెఁ ;
బృషన్నికాయముల్
తఱచుగ రాలుచుండెను గులాయములన్
ఖగముల్ వణంకఁగన్.

కన్నులకుఁ విద్యుల్లత
క్రన్నన మిఱుమిట్లు గొల్పఁ గంపితయయి యా
కన్నియ దిగ్భ్రాంతిని దా
నున్న విధంబేమియనుచు నుమ్మలికమునన్.

అటు నిటు పాఱఁజూచి జలదావృత యామినిగా నెఱింగి యక్కట, తిమిరంబునల్లడలఁ గాఱుకొనెం, గనుగానరాదు, మిక్కుటముగ వానపట్టె; మెయికంపిలెఁ జల్లని కొండగాలికిం, బటములనీరు జొబ్బిలె, నుపాయము సాయముగాన నిత్తఱిన్.

ఎంత నిశియయ్యెనయ్యయో, చింతఁ జిక్కు-
పొఱుఁగ సంధ్యయడంగుట, నిరులుగ్రమ్మ;
ఎటులఁబోఁగల నొంటిగ నీభయాక
రమ్ములగు కొండలోయలఁ గ్రాంతరముల.

నను జింతించుచుఁ దండ్రి యేమనునొ, యేనాఁడైన నే నొంటిఁగా
నన మధ్యంబుననుంటి నేనిశల, నీనాఁడేమొ దుర్బుద్ధి రేఁ
చినయట్లాయె; మృగంబులేవయిన నంజెండాడెనో యంచుఁ బా
యని శోకమ్మునఁ గుందునో, కనలునో యత్యంత మీచేఁతకున్.

నను నన్వేషించువనిఁ
జను దెంచి తమోనిరుద్ధ చక్షుండయి బా
టనుదప్పి జనకుఁడేగతి
ఘన కాంతారములఁ జొచ్చిగాసిల్లెడినో.

తన యనుగాజనించి యిటు తండ్రిని గష్టము పాలుసేయఁబూ
నినననువంటి దంట లవనిం గలరేయెవరైనఁ; బిన్ననాఁ
బనె జనయిత్రి వోయిన దిటంబగు కూర్మి కొఱంత లేకసా
కెను బడరాని పాటులకుఁ గేవలముగ్ గుఱియయ్యె
నయ్యయో.

మంజులారామ వీథులు మనము నెంతొ
సంతసంబునఁ దేలింప జాలియును ని
రంత శోకార్తుఁ డౌతండ్రి స్వాంత మందు
నిస్తులానంద శాంతుల నింపలేవు.

జ్ఞాన సమాశ్రయంబగు విశాలలలాటము శోకలాంఛనా
నూనవళి ప్రభంగముల నొప్పఱియెం; బొరలెక్కెఁ కన్నులీ
తూని శితత్వముందొఱఁగెఁ; జంచలభావము నొందెనాత్మ;తం
డ్రీ, నెలవయ్యెనీ తనువు డెక్కడొలంగిన యంగపాళికిన్

కన్నులకున్ విద్యుల్లత
క్రన్ననమిఱుమిట్లు గొల్పఁ గంపితయయి యా
కన్నియదిగ్భ్రాంతిని దా
నున్న విధం బేమియనుచు నుమ్మలికమునన్.

అటు నిటు పాఱఁజూచి జలదావృత యామినిగా నెఱింగి య
క్కట, తిమిరంబునల్గడలఁ గాఱుకొనెం, గనుగానరాదు, మి
క్కటముగ వానపట్టె; మెయికంపిలెఁ జల్లని కొండగాలికిం,
బటములనీరు జొబ్బిలె, నుపాయము సాయముగాన నిత్తఱిన్.

ఎంత నిశియయ్యెనయ్యయో, చింతఁ జిక్కి
యెఱుఁగ సంధ్యయడంగుట, నిరులుగ్రమ్మ;
టెఱులఁబోఁగిల నొంటిగ నీభయాక
రమ్ములగు కొండలోయలఁ బ్రాంతరముల.

నను జింతించుచుఁ దండ్రి యేమనునొ, యేనాఁడైన నే
నొంటిఁగా
నన మధ్యంబుననుంటి నేనిశల, నీనాఁడేమొ దుర్బుద్ధి రేఁ
చినయట్లాయె; మృగంబు లేవయిననంజెండాడెనో యంచుఁ బా
యని శోకమ్మునఁ గుందునో, కనలునో యత్యంత
మీచేఁతకున్.

నను నన్వేషించువనిఁ
జనుదెంచి తమోనిరుద్ధ చక్షుండయి బా
టనుదప్పి జనకుఁడేగతి
ఘన కాంతారములఁ జొచ్చి గాసిల్లెడినో.

తన యనుగాజనించి యిటు తండ్రిని గష్టము పాలుసేయఁబూ
నిననను వంటి దంట లవనిం గలరే యెవరైనఁ ; బిన్ననాఁ
బనె జనయిత్రి వోయిన దిటంబగు కూర్మి కొంత లేక సా
కెను బడరాని పాటులకుఁ గేవలముం గుఱియయ్యె
నయ్యయో.

మంజులారామ వీథులు మనము నెంతొ
సంతసంబునఁ దేలింప జాలియును ని
రంత శోకార్తుఁ డౌ తండ్రి స్వాంత మందు
నిస్తులానంద శాంతుల నింపలేవు.

జ్ఞాన సమాశ్రయంబగు విశాలలలాటము శోకలాంఛనా
నూనవళి ప్రభంగముల నొప్పఱియెం; బొర లెక్కెఁ కన్నులీ
తూని శితత్వముం దొఱఁగెఁ; జంచలభావము నొందె నాత్మ; తం
డ్రీ, నెలవయ్యెనీ తనువు టెక్కుఁదొలంగిన యంగపాళికిన్.

అట్టినినున్ వయః పరిణతాంచితకుంతలు, సాధుచిత్తునిన్
దిట్టతనానఁ గష్టములదించితి, ముంచితిదుఃఖవార్ధి, నా
యట్టి యదృష్ట హీన తనయంగను తండ్రికి శోకభారసం
ఘట్టన గల్గుటబ్బురమె ; కష్టములొంటిగ వచ్చునే యెటన్.

అని జనకున్మదిం దలఁచి యారటఁ గూరుచు నీరజాక్షి దృ
ష్టిని బ్రసరింప నీయక కడింది గలంచెడు బాష్పపూరముల్
గనుగొనలందొరంగి చిఱు కాల్వలుగట్టఁ గుటీరసీమకుం
జనఁ దమకించునంత నొక చాయను లన్వని కూఁత రేఁగెనన్.

వినియది యేమటంచు నతివిస్మితయై లలితాంగి యంతఁ ద
ద్వననికట ప్రదేశములఁ బాఱఁగఁ జూచి చలత్తటిల్లతా
జనిత నితాంతకాంతి, గిరిసాను తలంబుల నున్న గొఱ్ఱెలం
గనె శునకంబు మూదచెడగా నెడమీయక వెన్నడింపగన్.

పెన్నిధిఁ గాంచినట్టి నిఱుపేద విధంబున సంతసించి యా
కన్నియ మందఁ జేరి తమ కమ్మనఁ గాపరి కుక్క నెత్తిపై
కొన్న దయన్ శిరఃస్థలము గోళ్ళుల దువ్వుచునుచ్చుగొట్టుచున్
మిన్నక ముద్దు వెట్టెనుదమిన్ శునకంబు గదల్పఁ బుచ్ఛమున్

అట పయిగొఱ్ఱెలఁ గనుగొని
కట కట! సగమాయెమంద; గాఢాంధమునం
దెటు చెట్టు పుట్ట కొకటయి
తటములఁ గ్రమ్మరునొ పులులు తత్తర వెట్టన్.

ప్రాచి వెలివాఱ నిద్దుర లేచి, కొండ
దండ నడయాడు తఱిపి లేమొండలఁ జలి
గ్రాఁగుచుంబోయి వెదకెదఁ గాననముల
మందఁ జెదరిన గొఱియల కందువలను.

అని చింతించుచు నంధకార బలమత్యంతంబు శంపాలతా
జని తాశాంత విభావిరామమున హెచ్చంగొంత సేపాఁగి,త
ద్వన వల్లి విచలత్పలాశ నిపతద్వర్షాంబు బిందూత్కరం
బనయంబుంబయి రాలఁ గంటకితమై యంగంబు కంపిల్లగన్.

జాఱునటంచుఁ బాదములు, చట్టుల మెట్టలదాఁటిదీయు, నా
చేరువఁ జేతికఱ్ఱనెడసేయక తట్టును బుర్వ పుట్రలున్
దారుల నుండునంచుఁ; బెడదారులఁ బోయెను గొఱ్ఱెపిల్లలన్.
సారె కదల్చి కొంచు నగచాట్లకులోనయి, గుండెదీటునన్.

అడుగడుగున నొక యాపద
జడియక తప్పించుకొనుచు శాతోదరి పెం
జడినుబ్బి పాఱువాఁగులఁ
గడచుచు మలదాఁటి, యలసి, క్షణమాఁగినిలువన్.

జలదముఁ జీల్చికొంచు నొకచంచల చంచదుదారకాంతి ది
క్తలములవ్రేలు సంతమస కాండములం దొలగింపఁ జెంగటన్
జలజవిశాల నేత్రగనెఁ జారుశరీరు వికీర్ణకేశు ను
జ్జ్వల రుధిరాంక చేలుఁ గటిబంధనివిష్టనిశాత ఖడ్గునిన్.



వనకుమారి

౧

వనిత గనుఁ గొన్న వీరుండు వనములందు
మున్న సరిదారిఁ దప్పి తానెన్నొ యెడలు
దిరిగి వేసారి, దూరాన వఱలు నెగడిఁ
గాంచి యచ్చోటికేఁగంగఁ గౌతుకమున,

దారిని బోవుచుండ నొకతట్టున గొఱ్ఱెలకూయి వీనులం
గూరిన నీప్రదేశమున గొల్లలు కాఁపుర ముందురంచుఁ దా
నారవమే దెస న్వినియె నయ్యెడ కేఁగుచునుండ నొక్కచోం
జేరువ భీతచిత్త యొక చెల్వ గనంబడె మంద వెంబడిన్.

కని, విసుమానమంది తనకన్నుల నమ్మఁగఁ జాలకీ నిశీ
థిని నిబిడాంధకారమునఁ దీవ్రపు జల్లులఁదోఁగి గొఱ్ఱె నుం
ద నెలఁత యొర్తు దోల్కొని చనందగు కారణమేమటంచుఁ దా
ననుకొని యంతయుం గనఁగ నానరపాలసుతుండు నిల్చినన్.

అచ్చెలువయుం దటాలున
నచ్చట నవమూర్తిఁ గాంచి యాశ్చర్యమునన్
రిచ్చవడి యంత సాధ్వస
మెచ్చఁగ దేహంబు వణఁకనిలపై నొరగెన్.

ఒరగిన కాంతఁగాంచి యయయో! ననుఁగన్గొని యేమొ భీతయై
ధరపయిఁ గూలెనిత్తరుణి; దాపున నెయ్యెడ వాసయోగ్యమౌ
నిరవులు గానరావు; మఱి యెచ్చటికేఁగునో, లేక కొండ ద్రి
మ్మరులవలె న్వసించునో క్షమాధర ఘోరగుహాంతరంబులన్

లలిత నవీన యౌవనవిలాసము లొల్కెడి ముద్దరాలి గో
త్రలను గఠోర కంటక దరీముఖ శీకర శైలసాను భూ
ముల నిటు మేపఁ బంచెనయొ మూర్ఖుఁడెవండొ; సుమంబు నెవ్వడేన్
దలనిడి కోకపాదములఁ దాచునె రూపునశించిపోవఁగన్.

అనుచు దదీయ శోచ్యదశ నాయువకుండొక ఱెప్పపాటు చిం
తన మొనరించి మంచుచలితాఁకున నింపఱు వారిజంబు రీ
తిని దలపించుచున్న యువతీమణి నల్లన నెత్తి, జల్లు పె
ల్చన నమలంబుగందగు శిలాతలమందు పవిష్టఁ జేసియున్.

ఆనుగాఁ దానుగూర్చుండి యతివశిరము
రొమ్మునకు మోపుకొని, మోము గ్రమ్మియున్న
యలక కింజల్కములనొత్తి యల్లనల్ల
నిమిరి, తలపోయుచుండె దుర్నియతిగతుల.

నిరపాయకరుల నుపకృతి
పరులై వర్తించువారిఁ బావనమతులం
బొరయును గష్టములిల ము
ష్కరులను జేరంగఁబోవు సాహసులనియో!

జలజలముత్యపున్ జిగిరసంబులువాఱెడి యూటనీటి కా
ల్వలు పలుమాఱు ఆలవలవంతలఁగుందుచు శీకరాశ్రు సం
కలితములై మనోవ్యథలు గానము సేయఁగ వార్షికాంబు క
శ్మలత వహించు వాహినులు సాగునుగాదె నిరర్గళంబుగన్.

యామినీకాంత శోక బాష్పాళియనఁగఁ
బారిజాత ప్రసూనముల్ ప్రత్యూషమున
మందశిశిరానిలాహతి గ్రిందికురల
నిలిచి యుండవె తెల్లుపూల్ నెలలకొలఁది.

వెలఁది తలపోరలఁ ద్రిప్పెను ;
బలుమఱు నిట్టూర్పు విడిచె భావభరంబున్
వెలికూర్చుచున్నదోయన ;
తలపులు చెదరంగనీక తాఁబోరాడెన్.

కోరకములువిచ్చుతీరుగాఁగ నిమీలి
తాక్షులల్లఁ దెఱచి యా లతాంగి
వలియడంగ మేను వలిపముతో నద్దు
సదయుఁగాంచి చకితహృదయయగుచు.

పలుకను నోరాడక యెం
దులఁ దాఁగూర్చుండి నదియుఁదోఁపక తుదకుం
గలగని మేల్కని నట్టుల
నులికిపడుచులేచె దరుణి యుద్వేగమునన్.

ఏ యెడనున్నదాన, నిటకెవ్వరుదెచ్చిరి, నవ్యరూపముం
బ్రాయముగల్గు నీ వెవరు?, స్వప్నమొ! లేక నిజంబె
యయ్యో! మా
నాయననుం గుటీరముఁ గనందగుదారెది, శోణితాంకితుం
డై యువకుండుదోఁచె నపు, డాతఁడె నీవని సంశయించెదన్.

ఆనవిని యాకృపాహృదయుఁడంగనఁగాంచి లతాంగి, సాధ్వసం
బునఁ బుయిలోడనేల, వెఱపుం గలిగించు పదార్థ మెద్దియున్
నిను స్పృశియింపలేదు; జననీ జనకుల్ నసియించు గేహ మీ
వనినెట నున్నఁగాని తడవంబని లేదిఁక నిన్నుఁ జేర్చెదన్.

కాని మఱొక్క ప్రశ్న యడుగందలకొంటి, నభీష్టమైనచో
దానికిమాఱు పల్కుమనఁ, దన్వి యనూహ్యమనోనురక్తి నే
మానక విన్నవింతు ననుమాటకు నాతఁడు సంతసించి యో
చాన, నిశీధినిన్ మలలచక్కని గొఱ్ఱెలఁ దోలనేలొకో?

తెలుపుమాయనఁ; జిత్తమ్ము కలఁక దేఱి
గొఱ్ఱె కదుపులువోవుట, నఱ్ఱు వాఁగు
చెట్టు పుట్టలు వెదకుట, చెలియమొంటిఁ
జింత్రమాన్పడియుంట వచించెనంత.

ఆమృదుముగ్ధమైన వచనామృతముం దమిదీఱఁ గ్రోలి యే
మేమొ దలంచుచున్ నలపుటీను విలాస రసాకరంబునం
దామతి మంతుచూడ్కి కనయంబు మెఱుంగులు
తెప్పవేయ క్షో
భామయి మూర్తి దీవిపయి భావవిహారము సల్పెనాతఁడున్.

అసితసూత్రంబులంగూర్చఁ బసలుగుల్కు
మంచి ముత్యాల సరములు మనికినచ్చుఁ
గన్యకా మూర్ధకుంతలాగ్రములనుండి
తొలఁకువర్షాంబుబింబుల చెలువుగనఁగ.

వానజల్లుల వలువలు మేను దడిసి
సిరుచిల్కు నొయ్యారంపు నీరజాక్షి
తియ్య దేనెల సోనలఁ దొరుగుచున్న
చైత్రమాసపు వనలక్ష్మి సౌరు గేరు!

అని యిట్లు మెచ్చుచుండె నతఁ, డంగనలోఁ దలపోయు నింతఁజీ
వనముల కేలవచ్చెఁ గరవాలము దేటికి, నెత్తురేమి, నా
యన యటువంటి వారె ధరయందు వసింతు రటంచు నెంచు నీ
మనుజుని దేహసౌష్ఠవసమంచితరూపము సంద్రదీకున్న దే!

ఫాలతలమున ముడుతలు పడుటలేమి
దీనభావమ్ము మోమున నూనుకొనమి
వెంట్రుకలు పండినొసటిపై వ్రేలలేమి
నెసఁగునాకృతి భేదమ్ము లిడువురందు.

ఇతనిఁ దిలకింపఁ దిలకింప నేమొగాని
పూర్వ దయాకులత్వంబు పొడవడంగి
జనక సందర్శనంబున మనము పొంగు
నటులఁ బ్రణయోదయమ్మయ్యెనని తలంచు.

అవని జనకునికన్నను నన్యమైన
మనుజరూపంబుఁగాంచి యా వనకుమారి
స్వీయజీవితకాన్య ప్రవృత్తియందు
నభి నవాశ్వాసరచనకు యత్నపడియె.

క్రొత్త యనుభూతి బలమునఁ జిత్తమందు
నవనవాశయ ఘర్షణం బవతరింప
మునుపు సంకుచితంబుగఁ బొనరుజగతి
విరివిగాఁదోఁచెఁ గ్రుటిలోన వెలఁదికపుడు.

కనుగొనెంచి నవప్రపంచమనియెం గంజాక్షి యావీరునిం
గని, యాలోక నివాసులెల్ల భయముంగల్పించు ఖడ్గంబులం
గాని చేలంబులు శోణితాంకితములై క్రూర ప్రచారంబులన్
దినముల్ పుత్తురె చెప్పుమా, జనకుఁడీ తీరుల్ వచింపం
డుమున్.

నిన్నఁ గనుఁగొన్న వికసింపనున్న సుమము
రీతి పొడకట్టు; మాతండ్రి, యా తపమ్ము
హాతినిశోషిల్లి వృంతసంచ్యుతిని బొందు
సాంధ్యకాలపుఁ బువ్వనా సడలుచుండు.

వెలఁది వచించుపల్కులకు విస్మయమొంది, యిదేమిజన్మ మా
ది లలిత పుష్పపత్ర తరుదీప్తి మనోహరమైన కానలం
జెలియవసించెనో మనుజజీవిత తత్త్వమెఱుంగదో, భువిం
గలిగిన మంచి సెబ్బరలుగాంచ దనూయిక యంచునిట్లనున్

సకల తారాశ్రయంబైన చదలుఁగనఁగ
నెంత విరివియై చూపట్టు నిలఁయునంతె;
జన్మమరణముల్ రెండు విశ్రాంతిలేక
జరుగు చుండును నీ ప్రపంచంబునందు.

జననమునొంది, తల్లి తమిసాఁకఁబెరింగి, విముగ్ధశైశవం
బున మదినెట్టిదుఃఖమును బూనక యాటలఁ బ్రొద్దుపుచ్చి, యౌ
వన సమయంబునన్ విషయవాంఛలఁ దేలి, జరాగృహీతుఁడై
మనుజుఁడు లోకజీవనము మాని చనుంబరలోకమంగనా.

అనిన విని లతాంగి యనెనాదుస్స్మృతి పథ
మంటియుండు శైశవానుభూతి ;
దానిఁ జింత సేయఁ దనరుఁ గన్నులఁ గట్టి
నట్లు బాల్యచర్యలన్ని యిపుడు.

గిరిఁదీరంబులనల్లి, ఘుంఘుమరవాకీర్ణ ప్రవచ్ఛారు ని
ర్ఘరిణీ శీకరపోషితంబులయి యశ్రాంతంబు సౌరభ్య బం
ధురతంజిల్కు లతావితానములఁ బ్రత్యూషంబునం జేరి సుం
దర వర్ణాంకిత పక్షముల్ గలుగు సీతాకోకముల్ పట్టుదుఁ.

స్వచ్ఛముగఁ బాఱు సెలయేటి జలమునందు
ఆకుపక్కలు త్రుళ్ళింత లాడుచుండఁ
గలువపుప్పొడి నెత్తావిఁ గ్రమ్ముచుండ
మునుగుచుంటిని ; జేపలఁ బుణుకుచుంటి.

గొఱ్ఱెపిల్లల నమ్మలఁ గూడఁ గదిపి
పాలు త్రావించి యావలఁ బట్టుపఱతు ;
ఎన్నిముద్దులు పెట్టిన నేమి యనవు ;
అట్టి కొదముతె పసినాఁటి యాటచెలులు.

కన్నెవచింప నిర్జితమకమ్మున రూపుసు పల్కుమిప్పుడా
మున్నెపుట్టైన నీవు వనభూములదక్క బహిఃప్రపంచమున్
గన్నది లేదుగాన ధరఁగల్గిన చిత్రములెల్లఁ జెప్ప నీ
తెన్నున సాఁగదింటికడఁ దెల్పెద వేగఁగదల్చు గొట్టెలన్.

వనభూమిన్ గృహమేప్రదేశమున దైవాలున్, నినుంగాంచకే
జనకుండెట్లు తపించువాఁడో, జననిసంతాపసాగ్నిఘకిం
గననౌనే యొకమేరి? పోల తపయంగశ్యాని, పానమ్ము ని
న్ననిదుష్టాత్ముఁడేని గీడు దలపన్ యత్నించునే యున్నఁడేన్.

కరుణాకలితర సోక్తులఁ
దరుణుఁడు భాషింపఁబోలఁటి తరళాక్షులలోఁ
బారలుచు బాష్ప కణావళి
యురలఁగ గద్గదరవంబు లొప్పఁగఁ బలికెన్.

పాలుద్రావెడు చిన్నారి ప్రాయమందె
మరణమొందెను జనయిత్రి, మాన్య, నాకు ;
నదియునేఁగన, నాన్నయో యనియెనెపుడో ;
తల్లు లందఱుఁ జత్తురో ధరనుజెపుమ.

తల్లులేగాను, పుట్టిన యెల్లప్రాణి
కోటులకుఁ జన్మసిద్ధంబు పాటుఁగోష్ఠి ;
యెవరెవరి యాశ పైఁ దేలు నింతలోన
వారు చనుదెంతు రఖిలంబు వదలిపెట్టి.

అనవిని యాలతాంగ వ్యసనాకుల చిత్తతనిట్లు పల్కెనో
మనుజవరేణ్యా, యీ విషమమార్గము దప్పదో నీవు నేను మా
జనకుడు స్వర్గమున్ మృతివిషాదము నందుట, చాలు
నోయి యీ
మనమెరియించు బోధనలు మందగదల్చెదఁ బోదమింటికిన్.

నావిని యల్లైకాకని వనంబుల గొఱ్ఱెలఁ దోలికొంచు శం
కా విలమా నెలంత దరినప్పుడు నివ్వల ముందు వెన్కలం
గావలమైన సత్త్వతతి గన్పడునంచుఁ గృపాణిపాణియై
పోవుచునుండె నప్పురుష పుంగవుఁడామెకుఁ దోడునీడయై.

వ న కు మా రి

3

అనయము నింపుగన్ సుమలతావళి చెట్టులకల్లి మేలు క
ట్లను దలపించు కానన తలంబునఁ దాళపలాశశాల వృ
ద్ధ నరుఁడొకండు వెల్వడి వ్యథాభరకుంచిత ఫాలభాగుఁడై
కనదనలంబు నం జిదుగు కంపలువైచుచు, వెచ్చనూర్పుచున్

పలుమాఱు లేచు ; నటునిటు
నలుదెసలం జూచు ; యోచనన్ నిశ్చలుఁడై
నిలఁబడు ; కలగని మేల్కొను ;
కలతపడున్ ; లోని కేఁగుఁ ; గ్రమ్మఱ మరలున్

అఱువది వత్సరంబులకు నవ్వలిమాటయొగాని లొచ్చు లే
దరయఁగఁ బ్రాయమాతనికి, నాయతఫాలము దీర్ఘబాహువుల్
గరము వెడంద వక్షమును గంధరయొత్తు శరీర సత్త్వ ని
ర్భరత నుపన్యసించు; మదిరంజిల దెప్పుడు శాంతి సుంతయున్.

హరిణచర్మమ్ము పఱచిన యరుఁగుమీఁదఁ
గూరుచుండి యా వృద్ధుఁడు కొంతవఱకు
నట్టెయుండి చివుక్కున ద్వారసీమ
కరిగి యటుచూచి యొక కొంతయాలకించి.

రేయిసగమయ్యెఁ, దడవేమొ ప్రియకుమారి
రమ్మ, యనిపల్కుఁ బ్రత్యుత్తరమ్ము రామిఁ
బవనకంపిత పర్ణనిస్వనమటంచు
నతఁడు చనులోనికెంతో హతాశుఁడగుచు.

మునుపటి యట్టులశోకము
తనునలమఁగ వేదిమీఁదఁ దడవుండి స్మృతిం
దనరెడు పూర్వౌన్నత్యము
మనమునఁ దలపోసికొంచు మాటాడుకొనున్.

కనుఁగొనవచ్చునే సమయగర్భము నందెటువంటి చిత్రముల్
జననమునొందునో, యపరసాంధ్య విలేఖిని పశ్చిమాశనే
దినమున నెట్టి రూపములఁ దీర్చునో చెప్పఁగనౌనె సత్కవీ
శునికినిసైతముం; బ్రకృతిసూత్రసమన్వయ మూహకందునే.

పుడమినిగ్రాఁకు పుర్వుఁజిఱుపుల్గులపుల్గునుడేఁగ, దాని వ్యా
ధుఁడు నిజపోషణార్థమయి త్రుంచుఁ; బరస్పర మిట్లె పోరుచే
పడి యిహలోకజీవనము ప్రాలుఁదసంతన హెచ్చులొచ్చులం;
గడిమినె యాశ్రయించుఁగలకాలము నైహిక భోగసంపదల్.

వననిధి నూర్మికల్ పఱచు పందెములం దిలకింప లోక జీ
వనపు రహస్యముం దెలియనచ్చును, ముంజరిగుంచు వీచికం
జెనకను మీఁది పెందరఁగ; చేడ్పఱుచు న్మఱిగొంచుదాని; నై
జనియతి నిట్లె భువనచక్రము శేషము సంభ్రమించెడున్.

పరిణామశక్తి శాశ్వతముగఁ గాల చ
క్రమునకు మనుజ సంఘములఁగట్టి
త్రిప్పుచుండుటచే నొకప్పుడు కొన్ని సం
ఘము లుత్తమస్థితి గలిగియుండు;
మఱికొన్ని యధమ సమ్మానంబు నొందును
నవియె విజృంభించు నవలఁదొడరి;
సమయ చక్రాహతిఁ జదునైన రాజ్యమ్ము
లెన్నియో చారిత్ర మెఱుఁగఁగలదు

ఆదిమధ్యాంతరహిత కాలాబ్ధియందు
నిట్టిమార్పులు బుడగల యట్టు లుండు;
నిన్ని తలపోయ నా మదినున్న యూహ
పట్టులేక యభ్రమియించు బహుళగతుల.

వదలుకునోడి రాజ్యరమ, బంధులపేక్షి, సమస్తసౌఖ్యముల్
దొఱఁగివనీ నివాసమున దుఃఖమునొందు చునేకపుత్రి సుం
దరి సుమకోమలం బ్రకృతి తత్త్వమెఱుంగని ముద్దరాలిని
త్తెఱఁగునఁ గోనలన్ గిరులఁ ద్రిప్పుచునుంటిఁ గఠోర చిత్తతన్

రాజ్యభోగంబులొందు ధరాతలేంద్రు
నన్నుఁ బరవీర భైరవుఁ జిన్నపుచ్చి
వన నివాసంబునకు నలవాటుపఱిచె
నౌర! దుష్కాలమహిమ; యేమనఁగవచ్చు.

నాకయి పలవింపను బ్రే
మాకలితార్ద్ర హృదయఁగు సుమాంగి సుతం గ
ష్టాకులమతిఁ జేసితినని
శోకించెదఁ జిత్తకళిక శోషిల్లంగన్.

పట్టుపొత్తులలోనఁ బన్నుండుగతిమాలి
పులితోలుపై మేను మోపవలసె;
సౌధోపవనకేళిఁ జరియింపనోఁచక
గిరులఁ గాననములఁ దిరుగవలసెఁ;
గనకాంబరంబులఁ గై సేయుసిరిలేక
మోటుకంబళిమేన మోయవలసె;
నంతఃపురీ భోగ మనుభవించుటలేక
పర్ణశాలలఁ గష్టపడఁగ వలసె;

ఆఁకలెట్టిదో యెఱుఁగక యావుపాలు
కండ చక్కెఱ యుక్కెఱ కమ్మనేయి
పొగయు కలమాన్నము భుజింపఁదగిన తనయ
కసవుకూశులనర పొట్ట మెసవవలసె;

రాజ్య సంచ్యుతుఁడైన ధరామహేంద్రు
తనయ తానంచు నెఱుఁగదు వనకుమారి;
పలవరింపదో చిత్తమ్ము పగులనెప్పు
డైన సత్యమ్ము తెలియంగనైననయ్యొ.

ఏమొకో యింతసేపు వఱకెయ్యెడ నున్నదొ ముద్దుపట్టి, పెన్
బాములుఁ బుర్వులుం దిరుగు బాటల, లోయలఁ గ్రూర సత్త్వముల్
వేమఱు బొబ్బరించు; గదలించిన గొఱ్ఱెలమంద పెంజడిం
బోమరలింప లేకిడుమఁ బొందుచునున్నదొ చిమ్మచీఁకటిన్.

అని యిటు వృద్ధరాజు తనయన్ వెదకంగఁ దలంచి తీవ పం
జును వెలిగించి చేకొని ముసుంగుగఁ గంబళి గప్పి చిట్కుమం
చనయము వర్షబిందు తతులాకులపై దిగజాఱి రాల న
ల్లన వనదుర్గమాంతరములం జనుచుండఁగ నొక్కచోటునన్.

ఎల గురివెంద నల్లిక లనేక విధంబుల నల్లిబిల్లిగా
మెలిగొనియుండ నందు మిడిమేలపు శల్యమృగంబు శాబకం
బులగని సొమ్మసిల్లి యరమూర్ఛఁ బరుండి తటానఁ జెంగటన్
వెలుఁగును గాంచి తత్తఱము పెల్లడరం బొదదాఁటి రివ్వునన్

తనలోఁ దా సుకుమార బాలికకుఁ బ్రాప్తంబైన యిక్కట్టు లె
ల్లను జింతించుచు డోలికా చలన లీలం గేరు చిత్తంబుతోఁ
జను వృద్ధున్ వెను చక్కిఁ బిక్కలదరన్ శల్యంబు కొమ్మెత్తి పె
ల్చనఁ గూలంబడ డొక్కలోఁ బొడిచెఁ గీలాలంబు జొబ్బిల్లగన్.

పోటున రక్తపూరములు పొంపిరివోవఁగఁ జేల పొత్తులం
బాటిగ నద్ది నొప్పులకు వంగుచుఁ, సుతె నెట్లుగాంచెనొ ని
ప్పాటును దెచ్చి పెట్టెఁగటా! పాపపు దైవము నిద్రమానుతిన్;
ఓటమి నాఁడె పోరమృతి నొందినఁ గష్టము లిన్ని గల్గునే.

పరభూమీశుల సంగరాంగణములన్ బాహాబలస్ఫూర్తిఁ గ
ర్కశ ఖడ్గంబునఁ ద్రుంచుటో, యరులచేఁ బ్రాణంబు
గోల్పోవుటో
సరియౌ క్షత్రియ వీరపుంగవునకున్; సామ్రాజ్యముం బాసి ని
ర్భర శోకమ్మునఁ గాననాంతరములన్ వాసింపగాఁ జెల్లునే.

అనయము మత్కుమారి నయనాంచల ముగ్ధ విలోకనామృతం
బున ననుముంచుచుంటఁ బ్రియపుత్రికినైన కడగండ్లు నొందియున్
మనుటకుఁ బూర్వ పుణ్యమని మాటికి నేననుకొందుగాని జీ
వన సుఖమిచ్చగించి వనవాసమొనర్తునె యట్లుగానిచో.

చిఱుత తనమ్మునుండి వనసీమలఁ గొండల నుంటలోకమే
యెఱుఁగని ముద్దరాలు సుత; యేగతి నెమ్మి నొంద నొంటి కాఁ
పుర మొనరింపనోపు వెఱపుం గలిపించు వనాంతరమ్ములం;
బురమున కేగినైన నొకపూట వసింపఁగఁ జాలునే కటా!

పరిణయార్హ వయస్కయుఁ బ్రణయజలధి
నోలలాడెడు పూఁతకు టోడతనయ
భీకరారణ్య తలముల బెగ్గలింప
మఱుఁగు పఱచునో మరణంపు మబ్బునన్ను.

ప్రజల యత్నంబులెల్ల నిష్ఫలములయ్యె;
హితులతంత్ర ముపద్రవ హేతువయ్యెఁ;
దలఁచినది మున్నెఁ; దలవని తలఁపు దేలె;
ఏమిసేయు నరుఁడదృష్ట మెదురు దిరుగ?

అల్లు పందిరి నెడబాఁప నలరు తీవ
పట్టలేకయ యటు నిటు ప్రాఁకురీతి
మరణ మొందగ నేను, నిర్భరతరార్తి
నెటులఁ బెఱపంచలం బ్రాఁక నేఁగుఁబుత్రి.

అనియిటు, తేలుగుట్టి నటులాఁగని పోటులు డొక్కలోఁ గలంచిన నిలుసేరనెంచి యిలఁజేయిడి లేవఁగడంగఁ గన్నులల్లనఁ దిరుగంగసాఁగె; నొడలం జిఱు చెమ్మట లుప్పతిల్లె; దప్పినిగొని శక్తిచాలక భువిఁ శయనించె నతండు మూర్ఛచేఁ

మరణము గాంతునంచికఁ గుమారికి నెవ్వరు సెప్పువారుగ?
మరణపు శయ్యనైన నొకమాఱు ప్రియాత్మజఁ గాఁగిలించియు
స్మరమగు కూర్మితియ్యమున మంజుల ఫాలము మూర్కొనంగ ని
త్తఱి లభియించునే కటకటా దైవమ, యంచు దలంచి చింతఁ దేలెన్.

వనకుమారి

౪

మందను దోల్కొని వచ్చెడు
సుందరియును దమఃఖుఁడపుడు శుష్కపలాశ
స్పందారవమెటు వినఁబడు
నందాఁగుచు మరలఁ జనుదు రటవీ వీథిన్.

ఆరీతిం జనుదెంచుచుండ నొకచో నక్కానలో గాలిలోఁ
దోరంబై పరికీర్ణమై మిళితమైతోఁ చెన్నారావంబు లా
ధీరుండా రవమాలకించి నిలువన్ దీనోక్తులున్ మూల్గులున్
ఘోరావస్థఁ గలంగు మానవుని పల్కుల్గాఁగఁ జూపట్టినన్.

కాంతఁ గనుంగొని యిట్లనెఁ
జింతా పీడితుఁడెవండొ చీఁకటికోవన్
వంతలఁగుందుచు మూల్గుచుఁ
భ్రాంతంబుల నున్నవాఁడు, వ్యథ యెట్టిదియో.

నిర్జనంబైన యీ కాన నేటివఱకు
నరుఁడెవండును చొరఁడు మానాన్నదప్ప ;
నాకు సంశయ మొదవెడి, నమ్మజాల ;
గుండె యీ గుబ్బుగా లోనఁగొట్టుకొనియె.

అని చెలివల్కు నచ్చెలువ నచ్చటనుండఁగ బంచి ఖడ్గముం దనకరమందుఁ దాల్చి కడుధైర్యమునంజని యొక్కతావునం మనుజుఁడొకండు నేలబడి మాటికి లేవఁ గడంగుచున్ మొయిం దనరెడి నొప్పిరాపిడికిఁ దాళక మూల్గుటఁజూచి యిట్లనున్.

అయ్యా, మీ రెవరివ్వనిఁ
గుయ్యోడు చుండెదరు ; నేల గూలుట కింకే
మయ్యెను దెల్పుడు, నాచే
నయ్యెడు సాహాయ్యమున్నదది యొనరింతున్.

కరుణారస నిష్యందము
లరుసపు వాక్యములు వీను లలరఁగ విని యా
తురతన్ వృద్ధుఁడు కన్నుల
దెఱచి శరీరమునిగుడ్చి దీనతఁబలికెన్.

తలపని తలఁపుగ వచ్చితి
తలకొంటివి రక్షకొఱకుఁ దడయక వని క
వ్వల కొంచెము దూరము చనఁ
గలదు కుటీరంబు, నన్ను గడుపుము యటకుఙ్.

అలవుంగొని యా మీఁదట
దెలిపెద నా చరిత సేదదేఱిన వెనుకఙ్ ;
బలహీనత మాంద్యమున
న్నలయించెడు జాగుసేయ కటుగొని పొమ్మా.

అని యిటుపల్కుచు ముద్దుల
తనయం దలపోసిపోసి తఱుగని దుఃఖ
మ్మునఁ గుంది వనకుమారీ
యని యొక నిట్టూర్పువిడిచె నశ్రులతోడఙ్

వృద్ధుఁ డిటులఁబల్క విని యను యువకుండు
వనకుమారి యెవతె? వనములందు
నామె యున్నదొక్కొ, యలఁతి ప్రాయముగల్గి
గొఱెలమేప గిరులఁ దిరుగుచున్న?

మృత్యుదేవత కోఱల మిడుకుచున్న
వాని కమృతంబు దొరకిన పగిదిఁ జెలఁగి
ముసలి ఱేఁడను, గాసిల ముద్దు కూఁతురిఁ
జూచినాఁడవె గొఱియల గానుచుండ.

అవునవునని తలయూఁచుచు
యువకుఁడు విస్మయమునొంది యుర్వీశుఁడా కాల్
దవులంగవంచి వృద్ధుని
యవయవములు హస్తపాళి నంటుచునుండన్.

మల నెటులున్నది నా క
న్నుల వెన్నెల, ప్రాణపద, మనుంగు తనయ, జ
ల్లుల వలివడి వడఁకుచు గొ
ట్టెలఁ దోల్కొని చీకఁటిని గిరిందిగఁగంటే.

సెలయేళ్ళ నెటుల దాఁటెనొ
పులులుం దోఁడేళ్ళు శివలు బొబ్బలు వెట్టన్
లలితాంగి చిత్తమెగతిఁ
గలఁగెను యని వృద్ధరాజు కటకట పడియెన్.

నందురఁబోకు మామె నిరపాయత నున్నది మందతోఁడ, నీ
వెందుకు మూల్గుచుంటి వచియింపవదేమొకో వ్యాధి బాధచే
గుందెదవో, వనోర్విఁబురుగు ల్విషసర్పము లేవియైనఁ గా
టొందగ ముట్టెనో చెప్పుమ, యొప్పగు సేఁత యొనర్తుమిత్తఱిన్

చెప్పక యేమిగాని మృదుచిత్తుఁడ, మత్సుతకీయుదంతముం
జెప్పిన నప్పుడే పొగులుఁ జిత్తముశోక విపాటితంబుగన్ ;
అప్పొలఁతిం గనుంగొన వనాంతరముం జొరఁబాఱుచుండఁగా
గుప్పున శల్యమొండిచటఁ గొమ్మునఁ గ్రుమ్మెను డొక్క నెమ్ములన్

నెత్తుట జొత్తిలె నంగము
చిత్తమ్మొత్తలమునొందెఁ, జెవులను గీమం
చొత్తెను శబ్దం బెద్దియొ,
బొత్తిగ దేహంబు సడలె మూర్ఛావిలమై.

అనవుడు వీరుఁడిట్లనియె నయ్యయొ, యివ్విధి నుండనూరకే
మనమిట జాగుసేయఁగఁ బ్రమాదము వాటిలునేమొ, వేగమే
తనయను దెత్తు, నందఱముఁ దద్గృహసీమకుఁ బోదమంచు దా
నన విని వృద్ధుఁ డిట్లనియెనయ్య, కుమారికి నేమి సెప్పెదో.

జనకుఁడు కుక్షివేదన మసంగఁగఁ, దాశక మూల్గుచున్న వాఁ
డని వచియింపుమీయనిన, నట్టులె కాక నియంత్రకారి కా
ననమున వేగవేగచని నాతుక భీతిలుచుండఁగాంచి యో
వనిత, కదల్పుగోత్రాలను బల్కెదనవ్వాల వృత్తమంతయున్.

నిను నన్వేషించుచు వని
జనకుఁడు రా నుదరబాధ జనియించినఁ గో
వను రానుశక్తి చాలమిఁ
బనవుచుఁ బడియున్నవాఁడు పచ్చికబయలన్.

ఇఁకనొక తప్పుపాటయిన నింపుఁ జరింపగరాదు; పోదమో
సకియ గృహంబుఁ జేర ననస్వాంత మహాండము ప్రీలిపోయిన
ట్లొకటియు భావనన్ నిలుపనోపక యాఁపగలేని శోకముం
బ్రకటముసేయు బాష్పనికరంబుల గోళ్లిలమీఁటుచు చిట్లనున్.

కన్నులఁగానఁడు వృద్ధుఁడౌట, మఱి యీకాంతార దేశమ్మునన్
మన్నన్నిన్ను నెఱుంగరాకతమముల్ మార్గమ్ము శోధించి క్ర
మ్మన్నల్ ప్రక్కల; నాన్నజల్లులవలెన్ మేనెల్లఁ గంపిల్లఁగన్
నన్నుంగానక కానల న్వెదకుచున్నాఁడేమొ శోకార్తుఁడై.

పాలతీ, చింతలనేల, వేగగొఱెలం బోఁనోలు, మంభోదముల్
బలమయ్యెన్ దిశలందుఁ మార్గము, తరుల్ పల్లంబులున్
మిట్టలుం
దెలియన్ రావిట; శీతలానిలహతిన్ దేహమ్ము మ్రానయ్యె; భూ
స్థలి జాగ్రత్తగ మెట్టు మీ, జనకునిన్ దర్శింత మిచ్చోటనే.

ఆతఁడిట్టులఁ బల్కునతివయుఁ జిత్తమ్ము
లేని కీలుబొమ్మలీల, గొఱెలఁ
దోలికొంచుఁ జనియెఁదోడురా యువకుండు
ఖడ్గపాణియగుచుఁ గడిమి మెఱయ.

జనకునిగాంచఁ జిత్తజల జాతముశోషిలి కాంతయున్ ఘనా
ఘన పతితాంబు బిందులటుఁ గాదర శాశ్రులు కంఠసీమకుం
దొనకఁగ నేడ్వఁదండ్రియును దోరపుటుమ్మలికంబు మ్రింగి యి
ట్లనియెను గద్గదస్వరముల స్ఫుటమై కరుణార్ద్రమై తగన్.

అమ్మా, ముద్దులగుమ్మ, యేల మలసంధ్యారాగముల్ వాయమే
ఘమ్ముల్ గ్రమ్మగ నొంటినుంటివి, జడింగంపమ్ము వాటిల్లదే?
నెమ్మేన్ గగ్గురు నొందదే చలికిఁ; జన్నె యిట్లు వర్షమ్ము నం
జెమ్మల్వ్రాలిన బాటలన్ నడువఁ; గొంచెమ్మైన భీతిల్లవే?

వనతరువాటికామ్మృదుల పల్లవపాళుల సంజకెంజిగుల్
సన, నిను వేచుచుంటిని విచారశరాకులితాత్మతన్ సుధా
జనక మనోహరస్మితము చల్లెడునీరు చిరాస్యబింబముం
గనఁ గుతుకంబునం జెలఁగు కన్నులనించుకయప్పళించుచున్

వనతరుచ్ఛాయల వనధరచ్ఛాయల
నంధకారము సాంద్రమగుచు నెఱయ,
మార్గమ్ముగానక దుర్గమారణ్యానఁ
బెడత్రోవ వట్టితో ప్రియతనూజ
గిరిగహ్వరంబుల హరిపుండరీకాది
మృగ గర్జలకుఁ జిత్తమెట్లడరెనో
పర్వతాగ్రమునుండి పర్విడు సెలయేళ్ళ
వఱ్ఱువాఁగులదాటఁ వలనుపడెనె?

నదిని పడిపోవువానికి నావయటులఁ
బూర్వ సుకృత విశేష సంభూతిచేత,
భవ్యుఁ డీతఁడు దైవంబుపగిది వచ్చి
నిన్ను రక్షించిననుఁ జేర్చెఁ గన్నతల్లి.

తాపసివిని, తనయయునేమో
జనకునకు వచింపఁబోవ జాగగునని యి
ట్లనియెను వీరవతంసుఁడు
జనకుని సుతఁగాంచి మధుర శాంతరసోక్తిన్.

చనదు భాషింపనిటఁ బరస్పరము మీరు
వాసమున కేఁగి సర్వంబుఁ బలుకవచ్చు;
వర్ష చిహ్నము లాకాశపదమునందుఁ
గలుగుచున్నవి పోదము కానదాఁటి.

అనుచు యువకుండు వృద్ధునినట్టియెత్తి
వీఁపుపై వైచికొని వనవీథి వెడలె;
వనకుమారియు గోత్రాల బాదికొంచు
నతిరయంబున నాతని ననుసరించె.

చనిచని యొక్క చోదహాన సంస్థితిగాంచి, య దేకుటీరమం
చనుకొని దారినట్టెను రయంబుగవీరుఁడు, పోనుబోను నా
తనికి లతాకుంజ వలితంబుగ నొక్కగృహంబు వెల్లునంని
గనఁబడెఁ దాపసాశ్రమ వికాసముఁజిల్కుచుఁజూడనందమై.

అంత వనకుమారి యనియెనిట్టుల నయ్య
యిదియె మా కుటీర మిందుఁ జొరుము.
దొడ్డివెట్టి గొఱ్ఱె తుటములనేవత్తు
ననిన నట్లకాక యనియె నతఁడు.

ఆలయంబుఁ జొచ్చి యజినం బరుంగు పైఁ
బఱచి యుంటఁగాంచి బాగుపఱచి
వృద్ధునల్లదింపి వేదిపై శయనింపఁ
బెట్టి, యంత నాత డిట్టులనియె.

గొఱియల దొడ్డిఁదోలి యిటకున్ సుమకోమల వచ్చునంతకుఁ
ద్వరితగతిన్ రచింపవలెబంధము, నట్టులొనర్చుకున్న న
త్తరుణియుఁ గ్రొత్త నెత్తురులు ధారలుగా స్రయింపగాంచియు
ద్ధుర హృదయాకులత్వమున దుఃఖ పయోధిని మున్గిపోవదే.

అని యీరీతి వచించు నయ్యువకునయ్యో, యేలబంధంబు, పో
యెను గీలాలము రక్తనాళముల, నింకేలీల నా ప్రాణముల్
మనునిమ్మేన, వృథాప్రయాసపడఁగన్ లాభంబె? నిస్సత్వభా
జనమయ్యెన్ సకలాంగకంబులును; వాచాశక్తి జీర్ణించెడిన్.

అనిపల్కి, యంత వృద్ధుఁడు
మనమునఁ దలపోసి యిఁటుల మందాస్ఫుటలీ
లను వచియించెను గన్నుల
దానికి శ్రుతి పుటముల నశ్రుతోయముజాలన్.

కడచెను బహునే డేఁడులు
పడితిమి పడరానిపాట్లు వనసీమల, మా
యిడుమలకు లెక్కగలదే
కుడిచితిమి మునీశులట్లు కూరలుఁ గాయల్.

నావిని వీరుఁడిట్లనె మనంబనుకంపవహింపఁ, బూజ్యుఁడా
యీవనభూమినేల లలితేక్షణతో సుకుమారబాలతో
నే విభవంబుగోరక మునీశులలీల వసింతు చెప్పుమా
నావుడు వృద్ధరాజనియె నమ్రముఖం నిగుడ్చిచూచుచున్

ధరనష్టాదశవత్సరంబులు భుజాదర్పంబునన్ శాత్రవో
త్కరముం ద్రుంచి ప్రజాప్రమోదకర సౌఖ్యస్ఫూర్తిఁ
బాలించితిన్;
నరనాథుల్ నను నిత్యముం గొలువ దిఙ్నాగాస్య పత్రంబులం
దరశావేఁయ యశోక్షరంబుల లసత్ఖడ్గంబునన్ వ్రాసితిన్.

కాల మహత్త్వ మెవ్వరికిఁ గాంచనశక్య; మొకానొకప్డు కా
ర్యాళి యయత్నలబ్ధమగు; నబ్బవుకొన్ని ప్రయత్న యుక్తినేఁ
లీలలయించు భాగ్య; మవశీల దరిద్రతవోవు; నిట్టులే
తేలును మున్గుఁగాల జలధిన్ సకలంబును న స్వతంత్రతఁ.

కష్టజీవితు కన్నీటి కాల్వయైనఁ
గాలచక్రము నిలువదు కనికరమున;
ధారుణీపాల పాలనదండమునకు
వెఱచి యాఁగదు; త్రుటియైన విరతిగొనదు.

కాలసాగర కల్లోలకాండ చలిత
తృణ గణంబులు ప్రాణులు; స్థిరత లేదు;
రాజ్యములు, సంఘములు, నాగరకతలెల్ల
నిట్టిన్యాయమునఁ భ్రమియించుచుండు.

ఎవని విశ్వాసపాత్రకుఁడే యటంచు
నాత్మనమ్మితి నాయమాత్యాధముండు
పరన రేశుని కేకాంత భక్తుఁడగుచు
స్వామి వంచించె బ్రబల సంగ్రామసీమ.

పరధరణీశుఁ డొక్కరుఁడు బాహుబలోద్ధతి మీఱఁ గేరియు
ద్ధుర పృతనాసమేతుఁడయి దుర్గము ముట్టడివేయ మంత్రి మా
పురముననున్న సైన్యములఁ బోఁబనిచెన్ మిషబెట్టి పట్టణాం
తరమున కయ్యెడం; గపటతంత్రుని మంత్రి నిసమ్మి కూలితిన్.

తరుణమునందు సన్వీడిచి దాయలకున్ విజయంబు గూర్చుము
ష్కరతవహింపఁబోని బలశాలురు యుద్ధకళాఢ్యులైన కొం
ద అపుడు స్వామిభక్తులయి దర్పమెలర్పగఁ దోఁడునిల్చి భీ
కర సమరప్రకారములఁ గాఱియ వెట్టిరి శత్రుసేనలన్.

వైరులు బొమ్మఱాలవలె భావముఁగోలుపి యూరకుండ దు
ర్వార రణంబునన్ విమత వాహినులం గలగుండు వెట్టుచున్
ధీరులు మాపురప్రజలు దీర్ణపరాక్రమ కేళిలోలురై
పోరిరి మత్త పుష్కరులు పుష్కరిణిం గలగించునట్లుగన్.

అయినన దేశము శత్రుజనమంతికు నంతకసాంత్వమై సమ
జ్జయ శుభ సూచకారవముసల్పుచు వార్ధివిలోల వీచికా
చయములు మధ్యపర్వతపుఁ జాలులఁ దాఁకెడురీతి హేతులన్
హయరథ మత్తకుంభి పృతనామఘసంబుగఁ దాఁకిరెంతయున్

నాకై ప్రాణము విడిచెను
వీఁకన్ మా సైన్యమెల్ల వీరస్వర్గ
శ్రీకమ్ముగ, నరుదెంచితి
నీ కష్టము లనుభవింప నే నివ్వనికిన్:

కొందఱు సైనికుల్ ప్రజలుగోరిరి విప్లవముం బొనర్చి నన్
ముందఱి యట్ల రాజ్యమున భూపతిగా నొనరించి సౌఖ్యముల్
పొందఁ; దదర్థమై విపినభూమి రహస్య సమీక తంత్రముల్
సందెడలంగనీని మహిచారిణి సల్పుచునుండి రత్తఱిన్.

గోఱియల మేఁపఁ దోల్కొనుచు గొల్లల వేషములన్ ధరించి శా
బర జనవాసముల్ దిరిగి, పల్లెలలోఁ జరియించి, నాపయిం
చెరుగు ప్రియంబు, నన్య పృథివీపతిపైఁ జెలరేఁగు ద్వేషమున్
మఱిమఱి రేఁపుచుం బ్రజలమానసముల్ హరియించుకోరికన్

జతనంబు సలుపుచుండిరి
మతి మంతులు నాదుహితులు; మాకా నృపాజ్ఞన్
మృతిగల్గు ననుభయంబున
సుతనున్ నను జేర్చి రడవిసోనల యెడకున్.

కొంతకాలమిట్లు కొనసాఁగె; నచ్చటి
వార్తలెల్ల మాకు వచ్చుచుండె;
అన్ని యత్నములును ననుకూలమై నన్నె
తోఁచుచుండె; నేను వేచియుంటి.

ఎప్పుడు పిల్పువచ్చునో మ తెప్పుడు శాత్రవసేన నాజిలో
పిప్పి యొనర్తునో విమతభీషణ కేతనమెప్డు పూర్వ మ
ట్లప్పురి దుర్గశీర్షమున నాడునో, యత్నఫలంబకుంతమై
చొప్పడునే యటంచు నెదసొక్కఁగఁ జింతిలుచుంటి రేఁబవల్.

ఇటులుండ నొక్కప్రొద్దునఁ
బటురయమున గొఱ్ఱెతుటుము బాదికొనుచు ని
ఘ్కుట మార్గంబునవచ్చెడు
భటునింగని యొడలు మొద్దువాఱెఁ దటుకునన్.

ఏమని హెచ్చరించుకొననేనియు నాలుకయాడ; దాతఁడుం
బూనునుగాని శోక పరిపూర్ణమనంబున రుద్ధకంఠుఁడై
మౌనమునూని యొక్క క్షణమాత్రము, గద్గదికన్
వచించె; మీ
యానసుమీ, నిరర్థకములయ్యెఁ బ్రయత్నశతంబు లిత్తఱిన్

చలపట్టి మంత్రి వేగుల
బలమున సర్వంబు దెలిసి బహుదారుణ శి
క్షల విప్లవాగ్ని నార్పెను,
పలువురు మొగదార్లు కొఱతఁబడి మరణింపన్.

ప్రజలు భయపడి యన్య రాష్ట్రములకేఁగ
రాజపురి మాటుమణగిన యోజఁదోఁచు,
వింతవింతల పన్నుల విత్తమూడ్చి
రైతు నెత్తురుద్రావు దుర్జనుఁడు నృపతి.

ప్రస్తుతము పునర్యత్న మాపత్కరంబు
గాన, సమయంబు వేచిన కార్యమగును;
తమకు భక్తులమైన మాతనువులందు
ప్రాణముండెడు సందాకఁ బ్రతిన విడము.

అనివచియించి మీకిచట నాపదగల్గిన గల్గవచ్చు; నీ వనమున కవ్వలన్ గిరులపట్టులఁ బచ్చికలోయఁగాఁపురం బున కనుకూలమైన సానపాంతల గొఱ్ఱెల మేపికొంచు మీ దినములు పుచ్చుచుండుఁడు; విధి ప్రతికూలత మాఱకుండునే.

అనియిట్టులు కొంతవడకును
అనునయవాక్యములు పల్కి యాశా దీపం
బును వెలిగించి, యవశ్యము
చనవలయుట నేఁగె సతిఁడసమ్మతి మయ్యెన్.

ఏండ్లు చెల్లెగాని యింతకునాఱదు
ఆసదివ్వె యెంత యక్కజంబొ!
ఏటఁబోవు మనుజుఁడెమ్మైన పరిపోచ
పట్టుకొనుటఁ జూడనిట్టిదేమొ!

పరభూపాల కరాళకంఠదళన ప్రారంభ మర్యాదమా
కరవాలంబు, శరాసనంబు లిషువుల్ కార్తస్వరోరశ్ఛదం
బురుశీర్షణ్యము భూమిఁబూడిచితివయ్యో! శౌర్యచిహ్నంబులి
ద్ధర గర్భంబునఁ ద్రుప్పుపట్టెడిని; క్షాత్రస్ఫూర్తి యిట్లాయెనే!

అనవిని వీరపుంగవుఁడు నంగమునం బులకల్ జనింపఁ, గ
న్గొనలఁ గిసాల శోణిమముగూడఁగ దిగ్గున లేచి చూచి యి
ట్లనియె నిశాత ఖడ్గము కరాబ్జమునన్ ధరియించి, చెప్పుమో
ఘనుఁడ నిన్ను సమిద్ధరణిఁ గాటియవెట్టిన దుష్టభూపతిన్.

బలయుత శత్రురాజ పరివారనివారణ కేళి సుర్వసుం
బు, లసితరత్నముష్టి భుజసూపటు కంపిత వాగ్రసాయుధము,
జ్వాలదరుణాంగుసన్నిభము, శౌర్యపరాక్రమచిహ్నమిదింరా
కలితము మత్కరాసి, యనిగల్గగ నా కెదురేరి శూరులన్;

అన విని వృద్ధుండిట్లనె
మనుజాధిపు డింద్రసేన మహాద్గల్యుండు నన్
గనికరము లేక వంచన
ఘనరాజ్యచ్యుతుని జేసి కటకట పఱిచెన్.

తరువాతఁ జనుమిత్రదంతముని తారము పేగొదఁజొచ్చి యట్టిటులన్
మెఱిమిన యట్లానుచు, నసమేదిసి బాగుగ ఘూర్ణింపు లు
త్కరముగ మోముననున్నరయుఁ, సాలిమిఁ గత్తిని కరఘూర్ణ నా
స్ఫురణములోన నాపుకొని, పూనికనె సలిపిన ధైర్యమున్.



వనకుమారి

గొఱియల దొడ్డివెట్టి యటకుం జనుదెంచికుమారి, మానియా
తరుణినిగాంచ సంశయము దట్టెమనంబున; నాతఁడుం గరాం
తరమున గడ్డమాన్చి నయనంబుల నార్పక నేలఁజూచుచుం
జిరము తలంపులన్ సుడినిజిక్కి, యెఱుంగఁడు కాంతవచ్చుటన్

లలనయునిట్లనె : మేల్కని
కలగనుట యిదేమిసఖుఁడ, గాంచుమజనకున్ ;
వెలవెలవాఱెను వదనము;
బలముడిగిన యట్లుదోఁచు బాహులుకాళుల్.

అని విని యుల్కి లేచి, చెలియా, యవ్వనావనిలోని తత్తరం
బును వెలిదోఁపనీక, జలముంగొనిరమ్ము, తృషార్తివాయ ద్రా
విన నొక కొంత మేలగును వేగమదెమ్మనఁ, బోయి తెచ్చి చ
ల్లని మలయూట నిర్మలజలంబులు, దప్పికదీర్చెఁ దండ్రికిన్.

శారద శీర్ణ పర్ణముల ఛాయలఁ దేలుచు వెళ్లినా వ్యథా
భార సమంకిత భ్రుకుటిఫాలము, జీవకళావిహీన దృ
గ్వార లతాలవాలమగు కన్నులుగాంచి యిదేమితండ్రి, ని
స్సారములయ్యె నంగములు, చల్లబడెందనువెల్లఁ జెమ్మటన్.

అనుచునిటాల ఘర్మకణికావళిఁ గుంతల రౌప్యసూత్రముల్
మునుఁగుచుఁ దేలుచుం గనులమూఁగ, చివింగిన
పైటచెంగునన్
జనకుని మోమునద్ది విలసన్నవ పల్లవకోమలంబు లౌ
తన యధరోష్ఠముల్ గదిపెఁ గదిపెఁ దండ్రికపోలముఁ
గాంత ప్రీతితోన్.

కన్నుల బాష్పపూరములుగాఱుచు వీనులనంటిజాఱ, నా
సన్న మృతింగనుంగొని విచారముతో జనకుండుపల్కె. నా
కన్నులవెన్నెలా, తనయ కాలపయోనిధి బుద్బుదంబు నా
నిన్నల వృంద్యజించి దివికేఁగు దినంబరుదెంచె నిత్తఱిన్.

లలిత వసంతవేళఁ గిసలంబులఁ, దావులఁజల్లు పూల ను
జ్జ్వల లగువల్లికల్ తమదుచక్కఁదనంబు. శరత్సమాగమం
బలవడనోడి పండు వగుడాకులరాల్చుచు నస్థిపంజరం
బులో యనునట్లు చూపఱులఁ బొక్కఁగఁజేయు సహృద్య
రూపతన్.

కావున నెట్టివారలును గాలముడాయ సమస్త వైభవం
బే విధినైనఁ బాసి దివి కేఁగక తప్పదు ; మృత్యుదేవతా
భావమునన్ దరిద్రులని భాగ్యయశః ప్రథితాత్ములంచు సం
భావనయున్నె? కూటమియుఁ బాయుట నిత్యనిసర్గధర్మముల్

మరణద్వార కవాటముం దెఱచి సమ్మానింప మీ తల్లి ప్రే
మరసావిష్కృత దృష్టులన్నెఱపి యమ్మా, నన్నుఁ గన్నన్నలన్
వరగంగాసికతా ప్రదేశములఁ గల్పత్స్మజ కుంజాలయాం
తరితచ్ఛాయల విశ్రమింపఁ బిలిచెందాపమ్ము శాంతింపగన్.

జనకుండిట్టులఁ బల్కఁగూఁతురనె నాశ్చర్యంబు దోపంగ మా
జననిం జూచుట కేఁగెదో దివికిఁ జంచద్గాంగ కల్లోలసం
జనితాలోల మరుత్కిశోరములు విశ్రాంతి న్నివేదింప; నే
నును నీతోనరుదెంతుఁదల్లిఁగని యన్యోన్యంబుముద్దాడఁగన్

నా జనయిత్రి యెట్టిదో కనన్మది పుట్టెను, జన్మమావిగా
నా జననీమతల్లి, ప్రణయాంకిత కోమల సుస్మితంబు ని
ర్వ్యాజ కృపామహత్త్వము నిరంతదృగంచల శీతలత్వముర్
రాజిల నన్ను ముద్దిడియెనా యెపుడైన వచింపు నాయనా.

గిరుల సెలయేళ్ళ దోఁగెడు తరుణములను
అందుఁ బ్రతిబింబితంబౌ మదాననంబుఁ
గాంచి యనుకొందు మాతల్లి యింత మోము
సైత మిటులుండునోయని సంతసమున.

ననునొంటిగ నీవనివిడి
చనుదెంచఁ దలంచినావె? సర్వమునీవే
యనుకొందు జీవితంబున ;
నినుబాసి క్షణంబు బ్రతుకనేర్తునె తండ్రీ.

అని వచించెడి నంతలోనతని వదన
మందు మృత్యువు తాండవమాడఁ దొడఁగె;
నెత్తలేక పక్ష్మలములనెత్తి సుతను
దరుణా భావగర్భిత దృగ్యుగంబుదోఁపఁ.

గాంచుచుండఁగ, మెలమెల్లఁ గన్నుదోయి
ముకుళితంబాయె రేదమ్మి పూవుపగిదిఁ;
బక్ష్మలంబులు జీవ కవాటములును
నొక్కసారిగఁ బిహితమై యుండునేమొ!

పీరఁడు వృద్ధుని మరణము
నారసి లోలోన శోకమూఁపి, చెలియతో
నోరాడక గద్గదగతి
నీరీతి వచించెనేమి యెఱుఁగని యటులన్.

జనకుఁడు సొమ్మసిల్లి యిటుశయ్యపయిం జలనంబులేక నె
మ్మన మొకయింత శాంతిగన మాంద్యమున న్నిదురించు
వాఁడు; నీ
కనులనుదోఁచె నిద్ర; విహగంబులు నీడములందు రాత్రి వే
మెను సగమంచుఁ గూసెడిని; ఏల హృదంతకచింతనల్ చెలీ.

అనియిటు తరుణుఁడు పల్కిన
మనమున శంకింపకా యమాయిక శయనిం
చెను; వక్రీకృత తనులత
కైన యగుటకుఁ జంద్రరేఖ యెంతతపించెన్!

అంతననంత చింతలకు నాలయమైన హృదంతరంబు దా
నెంతయుఁ బూన్కితో ననునయించి దృగంచల బాష్పధారన
త్యంతమునాఁపికొంచునదయాత్ముఁడుచింతనసేయుమొత్తపైఁ
జెంత శయించియున్న సరసీరుహనేత్ర యవస్థగాంచుచున్.

నెరయు దవానల కీలలు
తరుకోటర నికటమునకు దార్కొనుచుండన్
మఱచి సుఖనిద్ర జెందెడు
కరుణాస్పదమైన శారికను దలపించున్.

మరణసౌఖ్యమ్ము రుచిచూప మానవులకు
స్వప్నమా, నిన్ను సృజియించె వనజభవుఁడు;
కాకయున్నఁ దృషా విలలోకమునకు
నొక్కత్రుటియైన విశ్రాంతి దక్కఁగలదె.

శోకసంతాపమున నాత్మ సొమ్మసిల్లు
కష్టజీవికి నిశ్చింత గలుగఁజేయ
స్వర్గ నిశ్వాసమోహాన పవనమట్టుల
నిద్దురా, వీచుచుందువు నిశల యందు.

నీదు సంస్పర్శనంబున నిఖిలజగతి
యేక జీవసమాధిగ నెసఁగుచుండు;
గగనమం దుల్లసిల్లు నక్షత్రగణము
పైని వెదచల్లు పువ్వుల పగిదిఁదోఁచు.

కాలమునదక్క మఱియేమి కార్యమందు
మరణమునకును నీకు నంతరము గలదు ?
స్వర్గ సౌఖ్యమ్ము నిరయసంసర్గ బాధ
స్వప్నమా, నీదుగర్భాన సంభవించు.

ప్రణయ శేషుల మృత మిత్ర బాంధవులను
కౌఁగిలింపఁగఁ గల్గు నీ కరుణ కలిమి;
స్వర్గమర్త్య లోకముల సంసర్గసూత్ర
మీవు స్వప్నమా, యేమని యేనుతింతు.

ప్రొద్దు వోఁడుపున వికసింపఁ బోవుతమ్మి
పూవురీతిగ నిదురించుఁ బూవుఁబోఁణి;
ఱేకు లెడలినకంజ కర్ణిక విధాన
సమసి పోయెడి వృద్ధుని సంహననము.

జనకుండేఁగె నిసర్గసిద్ధ సరణిన్ స్వర్గంబు కాంతాయటం
చును నేనెట్లువచింతు; నాత్మఁగొఱకచ్చుల్ సోఁకినట్లాగదా!
జనకుండే జనయిత్రి యట్టులఁదమిన్ సాకంగఁ గాంతరమే
తన లోకంబుగనున్న ముద్దియమనస్తాపంబు నెట్లూడ్చెదన్.

జనకుఁ డొనర్చిన దుష్కృతి
కిని ప్రాయశ్చిత్త మనఁగఁగే తన పురికిం
గొనిపోయి యీ నెలంతను
తన పితరాజ్యంబు తనకె దానము సేయుఁ.

శుక్తి గర్భంబునన్ దాఁగి శోభగనని
యాణి ముత్తెంబుపగిది నీ యతివమిన్న
కఠినకంటక భూయిష్ఠ కాననముల
నెటుల జీవితముంబుచ్చె నింతదనుక.

ఇన్నిపాట్లకు మాతండ్రి హేతువన్న
నిజమెఱింగిన ద్వేషంబు నెగడకున్నె?
గతమునకుఁ గుంద ఫలమేమి గలుగు నిపుడు;
అప్రియంబైన సత్యంబు హానికరము.

అనియిటు చిత్తాంతర్గత
మున యువకుఁడు త్రుటియుఁగనులు మూయక రేయె
ల్లనుబుచ్చె; నా కుమారియుఁ
దనిసెను సుఖనిద్ర కలఁత దాఁకకయుంటన్.

వనకుమారి

౬

కిలకిల పులుగులు తరు శా
ఖల రుతము లొనర్చె; వంచకంబులు కూఁత
గొలుపుటమాని గుహాంతర
ముల డాఁగెను; దూర్పుదిక్కు పొదలెం గాంతిన్.

ఆయువను వైరి హరియింప ననుదినంబు
నుదయ గిర్యగ్ని నాళికనుండి తప్త
గోళమును ప్రేల్చుచున్నాఁడొ కాలుఁడనఁగ
నలరెఁ దరుణార్క బింబ మత్యరుణ కాంతి.

ప్రాఙ్నగంబను నగ్ని పర్వతముప్రిదుల
దరణి రుచియను మృత్తికా ద్రవము రేఁగఁ
బరిసర నివాసులోయనఁ బక్షికులము
గూయుచును నాల్గుదిక్కులఁ గూడఁ బాఱె.

ఊర్ణనాభుల తంతు సన్నోత్కరంబు
హిమకణావళిఁ జెలువొందెఁ గమల మిత్రు
నకు నుషఃశ్రీ సమర్పింప నవకమైన
క్రొత్తముత్తెపుఁ బళ్ళెరం బెత్తెననఁగ.

కలహంసాంగన లంబుజోదరరణద్గర్వాంధ భృంగాళిఁ జం
చులతోఁ మీఁటి మృణాలనాళముల గచ్చున్వ్రచ్చుగం
ద్రుంచుచున్
జలజాతాకరమందుఁ గ్రీడసలిపెం జంచద్గరుద్భిన్న ని
ర్మల వీచీ మృదుడోలికా పరినట ద్రాజీవపుంజంబుగన్.

అలకుంజాంతరపర్ణశయ్యల కురంగానీకముల్ వీడి శృం
గ లతాగ్రంబుల గోఁకికొంచు తనువుల్ కాంతారముం
జొచ్చెడిన్
లలితగ్రాసకిసాలచర్వణమునన్ లాలాయితంబైన గం
ధిల డిండీరము జాఱెజాఱె వనవీథిన్ జల్ల కర్పూరముల్.

ఘనకండూతిదోలంగ భూమిరుహసంఘాత ప్రకాండంబులం
దనువుల్ రాయుచు డీలుచున్ గవయసంతానంబు
ఘాసంబులన్
వన పర్ణంబులుమేయ సానుతలముచు వర్జించి ఛాయాతమో
జనితాభీల నిశాటవింజనియెడున్ సప్తాశ్వుఁడే తేరఁగన్.

రాత్రి నిద్రానిబద్ధమా ప్రకృతి యిపుడు
విమల కల్యానిలంబులు వీచుచుండఁ
దరుణ సూర్యాంశువులఁ బ్రబోధంబునొంది
నిత్యకృత్య ప్రవృత్తమై నెగడుచుండె.

నెలతుక నిద్ర లేచి యటు నీలిగిమూలిగి దేహమాంద్య ముం
దొలఁగి సఖుండ, రాత్రియెట్లుదూఁగెను దండ్రి? శ్రమంబుతగ్గనే?
మెలఁకువ నున్న వాఁడె యనిమిత్రుని గాంచ, నధోముఖుండు గం
బలుకక యున్న నాతఁడు, గుభాలున సంశయముప్పతిల్లఁగన్,

జనకుని గనుఁగొన నాతఁడు
కనుమూసిన యట్టులుండెఁ; గాంతిదఱిగె మో
మున; మూర్ఛ చిహ్నమేనియు
గనుపట్టదు, తనువు మంచుగడ్డటులుండెన్.

యువకుఁడు కాంతసంశయము నూహయొనర్చి నిజంబు దెల్పె కె
ట్లవు? మరణంబు దాఁచఁగలమా? యనిధైర్యముఁ బూని
పల్కె నా
యువు గతమయ్యె నాయనకు; నుమ్మలికంబున గ్రమ్మరింపనే
రవు; భువిఁబుట్టి చచ్చుటలు ప్రాక్తన కర్మఫలంబులంగనా.

కుసుమవల్లిక ప్రసవించు కోసుమపూలు
న్నంత మెడలకయ్యుండునే కాంచి, ప్రాచి
గనిన ముద్దులబిడ్డ యాయినుండు సవర
సాంధ్య రాగంపుం జలిలోన సమసిపోవ!

పూవుంబందిళ్ళ క్రొందావి పుక్కిలింప
గున్న లేమావి నీడలంగూడి, చైత్ర
కాంతుం బరిణయమాడు వాసంతిలక్ష్మి
అంత మొగిసె శరజ్జాగమమున.

అవియు నివియన నేల రాజాబ్జవదన,
అంతరాత్మ పరిష్ఠుండౌ నదృశ్యుండౌని
యఖిల నక్షత్రచయము కాలానుసృతిని
ఐక్యమైపోవు మూల పదార్థమగును.

జలధి తరంగలు పుట్టుచు సమసిపోయి
మరల జనియించునో జనోహారిణినయన,
ప్రకృతి మార్పులం జెందుచుం బరగుగాని
వ్యయము నుత్పత్తి లేదు మూలాంశమందు.

తండ్రి మరణించెనన్న యాతలఁపోకండె
హృదయమర్మాభి ఘాతమై మెదలుచుండె;
తడవతడవకు జనకుని తట్టితిరిగి
మరణమో కాదోయని యనుమానపడును.

చూపులుడిగిన కన్నులు చూచిచూచి
యూపిరెడలిన కాయంబు నొత్తి యొత్తి
కడకునిస్సంశయంబుగఁ బడఁతిన మ్మెఁ
దండ్రి పరమించెనన్న సత్యంబు నెట్లొ.

కట్టఁ దెగదెంచుకొని యొక్క పెట్టున వెలి
చిమ్ము మందాకినీ ప్రవాహమ్ము పగిది
నింతవఱకును లోలోన నిమిడియున్న
వెలఁదిశోకమవార్యమై విస్తరించె.

కన్నుల బాష్ప బిందువులు కాల్వలుగట్టగ వేడియూర్పులం
గ్రొన్నన బోనివా తెఱ జిగుల్ పసనోడి ఫగుల్లువాఱఁగన్
నాన్న శరీరయష్టి పయినంబడి లేవక "నన్నుఁగూడ నీ
వున్నతలంబుఁ జేర్చుకొనవోయని మాటికివెక్కి యేడ్చెడిన్.

ఎదకృశియింపఁ, బ్రేమమయ మీ జగమన్న తలంపసహ్యమై
మదిఁబొడకట్టఁ; జిక్కువిడుమార్గము లేని సమస్యనా వ్యథా
ప్రదమయి లోకజీవనము వ్యర్థముగాఁ గనుపింప, నాశలన్
వదలిన ముద్దరాలికొక భావముతోఁచె సతర్కితంబుగన్.

తోఁచినను లేచి తరుణిని తోవచించె.
మునుపునొక గొప్పనెత్తమ్ము మునకనుండి
జాఱిపడినంత ముద్దయై చచ్చెనదియు;
తనువువాఁగుట మనచేతి పనియెగాదె!

అనవిని రాసుతుఁడు నెఱగంది యిదేమి లతాంగి యాత్మహ
త్యను దలపోసితేల? పరితాపభరంబుననిట్లు బల్కెనో,
మనసు భ్రమించెనో, విషమమార్గము నేలవరింప? నీకు మీ
జనకుని మానసమ్ము కలుషంబగు దుస్స్మరణంబు నెంచినన్.

చెలియా, యిట్టి నికృష్ట భావముల నీచిత్తంబు దూషింప కా
శలపై ద్వేషముమాని దుర్విధి తిరస్కారంబు సైరించి ధీ
బలసత్త్వంబుల లోకజీవన పయఃపాథోధి తీర్ణంబుగాన్
గలుగున్ జన్మఫలంబు నీకుఁ; బితనాకం బందు శాంతింగొనున్.

బ్రదుకునందు నిదే నీకుఁ బ్రథమదుఃఖ
  మొకటి సహియింపరానిదై యలము కొనియె;
నెలఁత, కాలానుస్మృతిని జీర్ణించు నదియు;
చావునాఁటి నిర్వేదంబు శాశ్వతంబె?

తరుణి, సుఖదుఃఖములయాచితంబుగాఁగ
  వచ్చిపోవును వాసంత వర్షమట్లు;
వనర వ్యర్థంబుగాదె యవార్యవిధికి;
ఎవరు మృతి తప్పుకొనువారలీ జగాన?

ప్రబల ఝంఝూ మరుల్లోల భంగజలధి
  మనుజ జీవిత; మిందనుమానమేల?
తిమితిమింగలభీతి, లోఁదిగకయున్న
జాలకుఁడు ముత్యముల నెట్లుసంతరించు?

మనము నిండువుర మేకమై మనుదుమేని
  బ్రదుకు కోవలు పుష్పాడి శాటలగును;
చాలు చాలింకఁదీఱని సంశయంబు!
చెలియ, సెలయేటిస్నానంబు చేసిరమ్ము.

ప్రతిరోధము దొలఁగిన యీ
యతివ హృదంతరము మెత్తనయి పోవంగా
ధృతిలేని లేఁత కొమ్మన,
నతఁ డెమ్మెయిఁ ద్రిప్పివంచు నట్టులె వంగున్.

లేవలేక లేచి కడకా లేమబుంగఁ
జంక నిడికొని మలయూట చక్కి కరిగె;
ఏమిచేయుచు నున్నదో యెఱుఁగ దిపుడు;
యంత్ర పాంచాలికవిధాన నడుగులిడును.

చూపుమేరకు నెచ్చెలిఁ జూచిచూచి
యూటకాలువ దరిఁజేరియుండు ననుచు
వేగిరము ప్రేత సంస్కార విధులుజరిపె
రాజపుత్రుండు విరిబోఁడి రాకమున్నె.

వ న కు మా రి

౭



జనకుని నిర్యాణంబును
మనమునఁ దలపోసి మాటిమాటికి శోక
మ్మునఁ గృశియించెడు కన్యకు
నను నయవాక్యములు పలుకు నాయువకుండున్.

కొన్ని దినంబులంగడిపి, కోమలి యుమ్మలికమ్ముఁదీర్ప లో
కోన్నత వైభవంబు సరసోక్తుల బోధయొనర్చి, కొంత యా
పన్నతవాపి, యంతిపురిపై బలుకోరిక లుప్పతిల్లు న
ట్లెన్నియొ వర్ణనల్సలుపు నింతిమనంబు కరంగు నట్లుగన్.

తరుణుఁడు పల్కెడు లౌకిక
సరణులు చిత్రములుగాఁగ సకిమదిఁ దట్టన్
విరచింపఁబడిన తాఁచి
త్తరువోయన నిశ్చలముగఁ దా వినుచుండున్.

చిఱుతెమ్మెర కంసమ్ముల
నెఱికలు చెరలాడుచుండ నెలతుక యెటకోఁ
బరుఁగిడు చిత్తము చలన
స్ఫురణము లేకుండు కనులఁ జూచుచునుండెన్.

వెలఁదిసమీప మందునొక వేదికపైఁ బులితోలు పాన్పు నం
జలిత మనస్కుఁడై కడువిచారమునన్ యువకుండు వ్రాలి చిం
తలు బహిరంగ రూపములుదాల్చినవో యన వేడియూరుపుల్
వెలువడ నప్పడంతి యెద వేదన దీర్చు నుపాయమారయున్.

కలఁతంబాసి నెలంత కొంతనడి జాగ్రత్స్వప్నముల్ సీమ సుం
గల వేదిన్ శయనించియున్న తరుణుంగాంచి నివ్వెలోకించి ప్రాఁ
బలికెన్ మిత్రుఁడ, తల్లిదండ్రులు ననున్ వర్జించి కాంతార సీ
మల, నాకంబున కేఁగన్యాయమె భయోన్మాదంబు
నన్నేఁచఁగన్.

గిరులన్ గోత్రైల మేపఁబోవు నెడలం గేలాన్చి చెక్కిళ్లపైఁ
గరుణా వేల్లితబాష్పముల్ దొరఁగగం గౌఁగింట బంధించి ని
ర్భరవాత్సల్యము పొంగముద్దిడుచు నంబంపించుమాతంబ్రియ
మ్మరో! యింకెవ్వారి ముద్దుగొందుఁ బ్రతిసమ్మానంబు
గాంక్షించుచున్.

గిరికూటంబుల సాంధ్యరాగరసముల్, క్రేవన్ దిగంబాఱు ని
ర్ఝర పూరంబుల లీనమౌనపుడు నారాకం బ్రతీక్షించుచున్
సరణిన్ జేచుచునుండుఁ దండ్రి; యిఁకనన్ సంతోషమేపార నె
వ్వరు వీక్షించెదువాడు లేరో? పితతోఁ బాడాయె నేయంతయున్

నీరు వట్టిపోయిన సెలయేటి రీతి
నురులఁబడిన పక్షులగూళ్ళ తెఱఁగు, నాదు
జీవితము శూన్యమయ్యె; ఆశింపు లేదు
పుష్పాదుల యొత్తు పఱుపుల పూలబాట!

అనవిని వీరుఁడంతఁ జెలియం గని యిట్లను; గాంతయేల నె
మ్మనమునఁ జింతవోవ, వినుమా వచియించెద నొక్కమాట; నీ
జనకునికన్న మిన్నయగు చాడ్పున నం దలపోయకున్న, నీ
కనయము మేలుసేయు నొకయర్మిలి నెయ్యునిగా గణింపుమీ.

ఆలవాలంబునం బుట్టియందె పెరిగి
పూవురెమ్మలఁ బొదలెడు పుష్పవల్లి
ప్రక్కవిలసిల్లు తరువునఁ బ్రాకకున్న;
లతలు కాంతలు స్వశ్రేయోల్లసితలెపుడు.

ధరణీపతి యంతిపురమునఁ
బరిచారక లణఁగి మణఁగి పనివినుచుండఁ,
దరుణి, సుఖయింప నర్హవు;
ఉరుకష్టము లనుభవింప నుచితమె, వనులన్.

అనవుడు వీరుఁ, డంగనయు నాతనిగాంచి ప్రమోదబాష్పమై
యను, నరవాసయోగ్యమగు నా నవలోకము నన్నుఁ జేర్చెదే
కనుఁగొనవచ్చునేయచటఁ గానలనున్న మనోజ్ఞవస్తువుల్:
ఇనుఁడవనీ ధరాగ్రముల నెట్టనిరంగులఁ గ్రుంకుచుండునే?

గొఱియల మేఁతకున్ గిరులు కోమలఘాస లతానికుంజ ని
ర్ఝర కలితంబులై యచట రాజిలునే; హరిణీకుమారి కో
త్కరములు నిర్భయాత్మలయి కానఁగనౌనె తృణాంకితావనిన్;
సరసకలా స్ఫుటారవమున న్వెలుఁగు కోయిలలున్నె మావులన్.

ప్రసవకిమ్మీరములు గాఁగఁ బరగులోలు
చెట్టుకొమ్మల మేల్కట్లు గట్టినటుల
నీల నీరదమాలల నెగడుచున్న
యింద్రచాపంబు స్వార్గిక సాంద్రకాంతి.

అని యీ రీతిగఁ గన్యపల్క విని నెయ్యంబాత్మఁ దోఁపంగని
ట్లనియెన్ వీరుడు : ఆ ప్రదేశము ప్రపంచాంశంబె యాటన్ గిరుల్
వనముల్ సూర్యుఁడు చంద్రుఁడుంగల; రిఁకేలాతర్కమం దెన్నియేన్
ఘనసౌధంబులు సౌఖ్యసంపదలు కాంతాగల్గునశ్రాంతమున్

నాతో నీవరుదెంచినం, గమలి నీ నాశంబు లంమ్రంచుచున్
మేఁతల్మేయు మరాళబాలికలు, నున్మీలత్సరోజంబులం
బ్రీతింగూర్చు సరోవరంబులు, ఫలోపేతామ్ర శాఖుల్, సరి
త్పాతంబుల్ కుసుమాభిరామ లతికోద్యానంబులుంజూపుదున్

నవరత్నఖచిత సుందరహార భూషలు
ధరియింపఁగలవు చిత్తంబు బడిని ;
చంద్రశిలా రమ్య సౌధభూమికలందు
వెన్నెల విహరింతు వేడ్కకొలఁది ;
జాళువాబంగారు జరియంచు మేల్పట్టు
పుట్టముల్గలవందుఁ బూవుఁబోఁణి ;
మదిగోరినట్టి మేమధురాసవంబైన
నాసదీఱు కొలంది నానఁగలవు ;

తరుణి; త్రుటిలోన నీ జీవితంబు మాఱి
సకల సామ్రాజ్య ధూర్వహాత్యున్నత లేంద్రు
పట్టమహిషి వౌదువు; భగ్న పర్ణశాల
నొంటి నివసింపనేల యీ కంటకోర్వి

నావుడు, కన్యకామణి మనంబున నించుక చింతచేసి నే
నీ వనసీమఁబాసి యిపుడెమ్మెయిరాఁగల, జన్మమాదిఁగా
నీవిధిఁ బర్ణశాల వసియించుచు గోత్రలమేసికొంచు నిం
దే విహరించుచుందు గిరులెంతయు నాకుఁబ్రియంబుగూర్పగన్

జనక చితి భస్మధూళిఁ బావనములైన
కాన నోర్వల విడనోప గడియవైన;
హర్మ్యమందు శోకమ్మున నడలుకంటె
శాంతిదాయక కానన స్థలమె మేలు.

అనవిని చిత్తంబున మే
కు నెరిమిన యటులఁగలంగి, కోమలిఁగని యి
ట్లనియెనుగాంతుడు; రవయేన్
వినవునగదా యెంత నేను వేడినగానీ.

తెలియక యంటివేమొ హాలతీ, జగతిన్ జనియించుటెల్ల ని
శ్చల బహుభాగ్యభోగములు సమ్మతిమె భుజియింపనేగదా!
లలితసుమంబు కాననతలంబునఁ బుట్టి జనోపభోగ్యమై
వెలయక వాడునట్టు లడవిం గృశియింపఁ దలంపఁ బాడియే.

మనదగు జీవితంబు, ఘనమార్గమునన్ దిగజారి దిక్కులె
ల్లను నిజకాంతి హేమరుచులన్ వెలిగించి క్షణంబులోపలన్
మనిగెడు నుల్కరేఖయనుమాట యసత్యముగాదు; కావునం
దనువునఁ బ్రాణముండగనె తన్విరో, సౌఖ్యములందమేలగున్

అనవుఁడు, యోచన మెయిన
వ్వనితయు మృదుమధురసరణి వాకొనెనిట్లు; ఏ
వనుల వసించియు మిత్రోడ,
గనకుందుమె యట్టి సౌఖ్యగతులు ముదానన్.

అకలుష నిర్ఝరీజలరసాయనముల్, కిసలోజ్జ్వలల్లతా
ప్రకరములుం దృణోద్వలనుఁ గాపు కురంగకుమారి హేమర
త్న కలిత పంజరాంతరము సన్నివసింపగఁ జేయురీతిఁ గొం
కక యవరోధ సౌధమునఁ గట్టగ నెంచితె నన్ను నిచ్చలున్.

అప్పుడవిచ్చి తావులను నల్లనఁ జల్లుసరోజ షండముల్
గుప్పునఁ జేరి షట్పదము గ్రోలుమరందము; కృత్రిమంబుగా
జొప్పెడు పూవమూల్యమయి యుండియు నేమి గ్రహింప
నందు లం
జొప్పడునే మధువ్రతము చూఱలు గొట్టెడుకమ్మఁ దేనియల్.

పుట్టిననాఁటఁ గోలెఁ దరుపూగము నీడలు విశ్రమింపఁ గం
గొట్టములై చెలంగ వనిగొజ్జెల మేపు ప్రీతిగా, రసం
బుట్టఁగ వేణుగానముల నోపినయట్లు లొసర్చికొంచు నా
యట్టి కుమారి నేనయని యూహించుచుంటఁ బ్రభాతవేళలన్.

శ్యామలోర్వీ ధరంబుల సాంధ్యవేళ
జలధరాచ్ఛాదములపైని నలమికొను
కలిత కిమ్మీర వర్ణంపుఁ గాంతులకును
సకల సామ్రాజ్యసౌఖ్యంబు సాటియగునె?

సరసి మృదుపాకలగ్నమై తరఁగలందు
బాళిఁ జెరలాడు కమలినీ నాళమేల
పెఱికినాఁ డెదు మోహానఁ బెరటియందుఁ;
జావకయ్యది బ్రతుకునే సదమలాత్మ.

నను నొంప నీ యభీష్టం
బని తలఁచెదవేని నేఁడె యీ నరవాసం
బునకు ననుం గొనిపొమ్మా
యన నచ్చెలి, కాంతుఁడనియె నాశ్చర్యమునన్.

ప్రాణసమాన, నీదయినభావము నే నెఱుఁగంగఁ జాలమిం
జోణిమి దక్కి పల్కితిని, భూరిసుఖంబులు రాజ్యమేని త్వ
త్ప్రాణ సురక్షణార్థమయివాయుదు, నీకొకకీడు సల్ప హృ
త్కోణమునం దలంచెదనె? క్రూరుఁడనేయిటు కష్టపెట్టగన్.

అదియేమో నినుగాంచ నాతలపు లత్యంతంబుఁ బ్రేమాంకురా
స్పదమై పూర్వముచెల్మి యున్నటులఁజెప్ప న్నానియిచ్ఛా
లతల్
మదిలో నల్లడనల్లువాఱె; నిఁకనిర్మానుష్యమౌ కాన నో
సుదతీ, యొంటిగనిన్నువీడి చని యెచ్చోనైన జీవింతునే?

అనవినిచాన, లోననురియాడెడు రాగరసప్రవాహ వీ
చినిబిడ శీకరప్రతతి చిప్పిలెనో కనుదమ్ములందు నాఁ
దొనఁకెడు సమ్మదాశ్రువులు దూలగఁ బయ్యెదనద్దికొంచు ని
ట్లనియె నవీనవాంఛలు హృదంతరమందు ఖదంబు ద్రొక్కగన్.

ఖగముల్ నీడములందు జంటలుగ నెక్కొలంబు భాసించు నిం
పుగ, నట్లే మనముందమీ సుమలతాపుంజాలయంబుల్ సరిన్
సొగసుల్మీఱంగ విశ్రమస్థలములై, ఝుమ్మంచు నిత్యాపగాశై
ల గళన్నిర్మల నిర్ఝరీ ప్రకరమాలాపింప రాగంబులన్.

హరినీలంబుల హీరము ల్వొదివి నట్లాకాశ దేశంబు భా
స్వర నక్షత్రములన్ వెలుంగఁగ శరచ్చంద్రుండుదూఁగాడు కం
ధర పర్యంక ముడిగ్గుచుండ, మది నెన్నన్ రాని మోదంబునన్
సరసీ సైకతసీమలందు మునుసంచారంబు గావించితిన్.

పవమాన చలిత పత్రా
రవములు సెలయేళ్ల గానరావము దక్కం
బ్రవిమల రజనీ శాంతత
కువిభంగము లేదుసరసి కూలము లందున్.

ఆనంద పరవశనైన నాగానంబు
పవనకంపిత పర్ణరవమునందు ;
ఉన్నట్టులుండి చెన్నొలయంగ సెలవులం
దులకించు నవ్వు వెన్నెలయందు ;

నిశ్చలజ్యోతియై నిర్మలంబైన చి
త్తము నిశాగర్భ శాంతత్వమందు ;
మై మఱచి నటించు మంజుల క్రీడలు
సరసీ తరంగ లాస్యముల యందు ;

ఐక్యమైపోయి వ్యక్తిత్వ మంతరించి
యఖిలవస్తు చయాంతస్థ నైతినన్న
వింతభావమ్ము లోలోన విస్తరింప
నిర్భరానందముననుంటి నిశనుక్షణము.

నీవిచ్చో నివసింప నిష్టపడినన్ నిత్యమ్ముఁ దత్ప్రాంత సే
వావిద్యోతిత మానసాంబుజులమై ప్రాభాత నీ రేజ షం
డా విఖ్యాత సుగంధ గంధిల తుషారార్ద్రా నిలాంకూరమ
వీవంగన్ విహరించుచుండెదము సంప్రీతిన్ వనీ వీథులన్.

జనకుని యట్టులంత్యమున సర్వమువీడి ధరాతలంబునన్
మనవగు పేరులెవ్వరు మనంబున నెంచని రీతిఁగాల వీ
థిని మన యంఘ్రి చిహ్నములు తేరనియట్టుల మృత్యు
సూత్రలం
బనమునఁ ద్రెంచిపోవుదము స్వర్గముసేరఁగనోయి మిత్రమా

అనవుడు, పలుకక కొంగొంచుచు
వనితకుఁ బ్రాగ్వృత్తాంతంబు వచియించుటకుఁ
మనమునఁ గోఁపక మీసము
మొనమునువ్వుచుఁ గ్రిందినాపు మొనయుఁగనుండెన్.

తరుణియు జనకుని నామ
స్మరణమ్మున నూర్ణచింత మది నేకీయఁ దాఁ
తగలుగఁ గన్నుల బాష్పము
లురలఁగఁ గేలఁ బుడకేఁగుండు నొరగనిలిచెన్.

వ న కు మా రి

౮

ఇరువురు రేయుంబవళులు
తఱుగని సంభాషణములఁ దవిలి దినంబుల్
జరిపిరి ; తరుణికిఁ గ్రమముగ
నెఱుకపడెన్ లోకవిషయ మిట్టిదియనఁగన్.

చెలి మనము ననుసరించుచు
మెలఁకువఁ దనదృక్పథంబు మేకొనునటు లం
గొలఁదిగ యువకుఁడు యత్నము
సలుపుచు నొకకొంత జయము సంపాదించెన్.

సరససల్లాపముల వాంఛ సందడింప
ప్రణయమాధురి చూపుల బయలుపడఁగ
నెదతలంపులు మాటలై పెదవి విడని
జంకు గొంకులనుండిరా సకియనతఁడు.

తరుణి జరఠాంశుమండలి
యొర పులకన్ నీలగిరుల నునుపులు పూసెన్
గరువలి పూవులు రాల్చెడు
తరుపుంజముపట్టు స్వర్గ తలమటులుండన్.

తరుణ మరకత చూర్ణంబు పఱచినటుల
లేఁత పచ్చికల విలసిల్లి ప్రీతిగొలుపు
చల్ల నెట్టునఁ గూర్చుండి చానతోడ
రమణుఁ డిటువల్కెఁ బ్రేమసౌరభ్య మొలయ.

అళిపత్త్రాహతి మొక్కవోవని మనోజ్ఞాంభోజ లావణ్యముం
దోలఁగం జేసెడు నీదుముద్దు మొగముం దోరంబు వీక్షింపనో
లలితాంగీ, ప్రణయార్ద్రమౌచు రసవాల్లభ్యంబు సం బొంగుని
చ్చలు నా చిత్తము ; పూర్వకర్మఫలముల్ సంబంధ
బాంధవ్యముల్.

నిశఁదమంబులడంచ వెన్నెలల కందు
గున్నపొదరిల్లు వలపింపఁ గొమరుపూవు
లటులఁ బురుషుల జీవితం బలరఁ జేయ
స్త్రీల నిర్మించెను విరించి సృష్టియందు.

మనుజుం డేమయి యెట్లుపోవునో గదా మాధుర్య ధుర్యాంగనా
జనసాంగత్య సహాయతల్ దొలఁగినన్! సద్భావముల్ మానిదు
ర్జనుఁడై ఘాతుక సత్త్వమ్ముల నహోరాత్రంబులుం గ్రూర వ
ర్తనమే వృత్తిగఁ గర్కశాత్ముఁడయి నిందంబొందు నేమో చెలీ.

ప్రేమకు జన్మస్థానము
లై మెలఁతలు కటికవాని యాత్మను నైనం
గోమల కరుణాంకూర
స్తోమము మొలపింపఁగలరు శుభదృష్టులచేన్.

సలిలప్రవాహ వీచీ
చలితంబు తృణద్వయంబు చాడ్పున మనమో
చెలియా, దైవ ప్రేరణఁ
గల సితిమీ వనులఁ; గౌతుకంబగు నిదియున్.

అనవిని కాంతయిట్లనియె : నక్కజమయ్యె నదోయనూహ్యకా
మన, గురుతింపరాని రసమాధురి నా యెదలోఁ జిగిర్చెనిన్
గనినను, మాటలాడినను, గాయమునంటిన సంతసంబు గూ
ర్చు; నననుభూతపూర్వమిది; సూ రెలనుండు న కాంక్షి
తంబుగన్.

తరుణి జరరాంశుమండలి
యొర పులకుఁ నీలగిరుల యుడుపులు మూఁకఁ
గరువలి పూవులు రాల్చెడు
తరుపుంజముపట్టు స్వర్గ తలమటులుండఁ.

తరుణ మరకత చూర్ణంబు పఱచినటుల
లేఁత పచ్చికల విలసిల్లి ప్రీతిగొలుపు
చల్ల నెట్టునఁ గూర్చుండి చానతోడ
రమణుఁ డిటువల్కెఁ బ్రేమసౌరభ్య మొలయ.

అళిపతంగాహతి మొక్కవోవని మనోజ్ఞాంభోజ లావణ్యముం
దొలఁకించేఁడు నీదుముద్దు మొగముం దోరంబు వీక్షింపనో
లలితాంగీ, ప్రణయార్ద్రమాచు రసవాల్లభ్యంబు నం బొంగుని
చ్చలు నా చిత్తము; పూర్వకర్మఫలముల్ సంబంధ
బాంధవ్యముల్.

నిశఁదమంబులడంచ వెన్నెలల కందు
గున్నపొదరిల్లు వలపింపఁ గొమరుపూవు
లటులఁ బురుషుల జీవితం బలరఁజేయ
స్త్రీల నిర్మించెను విరించి సృష్టియందు.

మనుజుండేమయి పోల్చుపోవునో గదా మాధుర్య ధుర్యాంగనా
జనసాంగత్య సహాయతల్ దొలఁగినన్! సద్భావముల్ మాని దు
ర్జనుఁడై ఘాతుక సత్త్వమట్టుల సహోరాత్రంబులుం గ్రూర వ
ర్తనమే వృత్తిగఁ గర్కశాత్ముఁడయి నిందంబొందు నేమో చెలీ.

ప్రేమకు జన్మస్థానము
లై మొలఁతలు కటికవాని యాత్మను నైనం
గోమల కరుణాంకూర
స్తోమము మొలపింపఁగలవు శుభదృష్టులచేన్.

సలిలప్రవాహ వీచీ
చలితంబు తృణద్వయంబు చాడ్పున మనమో
చెలియా, దైవ ప్రేరణఁ
గల సితిమీ వనులఁ; గౌతుకంబగు నదియున్.

అనవిని కాంతయిట్లనియె : నక్కజమయ్యె నెదో యనూహ్యకా
మన, గురుతింపరాని రసమాధురి నా యెదలోఁ జిగిర్చినిన్
గనినను, మాటలాడినను, గాయమునంటిన సంతసంబు గూ
ర్చు ; నననుభూతపూర్వమిది ; సూ రెలనుంచు నకాంక్షి
తంబుగన్.

ఇంతవఱకుఁ బ్రచ్ఛన్నమై యెఱుఁగఁబడని
భావవిప్లవమెద్దియో ప్రస్ఫుటించె;
శాంతమైయున్న మన్మన స్సరసిలోనఁ
జెనుతుపాను కరళ్లు తుంపెసలు గొట్టు.

ఇట్టి తహతహ కెయ్యది హేతువంచు
డెందమును నేను ప్రశ్నించు కొందుగాని
యొక్కమాత్రైన రాదుప్రత్యుత్తరంబు!
దానినూహింపఁగలవె నీవైన సఖుఁడ!

తరుణి ముద్దరాలి తనమున కొక్కింత
కనికరించి యిట్టులనియె నతఁడు;
సహజమైనప్రేమ సంస్పర్శ నీయందు
నభినవానుభూతి యంకురించె.

బాల్యమంతరింపఁ బ్రణయమోహనమైన
యౌవనంబు తోడ నవతరించె;
కొమ్ముపుట్టు తఱిని గ్రొత్తసంచలనంబు
పొదలుగాదె దుప్పికొదమ కతివ.

తెలియవుమున్ను నీ హృదయదేశము నందిటువంటి వింత శ
క్తులు జనియించునంచుఁ ; గొలదుల్ గనఁజాలక యుంటి
వేమొ ; పూఁ
గలికయు భావి విస్ఫుట వికస్వరతంగని సౌరభంబు ని
చ్చలుచిలికింతునంచెఱుఁగఁజాలునె చైత్రముడాయునంతకున్.

పూలకారురాకఁ బుష్పించె మల్లిక ;
తుమ్మెదలకుఁ దావిదూతి యయ్యె ;
ప్రకృతిసిద్ధమైన ప్రణయ మార్గంబిది ;
తప్పికొనగ నెవరి తరము సకియ.

జలధిఁ ద్వీపమునం దెడారుల ధ్రువ ప్రాంతంబు లందైన ని
ర్జన కాంతారములందుఁ గాని యెటనేం, బ్రాయంపుఁ
బూబోణి యుం
డునా యచ్చోటనె యుండు డెంద ; మటనుండుఁ బ్రేమ;
పెఁజాతిమ
ధ్యను గప్పఁ జలముంచు నావిధి కసాధ్యంబెద్ది విశ్వంబునన్.

అని యువకుఁడు వచియించిన
నిన రశ్మికి మంచుముసుఁగు లెడసిన భంగిన్
మనసు ప్రసన్నము కాఁగా
వనితకుఁ గన్పట్టె భావిపథ మద్భుతమై.

క్రొత్త యాసలు లోలోనఁ గోరగింపఁ
జెలియవదనంబు కొంగ్రొత్త చెలువుగనియెఁ,
సరసుఁడా మార్పునకు సంతసంబుఁ బొంది
యనియెఁ బ్రియురాలి భుజముపై హస్తముంచి.

కాని మఱొక్కమాట : నినుఁగాంచిన దాదిగవీడి పోవఁగన్
మానస మొప్పదేమొ ; వనిమాపరివారము నన్నుఁగానకే
నేనెట కేఁగితోయని యనిశ్చిత బుద్ధిఁజరించుచుండు నో
చాన, యెఱింగివత్తు ; ననుసంశయమెంతయుఁ దీవరించెడిన్.

అనవుడు కన్యక విస్మయ
మున నిట్టులఁబల్కెఁ : నేమి, మునునొక్కఁడవే
వనికరుదెంచితివని నే
ననుకొందు ; నిజంబుసెప్పుమా ప్రియసఖుఁడా.

నావిని కాంతుఁడిట్లనియె ; నాతుక, నే మృగయా వినోద చిం
తా వివశుండనై వనులదవ్వుల బోయల నిల్పియొంటిగన్
ద్రోవను బట్టిపోవ నెటనో సరి మార్గముదప్పి చీఁకటిన్
రా వని నిన్నుఁగంటిని ధరాధర పార్శ్వముఁ జేరుచుండఁగన్.

ఇఁక గొంతసేపు కానన
నికట తలంబులను వెదకి నే మృగయుల నూ
రికిఁ బంపించి యమాత్యున
కొకవార్తను బుచ్చివత్తు యువతీ, యనినన్.

తరుణికి నీ యుదంతము వెతంబురికొల్పెను; నిన్ను వీడి యొం
టరిగఁ గుటీరసీమ మగుడన్ వసియింపఁగనౌనె; మాటికిన్
మెఱయును నాన్నపైఁదలఁపు;మిత్రుఁడ,వచ్చెదనీకుఁదోడుగా
దిరుగుచుఁ, గాననంబుల నదీపులినంబుల భూధరంబులన్.

చెలియిటులేలసంశయము చెందఁగఁ, గొండల ముండ్లఁ దొంకలం
బలుమఱుఁ గ్రుమ్మరంజరణ పల్లవముల్ కసిగందు; శుష్కమై
బలము దొలంగియున్న తనువల్లి శ్రమంబున కోర్వదంచుఁ, జె
క్కులఁ జిబుకంబుఁ జేనిమిరెఁ గొమ్మయుఁ జక్కిలిగింత
నవ్వఁగన్.

తిరిగివచ్చెద రాత్రికే తియ్యబోణి
వేటబోయలఁ గనుఁగొన వీలుపడిన;
నిన్ను విడనాడ నాకొక్క నిమిషమైన
నెడఁద కుదురుగ నుండుట దేమిమాట!

అనవిని సమ్మతింపఁ దరళాక్షియుఁ గాంతుఁడులోనిప్రేమ గు
ప్పున నెగదట్టెనోయనఁగఁ బొల్పగు నెచ్చెలి యోష్ఠపల్లవం
బునకు నిజోష్ఠముం గదిపి మున్నడి బాహులఁ జాపి కౌఁగిటం
గౌనె ఘనసాత్త్వికోచ్ఛ్వసితఁ గోమలినుల్లము పల్లవింపఁగన్.

ఎంతసేపిట్టులుండిరో యెఱుక పడక
యిరువురన్యోన్య నిశ్వాసపరిమళంబు
లానుచానంద పారవశ్యముననుండఁ
దనకుఁదానుగ బాహుబంధంబు సడలె.

నేఁదలఁపలేదు నీవు వాంఛింపలేదు
ఎటులనీసేఁత సడచెనో యెఱుఁగలేము!
చటుల ఝంఝా మరుద్ధూత జలదలవము
పగిదిమన్మనస్సంయమ మెగిరిపోయె!

తలకుమించిన సుడిలోన దవులుకొన్న
యపుడు నేనననేమి నీవైనఁగాని
తాళుకొని గట్టుచేర సాధ్యంబె చెలియ ;
ఆదిమ పశుత్వ మొక్కఁడప్పుడాజ్ఞ వినదు!

అని కాంతుఁడనఁగ వనితయు,
మనమున, వర్ణింపరాని మధుర స్ఫురణల్
అనుభూతమాట పరవశ
తను మౌనంబూని కొంత తడవటులుండెన్.

మారుతచాలితంబయిన మంజులవల్లికయో యనంగ శృం
గార శరీరకొంతవడి కంపిలి యర్ధనిమీలతాక్షులం
గూరిన మాంద్యముం దొలఁగి కుంతలముల్ సరియొత్తి
కొంచు నా
వీరునితోడ నిట్లనియె; వే యరుదెంతువె సంజకీవలన్.

వీరుండటువలెకాకని
సారసలోచనను వీడి చనుదెంచుచుఁ బ
ల్మాఱును వెనుకకు ముందుకుఁ
దారుచుఁగను చూపుదాఁటెఁ దద్వనసీమన్.

యువతియుఁ జెట్టుపజ్జఁగుసుమోజ్జ్వలమాసెలగొమ్మఁబాణి ప
ల్లవమునఁబట్టి నెన్నుదుట లాస్యములాడు శిరోజమాలి కం
జెవులకునెట్టి, పూరసముఁజిల్కు సమీరము వెంటనంటు భృం
గవిసర మట్టులంబ్రియుని గాంచగనేఁగు నిరీక్షణావళిన్.

వెనుక మరల్పులేక పలవించుచు నెట్టకునేని లోనికిం
జనఁ దమకించెఁగాని తనస్వాంతము కాంతునియందు లీనమై
తనరుట నెట్లుచూచినను దన్వీకినాతని సుస్వరూపమే
కనఁబడుఁగా; వియోగమునఁ గాంక్షయుఁ బ్రేమయు
మల్లడింపవే.

తటుకున నిల్లుసొచ్చి క్షుభితంబగు చిత్తమునన్ మరాళ సం
త్రుటిత మృణాళమట్లు వసిదూలిన యంగముతోడ వేదిపైఁ
గుటిల శిరోజపందుకొని కోర్కెలు క్రేళ్ళుఱుకన్ భవిష్యద
స్ఫుట నిజదిష్టమాత్మఁ దలపోయుచునుండెఁ దదేకచిత్తయై.

ప్రతినిమేషము చెలికి హృద్భవనమందుఁ
గ్రొత్త కిటికీలు వాకిళ్లు గోచరించె;
నింతవఱకుఁ దమచ్ఛటా క్రాంతమైన
మూలలెన్నొ బాహ్యాంశులఁ జాలవెలిగె;

ఇన్నియేండ్ల జీవితయాత్ర నెఱుఁగనట్టి
మానవత్వ రహస్యముల్ మదికిఁదోఁచె;
పుట్టు గ్రుడ్డికిఁ జూపులు పుట్టినటుల
వింత లోకంబులోనున్న విధముగాంచె.

నవకపు సాంధ్యరాగ కిరణంబులు చూరుల నల్లువాటి లోఁ
దవిలి కుటీరకుడ్యములఁ దామ్రసుమావళి జాలెగట్ట నిం
తవఱకదేలరాఁడొ, వనిఁదప్పెనొ మార్గము కాంతుఁడంచుఁ ఆ
యువతి విదీర్ణభావయయియుంటఁ దమిస్రము నిండె నల్గడన్.

పూవ్రుఁబొదరింట నిండారఁ బూచి క్రొత్త
పరిమళంబులు వెదచల్లు ప్రసవమొండు
గాలితాఁకున ముండ్లలోఁ దూలినటుల
అతివ హృదయంబు శోక సంపతితమయ్యె.

జనకుఁడు లేఁడు; కాంతుఁడను సంజకు రాఁడు; తమో
వితానముల్
దనరెను దిక్కులందు; మది దాపము వోదు; కుటీరమందు నెం
దు నెగడు శాంతికిం బొలఁతి దుఃఖరవంబె విభంగహేతు, వ
వ్వని నిశ నొంటిగా నెటుల వాసము సేయును గాంతచింతతోన్.

తనమనసు కలఁగియుండుట
వనితామణి పవనచలిత పర్ణరవంబుల్
వినఁబడ వచ్చెను నాప్రియుఁ
డని చూచుచునుండుఁ దమిని ద్వారమువంకన్.

ఇదివఱకెల్ల వేళల న్మృగేక్షణ మోహానునంటియుంటఁ దా
నెదఁ దలపోయెదయ్యెఁ బితయేగినలోపము ; నిప్పుడన్ననో
పొదలెడి భీతిమైఁ దనదుపూర్వ చరిత్రము సంస్మరించి యా
పదలను జిక్కికొంటినని పల్మఱు నుమ్మలింకంబు నొందెడిన్.

చెలియ మనంబు పూర్వమటు చెన్నలరారుటలేక ఘర్షణా
కుల బహు విభ్రమాశ్రయతఁ గుందుచునుండె నిరంతచింతలన్;
లలితసుమాంగి; లోకకుహనా గతులన్ మతిలేనిముగ్ధ, య
క్కలికి, హృదన్మనోవ్యథల గాఱియకున్ సహియింపఁజాలునే?

హేతువిజ్ఞాన పతితమౌనాత్మమనము
ప్రతినిమేషముఁ జిత్రించుఁ బ్రచురవివిధ
భీకరాకారముల భావ విగ్రహములఁ
బాహిరంబైన నిస్వాన వర్ణయుక్తి.

అరరే, జీవితచిత్రవైఖరి! త్రుటిన్ హర్షంబు శోకంబగున్;
భరమౌ శోకము హర్షమౌను! సుమనోవల్లీ మనోజ్ఞాంగి, సుం
దర పద్మాయతనేత్ర, నీలకచ, విన్నాణంపు బింబోష్ఠి, య
ద్దిర! యున్మాదిని నా వికీర్ణకచయై దీనాస్యయై చూపడున్.

నిదుర పట్టియుఁబట్టక సుదతికపుడు
చిత్రచిత్రాకృతులు స్వప్నసీమఁ దోఁప
నుల్కిపడిలేచి యొంటితానుంట యెఱిఁగి
గాలి గర్భాన నేడ్పులుగరఁగఁ బొగిలె.

కడకేటులో ప్రభాతరమకాంత నెగుల్గనలేక శాంత ముం గుడుపగవచ్చుచున్నదని కూరిమిఁదెల్పు సఖీజనంబు నా వడి నరణాంశు మాలికలు పర్ణగృహంబు నలంకరింప న ప్పడతుక మేలుకాంచి కుటిపార్శ్వవనిం బ్రియురోయుఁ
దెంపునన్.

మారుతోద్ధూతమై నభోమార్గ మందు
సుడియు శుష్కచ్ఛదంబునా సుందరాంగి
యేఁగుచుండె గమ్యస్థల స్మృతియలేక
దైవమీడ్చెడు కానన స్థలులకెల్ల.

జాలున్ జప్పలు కంటకంబులు తృణాగ్రంబుల్ పదాబ్జంబులన్ డీలంజేయ సహస్కరుండు నడిమింటింజేరి తీండ్రింపఁగం గాలుంబెట్టక లేక, ప్రేయసుని యిక్కల్ గాంచలేకెంతయున్ రోలంబాలక, చెట్టునీడఁబడియాక్రోశించుఁ జేరెల్గునన్.

కాంతుఁడ, యెట్లుపోయితివి, కానలనన్విడనాడి, సంజకీ
ప్రాంతము చేరవత్తుననిపల్కియు, నొంటరినైన నన్ను ని
ట్లింతయుఁ గష్టపెట్ట మదియెట్లుసహించె; శిరీషపేశల
స్వాంతుఁడవన్న నాతలఁపువట్టిదియయ్యె; భ్రమించితింగటా!

విరహమనార్తిదాయకము వీడకనిం దలపోయుటన్ మనో
హరుఁడ, కఠోరకంటక సమాకులమైన గులాబిపూఁబొదం
జొరఁబడి మంచుతుంపురులుజొబ్బిలుపుష్పముఁబొందురీతి; ప్రే
మరసమునింపి పాత్రఁగను మాటుగ దాఁచెద వేల క్రూరతన్.

జనకుని నిర్యాణంబును
నినుగాంచుటయుం దలంప, నిద్దురలోనం
గనులకునిజమై గనఁబడి
కనువిచ్చినయంతమఱుఁగు కలలటుదోఁచున్.

అనియిఁటుచింతచేసి, చెలియంతటఁ గాంతుఁడు పర్ణశాలకుం
జని తనువేచుచుండనని చయ్యనలేచి కుటీరసీమకుం
జను; నటనెవ్వరున్ మెదలుశబ్దముగానక భగ్నవాంఛలన్
గొనుఁగుచుఁ బోవుచుండు నెటకోపటుశోక విపాటితాత్మయై.

ఒకనాఁడు గిరికూట నికట గహ్వరముల
సానుభాగంబులఁ జక్కఁజూచు;
ఒకనాఁడు భీతిదాయక కాననముఁ జేరి
త్రొక్కనిదారులు త్రొక్కి వెదకు;
ఒకనాఁడు నిర్ఝరీ సికతాతలంబుల
కేగిఁపాదాంక పరీక్ష సేయు;
ఒకనాఁడు పిత చితియొద్దనె కూర్చుండి
కన్నీరు కాల్వలుగట్టఁ బొగులు;

తల్లి బాసిన లేఁజింకపిల్ల యటుల
దాను మెట్టని కాననస్థలము లేదు
నాఁగ వెదకియుఁ బ్రియునిగనంగ లేక
ఖిన్నమానసయై యేడ్చుమిన్నుగనుచు.

దినదినమిట్టులఁ గాంతా
రనగములన్ వెదకివెదకి రాత్రియుఁబవలున్
మనము గలంచెడు చింతా
ఘనశల్యమునం దొలంగఁ గలికి బెడంగున్.

నీరునన్నంబు విడనాడి నిదురమాని
విరహశోషిత చిత్తయై తరుణి యపుడు
చేత నాచేత నజ్ఞాన సిద్ధిదొఱఁగి
పలుకసాఁగె మనోవ్యథ పక్షులకును.

కలరవ కోమలంబగు వికస్వర సుస్వరమెత్తి నీ హృదిం
గల సరసానురాగమెసకమ్ముగఁబాడెద ; విట్టి విద్య నెం
దుల మునునభ్యసించితివి : దుఃఖనిమగ్నను జేయు ప్రేయసుఁ
డలనడఁడే మొనీకును బికాంగన, పల్కుమముద్దుగుల్కఁగన్.

నీ సంతోషమునన్ శతాంశమయినన్నిత్యమ్ము శిక్షించు మో
వాసంతంబ, మనోవిషాదపథముల్ వర్జించి, కాంతారసం
వాసోద్బుద్ధమదీయ గానలహరీవ్యాసంగ హృష్టాత్మనై
నీ సఖ్యంబునఁ గాలముంగడుపుదున్ స్వేచ్ఛాప్రకారంబులన్

అనిల హతింజలించి యనయంబును డోలిక యట్టులూఁగు కొ
మ్మను బసికందునుంచి మృదుమంజుల గానముసేయు శారికా
నను విధి నీదు గర్భముననాఁడె జనింపఁగఁజేసియున్న మో
హన వనవీథులం దెగురులాడుచు నుందునుగాదె మీవలెన్.

నిర్మలనిర్ఝరంబ. రమణీయ కలాస్ఫుట గీతికా స్వనం
బర్మిలిఁ జేయుచున్ గిరి తటాగ్రములం బ్రవహించుచుండు, వా
మర్మముఁ జెప్పి నీ యుదరమధ్యమునన్నను జేర్చుకొమ్ము; త్వ
చ్ఛర్మద గర్భశీతలత సంతతశాంతికరంబ యాత్మకున్.

అనుచు విషాదతప్తయయి యా సుకుమారి నిషాదబాణ సం
జనిత నితాంత బాధఁ బెలుచం బతితంబగు హంసియట్లు దాఁ
జని యొక పూవుటొడ్డి విశాల తృణాంకురశయ్యపై శయిం
చెను నిజజీవితాగ్రమునఁ జెన్నె తనో కడసారి తారనాన్.

పోలు బహిఃప్రపంచమునకుం దన కుందెరచీరగాఁగఁ బిం
జర జరఠచ్ఛదంబులును, జంపుగఁ బుష్పోడిపైన రాలినం
బుడడనొప్పె, శాపమునఁ బుష్పసమాధి నిలీనయైన య
చ్చర పువుఁబోఁడితోఁ జెలి, లసచ్ఛటులాలక గుప్తపాలయై.



వనకుమారి

౯

వేటాడుచు మృగయులు ఘో
రాటవి నరపతినిగాన కడలుచునాయా
చోటులు లోయలు భూ భృ
త్కూటంబులు వెదకి జాడగూడకయున్నన్.

వేట తమకమ్మునన్ రాజువీడి మనల
వనులలోఁ గ్రూరమృగముల వాతఁబడెనొ,
గాకయుండిన నెందేని గానరాఁడె
యనుచుఁ బలవించి పరివారమేఁగెఁ బురికి.

నృపకుమారుండు మృగయుల విపినమందు
వెదకివెదకియుఁ గనలేక విసుగుఁబొంది
పర్ణశాలకు మరలుచుఁ బథముదప్పి
క్రుమ్మరుచు రాత్రిఁబుచ్చెనా కుధరములనె.

చని సరిదారిఁగాంచి విలసత్తరుణార్క మయూఖమాలికా
జనిత సువర్ణకాంతుల పసల్ కిసలంబులఁ బ్రోదిసేయుచోఁ
గనె ఖగవర్జితంబయి వికాస విహీన కులాయమట్టులం
దనరు కుటీరసీమ నతిదారుణశోక పరీతచిత్తుఁడై.

ఇంతకుమున్నే ప్రేయసి
కాంతుఁడు రాఁడనుచు నిబిడకాంతారములం
జింతమెయి వెదకఁ బోవుట
నింతినిగనఁడయ్యె ధారుణీశ సుతుండున్.

కనక యిదేమి కాంత యిటఁగానఁగరాదు, ప్రదోషవేళ దాఁ
కను నను వేచి వంచకునిగాఁ దలపోసి, హా! నిరాశయై కడున్
వనరి ప్రపంచ జీవనము వాయుటె శాంతి కరంబటంచు నే
వన తరువాటికా లతల బంధములం ద్యజియించెనో మెయిన్.

అటునిటు పాఱఁజూచుఁ జెలియా, చెలియా యనుచెట్ల నీడలం
జటుల లతానికుంజముల చక్కి నిగాంచు, విషాదబాష్పముల్
తటుకున రానడంచు విదితంబుగఁ జేతులుదట్టు వీరుడు
త్కట రవమేర్పడం బిలుచుఁగాంతఁ గనుంగొన లేక దీనుఁడై

వెలఁదియును దాఁ బరస్పరాన్వేషణంబు
సేయుచును దుర్గమారణ్య సీమనొకరి
కొకరు వోయిన మార్గమ్ము లూనరుపడక
తిరుగుచుండిరి వెతఁగొన్ని దినములిటుల

కుసుమాప చయమునకుఁ దరలెనోయని
నవలతా కుంజంబు దవిలిచనును;
అట లేకయున్న మిక్కుటమగు చింతతో
మరలి, నీరాడఁబోవు రమణి యని
నిర్మల నిర్ఝరీనికట సైకతముల
కేఁగి వీక్షించు; నందెందు లేక
యున్న, వృద్ధుని చితియున్న వాటిక కేఁగి
అటనైనఁ గానక యరచిపిలుచు;

తరుణుఁడేమన్న దప్రతి ధ్వనియెగాని
యువతి ప్రత్యుత్తరంబు రాకుంట నెఱిఁగి
యచట బాటల నూత్న పాదాబ్జ చిహ్న
లూనరఁ దన్మార్గమునుబట్టి చనుచును డెం.

చనిచని యొక్కెడన్, వికచసారస షండమునందు సుప్తిమైఁ
గనుగవ మోడ్చు హంసివలెఁ గాంతిలు నోర్దుకఁ బుష్ప
పుంజ మం
దు నిమురవోవు మాధవశిఖామణిఁ బోలినదానిఁ దీవటిం
టను బడియున్న బోటిని దటాలునఁ గాంచె నృపాల
మౌళియున్.

కాంచి వ్యగ్రచలంబులన్ కాంచనగాత్రిని గ్రమింగునట్లు కుం
జాంచలసీమఁ జేరి హృదయప్రతిబింబ సమానయిద్ది, నా
చంచలనేత్రయంచని విషాదము విస్మయమంత మోదముం
గొంచక చిత్తమున్ గలఁప గుండె దడాబడ గొట్టుచుండఁగన్.

ఏమని యెంతు నా సుకృతివిభాగతి ముత్కృతిపాదియయ్యెఁ; గాం
తామణి గానవోయని వెతన్నళియించెడు నాకుఁ బేదకు
ద్దామధనంబు నా దొరకె, ధన్యుఁడనైతి; నటంచుఁ గోమలిన్
శ్యామల పత్రపుష్ప నిచయంబులనుండి తెరల్చి మీఁదికిన్.

కమలినపద్మనాళ మటు కాంతి దొలంగిన దేహవల్లి స
శ్రమముగ నెత్తుచుండఁబయిఁ బ్రాలెను దూలికవిగ్రహంబు నా
స్తిమితమ్ములైన కన్నులునిశిన్ ముకుళించిన తమ్ములట్లు మం
జిమ మెడబాసి వ్యాపనము చేసెను సుందరతా ప్రదోషమున్.

అళి పత్త్రాంకుర నీలిమస్థగితమై యంసచ్యుతంబై నుదు
చ్చలితంబైన వికీర్ణ కేశభవముఁ సంధించి బంధించి ఘ
ర్మ లవంబుఁ నిట లంబునం దుడిచి లెమ్మా, యింకనో
ప్రేయసీ,
పలుకఁ లేవెయటంచు వేడుననుతాఁ బ్రస్తుఁడౌ కాంతుడుఁ.

చాయదోఁచిన ప్రత్యూష చంద్రికయన
మొగమున నొకింతహాసంబు మోసువాఁడువ
అరసె హృదయేశు వైశాఖ మంతరింప
మాధవుని గాంచు వనలక్ష్మి మాడ్కిఁ జెలియ.

మెలఁత కన్నులువిప్ప నిమేషమందె
పరమసంతోష లోక కవాటములును
గళ్ళుసడలెఁ గాంతునకుఁ దాఁ గాలనడచు
నో తలనడచునో యదియుఁ దెలియండు.

తామరపాకు దొప్పవసుధాధర నిర్గత నిర్ఝరీజలం
బామెకుఁ దెచ్చియిచ్చి చివురాకుల వీవనవీచు చంగనా
కోమల పాదపల్లవము గోమటిగాయము వాఱియుంట జిం
తా మతియై స్పృశించుచు సుధామధురంబుగఁ బల్కెఁ
కాంతతోఁ.

పదముల్ గందఁగ దేహవల్లికృశియింపన్ ముద్దునెమ్మోము సం
పద యింపేదఁగ దుర్గమాటవులలోఁ బల్మాఱుఁ గాల్మెట్టి డ
స్సి, దెసల్ చూచుచు నేడ్చుచుం దుదకునన్ ఛీకొట్టుచున్
గుంజమం
దుదుటన్ శోకముతోడ మూర్ఛపడితే యో ప్రేయసీ, దీనతన్

సూర్యుఁడపరాద్రి భవనమ్ముఁ జొరకమున్నె
మృగయులనుగాంచి గృహమున కేఁగుదెంతు
నని వచించితిఁగాని, యావనములందు
మార్గముందప్పి రాత్రిఁ గ్రుమ్మరితిఁ జెలియ.

కలశ కుంతరవమ్ములు గడలుకొనెడు
ప్రత్యుషమ్మున వచ్చియుఁ బర్ణశాల
నిన్నుఁగాంచక చింతించి యన్ని దెసలు
ననుదినంబును వెదకుచు నడలిబడలి

పారములేని పుణ్యపరిపాకవశమ్మున నిన్నుఁగంటి నీ
తీరుననైన నేఁడు పొలఁతీ, నినుఁగాంచఁగ బూర్వరూప శృం
గారపు టస్థిపంజరముగాఁగనుపట్టెద ; వెంతలోపలన్
మాఱెను మంజుల ప్రకృతి మంచుచలిన్ జలజాతమట్టులన్.

అనుడు, నెలంత యిట్లనియె: నబ్బురమే ప్రణయానుబంధ న
ర్థన హృదయుల్ వియోగమునఁ గ్రాఁగుట; జక్కవపెంటి వెన్నెలం
దనప్రియకాంతుఁ గానక వృథాకరుణంబుగఁ గూయుచున్ సరో
వన జలతాకుడుంగముల వందురుచుం జరియించుచుండదే.

నను నిట వీడిపోయితని నమ్మి వనంబులు సొచ్చిచూచి యెం
దును నినుగానకే మరణదుఃఖము నొందుచుఁ బూవుటింట నె
ట్టనఁ బడిపోవ, నంతనె నిటాలమునం జమరంకురించె; నా
తనువు వినిష్ట సత్త్వమయి దప్పికకున్ విలపించితింగదన్.

కన్నులఁగట్టు నేయిఁకను గాంతుఁడిటంచు నిరంతరంబు ని
న్నెన్నుచు మూలదైవమున కేడ్చుచు, లేవను శక్తిలేక నా
పన్నత నూర్చుచున్ బడలి బాటలు సూచుచునుండ మూర్ఛమై
గన్నులు పచ్చనయ్యె; నెటు కాలము వోయెనొ గాన నవ్వలన్.

మారుతానీత శబ్దంబు మాడ్కి నల్ల
శ్రవణపథమున నెద్దియో చలనమయ్యెఁ;
జంద్రికా శీతలంబైన స్పర్శ దేహ
మందు నూతనోజ్జీవన మలరఁ జేసె.

కన్ను ఱెప్పల నెత్తంగఁ గట్టయెదుటఁ
బ్రేమసాక్షాత్కృతిగఁ గంటిఁ బ్రియుని నిన్ను;
విరహ శోషితచిత్తంబు వీక్షణామృ
తంపు సేచనమున రసార్ద్రంబుగాఁగ.

అనవిని వీరుఁడిట్లనియె: నారట మొందితివా నిమిత్త మి
వ్వనులఁ జరించిడస్సి: శోకపాటు నెఱుంగని ముద్దరాలి నా
వనజభవుండు కష్టముల పాలొనరించెఁ; గురంగి కంటనీ
రు నిడిన వేటకానికి మదుల్ జనియించునె; చింతపుట్టునే?

పర్ణశాలకుఁ బోదము పద బిరానఁ
జెప్పెద రహస్యమొక్కండు చెలియనీకుఁ;
నడువఁజాలవు మెలమెల్ల నడుగు లిడుము;
మద్భుజాలంబయష్టి నెమ్మదిగ నూని.

చెలువయు నట్లెకాకని విశీర్ణపు వాతెఱ నాల్క నద్దుచున్
బలితపుమాంద్యముం దొలఁగిపయ్యెదకొంగును జక్కనొత్తిముం
గల జరియించు కాంతిఁ భుజకాండ మెయూఁతగఁ జెట్లనీడలన్
సలిలపుఁ బట్టులన్ నిలిచి చల్లని పయ్యరకూర జిల్లుచున్.

ఎఱలకుఁబోయి నీడములకేఁగెడు పక్షులతోఁ బ్రదోషపుం
దరుణమునందు మందగమనంబునఁ బర్ణగృహంబుఁ జేరి య
త్తరుణియుఁ బ్రేయసుండు మునుదామటనొందిన కష్టపుంబరం
పరఁ దలపోయుచుండఁ దెలవాఱెను దిక్కులలక్షితంబుగన్.

తరణి యుదయింప లేఁజిగి
నిరువురు విహరించుచుండ, నిట్లనియెను సం
బరముగఁ గన్నియ, ప్రియుఁడా,
పరమరహస్యంబదేదొ పలుకమనాతోన్.

నావుడు కాంతుఁడిట్లను. మానంబు తిరంబొనరింపు మంధ కా
రావిలమైన రాత్రి నమృతాంశుని వెన్నెల నవ్వురీతి నీ
జీవితమున్ మనోజ్ఞముగఁ జేయు నుదంత మొకండు దెల్పెదన్
భావి శుభానుభూతులకుఁ బాత్రమనై దయివాఱు నట్లుగన్

ధరణీఖండము నేలు రాజునకు మోదంబార జన్మించి బం
గరు టుయ్యాలల నూఁగియున్ విధితిరస్కారంబునం గొండలన్.
గొాఱెలన్ మేపుచు లోకవృత్తముల బాగుల్ గాంచ కేముగ్ధవై
తరుణీ, యుంటివిగాని నీకుచితమే దాస్యంబు దారిద్ర్యమున్.

పరభూమీశునకున్ నిజ
ధరణీ భాగంబునోడి దారుణ శోక
స్ఫురితాత్ముండయి నీకై
పురమునువిడి వననివాసమునుగొనెఁ బితయున్.

అనవిని తత్క్షణంబు మదియందు హఠాజ్జనితంబులైన భా
వనలు పరస్పరాహతుల భ్రాంతముఁజాచుఁగలంగ లోకమ
వ్వనిత కగోచరాశయ నిభంబు దురూహ్యమునై గనంబడం
దన హృదయేశుఁగాంచిచిఱునవ్వు మొగంబునలంకరింపగన్.

ననునచ్చో గొనిపోవనెంచి కడువిన్నాణంపుఁ బన్నాగముం
గనుగొంటే, గిరులేడరాజ్యములు బంగారంపు టుయ్యాల లే
డ, నిరాలంబమునీదు వాక్యమనుచుండం గన్యయక్కాంతుఁడి
ట్లనియెం జేరెదఁజేయి వెట్టికొని సత్యాలాపధుర్యంబుగన్.

నన్నుఁ గపటాత్మగా మది నెన్నకొంటె!
ప్రత్యయం బిప్పుడే నీకు బయలుపడుతు;
నాన్న దాచిన క్షాత్ర చిహ్నములుకొన్ని
వసుధ గర్భంబునం ద్రుప్పు పట్టుముగుద.

అని కుటి కుడ్యపార్శ్వ నిచితావని, నెచ్చెలిచూచుచుండఁ బ్ర
వ్వీన శరచాప వర్మములు వెల్వడ నబ్బురమంది బాపురే!
జనకుఁడు గూఢచిత్తుఁడయి సంతతముం వెతవోవుఁగాని యి
ట్లని వచియింపఁ డెద్దియును హా! తెలిసెం బితదుఃఖ హేతువుల్

అనుచుఁగవచమ్ము శీర్షణ్య మస్త్రములను
బ్రీతిఁగైకొని బాష్పముల్ విడిచితడిపెఁ;
దండ్రిఁగాంచిన యట్టులాతన్వి హృదయ
మందుఁ బ్రేమానుబంధంబు గ్రందుకొనఁగ.

అతివ వచ్చెదవే యిప్పుడైన నీవు
జనకపాలితమైన దేశమునుగాంచ;
హర్మ్యములు మీవి చంద్రోపలాంచితములు
పొనదు నేఁటికి శిల్పనైపుణ్య మెసఁగ.

అనవుడు మాతనేచ్ఛ మదియందుఁ జెలంగిన, స్వీయసౌధముల్
గనఁగుతుకమ్మునం సకియ కాంతునితో నిటువల్కుఃజిత్తమో
హన, గొనిపోయెదే యటకు నమ్మవసించిన యాప్రదేశముల్
గనుఁగొనదుర్దమంబయ్యిన కాంక్షజనించె; నపూర్వమిద్దియుం

అనవిని ప్రేయసుండు అవునా, చనుదెంతువె, నిశ్చయంబె, మీ
జనకుఁడు మున్ను నేలిన విశాలధరావలయంబు నేన పా
లన మొనరింతు, నీవును విలాస యుతంబుగ రాజ్యభోగ వ
ర్ధన గృహిణీపదంబుఁ బ్రమదా, ముదమార నలంకరింపుమీ.

కాంతా మూకీభావమె
కాంతుఁడు సమ్మతిగనెంచెఁ; గాంతారగిరి
ప్రాంతంబులు విడి యిరువుర
చింతాశల్యంబుఁ బాసి చేరిరి పురికిన్.

—: సంపూర్ణం :—

UMA PRINTERS
NELLORE

జలదాంగన

(పద్యకావ్యము)

క వి కో కి ల



కవికోకిల గ్రంథమాల

పెమ్మారెడ్డిపాళెం — ఎల్లాయపాళెం (P. O)

నెల్లూరు జిల్లా

ప్రథమ ముద్రణము 1920

రెండవ ,, 1936

మూడవ ,, 1955

మూల్యం: ఆరుఅణాలు

జలదాంగన

★

కవికోకిల

దువ్వూరి రామిరెడ్డి

అన్నిహక్కులు దువ్వూరి వేణుగోపాలరెడ్డివి.

జలదాంగన

నిలువునీరునఁ బండి రాణించుచున్న
పైరుపొలముల విహరించు పంటలక్ష్మి
యొఱపుఁబయ్యెద బంగారు మెఱుపులనెడఁ
సంజనిగ్గుల వరిమళ్ళు చాయలొలికె!

పొలముల కాలమేఁపుటకుఁ బొద్దున నేఁగిన కాఁపుబిడ్డ లావుల పదధూళిసోఁక నెడవోయెడు దూడ లదల్చికొంచు, నింపులు చికిలించు వేణురవము ల్పలికించుచు, గూళ్ళఁ జేరు పక్షులకును మున్నె యూరిదెసకు న్మరలించిరి యాలమందలన్.

గగనసీమంతినీ కంఠ గళితమైన
మల్లె పూదండ రేకులు డుల్లెననఁగఁ
బైనఁ జరియించు కొంగల బారు లెంతొ
యలరుచుండెను దర్శనీయంబులగుచు.

ప్రకృతి యెల్లను శాంతమై పరఁగుచుండ
శాలి కేదారములలోనఁ జల్లగాలి
నల్ల నల్లన విహరింప నుల్లమందు
నంతులేని యానందంబు నందుచుంటి.

కనుఁగొనుచుండఁగా జలదకాంతల కుచ్చెలకోక చెంగులం
దనరు జపాసుమార్ద్రరుచి దగ్గెను; దిక్కుల నుప్పతిల్లె నం
తనె యిరు; లక్కడక్కడను దారకలుం గనుపట్టె; మిక్కుమం
చనయము మిణ్గురుంబురువు లాడుచునుండెను జేలగట్లలన్

గగన రత్నాకరంబు నాగ్రహమునొంది
కాలమనెడు నగస్త్యర్షి, కమలబాంధ
వాంశునీరమ్ము గ్రోలిన నచటఁ దోఁచు
రత్నములనంగ నక్షత్రరాజి మెఱయు.

అంత సుధాంశుబింబము వియత్తలమం దుదయించె, నా రతీ
కాంతుఁడు యామినీరమను గాంచుటకుం జనువేళ మల్లెపూ
బంతి శతాంగముం జలదబాటఁ జకోరపు వారువాలచే
వింతగఁబూంచెనా మొయిలుపిండిహిమంబుగ రేఁగునట్లుగన్.

గగన స్రవంతికా కల్లోలడిండీర
ఖండంబు లభ్రమ్ము గప్పెననఁగ;
నందన కల్పద్రు సందోహములు పూచి
యెల్లెడఁ బుష్పాడి చల్లెననఁగ;
శ్రీగద్రి శిఖర ఘర్షణమునం దొలివడి
యుడుఃభర్త యమృతంబు నొలికెననఁగ;
దిఙ్మత్త కరిదంత దీప్తులాకాశ ద
ర్పణమున బింబించి వఱలెననఁగ;

శర్వరీ మందిరాంతర స్థంబులైన
హీరమణి దీపముల కాంతి సారమనఁగ,
మెత్తఁదనమును శైత్యమ్ము మిళితమైన
పండువెన్నెల నల్గడ నిండుకొనియె!

వెన్నెలఁజూడ నందమగు వేసముదాలిచి కొండనెత్తమం
దున్న పయోదమొండు పవనోపహతిన్ మెలమెల్లనూగుచున్
సన్నని యంబరంబటులఁ జందురుఁగప్పుచు వీఁగిపోవు చె
న్నెన్నొ మనోహరాకృతుల నెత్తుచుఁ గన్నులఁగట్టె వింతగన్.

చూడనుజూడ నందమగు సుందరి రూపుధరించి, వేణి రా
పాడు జరీముసుంగు హరిణాంకు కళన్మ్రిసలాడఁ గాంతునిం
గూడి నభో విహారవన కుంజతలంబుల సంచరించు పె
న్వేడుక రోహిణీ రమణి వే యరుదెంచెననంగఁదోఁచినన్;

జలదకాంతను గాంచి యాశ్చర్యమొంది
కన్నువాల్పక నందమ్ము గనుచునుండఁ
గవి కుమారుఁడ నౌటఁ దక్షణమె నేను
భావమున నబ్ద సారూప్యపదవిఁబొంది

చెలియ! యభీష్టరూపములఁ జిత్రగతిం జరియించె దీవు; నీ
చెలువముగాంచ మోడయినచిత్తముగూడఁజిగిర్చు; నేలోకో
వలిపపు మేల్ముసుంగునిడి వచ్చితివొంటిగ, వాసమెద్ది, యెం
దుల విహరింపఁబోయెదవు, తుందుడుకొందక నిల్చి తెల్పుమా!

నిన్నుఁగనుఁగొన్నదాదిగ నీదు చరితఁ
దెలిసి కొనఁ గౌతుకంబు చిప్పిలెడి నబల,
యెవరిదానవొ? తలిదండ్రు లెవరొ గాని
ఘనుల సంతతిగా నీవుగానఁబడెదు!

అనవిని కాంత యిట్లనియె నంత, మదీయచరిత్ర మంతయుఁ
వినుచు విషాదమోదముల విచ్చినచిత్తముతోడ దైవసృ
ష్టిని దలపోసి యబ్బురముఁజెంద నభీప్సితమేని నాకథఁ
వినుము కవీశ్వరా, ప్రణయవిస్మయముల్ తలపుఁ హరింపఁగఁ.

నీవెఱుంగని వింతలు, నీమనంబు
చొచ్చు శక్యంబుగాని దెచ్చోటఁగలదు?
ఐన నానోటఁజెప్పింప నాసయేని
వినుము పుట్టుపూర్వోత్తరంబును కవీశ!

జలజభవుండు, సూర్యుఁడు నిశాకరుఁ డుర్వియు, దారకల్ దిశల్
కులగిరు, లివ్వియివ్వి యనుకోఁబనియేల? సమస్తముఁ
నలుపకమున్న నాదు సరసంబగు పూర్వపు రూపానర్చె న
న్న లవము నాత్మసంస్తుతి యనంజన రెమ్మొయిఁ దత్వదర్శనుల్!

జంట వినుంగులట్లు, నను సంతసమ్మునుగాంచి మాయవా
ల్గంటి యదృశ్యగాఁగఁ గడగండ్లను సైపుచుఁ దల్లిలేని మా
చంటి తనమ్ముపుచ్చ, నిమిషమ్మును వీడనిమమ్ముఁబాప మా
యింటనుగాని గోశములు హెచ్చెను లెక్కకుమిక్కుటంబుగఁ.

అనుజను గోలుపోయి మదియుం దెడవోని వినియోగ వేదనల్
వనరుచునుండఁ బృథ్వియను బాలయొకర్తుక చేరవచ్చి న
న్ననునయ వాక్యముల్పలికి, యార్తి యొకింత శమింపఁ జేసినా
మనమున కెక్కుడాస్యమున మాగృహమం దెవసించియుండినన్;

కాలుఁ డనియెడు సుందరాకారుఁడొకఁడు
మమ్ము నిరువుర నీక్షించి మానసంబు
ప్రణయముగ్ధంబుగా వచ్చి వలపుదెలిపి
పరిణయంబాడె సౌఖ్యసంపదలు పొదల.

కొన్నిదినాలు మువ్వురముఁ గోరికలీరికలెత్త సౌఖ్య సం
పన్నతఁ గాఁపురంబు సలుపన్ ఫలియించెను నాదుగర్భ; మా
పన్నతనొంది పృథ్వి మదిఁ బాటిలునీసున నాసుఖంబు సైఁ
పన్నరింతలేక చలపట్టి గృహంబున బోరు వెట్టుచున్;

ఆక్రమించెను నావాసమందుఁ గొంత
స్థలము; 'నదియేమె' యన్న, 'నీసవతిఁగానె
హక్కు లేదఁటె? నాకింట' ననియెఁ బృథివి,
చేరదీసిన ఫలితంబు సిద్ధమయ్యె!

ఇది పతిచనవని గనుఁగొని
తుద కేమియుఁ జేయ లేక దుఃఖముపాలై
కుదురెఱుఁగక తొందరపడ
నొదవెను నీఫలమటంచు నూరకయుంటిన్

అంతటఁ గొన్నేండ్లకు నా
కాంతకు సంతానవృద్ధి గలిగెను, నైనం
బంతంబు విడదు న పుయి
నంతింతకు లేని తగవులాడుచు నుండున్

సవతులకు గిల్లు జగడాలు సహజమైన
బిడ్డలైనను నొండొరు ప్రీతిమెయిసి
నొఅపు పారపొచ్చములు లేక యుందురన్న
నదియు నొనఁగూడదాయె నీర్ష్యాళులగుట

అనుదులకు న్నిలింపులకు నయ్యెడు తియ్యని పోరులట్ల నె క్కసముగ మాయపత్యములు కయ్యములాడుచునుండఁ బృథ్వియుం గసిగొనిమందె మేలమునఁ గాంతుని చిత్తము మ్రిచ్చిలించియుం బెసంగెడు బుద్ధి నాత్మజులకీ నొనరించె రహస్యరీతిగన్

పైతృకంబగు "బుద్ధి" సంపదనుబడసి
విఱ్ఱవీఁగుచు మమ్ముల వెతలఁగుడుప
నెన్నొ సాధనములఁబన్ని యెట్టయెడకు
నాదు సంతతిఁబట్టి హీనంగనైరి.

అంతంబోక మదీయగర్భమున గోప్యంబౌనటుల్ చేర్చినే [ముల్
నొంతో మక్కువ దాచియున్నమణులున్ హీరంబులున్ ముత్య
కాంతింజిల్కు పరివాళవల్లులు బలాత్కారంబుగా నాచిరో
శాంతింజెందునె నామనంబెటులనోసైరించుకోఁ బోయినన్?

తనరె బలంబటంచు విదిధర్మ మధర్మ మనాక కార్యముల్
పొనరుచు పృథ్వీసంతతుల పోతరముంగని, యింతగర్వముం
డినఁగొనసాఁగుటే కడకు జెప్పర మానని యెంచికొందు; నం
తనె శివమేల? యెప్పుడయినం దుదిదాకవె దుష్టకల్పనల్?

తమకు బలంబు శౌర్యమును ధైర్యమునిచ్చి సమస్తసౌఖ్యముల్
క్రమముగఁగూర్చి వైరినికరంబు పదానతమౌ సమీకమా
ర్గము గనిపించుబుద్ధి ముదర న్విషమించి నిజాశ్రయంబుగూ
ల్ప మొదలువెట్టుఁ; బరిపాటికి మించిన నిల్లియౌఁ గదా!

ప్రకృతిశాస్త్రంబు విద్యయు భవ్యకళలు
గానసంపూర్ణతకుఁ దోడుపడుటమాని
ప్రజల నాశనమందె పర్యాప్తమగుట
దాపురంబయ్యెఁ బుడమికిఁ బాపఫలము

నావలుచేసి, నాహృదయ నాళములెల్లను జుంజురౌనటుల్
త్రోవలుదీసి, యాత్మకడఁద్రోసి, శరీరసుఖంబెగోరి యీ
స్వావిలచిత్తులై తుదకు నందఱు భోగము కారణంబుగం
గావలమెత్తిపోరిరి వకావకలై తమతల్లి బెగ్గిలన్.

గారవించిన నాగరికంబు కడకు
ధూమ ఫూత్కారములలోనఁ దూలిపోయె
మనుజసంతాన మాహవ మత్సరమునఁ
గంతదశనా వినోదంబు గడపు నహహా!

నన్నుఁ బెట్టిన కష్టంబులన్ని సవతి
పొందుచున్నది పుత్రిల మూలమునను;
కన్నబిడ్డల నెత్తురు కాల్వలందు
నీఁదుచున్నది పృథ్వి సహించి యెటులో!

క్రోధుచుండిన తరుణంబు గూడికొంట
సవతి పుత్త్రుల రక్తంబు చవులుపుట్టఁ
దనివి దీఱఁగ నేను సంతానములును
ద్రావినారము క్షీరపూరంబు లటుల!

మాటకుమాటవచ్చి చనుమానముతో నిటులంటేఁగాని. నా కేటికి మున్నమున్న శమియించిన గాథలు ద్రవ్వికోఁగ; నా పాటికి నంతరాళమునఁ బర్యటనం బొనరించి పిన్నబి డ్డాటల నాడికొందుఁ బవనార్భకుఁడర్మిలినన్నుఁగూడఁగన్;

అనవిని పల్కితి: జలదాం
గన, యిట్టిసురూపమెటుల ఘటితంబయ్యెన్?
మునువున్న వనధిరూపం
బును నెట్టుల మార్చితివి అపూర్వప్రరీతిన్?

తెలుపుమటన్న, నౌనవును, దెల్పుటకు న్విషయాంతరంబు వ ర్తిలుటయు నెట్టులోమఱచితిన్, వినిపింతును శేష;మిద్ధరన్ గలుములులేము నెప్పుడు వికారము లొందక యేకరీతి ని శ్చలముగ నుండఁబోవనెను సామెత నీ కెఱుఁగంగ రానిదే?

కొన్ని దినములు చీఁకటి కొన్ని నాళ్ళు
వెన్నెలనియెడు లోకోక్తి విదితమయ్యె,
నాకు మనసీక వర్తించు నాహృదీశుఁ
డెలమి వశవర్తియయి నన్నె వలచియుండు;

ఒకనాఁడిద్దఱ మిష్టగోష్ఠిఁ బ్రణయం బుప్పొంగి లోకంబుదోఁ
పక సౌఖ్యంబులఁ దేలియాడి కడకున్ భావంబుశాంతింప, నా
మకలంకంబగు పారవశ్యమును నెయ్యం బారవర్ణించి మా
మక సౌందర్యరసాబ్ధి నీఁదుచు వచోమాధుర్య మేపారఁగన్;

కాంతుఁడు ముద్దుచెక్కిళులు కమ్మనినవ్వు మునుంగులోన సం
తింతఁ రాని నౌరు రచియింపఁగ నింపగురీతిఁ బల్కె 'నో
కాంత' క్షమింపు మున్ను నినుఁగన్నులఁ గప్పికొనంగ లేక య
త్యంత ముపేక్షతో మనము దాఁచిన నావిరసంపుఁ జెదముల్!

'వెడలె గ్రహచార వేళయుఁ' బృధివియన్న
నీవ యన్నను వేఱేమి నీరజాక్షి.
మునుపు సలిపిన యపరాధములను మఱచి
నన్ను నీదాసునిగ నేలు మన్న వినవె?

'కలదు రహస్య మొండు; కినుక న్వహియింపకు మోహముంచు స్నే
హంబు కలక యూరకొంటిఁ బోలఁతీ! గతమెప్పటికి గతంబె; యపం
డులకు విచారమేల? ననుదుష్టుఁడ నంచు దిరస్కరించి నం
జెలిమి నెఱింగి దగ్గరకుఁ జేర్చిన నియ్యవె పాపపుణ్యముల్ ?'

అని మగవారికిం దెలుప నల్కజనించెడు నెన్నొ? నియ్యమల్
మనము గరఁగఁబల్కి నను మన్నన వేడి, యనంతరంబు జం
కను గపటపరిచారమునకు న్వాడనవ్వును సిగ్గుదోఁప ని
ట్లని యొఁ బ్రియుఁడు నాతలఁపులాకుల పాటున సంచలింపగన్:

వనితా! యేమని చెప్పువాఁడఁ? బరిణయవ్యామోహచిత్తుండనై
నిను గాఁచుండను పేరఁ జేరితిని, నే నీ రేజబంధుండఁ: బ
చ్చని గుఱ్ఱంబుల తేరిపై గగనసంచారంబు గావించుచుం
దును; నారూపమెఱుంగఁగోరికయినం దోఁచ్చోన వీక్షింపుమీ;

అని వచియించి, కాంచనశతాంగము హీరకిరీటమొప్ప మో
హన నవకాంతులీనెడు సహస్రకరంబులతోడ వెల్గుచున్
గనులకు వెక్కసంబగుచుఁ గానఁబడం, దలయెత్తిచూడలే
క నిలిచియుంటి నూరక వికారము నొందని జాతిబొమ్మగన్.

అంత నిజస్వరూపము దయామయుండై కుదియించి. సూర్యుడుం 'గాంత' పరిభాతకాలమునఁ గాంచనచేలము దాల్చి నామనం బెంతయు మురిపించితివి. యింక నినుస్సేడనాడఁజాల, నా చెంత నె సర్వసౌఖ్యములు చేకుఱంగాఁపురముండుమీ' యనక.

కలఁగోఁదోఁచెడు వింతమార్పులటులం గాలంబునందోఁచె, నీ
జలజాతాప్తుని బ్రిత్యహంబుఁ గనుదుక్ సంతోషమేపాఁ, నీ
చెలువంబుం గమనీయమూర్తియును నే సేవింపలేదింత, కొ
మ్మెల! నాభాగ్యము పండెఁగావలయు నీచిత్రంబు సంధిల్లుటక్

ఒక్కనిమిషంబులోన నాయుల్లమువుడు
పూలతేకుల ఱెక్కలంబూని యెగిరె
స్వర్గపవనంబు వీచు నావరణమునకు,
నౌర! రూపాంతరం బెత్తినట్లు లయ్యె.

అభ్రసంచారియా మోహనాఙ్గుఁడేడ?
క్రింద ఘోషించు నేనేడ? క్రీడయేడ?
అందరాని ఫలంబుల కాసచేయు
నట్లు పరిణయ పర్యవసాన మౌనో యేమొ?

అని తలపోసికొంత, ప్రణయంబు ముదంబు విషాదముల్ మనం
బునఁ బెనఁగొన్నలోనణగఁబుచ్చి హృదీశునిగాంచి కాంత యి
ట్లనియె, మనోహరా, గగనమందుఁ జరించెదుమీకు, నాకు నె
ట్టనువగుఁ గాఁపురంబు· మునుపట్టులెపు త్తము భావికాలముల్

అయిన ననుఁగొందు, మీదు పాదాంబుజముల
రజములకు నైన సరిపోఁ దరంబె నాకు?
అట్టి నన్నును వలచి రూపాంతరంబుఁ
బూను టెంతయు నాపూర్వ పుణ్యమేమొ!

అనవిని సూర్యుఁడిట్లనె
మనమున నెట్లింతో నీవుమానిని, నీ రూ
పును గాంచ దివ్యసుందర
తనువటు గన్పట్టువాఁడఁ, దథ్యంబిదియుల్.

శీకరమౌక్తికంబుల రచించిన కంకణపాళి మ్రోవ వీ
చీకరముల్ మనోహరఘుఁ జిట్టకముల్ పచరింపఁ జూఁపి సం
ధ్యాకమనీయవేళల ముదంబున నంగవుఁగింటఁ జేర్చు నీ
నాకతము న్మదిందలఁప స్వర్గసుఖమ్ము నధఃకరింపదే?

అభ్రి సామ్రాజ్యమునకుఁ బట్టాభిషిక్తఁ
జేసెదను రమ్ము, నాతోడఁ జెలువమిన్న,
లోక మెల్లను నియాజ్ఞ లొంగియుండ
నేలెదవుగాక సస్యవిశాలధాత్రి!

అని కరముల్ సహస్రమును నల్లనఁజాఁపి ప్రమోదబాష్పబిందు నికరముల్ దొరఁగ నవతోయజమిత్రుఁడు కౌఁగిలింప, నేనని వచియింతు బాష్పమయనై యుపగూహనమందె లీనమైతిని, తదనంతరంబు నను దేఁకువఁ జేర్చె నభోంతరాళమునన్.

వలిగాలిం దనుతాపముం దొఱఁగి దివ్యంబైన యీరూప ముజ్జ్వల శంపాభరణంబులుం గలుగ నే సంతోషముంబొంది నిచ్చలు వాతార్భకతోడనీతలములన్ సంచారముం జేయుచున్ మలనెత్తంబులఁ దీవటోవరుల లోనంజేరి క్రీడించుదున్.

సాంధ్యవేళల పడమటి చఱులయందుఁ
బొటమరించెడు నపరంజి పొడుపుకేటి
యందు నీరాడి, పెన్నెఱు లార్పుకొనుచు
వచ్చుచుందును గవుల భావంబు లలర!

పండువెన్నెల లలరు శర్వరుల యందు
వలిపపు ముసుంగు నోరగా వలనుపఱచి
వెన్నెల పులుంగు పిల్లల చిన్నినోళ్ళ
నమృతరసముఁ బూరించు నెయ్యంబు గదుర.

ప్రొద్దువొడుపున విరియు క్రొంబువ్వులయందుఁ
గాఁపురంబుండు నిందిర కంఠసీమ
మంచుతుంపర ముత్యాల మాలగట్టి
వైచుచుండును నానందవర్ధనముగ.

అభ్రగంగా ప్రవాహంబు నవల దాఁట
గమ్రమణుల సురేశుండు గట్టినట్టి
ఇంద్రధనువను వంతెన నెక్కి పోదు
జలక మాడిన తెరఁగంటి చెలులతోడ.

కనులకు నిచ్చ క్రొత్తలయి గానఁగవచ్చెడు వింతలెల్ల నేఁ
గనుచు సభాంతరాళమునఁ గాంతునితోడ వసించియుంటి నం
తన మఱికొన్నినాళ్ళకు నతర్కితరీతి నెఱుంగనయ్యె నా
యనుచి పిశాచిమోస, మిఁక నెంతయొనర్పఁగ నంగవింపఁడో!

ప్రొద్దున శయ్యవీడి చెలి, పోయెదనంచు వచించి యేఁగుచో
నెద్దియొ సందియంబు మది హెచ్చ రహస్యపురీతి వెన్నడిన్
సన్గానరింప కేసరుగఁ, జల్లగఁబోయెను నంగమెల్ల, నిం
కెద్ది వచింతుఁబో కలుగనే కలిగెన్ సవతమ్మ నాకునున్!

నను నటు నమ్మఁబల్కి గగనంబులకుం గొనితెచ్చె, పూర్వపుం
దనువు దొంగఁజేసె; మమత న్ననుశాయని పిన్నపాపలన్
నన రోయింత లేక విడనే విడివచ్చితి; నింతనున్ ఫలం
బనఁగ సరోజినీపతిని నర్మిలిఁ బెండిలియయ్యెఁ గ్రమ్మఱన్!

అలరులబంతి యాట! తనువందిన కమ్మని మోహమంట! సొం
పొలుకు మిటారియంట! తనయుల్లమునం గలకోర్కె పంటయం
ట! లలితచిత్త యౌనఁట గనంగన ముద్దులమూటయంట! యీ
పలుకులఁ గాంతుఁడే సవతిఁబల్కెన, నేవిని యెట్టులోర్వఁగన్?

కొదమ పిపాళి తుమ్మెదల గుంపులు ఝుమ్మని పాటపాడ వా
యుదళిత చంచలోర్మికల యుయ్యెలనూఁగుచు జిల్గుమంచు ప
య్యెదనర వోముదోఁపఁగ పయిన్మనుగట్టులవైచి పద్మినీ సుదతి
ప్రమోదముం గొలుప, సూర్యుఁడు నావలిపమ్ముదీయుచున్

అలరులమిన్న, రమ్మని సహస్రకరంబులఁ గౌఁగలింప నా
జలజ లతాంగి యంగమున సన్నని పుల్కలు నాటువోసిన
ట్లలరఁగ, నింతమోము నిఁకనంతగ విచ్చి యొయారపుం జెఱం
గులఁ బతిచిత్తముం బడయ, గోడడఁకి పదె నన్ను మిత్రమా!

కామినికి బ్రాణతుల్యుఁడౌ కాంతుఁ డెవతొ
యొకతె వలపింప ముగ్ధుఁడై యుల్లమిచ్చి
మొదటి కాంత నొప్పరికించి పోవునతఁడు
గొంతుఁ గోయలేఁడే తడిగుడ్డఁ జుట్టి?

ఖరకరుండఁట! లోకంబుగాల్చునంట!
అట్టివానికిఁ జిత్తమింకెట్టు కోమ
లంబుగా నుండు? మోహవిలాస ముగ్ధ
నాటఁ గపటంబుఁ దెలిసికోనైతినకటా!

నన్నొక భోగకామిని యనం దలపోసి, యభీష్టసిద్ధి యా
ట న్నను వీడనాడి కులట న్జలజాంగనఁ గూడెనేమొ! యీ
తెన్ను నెఱుంగకుంటఁ గడ తేఱఁగరాని సపత్నిమత్సరం
బెన్నుచు వంతలం గుడుచు చెట్టులో కాలమువుచ్చ నేర్పడెఁ.

ఇది యిటులుండఁగానె మఱి యింకొకవార్త వినంగనయ్యె,
య్యది వినఁబుంట నుప్పిడినయట్లుఁల, గాల్చినసూది వీనులం
దదిమినరీతి నయ్యె నవురా! తరుణార్కుని దుండగంబు, దా
నిదివఱ కొక్క ఛాయయను నింతిని నిల్లె యొనర్చెనంటకా!

అంతకంతకుఁ బతి యకృత్యములు హెచ్చఁ
జల్లనైచిన పాలునా జవికి మనము
విఱుగ, నాత్మహత్యయుఁ గొంత ప్రియమటంచు
నంత హిమగిరి కేఁగఁ బ్రయాణమైతి.

అంచలబారు మానస సరోంబు విహారము గోరి పోవుచోఁ
గాంచి తటస్థమయ్యె విధికల్పన నర్హాపుదారితో డటం
చెంచి, యలంత లేక పథ మేడ్తెఅనాగ వచించు గాథ లూ
కొంచునె మంచుకొండ యెడకుం జనఁగల్గితి నాసహెంపునన్.

అరరే! యేమని దెల్పుదాన సుకవీ. యాకొండయందంబు! ని
బ్బరమై మించొలికించు తెమ్మెరలు వీవన్ దిక్కు లివ్వంచుఁజూ
పఱు లెన్నంగ నశక్యమౌట, నచటం బల్లంబులు న్మిట్టలుం
దరులుం గాల్వలులోయలంచుఁ దెలియనీకుండఁ జూపట్టెడిన్

అంబుధరగర్భములు చీల్చి చాకసమున
హిమధరాధర శృంగంబు లెడిగి యెదిగి
కన్నులకు నందు మేరలకన్న దాఁటి
తారకామండలంబును దాఁకుచుండు.

తరువులెల్లఁ దుషారంబు దవిలిగడ్డ
గట్ట, నద్దంపుఁదునకల కళలు దేలి
మంచు ముసుఁగులఁ బచ్చ రాణించుచున్న
చివురుటాకు జొంపంబులఁ జెలువుగొలుపు;

శీతగిరి గాంచినంతనే చిత్తమందు
వెలుఁగుచున్న నమర్షకీలలు శమించెఁ;
జుట్టుపట్టుల నడయాడి చూతమంచుఁ
దరలితిని మంచుగడ్డ నెత్తమ్ములకును.

అనవిని నేను బల్కితిని. 'యంగన' నీదగు భాగ్య మేమి చె
ప్పను! గనుఁగొంటివే కనులుపండువుగా హిమవద్ధరాధరం
బునఁగల వింతలన్నియుఁ? బ్రమోదము పుట్టెడి నీవు దెల్పఁగా
విని, యిఁకజూచినం గలుగు వేడ్కలకుం బొలిమేరలున్న వే?

'ఏనును నీప్రకారముఁగ నెక్కడికైనను నేఁగు రూపముం
బూన వలంతినైన హిమభూధరశృంగము లెక్కియాడవో
దానఁ జివుక్కుమం చెగిరి దాఁటనె! యంతటి నోము నోకు తే
దో నరులక్కటా! గఱులతో నొకపుల్లుగ నైనబుట్టనే?

అనవిని యంబుదాంగనయు, నౌనవు! నాగిరి యంద మాడకీ
వును జని చూడకున్న ననుబోఁటి వచించిన యంతమాత్రఁ దీ
ఱునె తమి, పుట్టతేనియలు గ్రోలినవాఁడు రుచిన్వచింపఁ దీ
వును నెఱుఁగందరంబె యొకబొట్టయినం జవిచూడకుండినన్?

అవుఁగాని యటుమీఁద, నాకొండ మంచుగ
డ్డలువ్రీలఁ బగుళుల నొలుకుచున్న
సెలయేళ్ళ వెండికమ్ముల లీలఁ జాలొక్కన
నటకేఁగి చలినీళ్ళ యందు దోఁగి
బలువైన మంచుతుప్పలు గాలిఁ దూలిన
నోరగా నటునిటు నొసరిలుచుఁ,
గన్నులుగట్టియుం గట్టక మాయవా
కలయట్లు నెల్లెడఁ గలయఁదిరిగి,

విష్ణుపాదాబ్జమునఁబుట్టు విన్నువాఁక
వెడలు గుహ కడ నొకకొంత వేచిచూచి
శంకరుని యెద్దుగిట్టల జాడఁబట్టి
గదలిపోతిఁ గైలాస శృంగంబు దరికి

ఎడకాల మంజీర మింపుగా రవళింప
గుడికాల బిరుదందె గులుకుచుండ,
వలకేలఁ గంకణమ్ములు ఘల్లుమని మ్రోయఁ
గుడికేలఁ జాప పెందొడవు లలర,
వలరొమ్మునయ్యెద వలపుగుబ్బలి నిక్కఁ
గుడిరొమ్ము బూది నిగ్గులఁ జెలంగ,
ఎడమకొప్పువ్వెద దాపులీను గేదఁగిపూవఁ
గుడితల నెలపువ్వు కొమరునూప,

డక్కి చేనూని, మేనులు సొక్కిసోలఁ
బ్రమథగణములు నాడుచుఁ బాడుచుండఁ
బ్రకృతి యాత్మయు మిళితమౌపగిదిఁ దాండ
వించు నర్ధనారీశ్వరు వేడ్కఁ గంటి!

అక్కడనుండి, దేవతల యక్క ఆదీర్వాఁగ మన్మథుండు దా
నెక్కటి పూవువిల్లు గొని యిందుకళాధరు నోఁపవచ్చినం
గక్కసమెత్తి నెన్నుదిటి కంటిసెకం గరఁగించినట్టి యా
పరిక్కకుఁబోయి చూడనటఁ బట్టదు పచ్చని పూఁదిమోసియుక్

బదరికాశ్రమ వాసునా పరమమునుల
యజ్ఞవాటులు నేఁటికి నలరుచుండు,
నెండ కెండి వానకు నాని యిప్పటికిని
నమరు నచ్చోట యూపకాండముల గములు.

అటనుండి విధి వశమ్మునఁ
జటులహా వల్లీ నికుంజ తతుల ఘనం బు
త్కట మోదంబునఁ దేల్చెదు
మటుమాయల కొలనుగాంచి మంజులమనుచున్;

విమలజలములఁ గ్రుంకిడ వేడ్కగలుగ
మునిఁగితినో లేదో యంతలోఁ దనువునందుఁ
బలుక శక్యంబుగాని పెంజలియు వణఁకు
గదిరి యటునిటుఁ గదలు లాఘవము దొలఁగ;

అక్కటా! మోసమంచు శోకార్త నగుచు
దిక్కు దెస లేనిదాననై సొక్కుచుండి
ప్రాణమేఁగిన మెయి కట్టెవాలు నటుల
మంచుఱాయిగ నంతలో మారిపోతి!

అప్పటి నాయుదంత మిసుమైన నెఱుంగను; లేచి చూచుకో
న్నప్పుడు లేఁతనవ్వు లొలయఁగ జలజాప్తుఁడు జేరవచ్చి న
న్నొప్పరికించినట్టి కొల యూరడగం బరిచర్య సల్పినం
దప్పటికిమించమం చదుగఁ దగ్గఱ నిల్చియె యుండె దీనుఁడై.

ఆతని నవ్వుఁగాంచి హృదయంబునఁ బట్టఁగరాని రోషము
త్యాతతరీతి గుబ్బటిల నాస్యముఁ జూడఁగనైన రోసి నా
నూతనమైనరూపము గనుంగొని నిర్ఝరగర్భమందు సం
ప్రీతిగ లీనమైతి; నిదిమేలె యగుంగద నన్నుబోఁటికిన్!

పగ దలపక, నాకష్టపాటు గాంచి
సవతి నైనను పృథ్వినాసరసఁ జేరి
యార్తి యొకకొంత శమియింప ననునయించి
నన్నుఁ దనయింట నిలిపెను గొన్నినాళ్ళు!

అచ్చటఁ బచ్చఱామొలక లట్టుల నింపగు పైరుచేల యం
దిచ్చకు వచ్చినట్లు చరియించి, యనంతర మాటకాల్వలం
జొచ్చి, కొలంకులం గలువజోటులు పుష్పాదికాన్కలీయఁగన్
హెచ్చిన సంతసంబున గ్రహించి నిజాలయ మేఁగుకోరికన్;

బలిసి, కూలంకషంబుగఁ బాఱునదులఁ
గలసి, స్వస్థాన మేఁగితిఁ గాంక్షదీఱ;
దేనికై మూఁగు నీఁగల తెండెములఁ
బిల్ల లెల్లరు ననుగూడి ప్రియమునిడిరి.

కాంతు నుపేక్షచే నయిన కష్టము బిడ్డల ముద్దు ముచ్చటం
గొంత శమింపఁజేయు చటు కొన్నిదినంబులు పుచ్చనొక్కనాఁ
డెంతొ మనోహరాకృతి వహించి సరోజహితుండు రాఁగ నా
స్వాంతమిఁకేమిసెప్ప! రెపలాడెను బూర్వము విస్మృతంబుగాన్

ఎట్టులో తెచ్చికొన్న బిగియింపొక యింతయు సళ్ళనీక లో
నట్టిటు వీఁగుచిత్తము రవంతయిన న్వాలిదోఁపనీక యూ
సుట్టిపడన్ మొగంబుపయి నుల్లముసూపిన, జంకిగొంకి నా
తట్టుకువచ్చి యేమన కతర్కితరీతిగఁ గౌఁగిలించినన్;

ఏమిది? యన్నయంత తడవేమియు లేదుపగూహనంబునన్
గోమలి బాష్పరూపవయి కూడనయేఁగి నభోంతరంబునన్
శ్యామల కోమలాంబుదమునై చరియించుచున్నదాన. సిం
కేసున నేమిలాభము? కవీశ్వర, యామెను బోయి సంతికన్

ఇంతకైనను సద్గుణవంతుఁడగుచుఁ
గాఁపుర మగడు సేయుక గడపకున్న,
నింక నీమాసముల నెవ్వరెఱిఁగివత్తు
రంతకూలికి విషమాను కాంత యెవతె?

అసి వచియించుచుండునెడ నల్లనఁ జల్లనిగాలి నీవ నా
వనద లతాంగియు న్ముసుఁగుపయ్యెద వేసవరించుకొంచు న
గ్గసి కవిశేఖరా, నిను వకాండము వీడి చనంగఁ జత్తు మొ
ప్పసి యటులుండియుం జను టవశ్యకమాటనఁ జింతగల్గెడిన్

నవురు వెన్నెల కమ్మదనాన నూరి
యవని యెల్ల నానందమయంబు గాఁగ,
బండి యొఱఁగిన మొలగోల్కు పైరుచేల
కడకు రమ్ము పరస్పరేక్షణము గలుగ;

అను చలవోకనేఁగు జలదాంగనఁ జూపులకందు మేరకుం
గనిగని, బాష్పపూరములు కన్నులఁ గాఱుచునుండ చిత్తమో
హన శిశి రాంశుబింబము వియత్తలమందు రహించియుఁ దెస
ల్గనఁబడవార! యాత్మవికలత్వము కన్నులఁ గప్పివుచ్చుటన్

ఒలసెడు పిల్ల తెమ్మెరల యూర్పుల నీకలు మేన రేఁగఁగం
బులుఁగులు గూళులన్నిదుర బోవుచు, నెండినయాకుజొంపముల్
గలగలలాడ మేలుకని గమ్మఁగనార్చెడు నల్కడొక్కఁడే
చెలఁగెడి తోడుగా గృహముఁజేరి శయించితి వేగుజామునన్.

చల్లవెన్నెల, వలిమల, జలదకాంత
మంచుతుప్పలు, సెలయేళ్ళు, లంచబారు,
లిందుశేఖరతాండవ మేమొ యేమొ
కలను గాంచుచు నిదుర మేల్కంటి నపుడె!

సంపూర్ణము.

అరుణా - ప్రెస్
నెల్లూరు

కృషీవలుడు

(పద్యకావ్యము)

కవికోకిల

దువ్వూరి రామిరెడ్డి

సర్వస్వామ్యములు
దువ్వూరి వేంకటగోపాలరెడ్డివి

కవికోకిల గ్రంథమాల

పెమ్మారెడ్డిపాళెం,
ఎల్లాయపాళెం పోస్టు – నెల్లూరుజిల్లా.

అరుణాప్రెస్,
నెల్లూరు.

మూల్యం :
పన్నెండు అణాలు.

ప్రేమాంకము

అన్నా, మన్నెము శేషురెడ్డి, యెటులో
యావిర్భవంబొంది
స్నేహౌన్నత్యంబు పరస్పరంబు రమణీ
యానేక భావంబులం
జెన్నారెన్ హృదయానుబంధరచనా
చిహ్నంబుగన్, మాయుపా
తెన్నండుం దలమాపదిందనుక
దైవేచ్ఛా ప్రభావంబునన్.

అట్టి నిర్మలమైత్రికి నానవాలు
నవ్య కవితాసుమంబుల దివ్యమాల
నెమ్మిఁ గీలించుచున్నాఁడ నీదుకీర్తి
కామినీ కంఠసీమను గాంతులొలయ.

ప్రియమిత్రుఁడు
దువ్వూరి రామిరెడ్డి.

ప్రథమ ముద్రణము 1919

రెండవ సంస్కరణము 1924

మూడవ ముద్రణము 1936

నాల్గవ ముద్రణము 1943

ఐదవ సంస్కరణము 1951

ఆరవ ముద్రణము 1956

ఏడవ ముద్రణము 1957

ఉపోద్ఘాతము

ఆంధ్రవాఙ్మయమున ప్రకృతము ప్రసిద్ధికి వచ్చుచుండెడు కావ్యములగు నూతనసృష్టులలో నీ కావ్య మొకటి. విషయమందును భావములందును ఇయ్యది మనదేశముయొక్క నవజీవితమునకుం జేరినది. అచ్చటచ్చట శైలియందును నారోపములు మొదలగు నలంకారముల యందును ప్రాచీనవాసన యింకను కొంత వదలవలసియున్నట్టుల తోచెడిని.

కవి కాఁపుయువకుఁడు; విషయము కాఁపులజీవితము, దృష్టి యభిమాన ప్రేరితము. కృషీవలుల జీవితమును ప్రధానాంశముగ గ్రహించిన తెలుఁగు గ్రంథములలో నిదియె మొదటిది. యీ విషయ నవ్యతను దలంచియె కాఁబోలు రామిరెడ్డిగారు యీ క్రిందివిధమున వితర్కించి యుండుట:

అన్నా హాలిక, నీదుజీవితము నెయ్యంబార వర్ణింప మే
కొన్నన్, నిష్ఠురసారవేగమున వాక్పూరంబు మాధుర్యసం
పన్నంబై ప్రవహించుఁగాని, యితరుల్ భగ్నాశులై యీర్ష్యతో
నన్నుం గర్షకపక్షపాతియని నిందావాక్యముల్ పల్కరే!

తాను పూర్వలాక్షణికుల కరగాఁపుగాఁడనియు స్వచ్ఛంద విహారశీలుఁడనియు నీక్రింది పద్యములలో బాహాటముగ చాటించియున్నాఁడు.

వనలతయైన నాకవిత పత్రపుటంబులఁ బూవురెమ్మలన్
దినదిన జృంభమాణమయి తేజరిలెన్ సహజప్రరోహ వ
ర్ధననియమానుసారముగఁ, దల్లత యెన్నఁడుఁ దోఁటమాలి పా
ణినిఁ గనుగొని వన్యరమణీయతఁ జిల్కు నపూర్వపద్ధతిన్.

పంజరనిబద్ధ కీరంబు బయలుగాంచి
యడ్డుకమ్ములదాఁటంగ నాసచేయు
నటు బహిర్నియమంబుల నతకరించి
మన్మనంబు స్వాతంత్ర్యసీమకుఁ జరించు.

కాన, యెవరేమియనుకొన్న దాన నేమి
గలుగుఁ? గాలమనంతము. ఇలవిశాల,
భావలోకము క్రమముగాఁ బడయుమార్పు:
ఏల హృదయంబు వెలిపుచ్చ నింతయళుకు?

తన కవిత వనలత; స్వచ్ఛందవ్యాపనముగలది. చెన్నపురిలోని మా లీల దోహదములు కత్తిరింపులు మొదలగు చికిత్సలచే కృత్రిమసౌభాగ్యము వహించిన పూలచెట్ల వంటిదిగాదు, "సహజ ప్రకోహవర్ధన నియమానుసారముగ!" నల్లుకట్టితీఁగె. "అపూర్వపద్ధతి" నవలంబించినది. శాస్త్రకారుల యాదేశములను, పారంపర్యప్రాప్త బహిర్నియమంబుల పాటింపదు. ఆగమపుంజములకు చేరినగతాను గతికము కాదు. స్వాతంత్ర్యసీమను జరించునది. ఏమీ! పూర్వకుల విధులను అతిక్రమింపవచ్చునా? వారేర్పఱచిన కృతి విధానములుగాక అన్యము లెక్కడిదైననున్నవా? అని మూఢభక్తులెవరైన ఆక్షేపించినయెడల "కాలమనంతము, ఇలవిశాల, భావలోకము క్రమముగాఁ బడయుమార్పు" అని కవి వారిని తిరస్కరించి తన దారిన తా నేగడిని. వీరు చేసియుండెకు కవితావిషయమైన చర్చనుకొన్నియేడుల క్రిందట సందర్భానుసారముగ నేనును "కవిత్వ తత్త్వవిచారము" లో చేసినాఁడను.

"ఐరోపాలోని కవీశ్వరులు కొందఱు కాఁపువారు, సైనికులు, మొదలైన తక్కువ వృత్తులవారి బ్రతుకులను వర్ణనార్హములని భావించి యెంతో సుందరముగఁ గావ్యములలో వ్రాసియున్నారు. మనగ్రంథముల

స్తోత్రము చదివి యీ పుణ్యక్షేత్రమైన కురుక్షేత్రముయొక్క స్థితిగతుల నరయఁజూచువారికి యీదేశమున బీదసాదలపై నాదరముగల కవియెవఁడైన నున్నాఁడా? తుదకు బీదసాదలైన నున్నారా? యను సంశయము పుట్టినను తప్పు వారిది కాదు! శోకరసము వర్ణింపవలయునన్న ననుకూలమగు సందర్భమెయ్యది? క్రొవ్వుకాఁగెడి నాయకానాయకుల యూహామాత్రములైన కష్టములా? ప్రజలు దినదినము కన్నీరుకార్చుటకైన నవకాశము లేక కుడుచుచుండు పరిపరివిధములైన గోడులా? శాంతరసమునకుఁ బోషక మెయ్యది? తమకుఁ గష్టముదేనట్టివైన రాజులయొక్క యుదార చర్యలా? ఆఁకటమాడి మలమలమాడుచు నింటికివచ్చి వంట సిద్ధముకాకుండినను భార్యపైఁ గోపింపక, కన్నులు నీరుత్రవచుండ విధిని ధ్యానించుచు నోరకుండఁ గూర్చుండు పాలుముకాఁపులయొక్క సదవడి యా? ఆహా! జనసామాన్యముయొక్క ప్రతిదినవృత్తములలో నెంత భావము, రసము, గుణము నుసంగతములై యున్నవో మనకవులకుం దెలియవుగదా! రాజపుత్రులను రాజకన్యలను, చాలనందుకు బ్రాహ్మణులను వేశ్యలనుబట్టి ఘుంఘూటమాడుటదప్ప కవితకు మేలైన యన్యకర్మములు లేవా?

ఉన్నవి యనుటకు యీ "కృషీవలుఁడు" ను, అబ్బూరి రామకృష్ణ రావు, రాయప్రోలు సుబ్బారావు మొదలైన యువకులు విరచించియుండెడు నవ్యకావ్యములును ప్రమాణములు.

యీ గ్రంథమునందు పాలసుకాఁపులయు కాఁపుటిల్లాండ్రయునైనం దిన చర్యలతోడ ఋతువర్ణనములను కవి బహు చమత్కారముగ సమన్వయించి యున్నాఁడు. ఇది భావగంభీరులకేగాని శుష్కపండితులకు సాధ్యమగు క్రియగాదు. ప్రాతఃకాలమునుండి రాత్రి నిద్రపోవువఱకు కృషీవలుఁడు చేయు కార్యములొకకూర్పు. వీనిని శోభ సమ్మేళించిన విధమున చేయఁ

బడియుండెడి. ఋత్వాది ప్రకృతివర్ణన మింకొక రూపము. రెండును భావకళానిర్మితములును శోభితములును అయినప్రకృతి ప్రతిబింబములట్లు సత్యమును రామణీయకమును దాల్చియున్నవి. కృతి పరిమాణమున చిన్నదైయున్నను గుణమున నానాసౌభాగ్య శోభితముగనున్నది. వీని నన్నిటిని విడఁదీసి ప్రదర్శింపవలయునన్న సూత్రమున కన్నను వ్యాఖ్యానము విపులమగును. అట్లు చూపుటచే చదువరుల భావపరిశ్రమ విక్షేపములకు నిరోధము గల్గును. కాన, కొన్ని యంశములను పేర్కొని విరమించెదను.

ఇందు గ్రామాంతర నివాసము వ్యవసాయవృత్తి ఇత్యాది ప్రకృతి సామీప్యజీవితమునకును, మనుష్య స్వభావ ప్రవృత్తికిని వుండు సంబంధము చూపఁబడియున్నది. మొత్తముమీద పట్నవాసు లంత 'మంచివారు గారనియు, గ్రామవాసులు నడవడియందు మేలుతరమైన వారనియు కవి యొక్క యభిప్రాయము. ఇది నిర్వివాదము కాదని నా మనవి. పట్టణస్థులకు గ్రామస్థులకు చర్యాభేదములు, స్వభావభేదములు లేవనలేముగాని, పాలికలను పెంచి యెక్కువతక్కువలను రూపించుట సాహసకార్యము. దేశాభ్యుదయమునకు పల్లెలెటులనో పురములును నట్లే యావశ్యకములు. మఱియు ఆర్థిక ప్రపంచమునకు ఆధారము వ్యవసాయమని కవిగారు చూపియున్నారు. ఇది నిజమేగాని తక్కిన వాణిజ్యాది యభ్యుదయములు లేనిచో దేశము సమగ్రత తాల్పనేరదు.

నవ్యపాశ్చాత్యసభ్యత నాగరకత
పల్లెలందు నస్పష్టరూపములఁ దాల్చి
కాలసమ్మానితములైన గ్రామపద్ధ
తులను విముఖత్వముం గొంత గలుగఁజేసె.

నేటిఁ నాగరకత నీ మేలుగోరక
యప్పుచేసి బ్రతుకమని విధించు:
నాయవృద్ధికన్న నావశ్యకపదార్థ
సంఖ్య హెచ్చఁ జిత్తశాంతియున్నె?

కవికి పరిణామము వలయునో వలదో తెలియకున్నది. కవితా భావములను శాస్త్ర తత్త్వములం బలె తార్కిక దృష్టితో విమర్శింపఁ దగదు. వానియందు రసికులు గమనింపవలసిన విషయము సౌందర్యము. ఆగుణమీ కావ్యమందు అఖండముగ నున్నది.

అసంబంధములగు వర్ణనలు సంగతులీగ్రంథమున లేవు. ప్రతియంశమును చిత్తరువున కనుకూలించినదియు అగత్యమైనదియుఁగా నున్నది. సంయోగతాలక్షణ మిందు ఏమాత్రము భంగము చెందకుండుట కవియొక్క భావనాగాంభీర్యమునకు అమోఘమైన సాక్ష్యము. తావర్ణించు జీవితమును విషయములును తనకు అనుభవ వేద్యములు కాఁబట్టియు, వానియందు తనకు మనసు హృదయము సంపూర్ణముగ లీనమై యుండుట చేతను వర్ణనలన్నియు హృద్యతాగుణ పరిశోభితములు, వానియందు సత్యస్ఫురణ, మనోహరత, హృదయాకర్షణాది శక్తులున్నవి. ఇదియ శిల్పము యొక్క పరమార్థము.

పాశ్చాత్య భాషలలో "పా, స్టొరల్సు" నాఁబడు పాశుపాల్యాది గ్రామాంతర వృత్తులవారి అకృత్రిమ జీవితస్వభావాదుల వర్ణించు కావ్యములనేకములున్నవి. అయ్యవి గ్రీకు లాటిన్ భాషలలో పుట్టి ఆధునిక ఐరోపా వాఙ్మయములయందును వ్యాపకమునకు వచ్చియున్నవి. హైందవ భాషలలో యీ తరగతికిఁజేరిన కావ్యములలో శ్రీకృష్ణుని బాల్యక్రీడలు, బృందావనజీవితము, గోపగోపికాసంచారములు ఎంతయు హృదయరంజక

ములు. భాగవతమునందలి దశమస్కంధమును, విశేషించి యెఱ్ఱాప్రగడ యొక్క హరివంశ పూర్వభాగమును, దేశీయవాఙ్మయప్రపంచమున తమస్సునడంచి చల్లని వెన్నెలను కురిపించి చిత్తానందము చేయు చంద్రబింబమువలె నున్నవి. జయదేవ కృతమైన గీతాగోవిందమును నిట్టిదియే. గోపికలను వదలిన గ్రామాంతరజీవిత మలభ్యమనియో, కృష్ణకాంతలకు తదనంతరము గోపికాసంతతులు నశించిరను భ్రమగొనియో మనకవులు అట్టి వర్ణనలను, ఇతరసందర్భముల ముఖ్యాంశములుగ గైకొని వర్ణించుట మానివేసిరి. యీనాఁటికి ఆ వృత్తములు మరల కవితాదృష్టికి నష్టములని భావింపఁబడుట తటస్థమైనది. ఇట్లెప్పుడో నశించిన మహోత్తరమైన వృత్తమును పునరుజ్జీవింపజేసి దివ్యాకృతిగ మనముందర రామిరెడ్డిగారు నిలిపియుంచుట వారి యసాధారణప్రజ్ఞను సూచించుచున్నది.

కృషీవలుని జీవితమంతయు పువ్వులపాన్పు గాదని కవిగా రెఱుంగక పోలేదు. పట్నవాసులకు వారికినుండు ఆర్థికస్పర్థ, సర్కారువారు వారియెడల చేయు అనాదరణము, ముఖ్యముగా వారి నావరించియుండెడు అజ్ఞానాంధకారమును, దానిచే వారినిబట్టి బాధించెడు దురాచార పిశాచముల విషయమును రాజకీయ సాంఘికాదిహేతులును, సంస్కారముల యావశ్యకతను సూక్ష్మముగఁ దడవియున్నారు. మింటికెగయు పక్షియైనను భూమిమీఁద పెట్టియుండెడి గూటిపై చూపు వేయక యుండునా? కాఁపువారియొక్క దుఃస్థితి యెప్పుడు తొలఁగును? వారిఁకముందైన పూర్వపు రెడ్డిరాజుల కాలమందువలె నున్నతపదవికి రారా? అను విచారములు అసలు సహజములేగదా. "కాలగర్భమునందెట్టి ఘటనగలదో; భావిపరిణామమెవ్వరు పలుకఁ గలరు" ఎవ్వరు పలుకఁగలరో గాని నావలన మాత్రము గాదు. రైతులెట్టి దారిద్ర్యముపాలై యున్నారు! "కార్యారంభంబున ధైర్యముఁ జెడకు మయ్యా" అని కవిగారు సంబోధించుచున్నారు. వీరి మాటల నాలకించి యాదరింతురు గాక. ముఖ్యముగ మా కులమువారికి

ఉత్రీక్ష సత్కారము ఒకరు చెప్పక చూపక వచ్చిన సదాచారము. అన్న దానము మావారివలె చేయువారితరు లున్నారో లేరో. ఎట్లును మించిన వారు లేరనుట అతిశయోక్తి గాదు. యీవిషయమును రామిరెడ్డిగారు యీ క్రిందివిధమున కవ్యముగ నుడివి యున్నారు.

ఉండి తిన్నను లేక పస్తున్నఁగాని
యాసచేయవు పరుల కష్టార్జితంబు;
నాఁక లెత్తఁగ నీపంచ కరగు నతిథి
తినక త్రావక పోయిన దినము లేదు.

కొంపుటిల్లాంధ్రను గూర్చి కవి చేసిన స్తుతులన్నియు సత్యమునకు మీఱినవి కావు; తక్కువ. వారియొక్క "శాంతినీతియు నురుకష్టసహనశక్తి, సేవ గెఱుంగుటయు" స్త్రీలంగూర్చి వీరొనరించిన ప్రశంస యెంతయు సత్యము; గంభీరమును,

అతుల సంసార సాగరమందుఁ గాల
జలము సుకృత దుష్కృతవాత చలితమగుచు
సుఖవిషాదపుఁ దరఁగలై సుడియుచుండ
పడవవై గట్టుజేర్తువు పతిని, గృహిణి!

సంగ్రహించి వ్రాయుశక్తియందు యీ కవిమించినవారుండరు కాఁబోలు. యీ గ్రంథమును జదువఁ జదువ ఏరీతిని ఇన్నియంశములను ఇన్నికొద్దిపుటలలో నిక్షేపించినాఁడు అను ఆశ్చర్యముఁ దాల్పనివారుండరు. పునరుక్తి నిరర్థకవృత్తి, యిత్యాది కాలవ్యయమును, స్థలవ్యయమును చేకూర్చు పద్ధతులు లేవు. తన కులస్థులయట్లె యీకవియును మితభాషి. అర్థము ఎక్కువ పదములు తక్కువ అను శ్లాఘనకు పాత్రుఁడు.

మనుచరిత్ర కళాపూర్ణోదయాదులలోని పద్యముల ననుకరించిన తల పోతలు వ్రాతలు ఒకటి రెండుచోటుల నున్నట్లు తోఁచెడిని. ఇది

దోషముగాదు. ప్రమాదము కావచ్చును. వీరి యాదార్థ్యవర్ణనాశక్తిని జూపించుటకై కొన్ని పద్యముల నుదహరించుచున్నాను.

లయవిభాతి

చలువగల కప్పురము చిలికినటు చల్లనయి,
లలిత కలధౌత మృదు విలసనపు పోలెన్
మొలకలిడు వెన్నెలల చెలువము దిగంతముల
కలముకొని తారకల తళుకులను గప్పన్
గలువపొడి గందవొడి దోలఁక సుడిరేఁగుచును
మెలఁగు సెలసయ్యారలు నలసతఁ జరింపం,
దలఁపున రసార్ద్రమగు వలపు లిగురింప దిన
కలకల మడంచి నిశ నొలిపెఁ బ్రమదంబున్.

స్నానమొనరించి వెన్నెల చలువ బయల
బిడ్డలున్నవు నిల్లాలుఁ బ్రీతిఁ గుడిచి,
పాడుపు కతలు, సమస్యలుఁ, బూర్వచరిత
లంత వచియింపు వారలు సంతసింప.

శ్రమ, విషాదమ్ము, లాసలు, సర్వకాల
హృదయభేదక చింతలు, నిదుర యనెడు
శాంతవారిధి లీనమై సమసిపోవ
విశ్రమింపుము సైరికా వేగువఱకు.

నేనును విశ్రమించెదను, వేగువఱకుగాదు, మఱి రామిరెడ్డిగారు ఇంకొక గ్రంథము వ్రాయువఱకు. వ్రాసినతోడనే పఠనమునకుం దొడంగెద.

ఇట్లు,
కట్టమంచి రామలింగారెడ్డి.

కృషీవలుఁడు

సమయమమూల్య, మొక్కనిమి
షంబువృథాచనఁ గ్రమ్మఱింప నే
రము; మనయాయు వాత్రుటిప
రంపరమాట నెఱింగి నిద్రమాం
ద్యమునుఁ బోలంగి మాపనుల
నారయుఁ డో జనులారయంచు డం
బగము మెడన్నిగిడ్చి కృక
వాకువుగూసెడి నింటికొప్పునన్.

వడఁకెచుఁ బాడు మేల్బూలుపు పాటకు రాటము గుంగుమ్మునుంచు జే
సెడిమధురారవంబు శ్రుతి చెల్వు వహింపఁగ, రాజహంసముం
గడ నిడికొన్న కుంపటి సెగన్ సాగియించుచు నమ్మలక్క లా
స్త్రైడగుమిగూడి నూల్వడక నిత్తఱిఁ దోఁచె నురెక్షిచుక్కయున్.

అత్తలయాఁడుబిడ్డల భయంబొకవంకయుఁ గోర్కె వేఱొకం
జిత్తములాఁగఁ గ్రొవ్వేదయుఁ జీరయు వే సవరించి తూఁగు నై
మత్తున నున్న వల్లభుని మంచము మెల్లన వీడి దీనయై
బిత్తఱికోడ లిల్వెడలె వేకువఁ బ్రాఁచిపను ల్వొనర్పఁగన్.

రచ్చ చపారమందు నిడి రాతిరిఁ బుచ్చిన బాటసారులుం
జచ్చురగిల్చి మంటలకుఁ జేతులు చాపుచుఁ గూరుచుండి వా
రిచ్చకు వచ్చినట్టి కతలెల్ల వచింపుచుఁ దెల్లవాఱఁగా
వచ్చిన మూటముల్లెగొను పైనపుసందడి రేఁగె గొల్లునన్.

“అమ్మా! తూరుపు దెల్లవాఱె నిఁక లెమ్మా” యంచనన్
మాల్గి, మం
చమ్మున్ డిగ్గక, బుజ్జగించినను, “పోఁచాల్బెలు, వేన్నీళ్ళు లే
కెస్మైనేఁ బలుదోముకొందుఁ జలిలో, నింతాగడం బా? యటం
చమ్మం గూఁసెడు కోపగించుకొనుఁ గన్యాత్వంపు గారా
మునన్

కృషీవలుఁడు ....

ప్రొద్దుపొడుపును కాఁపు పూఁబోఁడి రాజ
నములఁ వరిపెన్నుఁగంప గేహమున దింప
సంబరంబున నెగురుచు సరసఁ జేరు
పిల్లలనఁ బుల్గుతుటుములు వింటికెగసె.

అరుణమయూఖముల్ తరులతాంతరమార్గముదూరి గేహగో
పురములఁ బ్రాఁకఁ బ్రొద్దువొడుపుం దరుణంబున నీటికోసమై
సరసుల కేఁగు కాఁపునెఱజాణల నూపురమంజులార్భటుల్
నెఱసెఁ బ్రభాతమన్ శిశువు నేర్చెడి ముద్దులమాటలో యనన్

తరువులఁ జూరలంచుఁ జరియించి తమోహరనైక దక్ష భా
స్కర కిరణాళి నీమృదులశయ్య సువర్ణమయంబు చేసె ని
ద్దుర నిఁకనైనమాని వెలిదోలుము బీళ్ళకు నాలమంద, ని
త్తఱిఁదమిదీఱ మేయుఁబులుదంటలుఁగమ్మనిమంచుపచ్చికల్.

ఓయిహాలిక! యెంత ప్రొద్దాయెఁ జూడు
మింతనిదురేల? పాలకై గొంతురాయ
లేఁగ మాదూడ పలుపును లాగికొనుచు
నఱచుచున్నది "యంభ యంభా" యటంచు.

పొదుగు నిండుగఁ బాల్చేపి గుదులుఁ ద్రెంపి
దూడకై దొడ్డిగోడ రాపాడిదాఁటెఁ
దఱిపి పెయ్య యింకేల మాంద్యమునఁ బొరల?
లెమ్మునిద్దుర; పాల్దీయఁ దెమ్ము చెంబు.

బిట్టుకడుపుగ నన్నంబుఁ బెరుఁగుఁ గుడిచి
దొడ్డి వెడలించు చున్నాఁడు గిడ్డగములఁ
దమ్ముఁగుఱ్ఱఁడు; లేదూడ లమ్మలకును
బరుగు లిడనీక కట్టుము పలుపువెట్టి.

చెమరు ముత్యాలు చెక్కిళ్ళఁ జెదరిజాఱ
పైట తెరవెన్క జమరి పోరాటమొసఁగ,
గాజునీలాలు మధుర నిక్వాణము లొలయ
దధి మధించెడు కాంత గీతములు వినవో?

ఉయ్యేల నిద్రలేచి తనయుం డెదుటఁ జనయిత్రిఁ గాంచకే
కుయ్యిడు చున్నవాడు కలుకుంగనుదమ్ముల బాష్పబిందు లొ
య్యొయ్యనఁ జిందువాఱ, సతియు న్నికటంబున లేదు, లేచియ
బయ్యను నెత్తి మేను పులకాంకితమౌనటు ముద్దు పెట్టుమా.

చలికప్పుగాక ప్పి విచ్చలవిడి లేయెండఁ,
ద్రాగు ముద్దులకూఁతుఁ గౌఁగిలించి.
పునికి దోఁగాడుచు బొమ్మలతో నాడు
పసిబిడ్డమోము చుంబనముచేసి,
మొగతాలి సంసార నిల్లాలు పలుకుచు
నవ్వినందుకు మాఱునవ్వు నవ్వి,
పనివాండ్రు వచ్చియుండినఁ దండ్రియేమను
నో యను శంకలో నొరసికొనఁగఁ,

జలిది కడుపారఁ గుడిచి యెద్దులను దోలి
కొనుచు మడి కేఁగుచున్నారు, గనుమ యొరులు
వారు నీతోడివారలుగారె? రెడ్డి
యువకు లెచ్చటఁ గొఱగాక యుందురయ్య!

మనపనిఁ జేసికొన్న నవమానమొ? ప్రాఁచిపనుల్వొనర్చుచుక్
వనిత యతిప్రయాసమునఁ బర్వొలిడం గన్నుఁగోవె? కావడిం
గొని సరసీజలంబులను గోపముసేయక తెచ్చియిచ్చి కొం
తను బరితోషపెట్టుము వృథాచన వెప్పుడు నట్టిసాయముల్.

కృషీవలుఁడు

సోమరిపోతునై జనకు సహాక్తులలక్ష్యముచేసి కొంటెపో
రాములఁ బ్రొద్దుపుచ్చకు, నిరర్థకభూములనైనఁ జెన్నటిక్
శ్యామల సస్యవంతముగ సల్పెడు కాఁపులు నోఁచలైన నిం
కే మొదువారు లెవ్వరు జనోత్కరముక్ సరిసాన్నదాతలై!

అరుణకిరణుండు పూర్వున నవతరింపఁ
బ్రాణిలోకంబు మాంద్యమ్ము బాసె; నింక
నింటనుండుట మర్యాదయే కుమార!
చలిదిచిక్కంబు గట్టుము పొలముఁ జేర.

అప్పుడప్పుడె విచ్చి యలరు చేమంతుల
    కమ్మని నెత్తావి గడలుకొనఁగ,
రత్నకంబళ మట్లు రాణించి బీళులఁ
    బలువన్నె పూవులు బలిసి విరియ,
బ్రాలఁబాఁడిన రాజనాల కేదారంబు
    పంటలక్ష్మికి నాటుపట్టుగాఁగ,
బ్రొద్దునిగ్గులు సోకి పొగమంచుమబ్బులు
    బంగారు వలిపంబు పగిది వ్రేల,

ఈ నిమేషమునందు నిల యెల్ల నందమై
స్వర్గశిల్పి యింద్రజాల శక్తి
వ్రాసినట్టి చిత్రపటమున విలసిల్లెఁ;
రంగుమారు మిప్పుడు పూర్వదిక్కు!

వేకువనె లేచి వైకుంఠవాకిళులను
ముంగిట రచించి గుమ్మడి పూలతోడ
గొబ్బిముద్దల నిలిపి కుంకుమను జల్లె
నీయనుంగుకూఁతురు! గాంచుమోయి బాగుగ.

గనిముల పొంగికన్ గఱికకాడల కల్లిన సాలెగూళ్ళ స
న్నని పటికంపునుంచు పడి నాణెపు ముత్తెసరాల పోలికం
గనుఁగొన రమ్యమయ్యె రవికాంతులఁ దేలుచు. నిట్టి భావమో
హనపు నిసర్గశిల్పముల, హాలిక! త్రొక్కక దాఁటిపొమ్మికన్.

పొలముల కేఁగు పల్లెతలు పుత్తడిగాజులు ఘల్లుమంచు రా
పిలి యులివెత్తగం జిటికవేయుచు నిగ్గని యేలపాటలం
జెలువుగఁ బాడ నుప్పతిలు సిగ్గున నూరకపోక మాఱుపా
టల నెలుఁగెత్తి పాడుము. మిటారుల నవ్వుల కాస్పదంబుగన్.

కృషీవలుఁడు

గ్రామవాసుల కిట్టి నిష్కృతవంపు
ముగ్ధపరితోషములు సుఖభోగ్యములగుఁ;
బట్టణ నివాసకుల శుష్కభావములను
నిట్టి సామాజికానంద మెసఁగఁగలదె?

ఓయి రెడ్డియువక! యూరక యిందంపుఁ
దిరుగ నేమి ఫలము? తిండిచేటు!
తండ్రి కోఁతమడుల దగ్గఱఁ బనిసేయు,
నన్నమునకు నింటి కనుపుమయ్య.

వ్రాలిన కొప్పులోపలి పూలరేకులు
    సడలి యొక్కొక్కటి జాఱుచుండఁ;
బరువంపు రొమ్ముపైఁ బయ్యెదచినుగుల్లు
    గాలికి నట్టిట్టుఁ గదలియాడ,
నెలుగెత్తి పాడెడి యేలలు విని బాట
    సారు లెక్కసకెము సలుపుచుండఁ,
దమ్ములపుంబూఁత దవిలిన వాతెఱ
    పైఁ బలుచాలు నవ్వాకయె నవ్వఁ,

జేసికొం జవతి స్నేహమ్పుచుఁ జిన్నెలాఁడి
కన్నెమాలెత విడిచుట్టి మున్నమున్న
మునుపు తలిరాడి; నింటికిఁ బోవువేళ
సందెపోదె యీలేవె కర్షకుమార?

ఆఁకటి చిచ్చుబాధసగమైన యొడళ్లను సంటు డొక్కలుం
జీకటిమూపులుం మొలకు జేనెడు పేలిక గల్గి జీవితం
బే కడగండ్లుగాఁ, బరిగయేరెడు బీదల వెళ్ళగొట్టి చీ
కాకొనరింపఁ బోకు; వెలిగాదల యాఁకటిమంట నీకునుం.

పసిడిపూసల పేరుల పగిది దోర
పక్వముగఁ బండి నేలకు వ్రాలు కంకి
గుత్తులఁ బిచుకతిండికిఁ దెత్తుననుచు
నింతిం జెప్పి నుఱచితే యింతలోన?

పడఁతి యొంటికత్తె; పనిపాటు సేయను
నిడుగు దోడుగులకును నెవరు లేరు,
చంటిబిడ్డ యొకఁడు సంసారభారంబు
పిల్చి పిప్పిసేయు బీదరాలి.

చెలియా, యిత్తఱినిన్నుఁ గన్గొనిన నాచిత్తంబు తాపార్తమై
కలఁగుం; గష్టకుటుంబకార్యముల నెక్కాలంబు నిర్మగ్నమై
మెలఁగంజూతువు మంచిచీర రవికెల్ మేలౌ నలంకారముల్
దలఁపంబోవు. తలైనదువ్వ; విఁకలేదా మేని నీపాటుకున్?

మున్నూటరువది దినముల
నెన్నండును గన నశక్య మేపనియును లే
కున్న నిమేషము; కాఁపుం
గన్నియ, నీ కాటవిడుపుకాలము లేదే!

నిత్యకృత్యములం దొక్క నిమిషమైన
దొంగిలింపుము కై సేయఁ దోయజాక్షి!
యఖిలకామినీ సామాన్యమౌ ప్రసాద
నప్రియత్వము నీయందు ననలుకొనదొ?

స్వాంతమున నీకు రామణీయకపిపాస
యంతరించె నటంచు నే ననను గాంత,
కాని, మొడలేని సంసారకష్టములకు
స్త్రీప్రకృతి బలిపెట్టుట చెల్లదమ్మ;

కృషీవలుఁడు ....

త్యాగమునకైన లోకహద్దు దగునుగాని
శలభ వృత్తుల నాత్మనాశనము మేలె?
పొలఁతికి సతీత్వ సౌందర్యములును రెండుఁ
బ్రార్థనీయవరంబులై పరఁగుఁగాదె!

తెవ. నాయూరడింపుల యందె దవిలి
చిన్నికాఁపుఁగొమరి నంపవు జొన్నమడికిఁ,
బావురంబులుఁ జిల్కలు పాలకంకి
విఱచుకొని యాకసంబున వెడలెఁ జూడు!

పడెనటఁ జిల్క లన్న మిషఁబైట వొలంగినఁ జూచిచూడకే
యొడిసెలఁ జాయి పెట్టి పొలమేరలఁ బోయెడి బాటసారిపైఁ
బడఁ దెగ రువ్వెదేల మగువా యిటులం బడుచుందనాలతుం
మదుకుచదంబు నీయెడఁ బొందరవెక్కైనె? నైజమేగదా!

"పనవయ్యోఁగాని, యాఁకలి బలుకొడ్డ,
రెండు కంకు లిమ్ము రెడ్డిపడుచ!
ప్రొద్దువోవు మాదు పొలిమేరఁ జేరను,
బాట నడచి నడచి బడలె మేను."

అని కడువేడు పాంథులకు నచ్చుటఁ జేతికినందు కంకులం
దిన్ముఁడని చెప్పిమంచెపయిఁ దియ్యనిరాగము దీయుఁ బ్రాయపుం
గొనబుమిటారి, నీమనసు కుందు నెఱంగదుగాని, యింటిలో
ననయము లేమిడిన్ సయిను నమ్మవెతల్ వలపోయు వేలొకో!

చిన్నప్రాయమందె చీడపుర్వును దెచ్చి
నీదుహృదయకలిక నిలుపఁదగదు;
పచ్చపైరుచేల బాంధవ్యమునఁ జేసి
పెరిగినావు ప్రకృతిబిడ్డవోలె.

పూలకారుగాలి పొలముపై ఏతెంచె
వలపు మొలిచి యొడలు పులకరింప,
మనసుకోఁతలెల్ల మానిపోఁ గోయిలా
గూడి పాడు మొక్క క్రొత్తపాట.

పైరుంబచ్చలులేని లోపమును బాపంబోలెఁ గ్రొంబూలసిం
గారంబుం గయిసేసి లేఁజివురులం గాంతిల్లె వల్లీతతుల్,
దారింబోయెడు బిచ్చకత్తె యయినం దావుల్ గుబాళింపగం
బూరేకుల్ చికురంబులందుఱిమి సొంపుంబెంపుఁ బాటించెడిన్

కృషీవలుఁడు ....

కనుము, యాబచ్చకత్తెకుఁ గలసుఖంబు
నందు సగపాలు లేదు నీయాలి కకట!
పవలు నిద్రించెదే కాఁపుపడుచువాఁడ,
పొలఁతి నిట్టూర్పు నీయెద పొగిలిపోదొ?

కాఁపులెల్లరు నాగళ్లు గట్టి కోడె
యెడుగు దున్నెద రిపుడు; నీ వదనెఱుఁగవా!
యాలసింపక యెడ్లఁ గయ్యలను దోలు
మోయి, యెండలు ముదిరి సెల్లుక్కవెట్టె

శ్రమలు లేకయె ఫలములు దుముకఁబోవు;
పిండికొలఁదియె రొట్టె; యోపిన విధానఁ
గష్టపడుము కృషీవలా, గలుగు సుఖము.
ఉత్తయాసలకన్న మే లుద్యమంబు.

అర్కబింబము మధ్యందినాతపంబు
గాయుచున్నది మేనెల్లఁ గములిపోవ;
నురుగుఁ గ్రక్కుచు నూర్చుచుఁ నోరు దెరచి
నొక్కయడుగైనఁ బెట్టవు దుక్కిటెడ్లు.

ఖరకరతాపతప్తమయి కాయము ఘర్మకణాళిఁ జీనుచున్
సొరిగెడు సత్వహీనముగఁ జూపులు దీనములయ్యెఁ బ్రొద్దునం
బొంసిన మోము తేటలెటుఁబోయెనొ! దప్పియు హెచ్చె
నోయి యి
త్తఱిఁ దరుమూలశాయివయి తాపమువాయుమ చల్లనీడలన్

కరము కష్టించు నినుగాంచి కనికరమున
నెండవేడిమి దొలగించు నిచ్చతోడ
వారిదం బాతపత్రమై వచ్చెఁగాని
మారుతాహతిశిథిలమై మరలెనదియు

తరువులఁ గోటరంబులకుఁ దూరెను బక్షికులంబు, బత్రులున్
సరసుల జొచ్చె రోజుచు. గసంబడ రెవ్వరుదారులందు, నీ
సరణి సచేతనప్రకృతి చల్లదనంబున కాసచేయ మే
నెరియఁగ నీవుమాత్ర మిటులేల శ్రమించద వెఱ్ఱియెండలన్?

బాటలు వేడిదుమ్ములకుఁ బాదములం జిరుబొబ్బలెత్తఁ గ్రీ
యాటగఁ జెమ్మటల్ మొగమునుండిదొరంగగ గూటిదుత్తతో
బాటగలంధి వచ్చెడిని పాపము! వేగమ నీట మున్గి య
చ్చోటనె మజ్జిగన్నము రుచుల్వచియింపుచు నారగింపుమీ.

కృషీవలుఁడు ....

తరుణీ! ఘర్మాంబులఁ గాళ్లు గాలెనని సంతాపంబునం గాంతువిం
జిఱుముత్త్రాడక, గేహసిద్ధ్వహణముల్ సేద్యంబు సాగంగ ని
ష్ప్రభ గష్టింపఁ గుటుంబరక్షణము సాధ్యంబౌను; భిన్నాధ్వసం
చరణాసక్త హయద్వయంబు రథముల్ సాంతంబుగా లాగునే?

శ్రమకుచితంబుగా ఫలము సంధిలదోయని చింతవొందకో
రమణి నిదాఘ తాపము దొరంగెడు నంతకు మత్ప్రియాడజాం
పములయ యాలలూఁగి పదమాత్రన యింటికిఁ బొమ్ము పాలకై
కుములుచు నేడ్చునేమొ యనుగుం బసిపాపఁడు నిద్రలేచుచున్

దారిజరించుచున్నపుడు దగ్గఱనున్న తటాకమందు నిం
పారు సరోజముల్ గొని గృహంబునకుం జనుదెమ్ము, బాలకుం
డారమణీయ పుష్పముల నచ్చెరువొందుచుఁ గాంచి యాడుకో,
దీఱిక వంటయింటి పని దీర్చుము కాంతుఁడు వచ్చునంతకున్.

పూవుందేనియ లారగించి మధుపవ్యూహమ్ము కర్ణప్రియం
బై వర్ధిల్లు మనోజ్ఞగీతముల రాగాలాపముం జేయఁగా
నీవేలా కలఝుంకృతిన్ స్వరములెంతే నైక్యముం బొందఁగాం
తా! పాకోవక పల్లెటూరి పద్యమైకం జిత్తముప్పొంగఁగన్.

కృషీవలుఁడు

సిరిగల యాఁడుబిడ్డలు విచిత్రపుటాలనగల్ ధరించి బం
గరుసరిగంచు చీరలను గట్టి చరింపఁగఁ గాంచి యాసలోఁ
బారయకు కృత్రిమంబులగు భూషలు దాల్ప; నమూల్యరత్నమా
సరసపుఁ బ్రేమ చిత్తజలజంబు వెలుంగ నలంకరింపుమీ.

వెలగల రత్నభూషలను వేలకుఁ దాల్చిన సిన్నుఁ గాంచుచోఁ
గలుగదు ప్రేమ భర్తకు వికస్వరమా వదనారవిందమం
దొలికెడు ముద్దులేనగవు లోకనిమేషము దోఁపకున్న; భూ
షలు ప్రణయాను బంధసదృశమ్ములుగావు కులాంగనాళికిన్.

అతుల సంసారసాగర మందుఁ గాల
జలము సుకృత దుష్కృత వాతచలిత మగుచు
సుఖవిషాదపుఁ దరఁగలై సుడియుచుండ
పడవవై గట్టుచేర్తువు పతిని గృహిణి!

ఈయెడ నాతపంబు శమియించెను, నీడయుఁ దూర్పు దిక్కుకుం
బోయెడు భర్తతో నలిగి పొందెడయం జను జాయపోలికన్
వాయువు సుప్రసన్నమయి పైఁబయి వీచెడు లేచిరమ్మ, లే
వోయి విలంబనం బనెడియుక్తి కృషీవలవాఙ్మయంబునన్.

కృషీవలుఁడు ....

మనుజసమాజనిర్మితి సమంబుగ నీకొక ముఖ్యమైన వృ
త్తినియత. మట్టి ధార్మికవిధిం జిరకాలము గౌరవంబుతో
గనిచిరి నీపితామహు లమాంద్యసుశీలురు సర్వవృత్తిపా
వన కృషిజీవనైక పరిపాలనలోక హితార్థకాంక్షులై.

అనుదిన మిట్లుకష్టపడ నావిధివ్రాసె నటంచు నీమదిం
బనవకు కర్షకుండ? యిలపై జనియించినదాది చెమ్మటల్
బోనక శ్రమించి పౌరుషముతో బ్రతికించెదు నీకుటుంబమున్,
మనమునఁ గైలివాశయము మాందున కైనను లేదు నీయెడన్.

నేలసూతుల కగ్గలు నిలుపువారు,
బోడితలకు మోకాళ్ళకు ముడులు వెట్టు
వారుఁ జిటికెలఁ బందిళ్ళు పన్నువారు
నిన్నుఁ బోలరు, తమ్ముడా, యెన్నఁడైన.

పఱుపులు పట్టుమంచములుఁ బట్టుతలాడులు నంబరంబులుం
గరులుఁదురంగముల్ ప్రియయుఁగాంచనముల్మఱియేమి
యుండినన్
ధర సకలంబు సొంతమయినం దనివోదు మనుష్యతృష్ణ, త
త్పరిచితులైన వారి నెడఁ బాయదె తృప్తి నిసర్గశత్రుతన్.

అన్నా హాలిక! నీదు జీవితము నెయ్యంబార వర్ణింపమే
కొన్నన్నిర్ఝరసారవేగమున వాక్పూరంబు మాధుర్యసం
పన్నంబై ప్రవహించుఁగాని యితరుల్ భగ్నాశులై యీర్ష్యతో
నన్నుం గర్షకపక్షపాతియని నిందావాక్యముల్వ్రాల్పరే!

వనలతయైన నాకవిత పత్త్రిపుటంబులఁ బూవురెమ్మలన్
దినదినజృంభమాణయయి తేజరిలెన్ సహజప్రరోహవ
ర్ధననియమానుసారముగఁ; దల్లత యెన్నఁడు దోఁటమాలిపా
ణిని గనుఁగోని వన్యరమణీయతఁ జిల్కు నపూర్వపద్ధతిన్.

పంజరనిబద్ధకీరంబు బయలు గాంచి
యడ్డుకమ్ముల దాఁటంగ నాసచేయు
నటు, బహిర్నియమంబుల నతకరించి
మన్మనంబు స్వాతంత్ర్యసీమకుఁ జరించు

కాన, నెవ రేమి యనుకొన్న దాన నేమి
గలుగుఁ? గాల మనంతము. ఇల విశాల;
భావలోకము క్రమముగాఁ బడయు మార్పు
ఏల హృదయంబు వెలిపుచ్చ నింతయళుకు?

సైనికా, నీవు భారతక్ష్మాతలాత్మ
గౌరవ పవిత్రమూర్తివి! శూరమణివి!
ధారుణీపతి పాలనదండ మెపుడు
నీ హలంబు కన్నను బ్రార్థనీయమగునె?

సైనికావశ్యకమ్ములఁ దాఁటిపోవ
వెగుర ఱెక్కలురాని నీయిచ్చ లెపుడుఁ;
బైరుపచ్చలె యవధిగాఁ బ్రాఁకుచుండు
నీవిచారము, నూహయు, నిపుణతయును.

పొద్దువొడిచిన దాదిగాఁ బొద్దుగ్రుంక
వఱకుఁ గష్టింతు వేగాని యిరుగుపొరుగు
వారి సంపదకై యీసుఁ గూరఁబోవు
వెంత నిర్మలమోయి, నీహృదయకళిక!

పల్లె యెల్లయె సర్వప్రపంచసీమ!
ప్రియ యొకర్తయె రమణీయ విగ్రహంబు!
బంగరుం బంటపొలములే భాగ్యనిధులు!
అనుదిన పరిశ్రమమె మత మగును నీకు.

కృషీవలుఁడు

ఉండి తిన్నను లేక పస్తున్నఁగాని
యూసఁజేయవు పరుల కష్టార్జితంబు!
నాఁకలెత్తఁగ నీపంచ కరుగు నతిథి
తినక, త్రావక, పోయిన దినము లేదు.

కృషి సకల పరిశ్రమలకుఁ గీలుచీల;
సత్పరిశ్రమ వాణిజ్యసాధనంబు;
అఖిల వాణిజ్యములు సిరి కాటపట్లు;
సిరియె భోగోపలబ్ధికి జీవగఱ్ఱ.

కావునఁ గృషీవలా, నీవె కారణుఁడవు
వాంఛితోత్కృష్ట సౌభాగ్య సౌఖ్యములకు;
ఫల మనుభవించువారలు పరులు; నీకుఁ
గట్టఁ గుడువను గఱవె యెల్లకాలమందు!

ఫలము లమ్మికొనెడివారు తత్ఫల రసాస్వాదక్రియాలోలురై పలుమారు తన్మధురత్వము న్నుతుల సంభావింతురే గాని, తత్ఫలహేతుక్రమ వృక్షమును దలపరెవ్వారైన, నట్లే యిమా కత్రితుల్భోగములఁ భుజించుచు నినుఁగన్నెత్తియుఁ జూతురే

కృషీవలుఁడు . ...

ప్రట్ట కృతస్మృలక్ష మనమునంటుఁ దలంపక సేద్యనాద్యప్రుక్
ఘట్టన నస్థిపంజరముగాఁ దను వెండినఁగాని, వర్షముల్
పట్టినఁగాని, క్షామములు వచ్చినఁగాని శరీరసత్వశేష
పట్టుఁ స్వశ్రమార్జితము వ్యక్తుఁడు నన్నముఁ దింప వెప్పుడున్!

రాజకీయ ప్రపంచ సామ్రాజ్యమందు
శౌర్యఖడ్గంబులకు లేదు శాసనంబు;
సంఘరాజ్యంబు నేలు విస్తారశక్తి
సతము నాచార ఘోర పిశాచరాజు.

శౌర్యమునకును నాచార చక్రమునకు
మధ్య-లోకంబు దవిలి సమ్మథితమగును;
కాలగర్భంబునం దెట్టి ఘటనగలదొ
పూర్వపద్ధతి విప్లవ స్ఫురణ గొలుప!

కల్యకాంతికి మున్నంధకారరాత్రి,
వర్షపాతంబునకు మున్ను వారిదముల
ఢమఢమాడంబరంబులు నమరు; నిదియుఁ
బ్రకృతిభావంబునకు సూక్ష్మపథముగాదు.

.... కృషీవలుఁడు

కష్టసుఖముల నీచోచ్చ గతులు గలవు
చక్రదండంబులకుఁ బోలె; సమయమందు
నిట్టిమార్పు లనంతమై యెసఁగుచుండు
భావి పరిణామ మెవ్వరు పలుకఁగలరు?

ఓ కృషీవల! నీవు కష్టోత్కటంపు
దుర్భరావస్థ యందె తోఁపువడఁగ
నెవరు శాశించువారు. నీ కేమికొదువ?
ఆత్మవిజ్ఞానమయముగా నలవరింపు.

దారిద్ర్యంబను పెల్లుపేటి కెదురై దాఁటం బ్రయత్నించుచుం
బూరా వేగమునం జలించి వెన్నుత్రోపుల్వోవు కాంక్షోదుపం
జేరా పొందక నెట్టు తెల్లగు మన స్వేచ్ఛాప్రకారంబుఁ గా
ర్యారంభంబును ధైర్యమున్విడకుమయ్యా, నీవు వేయింటికిన్.

రార సైరిక. కనుఁగొమ్ము రమ్యమైన
సస్యకేదార ఖండంబు! సత్కవీశ
భావలోచన మెరవుగాఁ బడయకున్నఁ
గాంచనేర వంతర్లీన కాంతిసరణి.

అనిలాలోలవినీలసస్యములు భంగానీకముల్గాఁగఁ దె
ల్లని కొంగల్పయిఁదేలు నుర్వులుగ లీలన్ ఱెక్కలల్లార్ప, మ
ధ్యను రాజిల్లు కుజంబు లోడలుగ వాతస్ఫూర్తిఁ గంపింప, స
స్య నికాయావనిసాగరం బటుల నేత్రానందముం గూర్చెడిన్

కుసుమ లతావళి వలిత కుంజములు, గసల ప్రకాండముల్
పసరులు గ్రక్కు వృక్షముల బాలతృణంబులఁ జేలగట్లు సొం
పెసఁగ, సమస్త రత్నముల నేరిచి కూర్చిన జాలబిళ్ళలన్
వసుధ కమర్చిరో కృషికవర్యులనన్ వరిమళ్ళు శోభిలున్.

మరకత చూర్ణవర్ణముల మండితమౌ నవశాలిభూమి సుం
దరతను గాంచ వైదిక దినంబులలో భరతక్షమాధురం
ధరయగు సస్యలక్ష్మి దయదప్పక నేఁటికి నార్యధారుణీ
భరణ కుతూహలస్ఫురణ భాసిలునో యననొప్పు హాలికా.

కడమొదలులేని నీ దేహకష్టములకుఁ
బ్రతిఫలంబగు సస్యసంపత్తిఁ గాంచి
కవిని గాకున్న వాగ్మిత గలుగకున్నఁ
బ్రణుతి వర్ణింపు మొకసారి భాగ్యగరిమ!

కృషీవలుఁడు

ఆకాశంబున మేఘమాలికల రూపైనం గనన్ రాదు, గొ
ప్పాకారంబులఁ బైరులెల్ల నుడుకెత్తె యల్లాడెఁ. దీవ్రంబుగా
నాఁకెన్ సూర్యమయూఖతాప మిఁక నేజోకన్ ఫలించున్ వసుల్
మాకీకష్టము వెట్టె దైవమని యేలా మాటికిం జింతిలన్?

కలుషగ నెండగాయ నిఁకఁ గాసము లెప్పె ననంగ నేల! భా
స్కర కిరణాళిలోఁ గలదు సస్యసముద్ధరణైకశక్తి; త
త్కిరణము లబ్ధివారి పయికింగొని యావిరిరూపునన్, నభోం
తరమున మార్చు నీరద వితానముగాఁగఁ బునఃప్రవృష్టికిన్.

అల వర్షాగమలక్ష్మి రేఖ యన దివ్యానేక వర్ణంబులం
బొలుపుంబొందు నవాబ్దమాల యదిగో భూభృచ్ఛిఖాలంకృతిం
దలపించుం గనుఁగొమ్మ. వాయునిహతిం దద్దేశముం బాసికొం
గలబారుల్ వెనువెంట నంట శకలాకారంబులన్ వచ్చెడిన్

బావికి నీటికై యరుగు పల్లెత లంబుధరంబు గాంచి యు
ప్పా! వినువీధి హాలికులపాలిటి దైవమె యంబుదాకృతిన్
భావిఫలోదయప్రకట భావమునం జనుదెంచె నంచు మో
దావృత చిత్తలై సరసమాడుచుఁ బోయెదరో కృషీవలా!

కృషీవలుఁడు ....

పొలమునఁ గంచెగా మొలిచి పువ్వులుపూచెడు కేతకంబు లు
జ్వల కుసుమోపహారములఁ బత్రపుటంబులనుంచి మారుతా
కలితకిసాలయాచ్ఛలన చాతురిఁ బిల్చెడుఁ, జేరఁబోయి త
త్కళికఁ బరిగ్రహించి కులకాంతకుఁ గానుక యిమ్ము, తమ్ముఁడా!

ప్రావృడంభోధర లక్ష్మి యావాసమునకుఁ
బాఱఁగట్టిన నవరత్నతోరణంబు
నాఁగఁ గోమల శబల వర్ణములతోడ
నింద్రచాపంబు శోభిల్లె నిదిగో చూడు.

వానతూనీఁగ లాకాశ పథమునందు
సరస ఝుంకార రవములు సలుపుచుండె
జల్లగాలికి నురుగప్ప లెల్ల నుడుల
బెక బెక మటంచుఁ గూసెడి వికటరుతుల.

తటములకు నాకసమున కంతరము లేక
నీలనీరదమాలలు వ్రేలుచుండ
నేలపై మిన్ను పడనీక నిలుపుచుండు
స్తంభము లనంగ గిరులు దృశ్యంబులయ్యె.

కృషీవలుఁడు

తపనుఁ డంబుదచ్ఛాదన తతులలోన
మరుగువడిపోవఁ గని నీలగిరులు చల్లఁ
దనము భువినాక్రమించిన యనువుగాఁగ
వాయుమండల మీఁమిరి పట్టియుండె.

తెల్లపట్టు మస్లీనుల తెరలలోన
నాదుకొనుచుండు పసిపాప యరువు దోఁప
వానముత్యాలు గూర్చిన వలల తెరల
దినరమామణి మృదుకాంతిఁ దిరుగుచుండె.

త్రావనీద్రైన [illegible]రకని తరుణమందు
నిమిషమాత్రాన [illegible]వులు నిండిపోయె!
నఖిల లోకాశ్రయుండు కృపామృతుండు
కన్ను దెఱచిన జరుగని కార్యమున్నె?

జల్లు పెల్లుడుగంగఁ బిల్లలు, తల్లులు
నిలుపఁబట్టిన నింట నిలువఁబోక,
వానసీరులు వాఱు పల్లపు టిసుకలఁ
గయ్యగాఁ గట్టలు గట్టి చిన్న
కృషీవలుండు ....

వాఁగిశాల బన్ని లేఁగదూడలఁ గట్టి
మున్నుచు విత్తులు మన్నుగలిపి
పచ్చయాకులు చల్లి పైరుపట్టి నటంచుఁ
నిలుపుఁ దీయుచుఁ గోఁతకాల మనుచు

వరులు గోయుట నటియించి పనలుగట్టి
కుప్పవేయుటగా మన్ను కుప్ప వెట్టి
కడకు నేల చదునుగాఁగఁ గాలఁ దన్ని
పూఁకలెత్తిన నిండ్లకు నరుగుచుంద్రు.

జడివానఁ దలబడ్డ బక్క మొదవుల్ సంఘంబులై బీళులన్
విడియట్టాడుచు దొడ్డిఁ జేర నవిగో వేగంబుగ న్వచ్చెఁ; బె
ల్లడుసుల్ ల్వోవసి మిట్టనేలఁ బసిఁ గొయ్యాల్నాటి కట్టించి పెం
డడి వేయింపుముగడ్డిగాదములు చొప్పల్ బొందుపుల్దంటులన్

తమ్ముఁడు కట్ల, గోచయము దాఁటులువెట్టుచుఁ గ్రేపుదామెనం
గ్రమ్మచు జిట్టకొట్టుచు బరస్పరముం దల డీలుకొంచు ము
ట్టెమ్ములఁ జిమ్ముచుం దిరుగఁ గొట్టినఁ బట్టిన లొంగిరావు, సా
యమ్మొనరింపు మీయదన నాలమరల్పఁగఁ బల్లు వెట్టఁగన్

తడసిన పచ్చికట్టియలు దాఁగెడు తప్పర తాటియాకులం
బడఁతుక ప్రొయ్యిలో దుఱిగి పైఁబొగ లెత్తఁగ నూఁదుఁగానికా
ముడుకదు కాఁకకుం బొగకు నుప్పతిలెం గడగంట బాష్పముల్;
తడయక యెండు రెమ్మలను దట్టుఁడు త్రుంచుచుఁ జెట్టుచేమలన్

మును వేసంగిని గుచ్చివిడ్డ పిడికల్ బొప్పడ్డ బొళ్ళెంబులన్
వెనుకం బెట్టిన తాటిచుండ్లు బరికెల్ వెళ్ళించె నిన్నాళ్ళు; నిం
క నవాంభోధర మాలికా పిహిత దిగ్జాలంబులై వర్ష పున్
దినముల్ డగ్గరెఁ; గాంత ఛానసము నేతీరొప్ప సాగించెడిన్

పొలముల బీళులం దిరిగి ప్రొద్దెడ గ్రుంకఁగ నిల్లుసేరి పా
పల నొడిచుట్టుఁ బెట్టుకొని భార్యను నన్నముఁ దెమ్మటంచు నే
పిలిచెద, వొంటికాపుఁరము, పిల్లల గిల్లల బుజ్జగించుకో
వలసిన యాలిపాటుఁ దలఁపం గరుణింప వదేల హాలికా

ఉప్పుతోఁ దొమ్మిదియున్న కాఁపురములు
సేయు గృహిణుల కేచిక్కు లేదు,
ఎవ్వి లేకున్నను నిరుగు పొరుగు కలాం
గనలకుఁ జేయొగ్గి గైకొనుటకు

కష్టపడక. యున్నదే పెట్టి యక్కఱ
వాఫుకొనెడు మానవతుల కెందు
లేమిడి సంసార మేమెయిఁ బరువృత్తోఁ
గడపంగ నిక్కట్లు గలుగుచుండు,
నెన్నికష్టములున్న నిట్లని పలుకక
పొసఁగినయంతకుఁ బొదువుచేసి

మగనికిని బిడ్డలకుఁ బెట్టి మిగిలియున్న
యింతఁ దాఁ దిని భిక్షున కిడు పురంధ్రి
శాంతి నీతియు నురుకష్ట సహనశక్తి
నెవ రెఱుంగుదు రంతటి యింతి దక్క!

తల తాకట్టులు పెట్టి ధనికుల దగ్గఱఁ
బన్నుకై గొన్న రూపాయలప్పు
కూలికి నాలికిం గూటికిం జాలక
నాముగాఁ గొన్న ధాన్యంబుటప్పు
చిల్లర మల్లర చేబదులుగఁ దెచ్చి
యక్కఱ గడిపిన యట్టి యప్పు
పండుగపర్వాల బంధుల విందుకై
సామానుగొన్న బజారుటప్పు

వాయిదా మించవచ్చిన వడ్డియప్పు
పడఁతిసొమ్ముల కుదువకుఁబడ్డయప్పు
వేగ తీఱిచి స్వాతంత్ర్యవీథి యందు
సంచరింపు నిశ్చింత సంతతంబు.

పవలు నడచుఁ బ్రొద్దు తోవవిందు రేవేళఁ;
బవలు రేయి నడచుఁ బాడువడ్డి!
అప్పు చేసి కుడుచు పప్పుకూళుల కన్నఁ
గాసు ఋణము లేని గంజి మేలు

సంఘపరివర్తనంబులు జరుగుచున్న,
రాజకీయ సంక్షోభంబు రగులుకొన్న,
విప్లవంబుల దేశమ్ము వీఁగుచున్నఁ,
గృషిఁ ద్యజింపకు కర్షకా, కీడు గలుగు.

నవ్యపాశ్చాత్య సభ్యత నాగరకత
పల్లెలందు నస్పష్టరూపములఁ దాల్చి
కాలసమ్మానితములైన గ్రామపద్ధ
తులను విముఖత్వముం గొంత గలుగఁజేసె

పంచాయతీసభా భవనంబులో రచ్చ
కొట్టంబు లోకమూలఁ గూలిపోయె,
పెద్దబడులఁ జెప్పు విజ్ఞానధుర్యులు
నోజ్జలు దాస్యంబు నూఁతగొనిరి.
గ్రామపరిశ్రమఁ గలుగు నన్యోన్యపహా
సహకారవృత్తంబు సమసిపోయె,
సత్యజీవనము, విశ్వాసమ్ము, భక్తియు
నైకమత్యము, మున్నె యంతరించె

బూటకములు, కుయుక్తులు, మోసగతులు
కోర్టువ్యాజ్యాలు ఫోర్జరేల్, కూటమైత్రి,
స్వార్థపరత, మౌఢ్యంబు, గర్వప్రవృత్తి
నేర్పు విద్యాలయంబులు నేఁటియూళ్ళ!

నేఁటినాగరకత నీమేలుఁ గోరక
యప్పుచేసి బ్రతుకుమని విధించు;
నాయవృద్ధికన్న నావశ్యక పదార్థ
సంఖ్య హెచ్చఁ జిత్తశాంతి యున్నె?

జీవనస్పర్ధ సామాన్యచేష్టయైన
గాలమున వ్యక్తివాద మగ్రత వహించు
సత్త్వ విరహితుఁ డన్యభోజ్యత నశించు;
నర్హజీవియె యంతరాయముల దాఁటు.

కాన, జీవనసంగ్రామ కార్యమందు
విజయివగుటకు శౌర్యంబు విద్య బుద్ధి
సత్యసంధత యాత్మవిశ్వాస మనెడు
నాయుధంబుల విడువకు హాలికవర్య.

చాలు విజ్ఞాన మతబోధ! సాంధ్యరాగ
కాంతిఁ బండిన కేసరి కారుచేలు
స్వర్ణసైకత ఖనులుగా బరిణమించెఁ
గనుల కాప్యాయనంబుగఁ గాంచుమోయి.

బారులుదీర యంబరముపైఁ జరియించెడు నీటికోళ్లు లిం
పారఁగ సాంధ్యలక్ష్మి మెడయందు ధరించిన తారహార శే
ఖారమణీయతం జెలుకఁ గాలువనీటికి నేఁగు కన్యకల్
వారక కొంతసేపు కనువాల్పక చూతురు విస్మయంబునన్.

గోపద ధూళి ధూసరిత గోపకుమారులుఁ గాఁపుపిల్లలున్
మూఁపునఁ గఱ్ఱలుం జలిదిబోనపు దుత్తలు, చంకలోనఁ బె
న్నొప్పెడు పసాడపల్లు లిడి మోహన వేణురవంబు సేయుచున్
మాపటివేళగాఁ బసులమందలు దోలుకొనివచ్చి రిండ్లకున్.

స్వారిచేయు నిచ్ఛ భావంబు గలిగింప
బఱ్ఱనెక్కి వచ్చు బాలుఁ డొకఁడు;
వాని గ్రిందఁ ద్రోయు వఱకు బఱ్ఱను బాఁది
సంతసింతు రితరసఖులు నగుచు.

బడి విడిపించంగ బాలురు వీధులఁ
బరుగెత్తి యుప్పరపట్టులాడఁ,
బంటచేలకుఁ బనిపాటుల కేఁగిన
కర్షకులిండ్లకుఁ గదలుచుండ,
స్నానంబు లొనరించి సరసుల భూసురుల్
భక్తిభావన సంధ్య వార్చుచుండఁ,
'సందాకవళమమ్మ సత్తెమేజయ' మని
యన్నార్థులగు భిక్షు లరుగదేరఁ

బఱ్ఱె లెల్లను గూళులఁ బట్టిచనఁగ
నచ్చటచ్చటఁ దారక లవతరింప
మొలకచీఁకటి దిక్కులు మలినమయ్యె,
సంజ రాతిరి గర్భాన సమసిపోయె.

ఇంతకు రాఁడు కాంతుఁడని యింతి విచారముతోడ ద్వారబంధాంతరమందు నిల్చి కనులార్పక దారులు చూచుచుండ నీవంతగ నాలసింపఁ దగవా? మగవారలయట్లు కాతరస్వాంతలుగాక, కామిను లనాగతకష్టము లెంతు రెప్పుడున్.

ఆయెను రచ్చలోని వ్యవహారము లూరక పొల్లుమాటలంబోయెను నర్ధరాత్ర, మిఁకఁ బొమ్ము గృహమ్ము జేర, బిడ్డలున్నాయన నాయనంచుఁ క్షణమ్ముగ నేడ్చుచునున్నవారు, మున్నాయితపెట్టె స్నానమునకై నులివెచ్చని నీరు భార్యయున్.

ల య వి భా తి

చలువగల కప్పురము చిలికినటు చల్లనయి
లలితకలధౌత మృదువిలసనమున పోలెన్
మొలకలిడు వెన్నెలల చెలువము దిగంతముల
కలమ్ముకొని తారకల తళుకులను గప్పం

గలువపొడి గందవొడి వొలఁక సుడి రేఁగుచును
మెలఁగు నెలపయ్యెరలు సలసలఁ జరింప
వలఁపున రసార్ద్రమగు వలపు లిగురింప, దిన
కలకల మడంచి నిశ గొలిపెఁ బ్రమదంబునన్

స్నాన మొనరించి, వెన్నెలచలువ బయల
బిడ్డలు న్నీవు నిల్లాలుఁ బ్రీతిఁ గుడిచి
పొడుపుకతలు, సమస్యలుఁ బూర్వచరిత
లంత వచియింపు వారల సంతసింప.

శ్రమ, విషాదమ్ము, లాసలు, సర్వకాల
హృదయభేదక చింతలు నిదుర యనెడు
శాంతవారిధి లీనమై సమసిపోవ
విశ్రమింపుము, సైరికా, వేగువఱకు.

అరుణాముద్రణాలయము — నెల్లూరు,

కవి కోకిల
దువ్వూరి రామిరెడ్డిగారి
సాహిత్యం

గ్రంథావళి మొదటిభాగము (కావ్యములు)	6—0—0
,, రెండవ భాగము (ఖండకావ్యములు)	5—8—0
,, మూడవ భాగము (నాటకములు)	4—0—0
,, నాలుగవ భాగము (వ్యాసములు)	3—0—0
,, అయిదవభాగము (గులాబితోట)	3—8—0
,, ఆరవభాగము (పండ్లతోట)	3—8—0
,, ఏడవభాగము (డైరీ—ఉత్తరాలు)	———

విడి ప్రతులు

8. నలజారమ్మ (కావ్యము)
9. వనకుమారి ,,
10. కృషీవలుడు ,,
11. జలదాంగన ,,
12. కడపటివీడ్కోలు ,,
13. యువకస్వప్నము ,,
14. పానశాల ,,
15. పలితకేశము ,,
16. నక్షత్రమాల (ఖండకావ్యము)
17. నైవేద్యము ,,
18. భగ్నహృదయము ,,
19. ప్రథమ కవిత్వము ,,
20. మిత్రార్థ శతకము
21. సీతావనవాసము (నాటకము)
22. మాధవవిజయం ,,
23. మీరాబాయి ,,
24. కాంగ్రెసువాలా ,,
25. సారస్వతవ్యాసములు ,,

నారపరెడ్డిగారి గ్రంథాలు

1. కవిత (గేయసంపుటి)
2. అశ్రుమాల (ఖండకావ్యాలు)
3. మధువనము ,,

యువక స్వప్నము

(పద్యకావ్యము)

గ్రంథకర్త:

కవికోకిల

దువ్వూరి రామిరెడ్డి

కవికోకిల పబ్లికేషన్స్
నెల్లూరు

0–8–0
1–8–0
0–12–0
0–6–0
0–12–0
0–8–0
2–0–0
1–0–0
1–0–0
2–0–0
1–0–0
1–4–0
0–4–0
1–4–0
1–0–0
1–0–0
0–8–0
3–0–0

1–0–0
1–0–0
1–0–0

అన్నిహక్కులు
దువ్వూరి వేణుగోపాలరెడ్డివి

ప్రథమ ముద్రణము : 1935
రెండవ ముద్రణము : 1952

మూల్యం : పన్నెండణాలు

సవరణ పట్టిక

పంక్తి	పుట	ముద్రణ	సవరణ
3	6	మంతయును	మంతయును
9	6	గ్రుందుకొనగఁ	గ్రుందుకొనఁగ
4	7	చూపిఁచు	చూపించు
7	8	వీక్షింపగ	వీక్షింపఁగ
12	8	గాంచుచునుఁడ	గాంచుచునుండ
3	11	పుల్ల	ఫుల్ల
5	,,	ప్రుల్ల	ఫుల్ల
11	14	విశ్వంబునఁదు	విశ్వంబునందు
1	17	బుడుకునిఁ	బుడుకునిం
3	,,	పరంపరల	పరంపరలు
10	,,	కఁటకులు	కంటకులు
12	19	గనుంగ	గనంగ
16	,,	మియుఁబోప	మియుఁబోఁప
8	20	గొనగన్	గొనఁగన్
9	20	బాలుడ	బాలుఁడ
11	21	ముగ్థుఁ	ముగ్ధు
4	24	తలంచు	తలఁచు
14	24	నిర్భంచ	నిర్బంధ
11	28	నిద్రమో	నిద్రయో
9	31	స్ప్రత్శవేది	స్పర్శవేది
2	32	మరలి	మఱలి
5	36	భవనఁబు	భవనంబు
8	36	కరింపగఁన్	కరింపఁగన్
16	36	ముఁటటున్	అటులన్
13	37	మరచిలి	మఱచితి
6	41	యదార్థ	యథార్థ

క వి కో కి ల

స్వ ర్గీ య

దువ్వూరి రామిరెడ్డిగారి

గ్రంథములు

1. నలజారమ్మ (పద్యకావ్యము)
2. వనకుమారి ,,
3. కృషీవలుడు ,,
4. జలదాంగన ,,
5. యువకస్వప్నము ,,
6. కడపటి వీడుకోలు ,,
7. పానశాల ,,
8. పలితకేశము ,,
9. కవి . రవి ,,
10. మిత్రార్థశతకము
11. మాతృశతకము
12 గులాబితోట (కథలు)
13. పండ్లతోట (ద్విపదకావ్యము)
14. నక్షత్రమాల (ఖండకావ్యము)
15. నైవేద్యము ,,
16. భగ్నహృదయము ,,
17. ప్రథమకవిత్వము ,,
18. సీతావనవాసము (నాటకము)
19. మీరాబాయి ,,
20. మాధవవిజయము ,,
21. కాంగ్రెసువాలా ,,
22. సారస్వతవ్యాసములు
23. తెలుగుకవితలో క్రొత్తతెన్నులు
24. రేడియో వ్యాసములు
25. The Last Farewell
26. The Voice of the Reed

అరుణా ప్రెస్ — నెల్లూరు.

జననీ స్తన్యములోని పాలనురువుల్
సాంద్రమ్ముగన్ బుగ్గలం
దోనకంగాఁ బసిబిడ్డ పేరెదపయిన్
దోగాడురీతిం బయో
ధిని ద్రుళ్ళింతల వీచిపోతములు ధా
త్రీవత్సముం బ్రాఁకుచుం
డెను సాంధ్యారుణ తీరసైకతము డిం
డీరంబులన్ శోభిలన్.

అస్తమించెడు సూర్యునియంశుదీప్తి
జలదముల వింతరంగులు సంతరింప,
గగనతలమంతయును జిత్రకళ ప్రదర్శ
నాలయంబటు రమణీయమై దనర్చె.

పైనఁ గీర్ణాంబుదంబౌ నభస్థలంబు
క్రిందఁ జటులవీచీ విఘూర్ణిత పయోధి,
చూపుమేరల నొండొంటిఁ జొచ్చుకొనుచు
జీవన ద్వంద్వయుద్ధంబు చేయుచుండె.

సందెచీఁకటి దిక్కులఁ గ్రందుకొనఁగఁ
జట్టుపట్టులు మసిబొమ్మలట్టు మాఱెఁ;
జదల మెఱసెడి నక్షత్రచయముదక్క
కన్నులంగట్ట దొండెద్ది కాంతిమైన.

అంత సుధాంశుఁడు జలనిధి
యంతరమునుండి వెడలి నాఁడో యన నా
శాంతములఁ జల్లవెన్నెల
లెంతయుఁ బ్రసరింప గగనమెక్కుచుఁ దోఁచెన్.

అమృత శీతలమైన చంద్రాంశు వితతి
సోకిన నిమేషమందె యీలోకమెల్ల
స్వప్నమోహనమై స్వర్గసౌఖ్యలేశ
ము రుచిచూపించుచుండె సమ్మోదమొదవ.

శుభ్ర సైకత తటమందు శుక్తిగర్భ
ముల శశి ప్రతిఫలించుట వలనం దార
కల విలాసము మాపంగ జలధిగుప్త
హీరముల బైటంబెట్టిన తీరుదనరు.

జలధి తరంగమాలికల
శబ్దము దప్ప నిశా గభీర ని
శ్చలతకు భంగముం గొలుపం
జాలు మఱేసడిలేదు; పక్షులుం
బలుకవు; చెట్లకొమ్మలం; బ్రప
పంచపుం జిన్నదనంబు చూపు చు
క్కలగమిపూలగుత్తులటు
కాంతిలుచుండె నభంపుంబాదిరిన్.

కనుచుండం గడుదూరమందు వనధిం
గాన్పించె నక్షత్రమో
యన నేదో యొకకాంతి; యద్ది ధవళం
బౌ పక్షిరూపాంతరం
బునఁ గన్పట్టెను; గొంతసేపటికి నం
భోదంబునాఁ దోఁచెఁ; జ
క్కన వీక్షింపగ యానపాత్ర బహిరా
కారంబుగాఁ జూపడెన్ .

ఏమిది యంచుఁ జిత్తమున
హెచ్చెడు నబ్బుర మాఁపలేక నౌ
ఘామయమైన యా కడలి
బాటను గాంచుచునూడ డగ్గఱం
గోమల రత్నదీధితుల
కన్ గగనంబున నింద్రచాప రే
ఖా మధురాకృతు ల్వెలయఁ
గన్నులకు న్మిరుమిట్లుగొల్పుచున్

ఆ లలితంపుటోడ సాగ
సార సమర్చిన సింహపీఠి శం
పా లతికాంగి యోర్తుక వి
పంచిక మీటుచుఁ గూరుచుండె, రా
గాలతివిన్న తారలు ర
సాధికతం గరగంగ నుల్కలు
ద్వేలముగాఁగ రాలె ; నిఁక
వేఱ మనుష్యులఁ జెప్పనేఁటికిన్ .

అలలున్ గానరసంపు మాధురికి నా
ట్యంబాడఁ జొచ్చెన్ ; నిశా
లలనారత్నము తన్మయత్వమునఁ బు
ల్కల్గాంచెఁ ; జైతన్య చి
హ్నలు దోఁచెం బ్రతివస్తువందుఁ ; బ్రకృతి
స్స్వాంతంబు ఛందోగతిం
జలియించెన్ లయదప్పకుండ నుచిత
స్థాయిన్ మనోజ్ఞంబుగన్ .

పరవశమైనమానసము
పట్టిక యబ్ధి తరంగితంబుకై
పొరలు ప్రమోద నిర్ఝరిక
పోలములన్ డిగజాఱె నశ్రులై ;
చిరమటు గానలీనమగు
చిత్తమునన్ నిలుచూడఁ గాంచి యు
త్తరుణి యనూహ్యరీతిఁ దన
దగ్గఱకున్ ననునీడ్చె వింతగన్.

ఆ యువతిఁ గాంచినంతట
నా యుల్లమునందు భక్తి ననలెత్తఁగఁ జే
దోయి వినమ్రత మోడిచి
కాయము పులకింప నొక్కకడ నిలుచుంటిన్.
రకరకంపు మతాంబుల రంగులీను
తరళమణిమయ మకుటంబు తరుఃశిరము
నందు వెలుఁగొందుచుండె బాలార్కబింబ
ముదయ మగుచున్నదో యను నూహపొడమ.

చల్లనిచూపులన్ భువన
జాలము నేలఁగఁజాలు దేవి సం
ఫుల్ల ముఖారవిందమునఁ
బుప్పొడియట్లు కిరీటకాంతి యిం
పుల్లసిలంగ ఘర్మకణి
కోత్కర బింబితమై యలేఖ్య వి
ద్యుల్లవముల్ జనించునటు
లొప్పె లలాట కపోల పాళులన్.

బొమలఁ గుటిలత్వ మునుఁగిన నమరెఁగాక
చూచుపర్యంత మమృతంపు వీచు లలరుఁ;
బ్రతినిమిష నవ్యమైన యా రమణిచూపు
గనుటకై వేయికన్నులు గాంచవలయు.

ఆ లతాంగికిఁ బ్రక్క నాభీలవికృత
మనుజ శల్యపంజర మొండు కనులఁ గట్టె;
నది సజీవమనుష్యుని యటుల గాన
పారవశ్యమున నటించు బహుళగతుల.

పచ్చి నెత్తుటం దడిసిన పట్టువలువ
క్రింద జీఱాడ వీపున వ్రేలుచుండె;
నుక్కు కోటీరభరమునం జిక్కువడిన
యటులం బొడకట్టె బొమలు భయంకరముగ.

కరమున దండముంగొని వి
కారపు నవ్వు దొలంక శల్యమూ
ర్తి రయమునన్ నటించు చెటు
ద్రిప్పెనొ దండము నట్టిదిక్కునం
బురముల విప్లవాగ్ని శిఖ
పుట్టి దహింపంగ భూతినుండి య
త్తఱి జనియించు నంకురవి
తానము కోమల పల్లవంబులన్.

వల్లకీ తంత్రులను మీటు పల్లవోష్ఠి
పాదములకడం బడియుండె భగ్నదండ
ములును, సింహాసన కిరీటములును దరత
రంబుల నృపాలకత్వ గర్వంపుగరిమ.

నను(గని యా తేజస్విని
మనమున(గరుణా రసంబు మల్లడిగొన(గన్
జనని కుమారుని బిల్చిన
చనవున నను బిల్చి తేనెజాల్కొన(బలికెన్:

'ఇంత గభీర యామవతి
నియ్యెడ నొంటరికాడవై సము
ద్రాంతర వీచికా చలన
మబ్బుర మొందుచు(గాంచెదోయి, నీ
స్వాంతమునన్ మనోహరపు
భావము లెయ్యవి మోసులెత్తె? నే
కాంత విహార మభ్యసన
మాట(బయోధితటంబు(జేరితే?

'చదలన్ శోభిలు తారకాగణము నెం
చం బిచ్చియత్నమ్ము స
ల్పుదువో! గారుడ రత్నఖండముల డా
లుం జిల్కు నంభోధిపై
ముదమారం బయనింప నెంతో! గగనం
బున్ దాటు మేఘుంబ వ
య్యెదవో! యేకుమార, రక్తి యిడ లే
దే వాక్యసందర్భముల్ ?

'ఏల యధోముఖుండవయి
హృత్పుటమున్ దహించు శోకకీ
లాలవముల్ దృగంచల వి
లాసములం గసిగందఁజేయు? నీ
ఫాలము చింతమై ముడుత
వాఱు, బొమల్ దిగజాఱు, బాల్యలీ
లా లలితంపు జీవనక
ళల్ పఱివోవఁ జఱించె దిట్టులన్?

'చింతశుష్కించిపోయిన చిత్తకళిక
మఱలఁ దావి గుబుల్కొని విరియునటుల
సలుప నొకప్రాణియైన విశ్వంబునందు
నిన్నుఁ బ్రేమింపదా యేమి చిన్నవాఁడ!

'లోకమెల్లను మోహనాలోకనముల
నరయు నక్షత్ర మంజులమౌ నభంబు
రోషకుటిల భ్రుకుటి భంగ రూషితేక్ష
ణముల నినుగాంచెనే! కానినాఁటి కకట!'

అనియిట్లు పల్కి మాఱుపలు
కాపయొనర్చు కటాక్షరోచులన్
నను దిలకించు దేవి కరు
ణామృదులోక్తులఁ జిత్తవీణ తం
త్రి నికరముల్ చలింప, జన
నిం గని చెప్పినయట్లు మానసం
బును గలఁగించు శోకభర
మున్ వచియించితి నిర్భయంబుగన్:

'తమమున డాఁగి చూపులకుఁ
దక్కని నాపదముద్రలన్ నిరం
తము జలరాశి తీర సిక
తాస్థలిఁ గన్గొన సంచరించి, గా
నమిఁ దననీడఁ బట్టఁ బయ
నంబగు మూర్ఖుని నాఁగ వ్యర్థభా
వమునకుఁ జింతలం బొగులు
జాల తపస్విని నేనుశోభినీ.

'అంతుగనరాని సాగరమందు సలిల
బిందువటు లెన్నఁడో మున్ను వేఱుపడితి;
నడుపఁ జుక్కాని లేనట్టి నావమీఁదఁ
జనుచు నున్నాఁడఁ గాలవాహినిఁ దరింప.

'ఎన్ని రేవుల లంగరు లెత్తినానొ!
వెండి, యెన్నిట నింకను వేయవలెనొ!
నేఁడు నీవార్ధితటమున నిలిచినాఁడ
రేపు దెలియదు లంగ రే రేవునందొ!

'నట్టనడి బాటలఁ దుపాను గొట్టుకున్నఁ
గ్రిందిచట్టము గిరిదాఁకి ప్రీలకున్న
దెసలు గుర్తింప ధ్రువతార యెసఁగుచున్నఁ
జేరవచ్చు జన్మస్థానసీమ త్వరగ.

'జననీ, లోకచరిత్రముంగనిన నా
స్వాంతంబు కీలాలపుం
దునకల్ గ్రక్కెడు, నగ్ని పర్వతము స
ద్యోభిన్నమై పేలఁగన్

ఘనఘూమంబు శిలాద్రివం బుడుకు నిం
డం గ్రమ్ము చుండాన దు
ర్జనపాపాగ్ని శిఖాపరంపరల సం
ఘా దించె నల్దిక్కులన్.

'బలయుతమైన జాతి యిలఁ
బాలనసేయు; నధర్మమయ్యు భూ
తలపతి ముద్రవడ్డ నది
ధర్మమ యౌను, ప్రజాళి సౌఖ్యముం
దలఁపక యాత్మభోగ పర
తం జరియించు వసుంధరాపతుల్
పశువులు లోకకంటకులు
పాలనసేయఁగ శాంతిగల్గునే?

* * * *

'కడుపునకుఁ గూడుదొరకక గాసిఁజెంది
అన్నమును దొంగిలించిన యతఁడుదొంగ;
రాజ్యలోభంబునను బరప్రజల హత్య
సలుప నసిపూన ధర్మశాసనుఁడతండు!

* * * *

అందఱును గూటిపేదలై యడలుచుండ
నెవరొ కొందఱు ధనికులై యేమిఫలము?
మత్తమాతంగమున కాకలెత్తి పఱవ
ముండ్లకంచె లడ్డంబులే ముందు కేఁగ?

* * * *

'సంఘసరసి దురాచార శైవలములు
గప్పివైచెను నీరంబు కంపుపట్ట;
సతము స్వాతంత్ర్యముం గోరు సారసములు
నిలువ నొక యుంగుళంబైనఁ దలము లేదు.

'పాలకత్వ చక్రం బొకవంక, వేఱు
ప్రక్క నాచారచక్రంబు ప్రజలనెపుడు
గానుగను ద్రిప్పినట్టులఁ గదిపి రాచు
మానవత్వ స్వభావమే మఱపురాఁగ.

'ధరణి తలమెల్లఁ గంటక తరు లతలకు
నాకరంబయ్యెఁ బూలంటు లడుగు పట్ట;
దుంప మొదలంట నాఁగట దున్నకున్నఁ
దల్లిపూజకుఁ గుసుమంబు లుల్లసిలవు.

అనవిని, మోమునందు దర
హాస రసాంకురముల్ చిగుర్చ న
జ్జనని విపంచి తంత్రులను
చక్కఁగ దిద్దుచు నన్నుఁ గాంచి; 'నీ
మనమున వల్లకీ రచిత
మంజులగానము నాటె; నింక మే
ళన మొనరింపుమీ పదము
లన్ మధురంబగు మద్విపంచికన్.'

అన, నిటులంటి నేను విన
యాంజలి: 'నే భువనంబునుండి యీ
వనధికి యానపాత్రమున
వచ్చితివమ్మ? నినుం గనుంగ నా
మనముఁబరీక్ష సేయవిను
మానవవీణియమీటు దేవతా వనితవో,
లోకమాతవొకో, వాణివో, యే
మియుఁదోప చూపకన్.

'నీదు కనుచూపు సోఁకిన నిద్రనుండి
లేచుఁ జైతన్యజగతి చలించు నటుల,
నెవ్వతెవొగాని; పస లేని యెమ్ములందు
జీవకళల నుట్టించెదు చిత్రగతిని'

నే నిటు వచియించిన విని
యా నవనీతమ్మృదుహృదయ యాదరమున నా
యాననముఁ జూచి పల్కెను
మానసమున జ్ఞానదీప్తి మల్లడిగొనఁగన్:

'బాలుడవు నీ వెఱుంగవు ప్రకృతిగర్భ
మందు నెంతటిశక్తి పెంపొందునదియు
నణువునందున్న తేజస్సె యధికమగును
ఒక్క భువనంబుఁ జూర్ణించి యూఁదివైవ.

'ధర్మము నడంచి దుర్జనత్వము పెరుంగ
జగతిఁ బ్రతికారశక్తియు జన్మమెత్తు:
ఆస్వరూపము నేను; జనాళి నిద్ర
మేలుకొలుప విపంచిక మీటుచుందు.

'నాకు సహకారివై యాజ్ఞ నడపుచుండు
నిరత మీ శిల్పమూర్తి-నిర్ణిద్రశక్తి;
ఆతఁ డెచ్చోటఁ గాలూను నా స్థలంబు
అభినవోద్భవనాంశుల నందగించు.

'అఖిలలోకంబుఁ గాలచక్రానుసరణి
యాత్ర సేయుదు మిరువుర: మింతయేల?
జనుల స్వాప్నికబంధంబుఁ జదిపివైచి
మానవసమత్వ మొసఁగింప మాతలంపు.

*   *   *   *

'పాంచభౌతిక జగతిఁ గాఁబఱచికొంటి
ననుచుఁ గడు విఱ్ఱవీఁగుచున్నాఁడు నరుఁడు;
ప్రకృతి హసియించుచున్నదా పరమమూఢుఁ
డైన మనుజుని గర్వంబు నరసియరసి.

'బాలకా, యింకఁ జాలు నీపాటిభావ
వినిమయముం; బర్ధరాత్రము వెళ్ళిపోయె;
వచ్చె దే నీలనీరధి భంగములను
నావ నడుపుచుఁ బోదము రేవుఁ జేర.

మనము చరించుమార్గమున
మంజులమహానౌకయంతరీప ముం
డు; నచట నౌకాహర్మ్యము క
డుం బొడవై గగనంబునంటుచుం
గనక మణి ప్రభాసితము
గాఁ గనుపట్టును; జూడఁగోరు నే
డును జనరాశికిఁ సము
దుం బాలమెక్కెడి వేఁటకుక్కలకా.

'నేలఁ బ్రాఁకు చీమయునైన నింగినెగురు
ఖగములైనను గుక్కల కేఁటుఁబడును,
పోతుటీఁగయుఁ జొరరాక పొంచియుండు
శ్వానముల మోసగించి పోవలయు మనము.'

'ఏల యీకష్టమంతయు? నింతశ్రమకుఁ
బ్రతిఫలంబుగ మనమేమి పడయఁగలము?
తూర్పునను ననుకూలమైదోఁచె గాలి,
యెత్తైదను దెరచాపల నింకజనని.'

'కాదు కాదోయి, యచ్చోటఁగలదు నాకుఁ
దలఁపులంటిన బాల్యబాంధవి యొకర్తు;
ఎవ్వతెయొ యన్న సంశయం బేల నీకు?
వెలఁది మాతల్లియేసుమ్ము వెఱ్ఱివాఁడ.'

ఎన్నడెఱుఁగని యావార్త విన్నయంతఁ
బిడుగడఁచినట్లు నామది వ్రీలిపోయె;
మొలకలెత్తెను. బులకలు, గలఁగెఁ దలఁపు;
సుంతసేపిట్లు మాఱిప్పడి చూచుచుంటి.

అంతట దేవిపాదముల
యం దలికమ్మునుమోపి మ్రొక్కి, నా
చింతలువాపు తల్లి, యని
చిత్తమునన్ భజియించి పాదప
ద్మాంతర రేణువుల్ శిరము
నందువహించి వచించినాఁడ: 'ము
న్నింతకు నీరహస్యమును
నెప్పుడు నేవిననైతి నెచ్చటన్.

'తల్లిమరణించె నాచిన్నతనమునందు
ననుచుఁ గల్లరులెవ్వరో వినిచినారు;
స్తన్యమాధురి, మాతృ శీతలకటాక్ష
ములకు నెడఁబాసితి నని మున్ను తలంచుచుంటి.

'అల కేఁగెనో యేమొ మాజనని?
హర్మ్యము నెవ్వరుగట్టినారు? న
న్నింకఁ జరియింప నొంటరిగ
నేల త్యజించెను దల్లి? చిత్రసం
పుటమునఁ బ్రేమ శీర్ణమయి
పోయెనె? జాగిలముల్ సతంబు న
చ్చుటఁ బరిముట్టి కాఁపుఁదల
సల్పుటయేల? వచింపుమమ్మరో.

'జనని స్వేచ్ఛావిహారంబు సలుపునదియొ
కాక, నిర్బంధవాసంబు గడపునదియొ!
తెలుపుమమ్మ, తల్లి ఋణమ్ముఁ దీర్పలేని
కొడుకునై పుట్టితిని, కన్నకడుపుచేటు.

'హృదయముఁ గోసియిత్తుఁ గను
లేనియుఁ జేతులఁదీసియిత్తు, నా
పదలకు నగ్గమైనను న
పాయముగల్గినఁ దాళికొందు; నా
ఱేఁడ సుఖియింపఁ దల్లి మొగ
మెట్టుల నుండునో చూడనిమ్ము; నీ
పదముల నమ్మినాఁడ, నను
బాలను ముంచెదో నీటముంచెదో.

అనవిని, దేవిపల్కె మన
మం దనుమానము తీఱకున్కి: 'నీ
జననిని గాంచు నాతురతఁ
జల్పితివో శపథంబు లేక, ధ
ర్మనియతి గౌరవించెదొ కుమా
రక, నిశ్చలదీక్షఁబూని మా
తను గనుఁగోక వీడనని
తాఁకుము నా పదపంకజంబులన్.

చెప్పెనో లేదొ యంతలోఁ జేరవచ్చి
పాదతలమునఁ దలమోపి ప్రతిన సల్పి
నంత, నానందపరవశ యైన దేవి
'కొడుక, రమ్మని' కౌఁగిటఁ గ్రుచ్చె నన్ను.

అనుకూలంబుగ వాయువుల్ దెరలఁగా
యటన్ నావ కల్లోలవీ
ధని నుయ్యాలల నూఁగు నంచచెలి కీ
తిం బోవుచుండెన్ నభం
బున నక్షత్రములెల్లఁ గల్యరుచి నిం
పుల్వాసి శుష్కించి పో
యినదాఁకం; దదనంతరంబు గనన
య్యెన్ దీవి యల్లంతటన్.

భూతల స్వర్గమట్టులఁ బూర్వమందుఁ
గాంతిలిన దీవిఁ గన నేఁడు వంతగొలుపుఁ;
బువ్వులాకులు రాలిన పూలచెట్లు
జలము లేక విశీర్ణమై చచ్చు నకట!

అమృతదుగ్ధంబు చిలికిన యావృపోదుగు
నెత్తురుం బాలు గురిపించు నేఁడు చూడ;
నిర్మలాంబులు పాఱిన నిర్ఝరిణులు
అశ్రుశీకర కశ్మలత్తె స్రవించు.

లతలు పులకింపఁ దోఁటపాలాల మేను
మఱచి పాడిన కోయిల లుఱులఁజిక్కె;
భావ భేదక శోక రావంబు దక్క
మధురగానంబు వినరాదు మాన్యులందు

అసిమూర్తిని జోతంబునందు నిలిపి
హార్మ్యములను జేయుమార్గంబు సరయుచుండఁ
గాలిపాటలన్నియు మూండ్లకంపతోడఁ
బరులు రాకుండ మూసిన పగిదిఁ దోఁచె.

ఫారా దిరిగెడు కుక్కల
బారిం బడకుండ గూఢపథమున నేఁగం
జారుమణి ద్యుతిఁ గడు సొం
పారెడు సౌధంబు మాకు నగపడె నెదుటన్,

లోనికిఁ బోయిచూడ నతి
లోకమనోహరమైన చిత్రముల్
గానఁబడెన్, సువర్ణమణి
కల్పితమై సకలంబు వీక్షణా
నూన ముదంబుఁ గొల్పఁ నట
నొక్కెడఁ బట్టుతివాసిపైనఁ జం
ద్రానన యొత్తుగూలఁబడి
నట్టుల నిద్దురఁ గన్గొనిచ్చెడిన్.

ఒడలెఱుంగని నిద్దుర నున్న కాంతఁ
గాంచి దేవి శోకాశ్రులు కనులజాఱ
మూర్ఛయో నిద్రయో యని ముక్కుక్రిందఁ
జేయిపెట్టి చూచి నిరంత చింతఁ బొగిలెఁ:

'కనుము కుమార. మీజనని
గాంచిన యీదురవస్థ! మూర్ఛవో
యెనో, నిదురించెనేమొ, చలి
యూపవ యంగములెల్లఁ జూడ, ము
క్కున నొకకొంతయూర్పుగలు
గున్, మరణంబును గాదు; ద్రోహచిం
తనమతు లెవ్వరో యిటులఁ
దన్నెగిలించినరీతిఁ దోఁచెడిన్,

దేవి వచించుమాటలు మ
దిం గరఁగించిన యుక్కువోసిన
ట్లై వెతఁ బిచ్చిపట్టినటు
లమ్మ పదంబులపజ్జఁ బొర్లుచుం
జేవదొలంగి వెండ్రుకలు
చిందఱవందఱ లాఁగికొంచు శో
కావిల బాష్పబిందు నిచ
యంబులు గాల్వలుగట్ట నేడ్చితిన్.

అంతట వీణాతంత్రులఁ
గాంతామణి మీటి దివ్యగానము సేయం
గొంత యెడకుఁ గనుఱెప్పల
నంతింతగ విచ్చి చూచె నమ్మ్రయు మమ్మున్.

బ్రదికెఁగదా యటంచు మది
పట్టని సంతస ముప్పతిల్ల నా
యదవదమాని తల్లివద
నాంబుజముం గనుచుండఁ బల్కెనో
రోదనమి మాకుఁ గన్పఱిచె
నుల్లముసంగల భావ ఘర్షణా
స్పద చిరకాల శోక దవ
వహ్ని దృగంచల చంచలాకృతిన్.

ఎన్నఁడో పట్టెఁడన్నముఁ దిన్నయటుల
గరము కృశియించియుండెను గాయమెల్ల
నూఱుగాలపు ముదియవ్వ తీరుగాఁగ
ముడుత వడియుండెఁ జర్మంబు మోమునందు,

హార మణిమయ కోటీర భారమునకుఁ
గంత మొక్కింత వ్రాలినగతిఁ దనర్చు ;
హస్త వలయంబులును గాలియందియలును
రత్నకాంచీకలాపంబు రవళిగొల్పు.

వల్లకిని మీటుటను మాని, యుల్లమందుఁ
జిన్నతనపు నేస్తంబు క్రొంజివురు వెట్టఁ
దల్లి మేన సుఖస్పర్శ దవుల నిమిరె
నంగుళీ పల్లవంబుల నా మృగాక్షి.

స్పర్శవేది యంట నినుము బంగరటుల
మాఱుపగిది శోభిని సుకుమారమైన
చే దవిలి పునర్జీవన చిహ్న లమరి
యెప్పటి యెలుంగుతో నమ్మ యిట్టులనియె:

'రెండు తటములమధ్యఁ దరింపరాని
నీల నీరధి సలిలంబు నెగడునటుల
నెన్నియో యేండ్లు మనలను నెడముసేసెఁ
గంటి చూపైన లేని యీ కఠిన శిక్ష.

'నిద్రాప్రబోధము విన్న నిమేషమందె
తరలిపోయిన జీవంబు మరలివచ్చె;
స్వప్న బాధంబులు నలక్ష్య సరణివదలె
సారసాప్తునిఁ గన్న తుషారమటుల.

'క్రిమ్మఱ నాకు బాల రవి
కాంతులు గాంచెడి భాగ్యమబ్బునో
యమ్మ' యటంచు దీన వద
నాంబుజనై హృదయంబు నేర్చు వా
క్యమ్ములు పల్కఁ దల్లి, యిటు
లంటిని: 'నిన్నుఁ దపింపఁజేయ హీ
నమ్మగు నిట్టి శిక్షణ మొ
నర్చిన వారెవరో వచింపుమా.

అనవిని తల్లి వచించెను:
'దనయా, రక్తంబుఁ గ్రాఁచు దారుణ దుఃఖం
బును గదలింపఁగ ఫలముం
డునె? యైనను వినుము విధి కఠోరపుఁజేష్టల్.

'అరుణ మయూఖ చిత్రితము
లై దిశలెల్లను సాంధ్యమంజిమ
స్ఫురణము గొల్పువేళ నల
వోకఁ జరించెడు పూలతావి ప
య్యెరలటు వీచుచుండ మది
హాయి జనింపఁగ నల్లఁ గానసాం
తర నలినీతటాక సిక
తాస్థలి నే విహరించుచుండఁగన్.

'కోరని కోర్కెగానటకుఁ
గోఁతి యొకం డరుదెంచి మ్రొక్కి యా
తీరునఁ బల్కెఁ:''దల్లి, వన
దేశము పూవులుగాయ పండ్ల నా
హా! రమణీయనందన వ
నాంశము నా విలసిల్లుఁగాని, శృం
గారము నిమ్మడింప నిటఁ
గానము వానర మేడఁజూచినన్.

' ''మానివాసము కిష్కింధ, మధురసంబు
నెంత గోరిన నంతమీ కియ్యఁగలము;
కాలఁ జూపిన హీనంపుఁ గార్యమైనఁ
జేతఁ గావింతు మమ్మ విశేషభక్తి.

' '' ఈవనంపు సౌభాగ్యము నెఱిఁగియున్న
వన్యమృగములు నిందుండ వాంఛసేయు
మేము వసియింప నెంతటి మేకము గాని
ననిఁ బ్రవేశింప వెఱచును భవ్యహృదయ.''

'అని వసియింపవాఙ్ఞగాని
యంతఁ గ్రమంబుగఁ గోఁతిమూఁక యా
వనమున నిండి పక్వ ఫల
భార వినమ్రములైన వృక్షముల్
గనఁబడుచోట్ల నెల్లఁ దమ
కాఁపురముల్ నెలకొల్పి, మోసపుం
దనమునఁ బండ్లకాయల
దినంబును మెక్కుచుఁ గొల్లగొట్టెనర్.

‘ఫలభారంబున (మ్రొగ్గుచున్న తరువుల్
పాడెత్తి నట్లాడఁ గా
యలుపిం దెల్ పువు లాకులుం దఱిగి హే
యంబైన రూపంబునం
బాలుపేదర్ వన మేనుగాంచి యిఁక దా
పుం జేర రాదంచుఁగోఁ
తులకుం దెల్పిన భక్తి (మ్రొక్కి యిటు నా
తోఁ బల్కెదీనమ్ముగన్.

‘‘తెలిసి తెలియక మేమిట్లు సలిపినాము
తప్పు మన్నించి కావంగఁ దగుదు వీవు;
ఐన మాచేతనైన సాహాయ్య మొందు
పొనరిచి కృతజ్ఞతం దెల్ప బుద్ధి పుట్టె.

‘‘రమ్ము తల్లి, పూఁదోఁట పొలమ్ము నందు
హేమ హర్మ్యంబు గల దందు నిష్టమైన
రత్న భూషణములు దాల్చి రాణి వగుచు
మమ్ము నేలుచు నుందువు సమ్మదముగ.’’

'అన. నిది కొంత భాగ్యమని
యాసయు దొడ్డదిగాన మాఱుమా
ట నుడువ కేను సమ్మతప
డన్ ముదమందుచు నన్నుఁ దెచ్చి యీ
ఘన భవనంబునం దునిచి
కాంచన పీఠము వెట్టి రత్న మం
డనములఁ గొన్ని యేర్పఱచి
నన్నలరింప నలంకరింపఁగన్.

'ఒక్క ముదికోఁతి రత్న హీరోజ్జ్వలంపు
ముకుటమును నాశిరంబునఁ బూన్చి యంత
నేమి సెప్పుదు భరము! నా హిమగిరీంద్ర
శృంగ మారఁదలఁ దాల్చినరీతి నొప్పె.

'మఱియొక వానర ముఖ్యుఁడు
కరముల వలయములఁ బెట్టెఁ గదలుటయును దు
ష్కరమై దారుణ శిక్షను
జిరము ననుభవింపఁ జేయు శృంఖలములటున్.

'బంగరువుటందె వేఱొక వనచరుండు
కాలఁ దగిలించినంతనే కదల మెదల
లేక యురులలోఁ జిక్కిన లేడి యట్టుల
నింతదశ కగ్గమై విలపింతుఁ దనయ.

'కప్పయెలుఁగు పాములు, బూజగప్పియున్న
బావులును, మేఁకతోల్పులుల్ వానరములు;
కపటరీతిని నన్నిట్లు గట్టివైచి
స్తన్యమును గ్రోలసాగెను సంతసమున.

'పాలను ద్రావుచు నవియుం
జాలక రుధిరంబుఁ గూడఁ జవిగొనుచుండన్
మూలములు దెగి ధరాస్థలి
వ్రాలెడు వృక్షంబు పోల్కిఁ బడితిఁ గుమారా!

'అంత మైమరచితి, నేమి యైనదియును
దలఁపలేను; వీణాసినాదంబు విన్న
యంత లోకంబు దెలిసె' నంచమ్మ పలుక
విని యిటంటిని దుఃఖ గంభీర సరణిః

'కనులం గాల్వాలు గట్టె నశ్రుజలముల్,
కంఠంబటెక్ గద్గద
ధ్వని, నీ పూర్వమహత్వ మిప్పటి యధః
పాతంబు చింతింప నే
మనంగం, బంక నిమగ్న ధేనువటు లా
హాకారముల్ సల్పు నిక్
గన, నేపుత్రుని హృత్పుటం బగిలి వ్ర
క్కల్గాదొకో మాతరో,'

* * * *

అని నేను శోక కుంఠిత
మనమున మాటాడ లేక మాతృ పదములా
గని బాష్పంబులం దడుపుచుం
బనవుచు నుండంగ దేవి వాకొనెం గరుణాక్:

'చెల్లెలా, నీవు నింత దుఃస్థితిని నుంట
దెలియరాదాయెం బశ్చిమ తీరమునకుం;
గాకయున్న మున్నెన్నండో గాంచియుందు;
శయ్య విడుమమ్మ, తరుణ మాసన్నమయ్యె.

'తలుపుఁదీయుమ, బాలసూర్య రుచి ని
ద్రాశయ్య వెల్గించి నీ
తలఁపుఁ గల్యసరోజినీ వికచతన్
దర్పింపఁ జేయంగ ; రా
త్రులు వర్షాగమమందు దీర్ఘములుగాఁ
దోఁచంగ నేమాయెః! ను
జ్వల చండార్క కర ప్రచారముల సం
బాధించునే బాంధవీ.

'నిదురం గూరిన నిన్నుఁగాంచి యిహిహీ
నీకిష్ట రూపాంతరం
బుదయుం బయ్యెను; బూర్వరూపిణివి గా
వోబేలయుం చెన్ను దు
ర్మద మాయావుల మాటనమ్మి యటు సం
భావించితే, పుత్రులీ
యదనన్ దర్పణ మెత్తువారు గనుమా
స్వాకారముం జెల్లెలా.

'నిరతంబున్నిశయే చెలంగునె? తమో
నిర్మూలి హేతిచ్ఛటా
భరణుండై యుదయింపఁడే? కుముదమే
భాసిల్లునే? ఱేపు దు
ర్భరమా తమ్ములగోడువోదె? హిత చ
క్రింబుల్ ముదంబంద వే
ధర నెవ్వారికిఁ గష్టకాలభర మం
తంబొందదే సోదరీ.'

అవి వినినంతనే మెలఁకు
వాయె; సరస్సున కేఁగుతల్లి స
న్గని 'నిదురింపనేల కొడు
కా, తరుణారుణ కాంతి దిక్కులం
దనరె జపా సుమంబులటు;
దామెన లాఁగుచు లేఁగదూడ యాఁ
కొనియఱచుం, గులాయములఁ
గూసెడు పక్షులు లెమ్ము' నావుడున్

కనులెత్తి సూడఁ దల్లియుఁ
జనుచు నేను నిట్టికొలకు. శయ్యను నేనుం
టిని, తరువుల రవి కాంతులు
గనవచ్చును బ్రొద్దుపొడుపుఁ గన్నె తనమునన్.

ప్రతినిశను నిట్టి స్వప్నంబు వచ్చునేని
స్వప్నము యదార్థ రూపంబుఁ బడయు నేని
దీనదాస్యాస్పదంబగు దినముకన్న
నాస గొలిపించు నిశయె సౌఖ్యావహంబు!



కడపటి వీడుకోలు

(పద్యకావ్యము)

గ్రంథకర్త:
కవికోకిల
దువ్వూరి రామిరెడ్డి

కవికోకిల పబ్లికేషన్సు
నెల్లూరు

అన్ని హక్కులు
మహాకవి వేంకటపార్వతీశ్వరులవి

ప్రథమ ముద్రణము : 1924
రెండవ ముద్రణము : 1935
మూడవ ముద్రణము : 1952

మూల్యం : పన్నెండణాలు

సవరణపట్టిక

పుట	-	పంక్తి	ముద్రణ	—	సవరణ
5	-	5	ఆకసపుభత్తి	—	ఆకసపుషత్తి
5	-	7	పొదలుసుందె	—	పొదలుచుందె
7	-	16	విభాన	—	విఘాస
8	-	3	పుక్కిళి	—	పుక్కిలి
9	-	7	యురియాడు	—	సురిమాడు
13	-	4	డొలకఁజ	—	డొలఁకజ
15	-	4	సూతఁకక్షు	—	సూఁతకక్షు
16	-	9	కాలమునందుం	—	కాలమునందు
17	-	4	విపుగ్రఁజై	—	విముగ్ధఁజై
17	-	10	కలను	—	కనుల
18	-	2	జదుపం	—	జడుపం
19	-	11	మధురబాషి	—	మధురభాషి
21	-	3	నీటికోళ్ళల	—	నీటికోళ్ళలు
21	-	6	మునిరి మునిరి	—	మురిసి మురిసి
21	-	18	యెనిమిదేండ్ల	—	ఎనిమిదేండ్ల
24	-	7	కనుల	—	గనుల
24	-	10	జెవులగ్రఁమ్మ	—	జెవులఁగ్రమ్మ
25	-	5	మాటవి	—	మాఘవి
27	-	9	జనుదెఁచ	—	జనుదెంచ
29	-	4	నిర్ధరిణి	—	నిర్ఝరిణి
31	-	2	నాసన	—	వాసన
31	-	9	తెఁపితివి	—	తెంపితివి
32	-	2	ట్టనియె	—	ట్లనియె
32	-	3	కల్గుట	—	గల్గుట
32	-	4	జతనఁబులు	—	జతనంబులు
32	-	5	వాఁఛలకుఁ	—	వాంఛలకుం
35	-	13	దలంచు	—	దలఁచు
3[illegible]	-	3	కాండమ	—	కాండము
3[illegible]	-	9	గడుపులోన	—	గడుపులోన

కవికోకిల

స్వర్గీయ

దువ్వూరి రామిరెడ్డిగారి

గ్రంథములు

1. నలజారమ్మ (పద్యకావ్యము)
2. వనకుమారి ,,
3. కృషీవలుడు ,,
4. జలదాంగన ,,
5. యువకస్వప్నము ,,
6. కడపటి వీడుకోలు ,,
7. పానశాల ,,
8. పలితకేశము ,,
9. కవి - రవి ,,
10. మిత్రార్ధశతకము
11. మాతృశతకము
12 గులాబితోట (కథలు)
13. పండ్లతోట (ద్విపదకావ్యము)
14. నక్షత్రమాల (ఖండకావ్యము)
15. నైవేద్యము ,,
16. భగ్నహృదయము ,,
17. ప్రథమకవిత్వము ,,
18. సీతావనవాసము (నాటకము)
19. మీరాబాయి ,,
20. మాధవవిజయము ,,
21. కాంగ్రెసువాలా ,,
22. సారస్వతవ్యాసములు
23. తెలుగుకవితలో క్రొత్తతెన్నులు
24. రేడియో వ్యాసములు
25. The Last Farewell
26. The Voice of the Reed

అరుణా ప్రెస్ — నెల్లూరు.

అమరపట్టణ మణిమయ ద్వారములను
తెఱవఁ బురలక్ష్మి పెండ్లికూఁతురు విధాన
పసుక తెరనొత్తి దొంగి చూచెడినో యనఁగ
నావరించె నుషశ్శోభ లంబరమున.

ఆకసపుభిత్తి నదికిన యట్లు లెవిగి
వాఁగుగట్టుల నీడలువాఱు వెదురుఁ
బొదలు తరుణారుణాంశులఁ బొదలునుండె
జీవకళ లుట్టిపడియెడి చిత్ర మటుల!

కొండ సెలయేళ్ళఁ, దుంగలు మెండుకొన్న
గఱికపట్టుల, మెడలు ఱెక్కల నిమిడ్చి
కూర్కుచున్న యడవిబాతుగుంపు లిపుడె
పాఁచిమేఁతకు రెపరెపఁ బరుగులెత్తె.

పండుటాకు పఱపులఁ బన్నుండియున్న
లేటికొదమలు నిద్దుర లేచి పొద్దు
పొడుపుటెండల మూల్గుచు నొడలుసాఁచి
కేళ్ళు దాఁటుచుఁ బచ్చబయళ్ళ కరిగె.

స్నాన మొనరించి, దర్భాసనములు పఱచి
భూతిరేఖలు సవరించి పుణ్యమతులు
ఋషులు గాయత్రి జపియించి యినునకర్ఘ్య
మొసఁగి తరలిరి మునిపల్లె దెసకునిపుడె

కలువల పుప్పొడిన్ వలచు కమ్మనియూటలఁ దోఁగి మౌనిక
న్యలొడలు పుల్కరింపఁ దడియారని చీరలతోడఁ గుంతలం
బుల జలబిందువుల్ దొరఁగ, బుంగలు సందిటఁ బూనియాశ్రమం
బుల జరుదెంచుచుండిరి తపోవన చూత తరూపవాటికన్.

తెలుపఁగరాని భావముల తియ్యదనాలకు నార్ద్రమైన కో
మలహృదయంబుతో ఋషికుమారిక యొక్కతె వచ్చి నాఁచుతీ
వెలఁ దలలం దవిల్చికొని వెల్లుగ తెక్కలు తట్టియార్చు బా
తులపయిఁ జల్లు దోసిళులఁ దోయముఁ గన్నెతనంపుటాటలన్.

వాఁక నీట నీడలువాఱ వంగియున్న
మావికొమ్మను కోయిల మధురగీతిఁ
బాడుచుండఁగ, నామ్రద్రుమశిఖి నేర్చి
దాని ననుకరించును ఘుగ్ధ గానలుబ్ధ

సరసంబైన నవీనయౌవనపు వాసంతోదయశ్రీలు ని
బ్బరమై పూచినవో యనంగ. నఖిలావణ్యంబునం బొల్చు సుం
దరి క్రీడించుచుఁ బ్రొద్దుపోయినది ధ్యానం జూడకే పిల్ల ప
య్యరకున్ రేఁగు కరళ్ళ బుంగనిడి నీరాడున్ వినోదంబుగన్.

నీటిముత్యాలు చిలికెడి నిడుపుకురులు
అలలకౌఁగిట సారూప్య మందియాడ,
నొడలి నిగ్గులు తడిచీర నుండి వెడల
సలిల లక్ష్మి విభాన నావెలఁది దోఁచె!

జలకములాడియాడి, యింకఁజాలును, బారెడు ప్రొద్దుపోయెనా
టలఁ; జెలు లెవ్వరైనను దటంబునలే, రనురాగలాలనం
బులఁ జివురాకు క్రొన్నెమకు పుక్కిళితో నను నంటివచ్చి యం
చల నిలుచున్న యా హరిణశాబము పిల్చినరా దెటేఁగెనో?

అని తలపోసి, చేతులకు నందిన తామరపూలు గోసి, బుం
గను గనుగొన్న నయ్యువిదియు గాలికిఁ దేలుచు వాఁకమధ్యకుం
జన, నిఁక నేమి సేయుటకుఁ జాలక దిక్కులుచూచుచుండి తూ
ళ్ళను వలకేల బాల యవలంబముగాఁగొని త్రోఁతసొచ్చినన్.

పాఁచి పట్టిన బండలఁ బదము లిడిన
సట్టు సట్టునఁ గ్రిందికి జాఱుచుండె,
సన్న తూఁడులు మోఁపున సడలియూడ
విఱుచుకొని నట్టనడివాఁక వెలఁది పడియె.

పడి యాబిత్తరి తత్తరంబునఁ గటా! వాపోవుచుం జేతులన్
వడి నట్టిట్టుల నీటఁ దాఁచు, మునుగుం బైపైనఁ దేలున్, నెఱుల్
జడలై ప్రక్కలఁ దేలియాడ, నురులై శైవాలవల్లుల్ కడుం
గడుఁ గాళ్సేతులు చుట్టుకొన్న మెదలంగాలేక తేలంబడెన్.

సమిధల నేరవచ్చి తరుశాఖ నిలంబడి, నవ్యయౌవనం
పు మధువులొల్కు కమ్మవిరిబోణి వినోదములెల్లఁ గాంచుచుం
బ్రమదమునొందు సుందరతపస్వికుమారుఁ డొకండువచ్చి వే
గమె, దురవస్థఁ జూచి చెలిఁ గావఁ దటాలునదూఁకె నీళులన్.

పసరు టాకుల పోలిక మిసలు గులికి
యంటినను మెత్తగిలు సకి యంగకములు
నీట యుఱియాడు నలసట నిలువలేక
చలనహీనమ్ములై కొంత చల్లవడియె.

కన్నులు తేలిపోయి కసిగందిన మోమునఁ గ్రమ్మియున్న యా
పెన్నెఱిగుంపుఁ జేనొడిసి వీలగునంతకుఁ దేలలాఁగుచుం
గన్నియ నెట్టులో యిసుకగట్టునఁ జేర్చి కుమారమౌళి తా
పోన్నతితోడ నొక్కనిడియూర్పు నిగిడ్చె, మఱేమియెంచెనో!

అంసకీర్ణంబులును నితంబాశ్రితములు
సమద భృంగపత్రాంకుర శ్యామలములు
శిథిలసుమముల వాసించు చెలియ కురులు
పిడిచి ముడివైచె దయతోడఁ బడుచుతపసి.

తనయురంబునఁ దన్వంగి తలను జాన్చి
వల్కలము పిండి తడియార్చి వాడుపసలఁ
దోఁగు వదనంబు మెల్లగఁ దుడుచుచుండ
నంకురించెఁ జైతన్యచిహ్నములు మేన.

రేకులువిచ్చు పూమొగడ రీతిఁ గనుంగవ విప్పి చూచునన్
ఆ కమనీయరూప తలఁ పాకులపాటున శూన్యమౌటఁ దా
నేకడ నేయవస్థ నిటు లెందుకు నుంటయు నూహసేయఁగా
లేక సగంబు మోడ్చెఁ గదలింప భరంబగు కంటిఱెప్పలన్.

'లలనా! యెంతటిమందభాగ్యుఁడనో, భాగ్యంబందె నీవాఁకయుం
చల నెంతే నెడసైఁపలేని వలపున్ సఖ్యంబునుంగా నెడా
టల లేసంజలు జాటినట్టి మన కీడన్నేఁడు నీలాటి స్నా
ద్ధళనానోన్య విరక్తదర్శనము ప్రాప్తంబయ్యె నీనాఁటికిన్.

'కన్ను ఱెప్పల నెత్తి నీ పిన్ననాఁటి
యనుఁగుఁ జెలికానిఁ జూపుల నాదరింపు ;
చెలిమిపూదండఁ బసినాఁడె నులిపి చిర వి
వాసినైన నా ఋణ మిందుఁ బాపుకొంటి.'

పూర్వపరిచిత మధుర సంబోధనములు
వెలఁది వీనుల విందుగా విన్నయంత,
నటు దిరిగి చూచె బాష్పకణార్ద్రనయను
బాల్యసఖుని గౌతముని విభ్రాంత యగుచు.

కలయౌనో ! మోహమౌనో !
తలఁపులు చెదరినవో ! లేక తథ్యమొ ! యని యా
చెలి తలపోయఁగ మెఱుఁగటు
జలపతన స్మృతియు మదిని సరగున మెఱసెన్.

తన పురవస్థ కన్నులకుఁ దట్టిన పోలిక మేను కంపిలం,
గనుఁగవ నశ్రువుల్ దొరఁగ గౌతముఁగాంచి వచించె: 'మిత్రవా
తను బడనున్న నెచ్చెలిని ధైర్యముతోడ సముద్ధరింప దై
వ నియతి నీవనంబునకు వచ్చితివోయి, యతర్కితంబుగన్!

' అడవునకు నీవు నిచ్చోట మెదలకున్న
నకట ! యింతకే స్మరణీయ నయ్యెయుందు ;
బుఁగ నడియేటి కరడులఁ బోవ, దాని
నందికోన నేఁగి యీగతి కగ్గమైతి.

'మున్ను తొలిసంజ పువ్వులు పూచు వేళ
నిరువురకు నాటపట్టైన యీతలంబు
దైవహతి ననురాగబంధములు దెగిన
యనుఁగుఁ జెలి హృచ్ఛ్మశాన మట్లయ్యె యుండు.

'పసితనపుఁ జెల్మి కలలెల్ల భగ్నపఱచి
మనల నెడవాపిన ప్రవాసదినము లేండ్లు
బాల్యలీలాస్మరణ బాష్పపావనములె ?
తలఁపవేమి నికృత్తచిత్తముల తెఱఁగు?

'మునుపటి బాల్యసఖ్యములు బొత్తిగ వీడితి వేమిగాని మీ
జననిని జూడనైన నొకసారియుఁ జేరవు పర్ణశాల ; నీ
వెనిమిది వత్సరంబు లెడ మెట్టుల సైఁచితివో యి, ప్రేమబం
ధనములఁగోయఁజాలిన మనస్వి, రుచించునె యన్యవాసముల్ !

'వ్యాసవేదాంతసూత్ర భాష్యములు చదివి
యర్థముల నభ్యసించు విద్యార్థి యింక
వలపు సూత్రంబులం ద్రెంపి పాఱవైచు
టెంతలోనిది ? నిజమున్న నింతెగాదె! '

అని ఋషికన్యక, ముకుళిం
చిన కడగంటి రుచులు వికసింపఁగ సఖునిం
గని వచియింప, నతండును
మనమున గుర్తింపరాని మాధురి దొలకఁగ.

పలికె: 'బాల్యప్రియసఖి,. ప్రవాసఖిన్న
హృదయమును అంపకోఁతఁ గాఱింపఁదలఁతె ?
పండుటాకుల రాల్చెడు వన్యలతలు
కిసలయింపవె వాసంతరసము పొడమ.

'పసితనంబున విడివడ్డ పాపినయ్యు
నంతరింపదు చెలిమి తియ్యముల తలఁపు;
పడుక తలగడవైన యీ బాహు వతివ,
బాష్పతప్తముగాని శర్వరులు లేవు!

'పగలు బాలురతో నాటపాట లందు
ననఁగిపెనఁగిన మనసు యామినులలోన
బాల్యచర్యల వాసనల్ పట్టియీడ్వఁ
దిరుగుచుండెను స్వప్నవీథికల నబల!

'దూరవనభూమిమార్గముల్ తొయ్యలీ, ప
రస్పరేక్షణ మిడని విరక్తవిధుల
మనల నెడపె; నైనను భావమార్గచరుల
నాఁపఁగలవె యీలాటి యభ్యంతరములు

'వేదవేదాంగవిద్యల విధిహితముల
నలవఱచుకొంటి బ్రహ్మచర్యంబు నడపి;
యిప్పుడు యౌవన జీవనం బెదురు చూచుఁ
బ్రబల ఝంఝాకులాంభోధి పగిది నన్ను!'

అనవిని: 'గౌతమ' నన్నుం
గొనిపొమ్ము కుటీరసీమకున్, వృద్ధులు మా
జననీ జనకుల యాశీ
స్సునొంది పోవచ్చు; నెదురు చూతురు నన్నున్.

'ప్రాణదాతవు; నాకథ వారు విన్న
బాష్పగద్గదకంఠులై వత్సలత్వ
మునఁ గవుంగిట నినుఁ జేర్చి ముదమునొంది
యాతిథేయ సపర్యల నాదరింతుర్.

అని సకి చెప్పెనో లేదో
జనకుఁడు వృద్ధుండు పలితజటలభరమునన్
వినమితశిరుఁడై వణఁకుచుఁ
గనఁబడె వనవీథి నూఁతకఱ్ఱ పొడుచుచున్.

రమణి యంతట, గౌతమ బ్రహ్మచారి
భుజము నాలంబయష్టిగఁ బూని యల్ల
నడుగులిడి, తండ్రి కెదురేఁగి యశ్రునయన
యై వినిచె జలపాన వృత్తాంత మంత.

ఆ యతర్కితోపనత దైవాపకృతిని
వృద్ధముని యానుపూర్విగ విన్నయంతఁ
గదిసి ప్రవహించె హృత్తట కషణభంగి
గంగ యమున లట్టు సుఖదుఃఖస్రవంతి

'నాయనా' నీవు చిన్నతనంపుఁ జెలిమి
ఋణము నీఁగితి వీబాల యెడఁ; జిరప్ర
వాసతప్తుఁడవై యలవఱుచుకొన్న
యుపనిషద్విద్య తుదిముక్తి నొసఁగుఁగాత!

'అతిథివై తివి రమ్ము, దయానురక్త
లైన తపసిపుత్రులు సపర్యాద్ల లెంతు;
క్షత్రియోచిత కార్యంబు సలిపి గావు,
వంశవాసన లెప్పుడైన వదలిపోనె?'

అని పలికి వృద్ధసంయమి
తనయయు గౌతముఁడు వెనుకతట్టుగ నల్లం
తన దన్ను ననుసరింపఁగఁ
జనుచుండె వనాగ్రసరణిఁ జల్లని నీడన్.

ఔరా! కాలమునందు నెంతటి విపర్యాసంబు గన్పట్టు! బా
ల్యారంభంబున నెట్టి స్త్రీపురుషభేదాధ్యాయము ల్విప్పకే
యారణ్యావని నాడినట్టి సఖు లేలా నేఁడు క్రీగంటి శృం
గారాలోకములం బరస్పరముఁ గాంక్షల్ సల్ప వ్యాజంబునన్?

తనకు నందని పువ్వులఁ దపసిసుతుఁడు
కోసి యిడ ముద్దుమురిపెంబు గురిసినట్టి
బాల, వలచియు, దనప్రక్క వచ్చుచున్న
నెయ్యు నొకమాఱు కన్నులనిండఁ గనదు,

ఇదివఱకెన్నఁడైన నుదయింపని యేవో యనూహ్యరాగముల్
గదలుపఁ జిత్తవల్లకి నిగారపు బంగరుతంతులన్, రసా
స్పదహృదయుండు గౌతముఁడు చంచలనేత్రిమనోహరాంగసం
పదకు విముగ్ధుఁడైనయటు భావనసేయును హృద్యరూపమున్.

'ఎనిమిది వత్సరంబులకె యెంతటిమార్పు ఘటిల్లెనోర! యౌ
వన మదిరాలసంబులయి వ్రాలెడు ఱెప్పల నెత్తలేక యె
త్తి నిశితముల్ సతృష్ణములు దీప్తములున్ హృదయానురాగబం
ధనములు నౌకటాక్షములఁ దన్వి ననుంగను గాంచనట్లుగన్.

'వన్యరామణీయకము రూపము ధరించి
కలను కమృతంపు వర్తియై కానిపించె
ననఁగఁ, గన్నియ సగము సత్యంబు, సగము
స్వప్నలీలగఁ దోఁచు నాభావమునకు.

'ఆమదిరాక్షి పాణికిసలాగ్రము నాయెడ లంటినంత నే
దో మధురానుభూతిరుచి దోఁచె నపూర్వసుఖంబుఁ గూర్చు; చా
హా! మధుమాసయామినులయం దిటువంటి వికార మబ్బ నిం
కేమయిపోనొ సంయమితమేని మనంబు కుశాగ్రబిందునన్.

లలనకుఁ బూర్వమీ వనతలంబుల గౌతముతోడ నాటపా
టల దినముల్ క్రమించె వికటంబులుగాక; కుమారుఁ డాగమఁ
బులఁ జదువం బ్రవాసియయి పోయిన నాఁటనుగోలె వేదనా
దళిత మనస్కయై పెరిగెఁ దా జతఁబాసిన గువ్వపోటినాఁ.

ఇరువదినాలుగేడులకు నెక్కుడు లేవు తపస్వి. కామినో
హారి పదునెన్మిదేండ్ల నవయౌవనలాలస; ప్రేమ యన్ననో
విరతి నెఱుంగనట్టి యటవీ రసకుల్య, సమాగమంబు నం
తర పరపీడనప్రియము; దర్శన మెంత సుఖప్రదంబొకో!

పాడు లజ్జాభరంబున బాహిరముగ
నొండొరులఁ గాంచలేమిఁ దా మొకరునొకరి
నోర క్రీఁగంటఁ గనఁ, జూపు లొకటియైన
తోడ, బట్టబయలు వారి దొంగతనము.

వారు పర్ణశాలకుఁ బోవువఱకు జనని
వెతలఁ గుందుచు ముంగిట వేచియుండి
తనయునుం గాంచి మాతృవాత్సల్యరసము
లుబుక ముమ్మాఱుఁ గౌఁగిట నొత్తికొనియె.

తనయుడంతముఁ దల్లికిఁ దరళబాష్ప
గద్గదంబుగ వినిపించెఁ గలువకంటి;
జననియును గౌతముని మోముఁ జక్క నిమిరి
ప్రమద మిగురొత్త మేలు దీవనలు గురిసె.

ఆ తపస్వి కృష్ణాజినం బరుగు మీఁదఁ
బఱచి గౌతముఁ గూర్చుండ బతిమలాడి
యతనికి నధీతమైన విద్యావిశేష
ముల విచారించుచుండె నామూలముగను.

ఇన్ని యేండ్లకుఁ దమయింటి కేఁగుదెంచు
బాల్యసహవాసి, సరస కావ్య ప్రసూన
మధు కషాయిత కంఠుఁడు, మధురభాషి
నాతిథేయ సత్కృతుఁ జేయ నభిలషించి;

వంటయింటి కార్యములెల్ల స్వయముగానె
యతివ గనుచుండె జాగరూకత వహించి
తెలిగలువలట్లు విలసిల్లు చెలువ కనులు
పొగకుఁ జెంగల్వలై నీరు వోడముచుండ;

చిఱుచిఱుచెమ్మటల్ నొసటఁజెక్కిళులం దలసూపఁ, బూవులం
దుఱిమిన వాలుగంటు నడతొందరకున్ సడలంగ, బొమ్మలం
గరఁగి విభూతిరేఖ దిగఁగాఱఁగఁ, గోమలి వంటసాలలోఁ
దిరుగు–మొగిళ్ళ చాటువడి తేజుదొలఁగిన చంద్రరేఖనాన్.

మును లివ్వేళకు నారగించి, కుసుమామోదాతి రమ్యంబుగన్
మనముం దన్ను రసాలసాలములక్రిందన్ శీతలచ్ఛాయలం
దును లేఁబచ్చికఁ గూరుచుండి గురువృద్ధుల్సేయు వేదాంతబో
ధనము ల్వొందుదు జీవితాశ్రిత సమస్తక్లేశము ల్వాయఁగన్.

పల్లవ పరిమళములు చి
ప్పిల్లఁగ హరిణములు నెమరు వేయుచునుండెం
జల్లని నీడలు వాఱుచు
నల్లిన దట్టంపుఁ బొదరుటంచుల క్రేవన్.

బాలికల చేరలందు నివ్వరులు దిన్న
సాఁకుడు నెమిళ్ళు పూఁదీవ చప్పరములఁ
జేరి యుఱగన్ను మోడిచి చిత్రితముగ
నెండవేళను గడు సుఖయించుచుండె.

మట్ట మధ్యాహ్నమున సరోమండుకములు
కమలినీ మండపంబుల కడ వసించె;
నీటికోళుల తుంగలు నిండియున్న
చల్లపట్టులఁ గొంత విశ్రాంతిగొనియె.

జతలు జతలుగ పుల్గులు శాఖలెక్కి
ముక్కుతో నీఁకలను నొత్తి ముసిరి ముసిరి
లలితమైన దాంపత్యలాలసత తోడ
నొకటికొకటి పేల్ గ్రుక్కుచునున్న విపుడు.

గౌతమ బ్రహ్మచారియుఁ గన్యకయును
సిగ్గుపడి పొడిమాటలు సెప్పుకొనుట
జనని గాంచి. 'యిదేమిటి తనయ యన్యుఁ
డయ్యెనే పసినాఁటి సయ్యాటకాఁడు!

'యెనిమిదేండ్ల యెడంబున కే కుమారి,
సకుల యన్యోన్యమమతలు సడలిపోవు;
తలపు లెడయక పెరిగిన చెలులు మీరు
చాలు చాలు లజ్జాభగ్న లాలసములు.'

అని జనయిత్రి పల్క విని యా చెలులిద్దఱు పిన్ననవ్వు మోమున నొకవింత తియ్యఁదనముఁ జెలిపింపఁ బరస్పరంబు లజ్జను నరికట్ట యత్నములు సల్పుచునుండ నలక్షితంబుగన్. దినము సగంబునుం గడచి దిక్కుల నెఱ్ఱన దోఁచినంతటన్.

'కనుమో ప్రియసఖి, దెసలం
గనవయ్యెఁ బ్రదోషరాగకాంతులు; నింకం
జనియెద మా పర్ణాలయ
మున కిప్పుడనుజ్ఞయిమ్ము; ప్రొద్దున వత్తున్.'

అని గీతముఁ బాడిన నం
గన వచియించెను: 'ప్రవాస కఠినంబని నా
మనము దలంపకు; మిటకుం
జనుదెమ్ము ప్రభాతపూజ సలిపిన పిదపన్'

సఖులు నడుమంతరపు సిగ్గు సడలిపోవ
మునుపటి సమేళముల ముద్దు ముచ్చటలను
నెట్టి పొరపొచ్చె మెఱుఁగక యిచ్చ వచ్చి
నటు తపోవని విహరింతు రమల మతుల.

కడచెం గొన్ని దినంబు, లీచెలులసాంగత్యంబు నానాటికిం
గడుం బెంపారుచునుండె; నొక్కదిన మాకళ్యాణి యాగౌతమున్
విడలేకుండుం, దపస్వియుం బ్రియతమ న్వీడంగనోపండు; పు
ష్పాదిరస్త్రాయటు జివితం బగపడుంజో! వారి కిప్పట్టైనన్.

విమలంబైన తపోవనీ రుచులు శోభిల్లంగ, లేమావ్రులన్
గముల్లై యింపుగఁ గోకిలాతిథులు రాగాలెత్తి పాడం, బ్రదో
షమనోజ్ఞంబగు చైత్రపౌర్ణిమను వాసంతార్చనల్ సల్పయ
త్నములందుండిరి తాపసాంగనలు నుత్సాహంబు దీపింపగన్.

నేఁడు వనదేవతలు రమణీయమైన
యాకృతులు పూని విహరింతు రనఁగఁ, దపసి
తనయ లార్ద్రివన్య ప్రసాదనముతోడ
నలరి రీవని నుత్సవ వ్యగ్రలగుచు.

మున్నుగను గౌతముని గేహమునకుఁ బిలిచి
యా వసంతార్చనకు సిద్ధమగుచు నుండెఁ
బసపునం బెట్టి యుతికిన వల్కలంపుఁ
జీర ధరియించుకొన్న బంగారుపడుచు.

తలకుఁ జేరెఁడు నింగుదీఁ తైల మంటి
చిన్నగా గోళ్ళఁ బెన్నెలుల్ చిక్కుఁదీసి
నాలుగంటిడి, క్రొంబూల మాల దుఱిమి
నుదుట యావరాగపు బొట్టు కుదురు పఱచె.

గోరంటాకు రసానఁ శోణితలముల్ గోళుల్ పదాబ్జంబులున్
సారాశోక కిసాల రోచి రుదయస్థానమ్ములై రక్తిమల్
వాఱం, గాటుకచీకఁటిం కనులక్రేవం జేర మోహంబు, శో
భారాజ్యంబును నేలు రాణియయిదై నాఱుం గురంగాక్షియున్.

అలరున్ దండలు తమ్మిదుద్దులను గ్రీవాలంకృతుల్ చేసి కా
మలతోఁదెచ్చిన కల్హారం జెవులఁగ్రమ్మ న్నాటి, వాసంతపు
ష్పులతారమ్యతఁ గేరుచున్ నయన నిర్వాణమ్ముఁగావించు నా
కలకంఠిం గని గౌతముండెదను జిక్కంబట్టు యత్నంబునన్.

తామరాకున మంచి గందంపుముద్ద
పసపు కుంకుమ యక్షతల్ పాలజిగురు
పూల నిడుకొని జడదారి పూవుఁబోఁడి
గౌతముని వెంటఁ దోఁటకుఁ గదలి వచ్చె.

మునికన్యల్ తమ నెచ్చెలింగనుచు 'నబ్బో! కాంచుఁడీ లేమ! మో
హన లావణ్యకలాపి లీలఁ గమనీయంబైన రూపంబునం
జనుదెంచున్ మదమంథరంపు నడతో! సౌందర్య మీయమ్మ పె
ట్టిన భిక్షంబని చేరి రాకలువకంటిన్ మందెమేలమ్మునన్.

మావిగున్న నశోకము మాధవీ ల
తా నికుంజము నర్చించి తలిరుబోండ్లు
ఒండొరులపైనఁ బువ్వులచెండులును వ
సంతములు పుప్పొడులుఁ జల్ల సాగికొనిరి.

నందనంబున నప్సరో నలినముఖుల
యాటలను విందుమే గాని యరయ మెపుడు;
తపసిచెలుల లీలావినోదముల వలన,
భూతలస్వర్గ మయ్యెఁ దపోవనంబు!

ఇంతదనుక నిశ్శబ్దమై శాంతమైన
పరమఋషు లున్న యారణ్యపరిసరముల
బాలికల యాటపాటల భాషణములఁ
గడలి భోర్కొట్టినటు రేఁగెఁ గలకలంబు.

లేమలు కొందఱు లేఁత పచ్చిక పైఁ
గూడి 'కోకోలంక' లాడుచుండఁ,
కొందఱు బాలలు క్రిందికి వంగిన
మావులఁ 'గోఁతికొమ్మంచు' లాడ,
ఋషికుమారులు కొంద ఱేకతమ్మున సఖీ
జనముతో ముచ్చటల్ సలుపుచుండ,
వృద్ధ పురంధ్రులు ప్రియముగ బిడ్డల
యాటపాటల మోద మందుచుండ,

మండల భ్రమణంబుల మడఁతు లొకటఁ
దఱిసి నృత్యంబుతో గొబ్బి దట్టుచుండఁ
గడచె సాంధ్యారుణద్యుతి గడలుకొనెడు
నంతదనుక వాసంతోత్స వాతిశయము.

చెట్లనీడలు తొలిదిక్కుఁ జేరఁ బాఱి
యాత్మహత్య నశించె సంధ్యాంతరమున;
గిరుల నీలిమ మఱికొంత విరివి యయ్యె;
చుట్టుపట్టులు మసి నల్కినట్టు దోఁచె.

గూళ్ళలకు వచ్చుచున్న పక్షుల రవంబు
అడవి మేఁకలు కొండమల కఱచుటయును,
గొండలను జాఱు సెలయేళ్ళ ఘుంఘుమముల
సందడులు నొక్కటై రేఁగె సందెవేళ,

యామినీరామ చమ్కీల నలికి యున్న
నీలిమకుమల్లు పావడనిగ్గు లొలయ
వరునికై వేచు నొయ్యారి వాలకమున
దర్శనీయగఁ దోఁచె నీతరుణమందు.

ఇఁకఁ జనుదెంచఁగావలయు నింటికి, సంజయు మాసిపోయెఁ దా
రక లుదయించె రండని పరస్పరముం దముఁ బిల్చుకొంచు నొ
క్కొకఋషికూఁతు రేఁగ రుచిరోజ్జ్వలతారల తీరుతియ్యముల్
సకియయు గౌతముండు వికసన్నయనంబులఁగాంచుచుండఁగన్.

తూరుపుదిక్కు పుల్లగిలి తోఁచె, మఱింతగఁ జేవురించె, నా
పై రమణీయమై రిక సువర్ణరుచిన్ శశిబింబ మెంతొ సొం
పారుచుఁ గానిపించె, దెసలందు మెలంగెడు సందె చీఁకటుల్
దారెఁ, గ్రమక్రమంబుగ సితప్రభ వెల్గె సరోజవైరియున్.

చదలన్ వెన్నెల కందుకం బలర, విశ్వంబెల్ల నానంద సంపదమై తేలెడు స్వప్నమట్లయి సుఖప్రాచుర్యమై శాంతి కాస్పదమై యింద్రియమోహనంబయి రసవ్యాప్తంబునై జీవలోక దశల్ శీతకరైంద్రజాలిక మనోజ్ఞస్పర్శలన్ మాఱెడిన్.

'శారదా, రమ్ము చంద్రికాస్పర్శనముల
మత్తహృదయులమై మేను మఱచినాము;
తాపసాంగన లెల్లరుఁ దరలినారు
ఉటజముల, కింక మన కిట నుండఁ దగదు.

'ఏమొ రాలేదె యమ్మయ్య యింటి కనుచు
మాటి మాటికి నారణ్యమార్గ మరసి
కాంచనట్టి యాపదల శంకించుకొనుచు
వృద్ధులౌ తల్లిదండ్రులు వేచుచుంద్రు.'

తన నామము తొలుసారిగ
మునితనయుని నోటనుండి ముద్దొలుకుచు జా
ఱిన ముగుద యంతరంగం
బున గూఢప్రమద మొంది పొరవిడి పలికెన్.

'నో రెటులాడె గౌతమ, మనోహరచంద్రిక లాశలందు శృం
గారపుఁబూఁత పూవఁ గసిగాటులు దిన్న మనోనురాగముల్
సారెకుఁ జెమ్మగిల్ల, మృదులస్వన మెత్తి రహస్యవల్లకిం
దీఱక మీటు నిర్ఝరిణి తీరములం జరియింప కేఁగదె?

'సౌరభోచ్ఛ్వాసి శిశిర కిశోరపవనుఁ
డాతిథేయ సపర్యల నర్చసేయ
సఖుఁడ, మనచేతి కలయికల్ సడలి పోక,
యిరువురము వాఁకగట్టులఁ దిరుగుదామె!

'వాఁక దాఁటంగ నైజపు వంతెన యటు
వ్రాలియున్న మామిడికొమ్మఁ బసితనానఁ
జేరియాటాడుచుంటి, మాచిన్నె లెల్ల
నిపుడు తలపోతమోయి, యామెడకుఁ బోయి.

అని మఱుమాటలాడ నెడమైనను నియ్యక చేయిపట్టి యీ
డ్చిన సుకుమారుఁ డాసకియ చెంగటఁ బోవునె గాని యూనుగా
డని వచియింపనోపఁడు; విహార వినోద కుతూహలత్వ మా
తని మొగమందుఁ దోఁపని కతం బరయంగ సమర్థు లెవ్వరో!

హృదయముఁ గత్తికోఁత నలయింపుల సొక్కఁగఁ జేయు వేదనా
స్పద పటుభావ ఘర్షణము పాటిలెనో యన నీరసంబుగన్
వదనము మబ్బువాఱఁ జెలిపల్కులతోఁ దనపల్కుఁగల్పి నే
పదపను దోఁపనీని యొకవాలక మూని చరించు నాతఁడున్.

ఒకరి మనముల భావంబు లొకరి కొకరు
నెఱుక పడనీక దాఁచిన హేతు వేమొ?
మనసు తడిసేయు పసినాఁటి మమత లెల్ల
నిపుడు తలపింప నేల యా యిందువదన?

పండి రాలిన యాకులఁ బదము లిడిన
'గలుగలు' మటంచు నలుకుడు గడలుకొనఁగ
శారదయు గౌతముఁడు ప్రశాంతవిపిన
పథమునం బోయి చేరిరి వాఁకతటము.

వెన్నెల గిలిగింతలకుం
జెన్నొలయుచు విచ్చుచున్న చెంగలువల నా
కన్నియ తూఁడుల తోడం
గొన్నిటిఁ దెగఁ దెంపి చేతఁ గుచ్చుగఁ బట్టెన్.

తొగలపై మూఁగు తుమ్మెద తుటుములోఁపి
సొగయుచు నొకింత నాసన చూచి సకియ
'క్రొత్త చెంగల్వ లివిగొ గైకొమ్మ' టంచుఁ
దపసి కొమరున కందీయఁ దమక పడఁగ.

చెలియిటుస్నేహకరం గరఁగుచిత్తముతో ఋషిపుత్రుఁ'డయ్యో! క
ల్కల నగుచున్న చెంగలువలు దెగఁదెంపితి వేల? బాల్యచా
పలమున రామణీయకము భగ్నము చేసితె గోల? దర్శనీయ వ
స్తులునయనానుభావ్యములుసుమ్మిస్వకమ్ములుగాకపోయినన్?

'తెంపితివి కాని, నవనవల్ దేలుచున్న
కలువపూల సౌభాగ్యంబుఁ గావఁగలవె?
జీవకళల సౌందర్య మాశించినావు
దళము లెడలు చిత్తక్షోభఁ దలఁపవేమొ!

'రమ్య రూపముఁ గన్న కారణము వలన
నిష్ఠి శిక్ష సువస్తుల కేల సకియ?
సరళసౌందర్య మాత్మనాశకమ యేని
మాఱదే శ్మశాన మటునీ మధుర ప్రకృతి.'

అనవిని యాకుమారి హృదయంబున రాగరసంబు లూర ని
ట్టనియెను: 'దృశ్యలోకమునయందల గాదు మనోహరార్థముల్
గనఁబడినంతఁ గోరికలు కల్గుట న్యాయముగాదె? గల్గినం
దనయవిగా నొనర్చు జతనంబులు మానవనైజముల్ గదా!

ప్రేమ వాంఛలకుఁ గల భేదములను
వేఱుపఱుపఁగ లేని యో వెఱ్ఱిదాన,
పుణ్యమతులకు సౌందర్యపూజనంబు
ఎపుడు నానంద మిడుఁ; గామ మెత్తనీదు.

'ప్రకృతి చిత్తంబుఁ జీలిచి భావములను
గన్నసృష్టి తత్త్వవిదులె గాంచ వలఁతు
లీరహస్యముఁ గోమలీ, యింక నేల
రమ్ము, వ్యర్థతర్కపుఁ బరిశ్రమలు మనకు.'

అని కుమారతపస్వి యాయతివ యిచ్చు
కలువ పూగుత్తిని సనిష్టకౌతుకమునఁ
గైకొని వెలార్చె మనసు కక్కసముఁ దెల్పు
నొక్క నిట్టూర్పు; నరయు దాయువతి దాని.

ఇరువురి భావబంధముల నేసడలింపులు గల్గుచుండెనో
యెఱుఁగఁ దరంబుగాదు మనకిత్తఱి, నింతియు గౌతముండు బం
గరు టిసుము బొరల్మెఱయు గట్టున జంటగ నేఁగు వారు క్ర
చ్చఱు పసినాఁటియాటలకు సాక్షియనం దగు మావిక్రేవకున్

వారలామావికడఁ జేరి, వాఁగు మీఁద
వంగి వంతెన యట్టుల వరలు కొమ్మ
పైనఁ గూర్చుండ నుయ్యేల పగిది, నదియు
నల్ల నల్లన జివ్వాట లాడుచుండె.

వాఁగుపైఁ జంద్రబింబము ప్రతిఫలింప
లలిత జలభంగ తరళతాల్యముల నరయ,
నుర్వి నమృతంపుఁ బెన్నూఁట లుబికి కెరలి
పైకిఁ బొంగెడివో యను భ్రాంతి గొలుపు.

వారి యిరువురి నీడలు వాఁగు నీటఁ
గానవచ్చి యొండొకటినిఁ గదిసికొనుచు
ననునిమిష భిన్నరూపములను వహింప
యువతి నిశ్శబ్దతాభంగ మొనరఁ బల్కెఁ:

కనుమోయీ యనుఁగుంజెలి,
మన యిద్దఱి నీడ లిపుడు మధురాశ్లేషం
బునఁ దమమాత్మక లెఱుఁగని
యనుభూతినిఁ బొందు జడములయ్యెను నహహా!

'చెలికాఁడా, చిన్నప్పుడు
వలపులు వికసించియుం బ్రవాసము నీకుం
గలుగుటఁ గృశియించిన పు
వ్వుల పోలిక నయ్యెఁ బచ్చిసొలపము సడలన్.

'నిన్నుఁ జూచినప్పటి నుండి నిగ్గువాఱు
చిన్ననాఁటి తలంపు పుష్పించెనోయి!
భగ్నమైన యాశాలతల్ పల్లవింప
వచ్చినాఁడవు ఋతురాజు పగిది సఖుఁడ.

'పసితనమునాఁటి యాటల పాటలకును
సాక్షులైన యివ్వాఁక రసాల తరువు
వద్ద నాచేతఁ జెయివైచి వలచితి నని
బాస చేయుము "నిన్నెడఁబాయ ననుచు"

చకితుఁడై ఋషికుమారుఁడు, 'సకియ, యేల
మనసుఁ గసిగాట్ల నొంచు నీమాట లాడ?
నమృత పాత్రంబు పెదవుల నంటియుండ
విషకణాస్వాదనస్మృతి విడువలేవా?

'విశ్వ మెల్లఁ దనదిగ భావించు ప్రేమ
గలుగ, నేకాశ్రితంబైన కామ మేల?
చిన్ననాఁటి యజ్ఞానంపుఁ జిన్నె లెల్ల
మఱచిపొమ్ము: ప్రేమింతు నిన్నిరతమతివ.

'ఇట్టి నిశ్శబ్దతాశాంతి యెసఁగు రాత్రి
నైందవ మయూఖ చుంబితంబై, రసార్ద్రి
కల విపంచీహాస్య తంత్రులను మీటు
ముద్దు సెలయేటిఁ బ్రేమింతు మోహనాంగి,

మధుర మధుమాస నిశ గున్నమావి యందుఁ
గొమ్మలాకుల నేడనో గూరుచుండి
ముగ్ధమగు నాటవిక గానములను జేయు
గోకిలను నేను బ్రేమింతుఁ గువలయాక్షి.

'చిత్ర కిమ్మీరవర్ణ రంజితము లైన
జలద శకలంబు లరరారు సంధ్యలను వి
శుద్ధహృదయుఁడనై ముదశ్రువులు వీడి
ధ్యానమొనరింతుఁ బ్రేమింతు నతివమిన్న.

'అవియు నివి యన నేల విశ్వాలయమున
నలరు రమ్యప్రకృతుల నిరంతరంబుఁ
గాంచి యానంద మొందుదుఁ గాని, వాని
నెపుడుఁ గామింపఁ గామింప నిందువదన.

'పసిఁడిలంకెల గొలుసులు పస లొలికియు
భరములగుఁ గాదె ఖగముల పాదములకు;
నేల నాస్వేచ్ఛ హరియింప నెంచెదమ్మ,
వలపు టురులను జిత్తమ్ము నిలువఁబట్టి?'

అనవిని మాళికన్య హృదయంబు తటాలునఁ జీలిపోవఁ దా
మును రచియించుకొన్న నవమోహనభావగృహంబు భగ్నమై
చన, నిడియూరుపు ల్వెడల, జల్లలఁ గన్నుల బాష్పబిందువుల్
దొనకఁగ, గద్గదస్వనముతో వచియించె మనోవికారముల్:

'వెతల కోర్చి నీకయి వేచియున్న
బాల్యసఖినిఁ గక్కసపెట్ట భావ్యమగునె?
ప్రేమసూత్రంబులకుఁ జిత్తభేదక మగు
కఱకు వాదర యుండునే కత్తి కలుల?

'పవలు రేయు గ్రంథాంతరప్రాంతరముల
నర్థమృగముల వేఁటాడు నట్టి బోయ
యంతరంగంబున రసార్ద్రమైన వలపు
తొలకరించునె తాపంబు దొలఁగిపోవ?

'ఎడలు సైపని కూరిమి నిన్నినాళ్ళు
ననఁగి పెనఁగిన నెయ్యంబు నవల నెట్టి
ప్రియుఁడ. నేఁడు వైరాగ్య లవిత్రమూని
గోయఁ దలఁతె యాశాలతల్ క్రూరముగను.

'పూఁచెనోయి, చక్కఁదనాల పూ వొకండు
మల్లికావల్లి నెత్తావి వెల్లి విరియ;
నదియు నిర్భుక్తమై తోఁట వ్యర్థమైన
సృష్టి యాశయ మేమిటో చెప్పఁగలవె?

తప్పు దలఁచితివమ్మ, స్వార్థపరహృదయ
మీ జగం బెల్ల, నిరత మాత్మైకభుక్తి
కనియె తలపోయుఁ గాని బ్రహ్మాండసృష్టి
వ్యర్థమనునది లేదు, సత్యంబు సకియ.

'కానఁ బూచిన పుష్పాలు మానవునకుఁ
జోఁచియు నిరర్థకములుగఁ దోయజాక్షి,
మధులిహంబు లేవేళల మధువు లాను
బంగరుం బాత్రి లట్టులఁ బరగుఁ గాదె.'

'ఔను గాని, కఠినచిత్త, నీయాశయంబు
లనువుగా విహాలోక జీవనము నందుఁ;
గామగంధంబు లేని యేకణము గాని
యన్యభుక్తంబుగా భువి నంతరించు.

'ఏల యేల నింఁడేఁటికి నెదురు లేఁద?
ననుసరింతము ప్రకృతి సర్వంపు సరణి,
ఆలుమగ లట్లు సంసార మాచరింప
కామకర్పూరఖండముల్ కనలిపోవె?

'ముళ్ళ రెమ్మను నున్నంత ముద్దులొలుకు
పడుచుఁ బన్నీరుపువ్వు దుష్ప్రాప్యమగునా!
బ్రతుకుటాసల కెదలకు బందమేయ
వలపుఁ దలఁపులు పూల సంకెలలు గావె?'

'యౌవన మని కామ మని సవ్యాధ్వ మనుచు,
నేమొయేమొ వచించితి వింతసేపు;
ఇంద్రధనువు చిరంబని యెంచినావె?
చాలు చాలు సంసారవాసనలు సకియ!

'ప్రతినిమిష భిన్నమైన ప్రపంచ మందు
శాశ్వతానంద విషయసంసక్తి గలదె?
గృహమునకు నన్ను బంధించు నెట్టిరాగ
లతల నేఁ బ్రోదిసేయను లలితవదన!

'జలదమాలతోడఁ బయనింపఁ దలంచుకొందు,
అబ్ధి తరఁగలతో నాటలాడ వలతు,
గాలి పోలిక స్వచ్ఛందగతులఁ దిరుగ
నాసపుట్టెడు కాంత, యనంతజగతి!

'శ్యామలాకూలజలనిధి సంక్రమింప
రయమునం బ్రవహించు నిర్ఝరిణివోలె
నామనము సంకుచిత జీవనంపుటెల్ల
దాంటు నున్ముఖమయ్యెడిం దరుణి, యిపుడు,

'అమల తృణభూమి నాకు శయ్యాతలంబు,
గగనభాగంబు నాయింటికప్పు, సూర్య
చంద్ర నక్షత్రములు దీపచయము, సాంధ్య
జలదములు పడుకింటి బొమ్మలపటాలు!

'పూలు మన్మందిరాంతర పుణ్యభూమిం
బరిమళము చల్లు సాంబ్రాణివత్తు లయ్యె;
మందపవనుండు దేహళీమార్జనంబు
సలిపి సేవించు నన్నిరుసంజ లందు,

'ఇంతటి విశాల రమణీయ గృహమునందుం
గుతుకమున వసించు నను సంకుచితమైన
పర్ణశాలాంగణంబున బందిసేయు
టేటిమాటలు? పొమ్మింకిం బాటవోస్తి,'

అని గౌతముఁ డాడిన, నం
గనకుఁ బ్రపంచంబు శూన్యగర్భంబయి చీ
ల్చినను మొగంబున నెత్తురు
గనరాని విధానఁ గమలి కటకటపడుచున్:

'భగ్నమనస్య నిందాప్రియుధ భవ్యదృశ్య,
మాత్మ యాశాశ్మశాన ధూమాంకితంబు,
బ్రతుకు నాకు దుర్వేదనాభారభూత,
యింకఁ గడపటి వీడుకోలిమ్ము సఖుఁడ.'

అని ఋషికన్య కొమ్మపయి నల్లనలేవ, దపస్విపుత్రుఁడుం
గనుఁగవ నశ్రుపూరములు గ్రమ్మగ లేచి 'సుఖంబులొందుమీ
యనవరతంబు ప్రాణసఖి' యంచు వచించెను నంతఁ గాలబం
ధనములు వోని బాహువులఁ దన్వి బిగించెను మిత్రుకంఠమున్

ఆకుమారుడు నాశ్లిష్టుఁడై నెలంత
భుజలతాగ్రంథి సడలింపఁ బూనెఁ గాని,
కాలసర్పంబు లట్టులఁ గదిసి యొకటఁ
బెనఁగియున్న యాచేతులు వీడిరావు!

కాళ్లు జాఱెనో, లేక యాకన్నెపడుచు
కౌఁగిటం బట్టి యీడ్చెనో గానలేము
కాని, యావాఁగులో వార కాఁడము గను
బడిన శబ్దంబు వీనులఁ బర్వె నకట !

ఎన్నఁడో యాకు పుట్టక యెండియున్న
కొమ్మపైఁ గూసె నొక పెద్ద గుడ్లగూబ ;
ముదురు నాఁచుటురులఁ గ్రుంగు కొదమ కుంచ
కవ యటుల వారు నడివాఁకఁ గదలువారు.

ఎడలువాయని సఖులను గడుపుఁగొనఁ
బెట్టుకొన్న క్రొవ్వాఁక తుంపెసలుగొట్టు ;
నెంతపుణ్యంబు చేసెనో యీస్రవంతి
ప్రేమవాంఛల రెంటిఁ జీర్ణించికొనగ!

పా న శా ల

కవికోకిల పబ్లికేషన్స్
నెల్లూరు

మూల్యం : రెండురూపాయలు.

పానశాల

ఉమ్రఖయ్యాము పారసీ రుబాయతులోని
ముఖ్యమైన రుబాయిలకు అనువాదము

గ్రంథకర్త:

దువ్వూరి రామిరెడ్డి

అన్ని హక్కులు
మల్లాది వేణుగోపాలరెడ్డివి

పా న శా ల

క వి కో కి ల

దువ్వూరి రామిరెడ్డి

కృతజ్ఞత

చిత్రకారుడు : తేజోమూర్తుల కేశవరావుగారికి



యౌవనారంభమున మధురానురాగ
బద్ధహృదయుడనై పదునెండువత్సరముల
పాటు నాకష్టసుఖములఁ బంచికొన్న
సతికి స్మరణీయ కిడితి నీకృతినిహా

భారతిలో ప్రకటితము :	1928
ప్రథమ ముద్రణము :	1935
రెండవ ముద్రణము :	1944
మూడవ ముద్రణము :	1951

ఉపోద్ఘాతము.

1

పారసీక సాహిత్యము: చారిత్రక సింహావలోకనము.

ప్రపంచ వాఙ్మయములయందు పారసీక సాహిత్యము చుక్కలలో శుక్రుఁడట్లు కనుతగులుచున్నది. మృదుమధుర శబ్ద సారస్యము గలిగి శ్రుతిహితముగనుండు ప్రాచ్యభాషలలో పారసీక భాష యొకటి యని నిస్సంశయముగఁ జెప్పవచ్చును. ఛందస్సులోని వివిధగతుల వలన పాదాంతాక్షర నియమమువలన పారసీక పద్యములు గేయములు చదువునపుడు వినునపుడు మనోహరముగ నుండును.

పారసీక నాగరకత యెట్లు రెండుశాఖలుగ విభక్తమై యున్నదో అట్లే వాఙ్మయముకూడ పురాతనమనియు ఆధునికమనియు పరిస్ఫుటభేదములతో రెండుపాయలుగ చీలియున్నది. అరబ్బులు పారసీకమును జయించి, మహమ్మదీయ మతమును వ్యాపింపఁజేయుటకు పూర్వముండిన వాఙ్మయము వేఱు; అటు వెనుకపుట్టిన వాఙ్మయము మఱొకతీరు.

పారసీకు లార్యులు; అగ్నిపూజకులు. హిందువులకు వేదములవలె వారికి 'అవెస్తా' యను పవిత్ర మత గ్రంథముకలదు. ఆ గ్రంథము పురాతన పారసీక భాషయగు జెందు నందు వ్రాయఁబడియున్నది. జెందుభాషలో మతసంబంధములగు రచనలు తప్ప లౌకికములగు కావ్యములగపడుటలేదు.

పూర్వమొకప్పుడు పారసీకమున నాగరికత, శూరత్వము, సంగర కళా కౌశలము అత్యున్నత దశయందుండినవి. డేరియసు వంటి మహావీరు లచ్చట నుద్భవించి పరాక్రమవంతులగు గ్రీకులకు ప్రతిస్పర్థులై నిలచిరి. నేఁటికిని భగ్నావశిష్టరాజ ప్రాసాదములు మంటపములు* సూస, పెర్సిపోలిసు, బెహిస్తూనులయందు పారసీక నాగరకతను ప్రాభవమును వేయి నోళ్ళ చాటించుచున్నవి.

ఆరవ శతాబ్దియందు మహమ్మద్ ప్రవక్త అరబ్బీదేశమునందవతరించెను. ఏడవశతాబ్ది ప్రారంభమున అరబ్బులు పారసీకమును జయించి పరిపాలనముతోడ మహమ్మదీయ మతమును ప్రవేశపెట్టిరి. భిన్ననాగరకతలు గల రెండుజాతులకు రాజకీయ సాంఘిక సంబంధమొనగూడినప్పుడు ఆధ్యాత్మికముగ సాన్నిహిత్యము ఇరువైపుల యందును పొడకట్టుచుండును. అయినను బలవీర్యములుగల జాతి ఆచారవ్యవహారములు బలహీనులకు అనుకరణీయములగుచుండును. నిర్జితులైన పారసీకులు మహమ్మదీయ మతమును స్వీకరించిరి. సమ్మతింపనివారు ఇతరదేశములకు వలసపోయిరి. ఇప్పటి మనపార్సీలు అట్లు వలసవచ్చినవారే.

అరబ్బీ రాజభాషయైనది. పండితసభలయందు, రాజస్థానములయందు అరబ్బీవ్యవహరింపఁబడుచుండెను. అరబ్బీకవిత్వము, శాస్త్రగ్రంథములు క్రొంగ్రొత్తలగుటవలన పారసీకుల చిత్తముల నాకర్షించినవి. అచిరకాలముననే పారసీక కులీనులు అరబ్బీపాండిత్యము నలవఱచికొని రాజాస్థానమునందు ఉన్నతోద్యోగముల నిర్వహింపసాగిరి. విజయగర్వప్రమత్తులగు అరబ్బులకు పారసీకుల విజృంభణముపై అసూయపుట్టి వారిని నీచముగ చూచుచుసమయముదొరకినపుడెల్ల నిరుత్సాహపఱచుచుండిరి. అట్లయ్యు పారసీకుల విజ్ఞానతృష్ణను వారరికట్టజాలకుండిరి. క్రీ. శ-715 వ సంవత్సర

---

* పెర్సిపోలిసునందలి సుప్రసిద్ధ శతస్తంభ రాజప్రాసాదమును అలెగ్జాండరు తగులబెట్టించెను.

మునందె ఉమయ్యాద్ వంశీయుఁడైన కలీఫా' సులేమాను ఇట్లు వెలుగు పడె నట: "పారసీకుల విజృంభణము నాకు ఆశ్చర్యము కొలుపుచున్నది. వారు వేయిసంవత్సరములు రాజ్యపరిపాలన మొనరించినను ఒక్కక్షణమైన మన తో వారి కక్కఱ అపడియుండినదిలేదు. కాని, మనము నూరుసంవత్సరముల నుండి రాజ్యము చేయుచున్నను ఒక్కక్షణమైన వారిసాహాయ్యము పొంద తప్పినదికాదు."

బాగదాదు 'కలీఫు'ల రాజ్యపరిపాలనమున చక్కని అరబ్బీ కవిత్వము చెప్పిన వారందఱు పారసీకులే. కాలక్రమముగ అరబ్బీ పదములు పారసీక భాషలోనికి యథేచ్ఛముగ ప్రవేశించినవి. ఇప్పుడేదైన నొక పారశీ నిఘంటు వెత్తిచూచినయెడల ఒకటికిమూడుపాళ్ళు అరబ్బీ పదములుండును. ఈ విషయమునందు పారసీకిని తెలుగుఁనకును సామ్యము గోచరించు చున్నది. గ్రాంథికాంధ్రము సంస్కృత పురాణముల యాంధ్రీకరణముతో ప్రారంభమైనందున నిరంతరాయముగ సంస్కృత పదజాలము తెలుఁగున ప్రవేశించెను. అట్లే అరబ్బీపాండిత్యముగల పారసీక విద్వాంసులు కవిత్వ మల్లుటవలన అరబ్బీపదములు విచ్చల విడిగ పారసీక కావ్యముల నాటు కొని పోయినవి. పాదాంతాక్షరనియమముగల పారసీ కవిత్వమునకు అరబ్బీ పదజాలము మఱింత సౌలభ్యము చేకూర్చినది.

అరబ్బీ దండయాత్రకు పూర్వము పారసీకమున కవిత్వములేదని చెప్పుదురు. వాల్మీకి మహాకవికి పూర్వము సంస్కృతమునను నన్నయకు ముందు తెలుఁగునను కవిత్వములేదని చెప్పునట్లు ఇదియు నొక వివాదాంశ ము. ఈ విషయమున పారసీక వాఙ్మయ చరిత్రకారులు భిన్నాభిప్రాయ ముల వెలిపుచ్చియున్నారు. కొందఱు క్రీ-శ- అయిదవ శతాబ్దియందు పంచమ బహ్రాము ఛందోబద్ధమగు కావ్యము రచించెనని చెప్పుదురు. మఱి కొందఱు అబుల్ హాఫ్'స్ ఆదికవియని యందురు. మెర్వు పట్టణమున

అబ్బాసునకతఁడు మామూనును కీర్తించుచు క్రీ-శ- 809 వ సంవత్సరమున ప్రథమ పారసీ కావ్యము రచించెనని మహమ్మద్ ఊఫి' వ్రాసియున్నాడు.

కాలక్రమముగ క్షీరనీరములటు అర్య ఇస్లాము నాగరకతలు సమ్మిళితము లైనవి. పారసీక జాతీయ జీవన ప్రభాతము దేశము నావరించియున్న గాఢాంధకారమును పటాపంచలు గావించెను. ఖురాసాను రాష్ట్రమున జాతీయోద్యమము తలచూపి నలుదిక్కులకు ప్రసరించెను. కాలార తిరుగ నేర్చిన బిడ్డ యెంత కాలము దాది నిర్బంధమునకు లొంగియుండును ? పరాయి రాచఱికము జాతీయజీవన వికాసమునకు ప్రతిబంధకమని పారసీకులు తెలిసికొనిరి. అరబ్బులపై ద్వేషము ప్రజ్వలించెను. రహస్యముగ సంభాషించుచున్నపుడు మహమ్మదును సైతము "అరబ్బీప్రవక్త" యని కేరడించు నంతటి నిర్లక్ష్యము జనించినది. పారసీకులకు పలుకుబడి హెచ్చినది. ఉమయ్యాద్వంశీయ కలీఫా'లకు ప్రతి స్పర్థులైన అబ్బాసిదులకు పారసీకులు సర్వవిధ సాహాయ్యము లొనర్చి అరబ్బీ పరిపాలనము నామమాత్రావశిష్టము గావించిరి.

మెసపొటేమియా, అఫ్'ఘనిస్థానము, ఖురాసాను రాష్ట్రములందు పూర్వము బౌద్ధులు హిందువులు నివసించుచుండిరి. ఇప్పటికిని అచ్చట శిథిలములైన బౌద్ధ విహారములు విగ్రహములు కనుపట్టుచున్నవి. హిందూ బౌద్ధమత భావములు అచ్చటచ్చట వ్యాపించియుండెను. మానవుని సుఖదుఃఖములు విధినిర్ణీతములనియు పునరావృత్తి, అవతారములు, ఈశ్వరుని సర్వవ్యాపకత్వము, సర్వాంతర్యామిత్వము, అగ్నినుండి విస్ఫులింగములు బయలు వెడలినట్లు ప్రాణికోట్లు సర్వేశ్వరునుండి వెలికుఱికి యెప్పుడైన నొకప్పుడు నైక్యమగునను నిట్టిభావములు, విశ్వాసములు పూర్వ పారసీకులందు వేళ్ళునాటుకొని యుండినవి. పారసీకమున ఇస్లాము మత మిట్టి యన్యభావములతో సమ్మేళించి నూతనాకారముఁ దాల్చెను. ఇట్టి పరస్పర సమ్మేళనమునకు ప్రతిఫలముగ తొమ్మిదవ శతాబ్దియందు

* వేదాంతము (సూఫీమతము) తలచూపినది. భావుకవితా విజృంభణమునకు పోషకములగు పరిస్థితులు, సన్నివేశములు ఈ శతాబ్దియందొనగూడినవి.

పదియవ శతాబ్ది పారసీక కవితాలతకు వసంతసమయము. జాతీయ జీవనమున నూతనఘట్టము. మహమ్మదు గజ్నవీ రాజ్యపరిపాలనమున లలిత కళలు, శాస్త్రములు, భోగభాగ్యములు సర్వతోముఖముగ వ్యాపించినవి. స్వభాషపై అరబ్బీ భాషకుగల ప్రభుత్వము జాతీయాత్మగౌరవమునకు లోప మని దీర్ఘదృష్టులగు కొందఱి పండితులకు కవులకు తోచినది. మృదుమధుర శబ్దసంపన్నమగు పారసీ పదజాల మడుగంటి అరబ్బీ పదములు వాని స్థానము నాక్రమించుట అసహ్యముగ కనుపట్టెను. మణిప్రవాళభాషను త్యజించి పరిశుద్ధమగు తమిళ్ భాషనుద్ధరించవలయునను ఉద్యమ మిప్పుడు దక్షిణదేశమున పొడచూపినట్లు "శుద్ధపారసీ" యుద్యమము బయలు దేరినది. పూర్వపారసీకముపై కవులదృష్టి మరలినది. పూర్వవీరులు జాతీయ జీవన శౌర్యదర్పణమున ప్రతిఫలించిరి. ఫిర్దౌసి మహాకవి యీ యుద్యమ మునకు నాయకుఁడు. స్వభాషాభిమానముతో "జాత్యము గామి నొప్పుఁయిన సంస్కృత మెయ్యెడఁజొన్ప" నని తిక్కన మహాకవి నిర్ణయించుకొని ఆ దృష్టితోనే భారతమంతటి గొప్పయితిహాస ప్రబంధము నిర్వహించి ఆంధ్రుల కృతజ్ఞతకు పాత్రుఁడయ్యెను. ఫిర్దౌసియంతకంటె సుదూరమైన దీక్షవహించి శుద్ధ పారసీభాషలో షానామావంటి బృహదితిహాస ప్రబంధమును రచించి పారసీకజాతిని ఋణబద్ధను గావించికొనెను.

---

* "That Sufism proper, as it finds expression in the different Dervish orders (which I sharply distinguish from the simple ascetic aim which already appeared in the earliest Christianity, whence it passed over to Islam) arose essentially from Indian ideas and in particular from that school of Indian philosopy known by the name of Vedanta'

Von Kremer, (Literary History of Persia by E. G. Brown)

ఫి'ర్దౌసీచే ప్రారంభింపఁబడిన శుద్ధభాషోద్యమము కొంతకాలమునకు నశించెను. ఇందుకు ప్రబలకారణముకలదు. పారసీకులు మహమ్మదీయులైరి. వారి ముఖ్య మతగ్రంథమగు ఖురాను అరబ్బీయందు వ్రాయఁబడి యున్నది. ప్రతి మహమ్మదీయునకును ఖురాను అవశ్యపఠనీయము; కావున పారసీక పండితులకు అరబ్బీ పాండిత్యము అనివార్యమైనది. ఫి'ర్దౌసీకాలముననే తక్కిన కవులందఱు మిశ్రభాషనే ప్రయోగించిరి.

సెల్జూకు వంశీయులవంటి తురుష్క ప్రభువులు అన్యులయ్యును స్వజాతీయ ప్రత్యేకత నుద్ధరింపక పారసీకులలో కలసిపోయి వారి జాతీయతనే స్వీకరించి పోషించిరి. అరబ్బుల పలుకుఁబడి అడఁచుటకీ రాజకీయనీతి యావశ్యకమై యుండెను. తురుష్క పరిపాలనము పరాయి రాచఱికమయ్యు స్వదేశీయముగనే పరిగణింపఁబడెను. పదియవ శతాబ్ది ప్రారంభమున అవతరించిన కవితావల్లి తురుష్క పరిపాలనమున జాతీయ జీవన మహావృక్షమున కల్లుకొని కొంచెమించుమించు ఏడువందల సంవత్సరములవఱకు పూవులు పూచి కాయలు కాచెను. ఫి'ర్దౌసీ షానామా, ఉమ్రఖయ్యాము రుబాయతు, జామి యూసఫ్'జులైక, సాదీ గులిస్తాను, రూమి మస్నవి, హాఫీ'జు గేయసంపుటము, నిజామి పంచకావ్యములు పారసీక సరస్వతికి రత్నభూషణములై యలరారుచున్నవి.

కావ్యభేదములు.

పారసీక ఛందస్సు మాత్రాగణబద్ధము. మస్నవి, కసీదా, గజల్, రుబాయ్ అను నాలుగు కావ్యభేదములు ప్రసిద్ధములై యున్నవి. సంస్కృత రూపకములందు రసము, నాయికా నాయకులు, పూర్వము నిర్ణయింపఁబడి స్వతంత్ర రచనలకట్టి నిబంధనములు ప్రతిబంధకములని క్రమక్రమముగ నిరాదరింపఁబడినట్లు, పారసీక కావ్యములందును కావ్యభేదము-

ననుసరించి వస్తుభేదము నిర్ణయింపఁ బడియు వాడుకయందు అట్టి నియమములు పాటింపఁ బడకుండినవి.

మస్నవి:—ఇది మంజరీ ద్విపదకు సరిపోలును. ఈ ఛందస్సు మన ద్విపదవలె "ఎల్లమరాజునడక యేక నడక" అను సామెత యట్లుకాక గణభేదము వలనను పాదాంతాక్షర నియమము వలనను వివిధగతులతో నొప్పియుండును. ఈ కావ్యమున వీరరసము ప్రధానము; తరువాతిది శాంతరసము. క్రమక్రమముగా ఈ నియమము నశించినది. ఫిర్‌దౌసీ షానామా, రూమీ మస్నవి ఈ ఛందస్సునకు ఉత్తమోదాహరణములు.

కసీదా:—విషయమునుబట్టి దీనిని స్తోత్రపాఠములకు సరిపోల్పవచ్చును. పాదుషాలు, పెద్దమనుష్యు[illegible] మున్నగువారి విస్తుతించుట ఈ కావ్యమున ప్రధానాంశము. సాధారణముగ అర్థాపేక్షగల కవులు పాదుషాలను పొగడిన పొగడ్తలే ఈ కావ్యమున నిండియుండును. దీని నే ఛందస్సులోనైన వ్రాయవచ్చును. అయినను మస్నవీ ఛందస్సులో వ్రాయుట ఆచారమై యున్నది. పదునేడు పాదములకంటె తక్కువగను నూటయిరువది పాదములకంటె హెచ్చుగను ఈ కావ్యమును రచింపకూడదను నియమముగలదు. పాదాంతములన్నియు సమాన శబ్దాక్షర నిబద్ధములై [illegible]వలయును.

ఈ కావ్యము ప్రకృతి ప్రియావసంతములలో నేదైన నొకదాని వర్ణనముతో ప్రారంభమయి కవిస్తుతింపఁ దలఁచుకొన్న పాదుషా వర్ణనములోనికి దిగును. సాధారణముగ ఈస్తుతులన్నియు కవిసమయ బద్ధములై ప్రబంధకవులు కృతినాథుల వర్ణించిన విధముగ నుండును. ఈ తెగ కావ్యములు రచించిన వారిలో అన్వరి, కాఖాని, జహీర్‌ఫార్యాబి సుప్రసిద్ధులు.

గజల్:—దీనికిని మన [illegible] పాపృశ్యము గోచరించును. "కవికి కంసాలికి [illegible]" అన్నట్లు విద్యార్థులు

మొదలు పండితుల వఱకును కవులైనవారును కానివారును ఈ గేయముల నల్లుచుందురు. 'గజల్ వ్రాయనివాఁడు ఖమర్ త్రావనివాఁడు పారసీపేరు పెట్టుకొనఁడ''ను సామెతయే యీ రచనయొక్క సౌలభ్యమును దెలుపుచున్నది. ఒక తెగ గజలులో ప్రియావిరహము, వసంతము, ద్రాక్షాసవము, ఉద్యానవనము, గులాబి, బుల్బులి, ప్రియునిత్యాగము, ప్రియురాలి సౌందర్యవర్ణనము మున్నగు శృంగార విషయములు వర్ణింపఁబడి యుండును. మఱికొన్నిట సూఫీమతతత్త్వములు నీతులు ప్రకటింపఁ బడియుండును. ఈకావ్యమున ఐదు మొదలు ఇఱువదిపాదములవఱ కుండవచ్చును. కసీదాకువలె పాదాంత నియమము కలదు. షంష్‌తబ్రీజ్, సాది, హాఫీజ్ గజలు కావ్యరచనమునందు ప్రముఖులు.

రుబాయి—ఇది మన తేటగీతికి సరిపోలును. తేటగీతివలె ఇదియు దేశ్యచ్ఛందస్సని చెప్పుదురు. దీనిపుట్టుకను గుఱించి దౌలత్ షా హా స మర్ఖండీ ఇట్లు వ్రాసియున్నాఁడు: "పారసీకమున యాకుబ్ బిన్ లైస్ సఫారను పాదుషాయుండెను. అతనికొక చిన్న కుమారుడుండెను. వానిని చాల గారాబముతో పెంచుకొనుచుండెను. ఈద్ పండుగనాఁడు ఆబాలుఁడు తోడిబాలురతో కలసి గింజలాట ఆడుచుండెను. వినోదము చూచుటకొఱకు తండ్రియు అచ్చటకువచ్చి నిలఁబడెను. ఇతర బాలురవలె నే రాజకుమారుఁడును గింజలను దొరలించెను. ఏడుగింజలు చెండును ముట్టినవి; ఒకటి తప్పిపోయినది. అందుకొ బాలుఁడు హతాశుఁడయి మఱియొకతూరి గింజను దొరలింపఁగా అది చెండుదగ్గరకు దొరలిపోయెను. సంతోషము పట్టలేక ఆ రాజకుమారుఁ డిట్లనియెను: "ఘల్తాన్ ఘల్తాన్ హమిరవద్ తా లబెగో" అనగా దొరలుచు దొరలుచు (ఆగింజ) చెండు అంచునకు పోవుచున్నదని అర్థము పాదుషా కీమాటలు వినసొంపుగా నుండెను. అంతట ఆయన ఆస్థాన సచివులను రావించి ఆవాక్యమును వినిపించెను. అది కవిత్వమని వారు చెప్పిరి. అట్టిపాదము మఱియొకటి

వ్రాయఁబడినది. అది కొన్నాళ్ళకు ద్విపదగనే వాడుకలో నుండినది. కాని భావము లిముడ్చుటకు రెండు పాదములు చాలవని రెండు ద్విపదల నొకటిగా చేర్చిరి. అదియే రుబాయి యైనది.”

రుబాయికి నాలుగు పాదములుండును, (పారసీక లాక్షణికులు అర్థపాదములని అందురు) ఒకటి, రెండు, నాలుగవ పాదములకు అంత్య నియమము కలదు. వేమన గీతములందువలె రుబాయిలలో తత్త్వములు, నీతులు సంక్షేపించి చెప్పుటకు అనువుగానుండును. ఖయ్యాము రుబాయతు హాఫీజు సాఖీనామా యీరెండు కావ్యములలో గణ్యము లైనవి.

ప్రబంధకవుల పోకడలు.

ప్రపంచ మందంతటను మానవ స్వభావ మొకేతీరుగ నున్నది అరిషడ్వర్గము లనఁబడు కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములు జగదేకములై సృష్టిస్థితి లయములకు బాహ్య హేతువులై ప్రాణికోట్లను ఐహిక మార్గమున నడుపుచున్నవి. ఇట్టి ప్రకృతిని ఆశ్రయించిన కవిత్వము కూడ అన్ని దేశములందు ఒకే విధముగ నుండును. అయినను దేశకాల భేదములు ప్రత్యేక జాతీయశీలము, భిన్నాచార వ్యవహారములు ఆయాదేశీయ కవిత్వములకు అనితర సాధ్యమును అననుకరణీయము నగు విశిష్టతను చేకూర్చును. పారసీ సాహిత్యముకూడ ఈన్యాయమునకు బాహ్యముకాదు.

పారసీ కావ్యములందు సున్నితమైన శృంగారముకలదు. ఆకవుల దృష్టి ప్రియురాలి ముంగురులను చెంప జుల్ఫాలను, నర్గిస్ పూలవంటి కన్నులను, గులాబిరంగు చెక్కిళ్ళను, తేనెయూరు వాతెఱను, కపోల తిలకమును, నవ్వినపుడు చెక్కిళ్ళపై నేర్పడు పల్లమును దాఁటి క్రిందికి ప్రసరింపలేదు; దగ్గరున్న పాలిండ్లపై దుముకలేదు; ఆటనుండి సున్నని నూగారుపై జారి పొక్కిలిలో పడలేదు; సాధారణముగా పారసీక విలాస

వతులు కుడిలిసి తొడుగుకొని గాగరా కట్టుకొని యుండుటయే దీనికి కారణమైయుండును.

ప్రబంధ యుగమునాఁటి ఇతర దేశముల కవులందఱివలె పారసీక కవులును కవిసమయ సంప్రదాయ బద్ధులు, మన ప్రబంధకవుల నాయిక నడుము మొట్టమొదట పంచానన మధ్యమయి, కృశించి, పసచెడి, సన్నగిల్లి అస్తి నాస్తి విచికిత్సకు లోనయి తుట్టతుదకు గగనమువలె శూన్యమైనట్లు పారసీక కవుల నాయిక * నోరు మొట్టమొదట బిందువంతయయి క్రమముగా పూడుకొనివచ్చి, చీమ హృదయ మంతయయి, సూది మొనయంతయయి కడపటికి అర్థముగాని సూక్తిలో దాగియున్న భావమువలె శూన్యమగును! ప్రణయకలహముచే మాటలాడకున్న నాయికను గాంచి నాయకుఁడు "నీనోరు చీమహృదయమంత చిన్నదైనందున మాటలాడఁజాలకున్నావని" వ్యాజస్తుతి చేయును.

పెదవిపైని పుట్టుమచ్చను వర్ణించునపుడు "హిందు" అను పదమును శ్లేషించి చమత్కరింతురు. (హిందు = దొంగ, నల్లని బానిస. విగ్రహారాధకుఁడు అని అర్థము) "నీపెదవిపై నిరవుకొన్న తిలకమునుదప్ప కౌసరు నదీతీరమున హిందువు నెవరుచూచిరి. (సర్ఖుష్ నామా) కౌసరు స్వర్గమున ప్రవహించు తేనెవాఁగు. పారసీయందు "లబ్" అను పదమునకు వాతెఱయనియు ఏటిగట్టనియు, అంచు అనియు అర్థములు కలవు. ఇచ్చట పెదవి కౌసరునకు పుట్టుమచ్చ హిందువునకు పోల్పఁబడినది. మహమ్మదీయుల స్వర్గమునందు హిందువు ఉండఁడనియు ధ్వనించును. "ఓ ప్రేయసీ, నీ చెక్కులపై నుండునది పుట్టుమచ్చకాదు; సూర్యోపాసకుఁడగు హిందూబాలుఁడు," అని మఱియొక కవి వ్రాసెను. పుట్టుమచ్చ

---

* నోరు చిన్నదిగ నుండిన చాల రమణీయమని మంగోలియన్ జాతుల అభిప్రాయము.

యను హిందూబాలుఁడు ముఖమనుసూర్యుని అర్చించుచున్నాఁడని భావము. విరహ విహ్వలుఁడగు కాముకుని దీపమునఁబడి మాడిపోవు మిడుతను సరిపోల్తురు, ప్రేయసికొరకు ప్రియుఁడు నిశ్చింతముగ ప్రాణపరిత్యాగము చేయును. ప్రణయసాహిత్యమునందు లైలా మజ్నూనుల కథయును, షీరీను ఫర్హాదుల కథయు కఠిన చిత్తుని హృదయమునైన కరఁగింపఁజాలినంత కరుణరస భరితములుగ నున్నవి.

షానామా వంటి రాజచరిత్రలు షీరీనుఫర్హాదులవంటి కథా కావ్యములుతప్ప తక్కిన గజలు వాఙ్మయమున భావనవ్యత యగపడదు, ఇతరులకు అనగా మనవంటి వారికి కొన్ని గజలులు చదువునప్పటికే విసుగు పుట్టును. ఒకేవిధమైన భావములు వివిధములుగ ప్రకటింపఁబడి యుండును. పారసీక కవులు పునరుక్తిని దోషముగ పరిగణింపరు. ప్రబంధకవుల పోకడలు కొన్ని దిక్ప్రదర్శనముగ చూపించితిని. మొత్తము మీద పారసీక సాహిత్యము గుణమునందును రాశియందును ఏ సాహిత్యమునకును దీసిపోదు.

11

ఉమర్ ఖయ్యాము.

పారతంత్ర్యము వదలి పారసీక జాతీయ జీవనము పూర్ణవికాసము చెందియున్న కాలమున, ఉమర్ఖయ్యాము నిషాపూరున జన్మించెను. అప్పటి నిషాపూరు శిథిలమైనది. ఇప్పటి నిషాపూరు వేఱు. ఈతని జన్మ సంవత్సరము ఫలాన దని నిర్ణయించుటకు తగిన సాధకములు లేవు. * క్రీ-శ-1010 మొదలు 1035 లోపల నేదియైననొక సంవత్సరముగ నుండవచ్చును. ఖయ్యాము సంపూర్ణనామము గియాసుద్దీన్ అబుల్ ఫ'తహ్ ఉమర్బిన్ ఇబ్రాహీమ్. తఖల్లుస్ నామము (Pen-name) ఖయ్యాము. పారసీకులు తమ పేరులకు తండ్రి పేరును జోడించుకొందురు. అందువలన ఖయ్యాము తండ్రి పేరు ఇబ్రాహీమని తెలిసికొన వీలైనది.

---

*హైదరాబాదు దొరతనమునందు ఆర్థికశాఖలో ఉద్యోగిగా నుండిన వి. యం. దాతారుగారు (ఇప్పుడు సన్న్యసించి, గోవిందతీర్థ స్వాములవారని పేరు పెట్టుకున్నారు) కొంతకాలము ఉమర్ఖయ్యాము జీవితమును గురించియు అతని కృతులను గురించియు పరిశోధన సలిపిరి. అట్లే జర్మనీలో ఖయ్యాము కృతులను గురించి పరిశోధన చేయుచున్న డాక్టరు రెంపిసుగారితో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపిరి. ఆ పరిశోధనలకు ఫలితముగా వారు 1941 వ సంవత్సరమున "The Nector of Grace" అను పేరుతో 1030 పద్యములు గల రుబాయతును, ఒక పెద్ద యుపోద్ఘాతముతోడ ప్రకటించిరి. ఈ పద్యములలో షుమారు 700 పద్యములు ఇతర పారసీక కవుల గ్రంథములలో కానవచ్చుచున్నవని దాతారుగారును ఇతర పరిశోధకులును నిర్ణయించిరి.

పారసీక కవులందఱును తఖల్లుస్ నామము పెట్టుకొనుట సామాన్యాచారమై యుండినది. ఫిర్దౌసి, హాఫీజ్, అతారి, సాది, జామి, అనునవి యిట్టి మాఱుపేరులే. సంస్కృత కవులలో కూడ రత్నఖేటుఁడు, కోటిసారుఁడు, భవభూతి అను మాఱుపేరులుగల కవులుండిరి. ఇటువంటి లాంఛనములనుబట్టి వారి వారి వృత్తులు నిర్ణయింప సాహసించుట చూడ, బేకర్, బార్బర్, స్మిత్ అను పేరులుగల ఆంగ్లేయులందఱు ఆయావృత్తులకు సంబంధించినవారని చెప్పినట్లుండును. అయినను పారసీక

ఆ యుపోద్ఘాతమునందు వివరింపఁబడిన చిక్కులలో ఖయ్యాము జన్మదిన నిర్ణయము ముఖ్యమైనది. జహీరుద్దీన్ అబుల్ హసన్ బైహాకి రచించిన "పారసీక తత్త్వవేత్తల జీవిత చరిత్రములు" అను గ్రంథమునందు ఖయ్యాము జన్మదినమును తెలుసుకొనుట కొక యాధారము దొరకినది. దానిని బట్టి దాతారుగారు ఖయ్యాము జన్మదినము నిర్ణయించుటయే గాక, లగ్నకోటనిగూడ తయారు చేసిరి.

1048 మేనెల 18 వ తేదిన సూర్యోదయ కాలమున జన్మము. లగ్నము మిథునము. రవి, బుధ, శుక్రులు లగ్నమందున్నారు. ద్వితీయమున చంద్రుడు. పంచమమున రాహువు. అష్టమమున శని. నవమమున గురువు. ఏకాదశమున కేతువు. ద్వాదశమున అంగారకుడు. జన్మాది 1064-2-24 తేది వఱకు గురుదశ.

ఇంతకన్నను ప్రబలమైన ఆధారము దొరకువఱకు ఈ నిర్ణయమె సత్యమని తలంప వచ్చును. సర్, ఇ-డి రాస్ మహాశయుడు ఖయ్యాము జన్మ సంవత్సరము 1040 అనియు, సయ్యద్ సులేమాన్ నద్వీగారు 1048 అనియు ఇదివరకు నిర్ణయించి యుండిరి.

వాఙ్మయ చరిత్రకారులు కొందఱు, అతారి అత్తరమ్ము చుండెననియు, ♦ ఖయ్యాము డేరాలు కుట్టుచుండెననియు, ఫిర్ దౌసి తోటమాలి యనియు వ్రాయుట చిత్రముగనున్నది. ఇట్టియూహాలు విశ్వసనీయములు కావు. "జ్ఞాన పటాలయమ్ము నాడికమ్ముగఁ గుట్టు ఖయాము నేఁడు దుఃఖానల దగ్ధుఁడయ్యె" నని ఖయ్యామె చెప్పకొని యున్నాడు! గుడారములు కుట్టి జీవించు నీదవాని కుమారుఁడు ఆ కాలమున, సుప్రసిద్ధ విశ్వ విద్యాలయమున సర్వశాస్త్ర పారంగతుఁడయి పాదుషాలతోను వజీరులతోను కలసి మెలసి ఆచార్య స్థానము నలంకరింప తగినంత వీలుండి యుండునా యను సందేహము పుట్టక మానదు.

సాధారణముగ పూర్వకవుల చరిత్రములవలె ఖయ్యాము చరిత్రము కూడ కాలగర్భమున దాఁగియున్నది. అతని గార్హస్థ్య జీవితమును గురించి తెలిసికొనుటకెట్టి యాధారములును లేవు. హాఫీజుకవి తనభార్య తల్లిగారింటికి పోయినప్పుడు తాను అనుభవించిన విరహ వేదనను, శిశువు మరణించినప్పుడు తానుపొందిన దుఃఖమును కొన్ని గజలులలో జాలిపుట్టు నట్లు వర్ణించి యున్నాఁడు. కాని, * ఖయ్యాము ఒక్క రుబాయి యందైనను భార్యాపుత్రులను గురించి ప్రస్తావించి యుండలేదు. నిజాముల్ ముల్కువంటి సమకాలికులును, నిజామి ఉరూజివంటి శిష్యులును, దౌలత్ షాహాసమ్ఖండివంటి తరువాతి గ్రంథరచయితలును వ్రాసిన

♦ ఖయ్యామునకు పూర్వమె ఖయ్యామను పేరుగల కవులు పండితులు ఉండిరి. అబుసాలె ఖలాప్ ఖయ్యాం (బుఖారా). అబ్దుల్లా మహమ్మద్ ఖయ్యాం. ముదహబుద్దీన్ మహమ్మద్ బిన్ ఆలిఅల్ ఖయామి (ఈరాక్) ఈ ఖయాము పేరు డేరాలు కుట్టుటవలన ఏర్పడినది కాక, పూర్వమునుండి వచ్చుచుండిన పేరులలో నొకటి.

* వి. యం. దాతారుగారు ప్రకటించిన రుబాయతులో ఈ క్రింది రుబాయి యొకటి కలదు.

వ్రాతలవలన ఖయ్యాము జీవితములోని కొన్ని యంశములు మాత్రము మనకు తెలిసికొన సాధ్యమగు చున్నవి.

ఉమ్రిఖయ్యాము విద్యాభ్యాస కాలము నాఁటిదొక చిత్రమైన కథగలదు. నిజాముల్ ముల్కు 'వసాయా' యను పారసీక గ్రంథమున వ్రాసిన సంగతులను సంగ్రహముగ నిచ్చుట అనువదించు చున్నాను: "నిషాపూరునందు సుప్రసిద్ధ శాస్త్రవేత్తయగు ఇమాం మువఫిక్ అను ఆచార్యుఁ డుండెను. ఆయనయొద్ద చదువుకొన్నవారు అదృష్టవంతులగుదురను వదంతి లోకమున వ్యాపించి యుండెను. నేను తూస్ నగరము నుండి నిషాపూరునకు వచ్చి యిమాంమువఫిక్ గారికడ విద్యార్థిగ చేరితిని. ఆయన నన్ను చాల దయతో నాదరించు చుండెను. నాకును ఆయనపై భక్తిశ్రద్ధలు కుదిరినవి. నాలుగు సంవత్సరముల వఱకు నే నాయన వద్ద చదివితిని. నేను విద్యార్థిగ చేరిన వెనుక కొంతకాలమునకు ఉమ్రిఖయ్యాము, హాసన్ బిన్ సబాహ్ అను ఇద్దరు విద్యార్థులు ఇమాము గారియొద్ద చదువ వచ్చిరి. ఉమ్రిఖయ్యాము బుద్ధి బలము నందును విషయగ్రహణ శక్తియందును అందఱికంటె మిన్నగనుండెను. మేమిరువురము ప్రియస్నేహితుల మైతిమి............ఒకనాఁడు హాసన్ బిన్ సబాహు నాతోడను ఖయ్యాముతోడను ఇట్లు చెప్పెను: 'ఇమాం సాహెబు దగ్గఱ చదువుకొన్న వారు అదృష్టవంతులగుదురని లోకులు చెప్పు కొందురు. అధమపక్షము మన ముగ్గురిలో నెవఁడైన నొకఁడు ఉన్నత స్థితికి

"నా దుష్కీర్తి మిన్నుముట్టినది,
ప్రియమైన నా జీవితము ముప్పది దాటినది,
సంతోషములేదు. పెండ్లి తప్పిపోయినందుకుగా. వీణైనయొపల,
ఎడతెరపిలేక నూతుగిన్నెల ద్రాక్షాసవము త్రాగెదను."

"ఖయ్యామునకు సంతానము లేదు. అతడు పెండ్లి చేసుకొనలేదు" అని తరబ్ ఖానాలో వ్రాయబడి యున్నది.

రావచ్చును. అట్లు ప్రాభవము సంపాదించిన వాఁడు తక్కిన యిద్దఱిని తనతో సమానులనుగ నొనర్ప వలయునను ఒప్పుదల మనము చేసికొన వలయును.’ ఈమాటలకు మేము సమ్మతించి ముగ్గురము నదేవిధముగ సమయ బద్ధుల మైతిమి.

కొంతకాలము జరిగిన వెనుక నేను నిషాపూరునుండి వెడలిపోయి ఆల్ప్ అర్సలాన్ ప్రభువునొద్ద మంత్రిత్వము నిర్వహించు చుంటిని. హకీం ఉమర్ ఖయ్యాము నాయొద్దకు వచ్చెను. మేము పూర్వము కావించుకొన్న యొప్పుదలను నాచేత నైనంతవఱకు నెరవేర్ప తలంచి గౌరవ పురస్సరముగ నిట్లంటిని. ‘మీరు చాలా మేధావంతులు. మీరేదియైనా నొక రాజోద్యోగము నిర్వహింప వలయునని నాకు కోరికగ నున్నది. ఏలన, ఇమాంమువఫి’క్ గారి యొద్ద విద్యార్థులమై యుండినప్పుడు మనము ఇటువంటి షరత్తు చేసికొని యున్నాము. మీపాండిత్యమును ప్రతిభను గుఱించి పాదుషాకడ విన్నవించెదను. తరువాత మీరును నావలెనే యున్నత స్థితికి రావచ్చును.’ ఈమాటలకు ఖయ్యామిట్లు చెప్పెను: ‘మీరాడిన మాటలు మీకులీనతకును హృదయ కారుణ్యమునకు గొప్పతనమునకు తార్కాణముగ నున్నవి. అయినను పూర్వపశ్చిమ రాష్ట్రముల వజీరులు మీవలెనె నాబోటి యల్పుని గుఱించి తలపోయుదురని ఏమి నమ్మకముకలదు. ఎట్లయినను తమవంటి గొప్ప వారికి అసాధ్యమగునది యేదియులేదు. నాబోటి సామాన్యునిపై తమరింతటి శ్రద్ధవహించినందుకు యావజ్జీవము నేనుమీకు కృతజ్ఞుఁడను. తమ కరుణయున్న యెడల నేనొకమూల కూర్చుండి గ్రంథకాలక్షేపము చేయుచు విద్యార్థులకు పాఠముచెప్పుచు తమరి ఆయురారోగ్యైశ్వర్యములు ఇతోధికముగ అభివృద్ధి చెందునటులు దేవుని ప్రార్థించు చుండెదను. హకీముగారికి ఉద్యోగాపేక్ష లేదని నిశ్చితముగ నెఱింగి సాలీనా 1200 తోమానులు ఆదాయమువచ్చు జాగీరును నిషాపూరున నొసంగితిని. అంతట హకీం

ఉమరుఖయ్యాము ప్రకృతి శాస్త్రములు కళలు మున్నగు వానియందు ప్రావీణ్యము సంపాదించుచుండెను.

“హసన్ బిన్ సబాహు ఆల్ప్ అర్సలాన్ రాజ్యకాలమున నెచ్చట నుండినదియు నెవరెఱుంగరు. అర్సలాన్ మరణానంతరము నేను మలిక్‌షా ప్రభుత్వమున మంత్రినిగానున్నపుడు అతఁడు నన్ను సందర్శించి యొప్పందములను జ్ఞప్తిపఱచెను. నేను పాదుషాయొద్దకు ఆతనితీసికొనిపోయి రాజాస్థానమున నొక యుద్యోగ మిప్పించితిని. కొన్నిదినములకతఁడు పాదుషాకు స్నేహపాత్రుఁడయి ఆయనబుద్ధిని తప్పుదారులకు లాగుచుండెను. పాదుషా ఆ సవ్వడికనిపెట్టి ఆతని పదభ్రష్టుని గావించెను.”

నిజాముల్ ముల్కు వ్రాతను బట్టి ఖయ్యాము ఉద్యోగాపేక్ష లేనివాఁడనియు విజ్ఞానసంపాదనమునందె నిమగ్నుఁడయి శాంతముగ కాలము గడపుచుండెననియు తెలియవచ్చుచున్నది.

ఖయ్యాము బాల్యయౌవనములనాఁటి కాలపరిస్థితులు.

మతనిర్బంధములు, ఆచారముల కట్టుఁబాటులు. ఇహలోకద్వేషము, వైరాగ్యము పెచ్చుపెరిగి మానవజీవితము యంత్రప్రాయమైనపుడు తిరుగుఁబాటు కూడ తలచూపుచుండును. పారసీకమున ఇట్టితిరుగుఁబాటు పదియవ శతాబ్ది ప్రారంభమున పొడకట్టినది. గ్రీకు అరబ్బీ ప్రకృతిశాస్త్ర గ్రంథముల మూలమున భౌతిక విజ్ఞానము విద్యావంతులలో క్రమ క్రమముగ వ్యాపించినది. మూఢభక్తియు అర్థములేని మతాచారములపైని విశ్వాసమును సన్నగిల్లఁ జొచ్చినది. స్వాభావికముగ హేతువాద పరమైన ఖయ్యాము మనస్తత్త్వమునకు ఈపరిస్థితు లనుకూలమై యుండినవి.

ఖయ్యాము జన్మించిన సంవత్సరముననో లేక యొక సంవత్సరము ముందుగనో ఇబిన్ సీనా మరణించెను. ఆతఁడు మహాప్రతిభాశాలి; కవి;

పండితుఁడు; విజ్ఞాన శాస్త్రవేత్త; గణిత శాస్త్రజ్ఞుఁడు; జ్యోతిష్కుఁడు; వైద్యుఁడు; రాజకార్య నిర్వాహకుఁడు; భోగప్రియుఁడు. ఇబిన్‌సీనా రసాయన శాస్త్రమునందు పరిశోధనలు కావించెను. ఒక ప్రసిద్ధ వైద్యగ్రంథమును, ఆత్మావతరణమను ఖండకావ్యమును, అష్షఫా అను తత్త్వశాస్త్రమును రచించెను. దేవుఁడద్వయుఁడనియు, ఇంద్రియ గోచరుఁడు కాఁడనియు, ఇట్టి వాఁడని నిరూపించుటకు వీలుకాని వాఁడనియు, సృష్టికి హేతుభూతుఁడనియు, అతఁడు తన తత్త్వశాస్త్రమున వ్రాసియున్నాఁడు. ఆత్మ మబ్బులో మెఱుపుతీగవలె ప్రజ్వలించి అంతర్హితమౌనని ఆత్మావతరణమను కావ్యమునందు వ్రాసియున్నాఁడు.

ఒకరాత్రి భోగానుభవమునందు, మఱియొకరాత్రి విజ్ఞానార్జనమునందు ఇబిన్‌సీనా కాలము గడుపుచుండెనని యొక లోకవాదము కలదు. రాజకార్యలంపటత్వమునతప్ప ఇబిన్‌సీనాకును ఉమ్రఖయ్యామునకును భావములందు, మనఃప్రవృత్తులందు ఏమియు భేదములు గోచరింపవు. ఖయ్యాము యౌవన కాలమునాఁటికి ఇబిన్‌సీనా తత్త్వములు, బోధలు, భావములు కఱకు మాయకుండెను. ఖయ్యాము అతనిని ఆదర్శకవ్యక్తిగ గ్రహించి యుండవచ్చును.

ఇఁక అప్పటి రాజకీయ పరిస్థితుల నరయుదము; సుల్తాను మహమ్మదు గజ్నవి క్రీ. శ. 1030 వ సంవత్సరమున కీర్తిశేషుఁడాయెను. ఆతని పుత్రుఁడగు మాసూదు సింహాసన మధిష్ఠించెను. నాలుగు సంవత్సరములు గడచిన వెనుక సెల్జూకు వంశీయులగు తొగ్రుల్ బేగ్, చకిర్ బేగ్ అను ఇరువురు తురుష్క నాయకులు ఆతని నోడించిరి. అదిమొదలు ఇరువది సంవత్సరముల వఱకు సెల్జూకుల విజయధ్వజము అప్రతిహతముగ పారసీకమున సమరయాత్ర సలుపుచుండెను. దేశమున శాంతి యంతరించెను. మెర్వు, నిషాపూరు, హేరాత్, సేస్తాన్, బాగదాదు మున్నగు

ముఖ్యపట్టణములు ఆ యిరువురి తురుష్క నాయకుల వశమైనవి. వీరి మరణానంతరము అల్ప్ అర్స్లాన్ పారసీక సామ్రాజ్య సింహాసన మధిష్ఠించెను. తొమ్మిది సంవత్సరములు గడచిన వెనుక అతఁడు విప్లవకారులచే హత్యకావింపఁబడెను. అటుతర్వాత మలిక్‌షా రాజ్యభారము వహించెను. అల్ప్ అర్స్లానుకు మంత్రిగ నుండిన నిజాముల్ ముల్క మలిక్‌షాకును మంత్రియాయెను.

మలిక్‌షా పారసీక చరిత్రమున ప్రసిద్ధుఁడు. ఆతనికి జలాలుద్దీన్ అని మఱియొక పేరుండెను. జలాలీశకము అతని రాజ్యకాలమున, అనఁగా క్రీ. శ. 1079- మార్చి- 15 వ తేదీన ప్రారంభింపఁబడెను. ఉమ్రఖయ్యాము మలిక్‌షాచే స్థాపింపఁబడిన జ్యోతిషాలయమునందు ప్రధాన జ్యోతిష్కుఁడైయుండి పంచాంగమును సంస్కరించెను.

నిజాముల్ ముల్క గొప్పవిద్వాంసుఁడు; నీతివేత్త. ఈతఁడు మలిక్‌షాకొఱకు 'సియాసత్ నామా' యను ప్రసిద్ధమైన పాలనా శాస్త్రమును రచించి పాదుషా పేరుప్రతిష్ఠలు చిరంజీవము కావించెను. నిజాముల్ ముల్క మంత్రిత్వకాలమున క్రొత్త పట్టణములు నిర్మింపఁబడినవి. ప్రాఁత పట్టణములు శృంగారింపఁబడినవి. కళాశాలలు నెలకొల్పఁబడినవి. వేయేల, ప్రజలు సంపన్నులై అభివృద్ధినొందిరి. భోగములు కళలు పెంపొందెను. భావస్వాతంత్ర్యము ప్రబలెను. మఱియొకమాఱు పారసి రాజభాషయైనది. దేశమున శాంతి నెలకొనినది. ఇట్టి అనుకూలపరిస్థితులలో ఉమ్రఖయ్యాము బాల్యయౌవనములు సుఖమయముగ కడచిపోయెను.

ఖయ్యాము పాండిత్య విశేషములు

ఖయ్యాము బాల్యము బల్ఖులో గడచెను. ఆతనికి బాల్యమునుండియు గణితశాస్త్రమునందు ప్రీతియు నైపుణ్యము హెచ్చుగనుండెను. జ్యామితి, అక్షరగణితములందు ప్రవీణుఁడయి జోతిశ్శాస్త్రము నభ్యసించెను. ఈ శా

స్త్రమునందు సమకాలికులలో ఎవ్వరును ఖయ్యామును మించినవారు లేరఁట! పంచాంగమును సంస్కరించుటకు మలిక్ షా ప్రసిద్ధ జ్యోతిష్కులను సమావేశపఱచినపుడు ఖయ్యాము వారికి నాయకుఁడయి ప్రశంసనీయముగ ఆకార్యము నెరవేర్చెను.

ఖయ్యాము అరబ్బీభాషలో అక్షరగణితమును రచించెను. ఆ గణితము చాలకాలమువఱకు ప్రమాణగ్రంథముగ పరిగణింపఁబడుచుండెను. పూర్వమీ అరబ్బీ గ్రంథము ఫ్రెంచిభాషలోని కనువదింపఁబడినది. ఇది కాక, ధాతురసాయనశాస్త్రము, యూక్లిడ్ జామెట్రీకి వ్యాఖ్యానము, ఒకతత్త్వశాస్త్రము, రుబాయతు, అన్నియు కలసి తొమ్మిదిగ్రంథములను అతఁడు రచించెను. అక్షరగణితము, రసాయనశాస్త్రము, జ్యామెట్రీ వ్యాఖ్యానముల మాతృకలు ప్యారిస్, లేడన్, ఇండియాఆఫీసు లయిబ్రరీలయందు భద్రము చేయఁబడియున్నవి. తక్కినవి (రుబాయతుతప్ప) నామమాత్రావశిష్టములు.

గ్రహగతుల ననుసరించి వాయువర్షముల ముందుగ తెలిసికొను శక్తి కూడ ఖయ్యామున కుండినదని నిజామిఉరూజి సమర్ఖండి ఇట్లు వ్రాసియున్నాఁడు: "సదరుద్దీన్ మహమ్మద్ బిన్ ఉల్ మజఫ'ర్ పాదుషా, తాను వేటాడఁబోవలయుననియు వర్షముకాని మంచుకాని కురువని యొకదినము నిర్ణయించి తెలుపవలయుననియు మెర్వ్పట్టణమునుండి ఖయ్యామునకు చెప్పిపంపెను. అంతట ఆయన రెండుదినములు గ్రహగతులు లెక్కించి ముహూర్తము నిర్ణయించి స్వయముగా పాదుషాయొద్దకుపోయి ఫలానిదినముబాగుగ నున్నదని తెలిపెను. పాదుషా వేఁటకు ప్రయాణమగుచుండగనే నలుదెసల మబ్బుక్రమ్ముకొని మంచు కురువనారంభించెను. లోకులుహాకీంసాహెబును నిందించిరి. పాదుషాయును వెనుకకు మరలఁదలఁచుకొనెను. అంతట ఖయ్యాము "నిర్భయముగ ప్రయాణముకండు. మబ్బువిచ్చిపోవును; అయిదు

దినములవఱకు నేలచెమ్మ యైనకాదు” అనిచెప్పెను. అట్లె పాదుషా ప్రయాణము సాగించెను. కొన్ని నిమిషములకు గాలి వీచి మబ్బు చెల్లాచెదరై పోయెను. మంచు పడుటయు నిలిచెను. అయిదు దినములవఱకును చినుకు చిటుక్కుమని పడలేదు.

ఖయ్యాము జ్ఞప్తికూడ చాల అద్భుతమైనదని చెప్పుకొందురు. అతఁడు ఇస్పహాన్ పట్టణమునందు విడిసియుండగా ఒక పుస్తకమును ఏడు మాఱులు చదివెను. నిషాపూరునకు వచ్చినవెనుక తాను చదివిన పుస్తకమును జ్ఞప్తిపెట్టుకొని తిరుగ వ్రాసెను. తరువాత కొన్నిదినములకు మాతృకతో ఆపుస్తకమును పోల్చిచూడ ఏవో కొన్నిమాటలు తప్ప గ్రంథమంతయు మాతృకకు సరియైన నకలుగ నుండెనఁట!

ఖయ్యాము మధ్య వయస్సు.

నిజాముల్ ముల్కు ప్రసాదించిన జాగీరువలనను, మలిక్‌షా ఆదరణము వలనను ఖయ్యాము మధ్యవయస్సు సుఖముగ గడచెను. రాజాస్థానమునందు, పండితగోష్ఠులందు, సరససల్లాపములాడుచు, శిష్యులకు పాఠము చెప్పుచు, ప్రకృతి రామణీయకమును తనివార గ్రోలుచు, ఇష్టమున్నప్పుడు ఒకొక్క రుబాయి శిష్యులయెదుట ఆశువుగ చెప్పుచు, సాఖియందించియిచ్చు ద్రాక్షాసవమానుచు, పచ్చబయళుల విహరించుచు, కొలమేటి పాటల నాలకించుచు, వనభోజనము లారగించుచు, వెన్నెలగోష్ఠులు సలుపుచు ఖయ్యాము నిర్విచారముగను శాంతముగను జీవితముగడుపుచుండెను. మెర్వుపట్టణ పాలకుడగు సదరుద్దీన్ మహమ్మదు అతని హెచ్చుగ నాదరించుచుండెను; సంజరుషాహి అర్థాసనమిచ్చి గౌరవించుచుండెను. ఈవిధముగ ఖయ్యాము జీవితము కొంచెమించుమించు ఏబదివత్సరముల వయస్సువఱకు పేరుప్రతిష్ఠలతోను, భోగభాగ్యములతోను పెంపొందుచుండెను. “భోగముల ననుభవింపుము, మధువానుము, గతముగతంబె; భవిష్యదర్థము

సంశయాంధ సంవృతము; వర్తమాన మొక్కటె అనుభావ్యము. జీవితము వాతూలము లోనిదివ్వె. ప్రాయము ప్రతిక్షణము గలించిపోవుచున్నది. రాలిన పూవులుఁ మరలవికసింపవు. త్వరపడుము" అను నిట్టి భావములు గల రుబాయీలు ఖయ్యాము మధ్య వయస్సునను, తత్పూర్వమును రచింపఁబడినవని మన మూహింపవచ్చును. ఆనాఁటిజీవితము ఈక్రింది పద్యమున మూర్తీభవించి యున్నది.

మన ప్రియజీవితంబు కుసుమంబుల పోలికఁ జంచలంబుగా
పునఁ బువులట్లు కాలమును బుత్తము నవ్వుల నాటపాటలన్;
గొనగొనబాఁఱు కాలువల కోవలఁ దియ్యని పాన మాని జీ
వనభరణ పరియాస మొకప్రక్కకు రువ్వదమోసి, ప్రేయసీ.

ఖయ్యాము అపర వయస్సు.

ఈలోకమున నెవ్వరికిని "కాలమొక్కరీతిఁ గడవఁబోదు" మానవుని యదృష్టము చక్రనేమిక్రమముగ తిరుగుచుండును; హెచ్చులొచ్చులు సుఖదుఃఖములు మానవజీవితమునకు సహజములు. పండితులుఁ పామరులు రాజులు రయితులు, కలవారు లేనివారు అందఱును ఈన్యాయమునకు బద్ధులైయుందురు. ఖయ్యాము సుఖమయ స్వప్నము భగ్నమైనది.

ఖయ్యామునకు మిత్రుఁడును ప్రధానామాత్యుఁడునగు నిజాముల్ ముల్కు క్రీ-శ-1092 వ సంవత్సరమున * 'ఇస్మయీలియాల'చే హత్య కావింపఁబడెను. తర్వాత కొలఁది కాలమునకే మలిక్ షాహియు భూగ

---

* నిజాముల్ ముల్కునకును ఉమ్రఖయ్యామునకును సతీర్థ్యుఁడయి వారితో ఒప్పదలకావించుకొన్న హసన్ బిన్ సబాహు ఇస్మయీలియాల సంఘమునకు నాయకుఁడు. ఇదియొక మతరాజకీయ సంఘము. ఇస్మయీలియాలను "హంతకు" లని చరిత్రకారులు పేర్కొనియున్నారు.

ర్భమున పవళించెను. రాజ్యమున అంతఃకలహములు, విప్లవములు చెలరేఁగినవి. సెల్‌జూకు సామ్రాజ్యము విచ్ఛిన్నమైనది. ఖురాసాను, ఈరాకు విభక్తమైనవి. సిరియా, కెర్మన్ రాష్ట్రములు సామ్రాజ్యమునుండి విడివడినవి. పుట్టగొడుగులవలె ఊరు పేరులేని రాజులు బయలుదేరిరి. అన్ని విధములైన స్వాతంత్ర్యములు అడుగంటినవి. ఇస్మాయీలీయుల దౌర్జన్యము నానాఁటికి హెచ్చుచుండెను. సెల్‌జూకు రాజ్యమున దాఁగియుండిన మూఢభక్తి, అజ్ఞానము, మతపాషండత్వము, నేఁడు మరల తలచూపినవి. ఖురాను ధర్మములు, తు, చ, తప్పకుండ బాహ్యమునకు అనుసరణీయములైనవి. ఖయ్యామువంటి స్వతంత్రభావులు హేతువాదులు ప్రాణాపాయస్థితియందుండిరి. ఖయ్యాము తన అపరవయస్సును ఇట్టి మతసాంఘిక రాజకీయ దుఃస్థితులలో కడపవలసివచ్చెను.

వీరభద్రారెడ్డి స్వర్గస్థుఁడయి రెడ్డిరాజుల యాశ్రయము తొలఁగిన వెనుక కవిసార్వభౌముఁడగు శ్రీనాథుఁడు "కాశికావిశ్వేశుఁగలసె వీరారెడ్డి రత్నాంబరంబులేరాయఁడిచ్చు" నను పద్యమున తన హృదయతాపమును వెలిపుచ్చినట్లు ఖయ్యాముకూడ తనదుఃస్థితి నిట్లు చెప్పుకొనెను:

మనమున కెక్కి నెట్టి యభిమానుల మిత్రులఁ జెల్లినారు; యౌ
వనమధు మాసముం గుసుమహారము రాలిచిపోయె; జీవితం
బను సరకంబునందు సమగంటె మధూళియు; నేడిసంబు వ
చ్చెనో మరిమెప్పుడేఁగెనో యెవండు హర్షవిహంగమిప్పుడున్.

పూవులకారు రాకలకుఁ బోయెడి సీతులకున్ రసోజ్జ్వల
జ్జీవిత కావ్యపత్రములఁ జెచ్చెఱ ద్రిప్పితి; శోకసర్పద
ష్టావిలమౌ హృదంతరము నాసవమున్ ప్రతియోగమొక్కటే
కావ సమర్థ; మింక మదికాయము లేఁతగిలంగఁ బ్రోవెదన్.

అయ్యో! ఖయ్యాము తన దుఃఖమును పానపాత్రయందు ముంచివేయ దలంచెను. అతఁడు పూర్వాచారపరాయణుఁడు కాఁడనియు, మహమ్మదీయ మతాచారముల పాటించుటలేదనియు ఒక వదంతి ప్రజలలో వ్యాపించెను. ఇస్లామీయులు తన ప్రాణమున కెప్పుడు ఎసరు పెట్టెదరో యని తలంచి 'హాజీ' యనిపించుకొన్న ఇట్టి యాపద తప్పించుకొనవచ్చునని ఖయ్యాము మక్కాయాత్ర చేసెను. కాని పవిత్రమైన 'కాబా' అతని భక్తి వినమ్రిని కావింపలేదు. తిరిగివచ్చినప్పుడు ఇట్లు చెప్పెను:

> కలపయు మట్టిడాల నిడి కట్టిన దేవళమందు నీకు నే
> ఫలము లభించు? ప్రేమరస భావయుతుండవయేని కామినీ
> వలపుము; ప్రాణహీనమగు బండలు వేయిటికన్న శ్రేష్ఠమై
> యలరుఁగదా మనుష్యహృదయంబు ప్రతిప్రణయానురక్తులకా.

స్వప్రయత్నము విఫలమైనపుడు, కష్టములు తలత్రొఁకినపుడు ధీమంతులుసైతము ఒక్కొక్కప్పుడు ఆత్మవిశ్వాసము కోలుపోయి నిరుత్సాహవంతులగుచుందురు. ఖయ్యాము హృదయముకూడ కాలసర్పదంష్ట్రాదష్టమైనది. జీవితములోని లోఁతుపాఁతులు కానవచ్చినవి. కవితావిహంగము భావనా కల్పిత ప్రపంచమున నక్షత్రమండలమున ఎగురుట మాని భూమిపైనున్న గూటియందు కూలఁబడెను. "కాలశరాసనోత్పతిత కాండముతీక్ష్ణ" మని తెలిసినది. ఈ ప్రపంచము నందనవనమయ్యు ధనము లేని వారికి బంధన మగునను సత్యము గోచరించినది. మరణభయముకంటె జీవసంభరణభయమె మిక్కుటమని తోఁచినది. "కోరికలన్నియుం గుడుపుగూరవు సౌఖ్యముదుఃఖ మెప్పు డంగూరు రసంబుచేఁదటులు కూడియె యుండు" నను జీవితరహస్యము బోధపడినది. విధి యనివార్యమను భావమువలన తృప్తి యలవడినది. ఖయ్యాము సహజముగ ధీమంతుఁడు కావున. నిరుత్సాహపడక ఇట్లు చెప్పెను:

విధి నిబద్ధములై వచ్చు వెడలిపోవు
నఖిల సుఖదుఃఖములు నీ కయాచితముగ;
జడియఁ బోకు దుస్తుముజాలు శత్రుఁడైన;
తాయి సఖుఁడైన విందులఁ దలఁపఁబోకు.

ఈనాఁటి ఖయ్యాము జీవితము ఈక్రింది పద్యమున ప్రతిఫలించుచున్నది.

జ్ఞానపటాలయమ్ము నొడికమ్ముగఁ గుట్టు ఖయాము నేఁడు దుః
ఖానల దగ్ధుఁడయ్యెఁ; యముఁడా బెనుకత్తెర జీవితంపు బి
ట్టూను గుడారమోకుఁ దెగనొత్తెఁ; ప్రపంచపు సంతలోన దు
గ్గానికి నమ్మె నిమ్ముఁ బలుగాకిదలాలి విధాయి యయ్యెయో !

ఖయ్యామునకు శిష్యప్రాయుఁడైన నిజామి ఉరూజి యిట్లు వ్రాసెను: "ఇమాం ఉమ్రఖయ్యాము బల్ఖు బట్టణమున అమీర్ అబూ సాద్ గృహమున అతిథిగ నుండినపుడు నే నాయనను సందర్శించితిని. ఒకనాఁటి సాయంకాలము తోఁటలో విహరించుచుండి ఆయన నాతోడ నిట్లనియెను: 'ఇటువంటి స్థలములో నాగోరి యుండును. సంవత్సరమునకు రెండు మాఱులు వృక్షములు లతలు నాగోరిపై పువ్వులు ఆకులను రాల్చును.' ఈమాటలలోని భావము నాకు భోధపడినది. అయినను యిటువంటి శాస్త్రవేత్త నిరర్థకముగ నేదియు మాట్లాడడని నేను తలంచితిని. తర్వాత కొంతకాలమునకు నేను నిషాపూరునకు పోయియున్నపుడు హకీం ఉమ్రఖయ్యాము కీర్తిశేషుఁడాయెనని విని ఆయన సమాధిని దర్శించుటకు వెళ్ళియుంటిని. ఒకతోఁట గోడప్రక్క చల్లని చెట్లనీడ ఆగోరి కట్టఁబడియుండెను. గాలివీచినపుడెల్ల పువ్వులు, ఆకులు దానిపై పడుచుండెను. పూర్వము ఇమాం ఉమ్రఖయ్యాము చెప్పియుండిన మాటలు నాకు జ్ఞప్తికి వచ్చి అకాంక్షితముగ నాకన్నులు చెమ్మగిల్లెను." ఉమ్రఖయ్యాము క్రీ- వె- 1123 వ సంవత్సరమున నిషాపూరున భూగర్భము నలంకరించెను.

ఖయ్యాము కవిత్వము.

ఖయ్యాము ఇతర పారసీక కవులవలె గొప్ప కావ్యమేదియు వ్రాయలేదు. అరబ్బీ కవిత్వముకూడ కొంత వ్రాసియుండెను; కాని, ఏవో కొన్ని పద్యములు తప్ప మిగతవి కాలగర్భమున జీర్ణించి పోయెను. ఖయ్యాము శాస్త్రపరిశ్రమయందు విసుగెత్తిన మనస్సునకు వినోదముకల్పించుటకొఱకు అప్పుడప్పుడు పద్యములు రచించి శిష్యులదగ్గఱనో, మిత్రులకడనో లేక పండిత గోష్ఠులందో చదువుచుండెను. ప్రత్యేకగుణ విశిష్టములును అంతస్సారయుతములునైన ఆపద్యములు ప్రజల హృదయములందు నాటుకొని పోయినవి. అయినను పారసీక పండితులు ఖయ్యామును గొప్ప కవిగా పరిగణింపలేదు. పారసీక వాఙ్మయచరిత్రమును వ్రాసిన బ్రౌనుగారును ఆపండితుల యభిప్రాయమునే గైకొని ఖయ్యామును మూడవతరగతి కవులలో చేర్చుట ఎంతయు విమర్శనీయము.

హిమాలయ పర్వతమునకున్న గభీరసౌందర్యము, వైశాల్యము సానఁదీరిన వజ్రఖండమునకు లేకపోవచ్చును. అందుచేతనే అది గర్హ్యము కాదు. కాళిదాసుని మేఘసందేశము వాల్మీకి రామాయణ మంతటి బృహత్ ప్రబంధము కాదను కారణము వలననే ఆకావ్యము నిరాదరణీయము కానేరదు. కళాసృష్టులను ఒకదానితో నొకటి సరిపోల్చి హెచ్చులొచ్చుల నిర్ణయించుట తగదు. ఒక్కొక్కదానికిని ప్రత్యేకస్థానము కలదు. "నిగ్గుగల్గు జాతినీలమొక్కటి చాలు తళుకుబెళుకురాలు తట్టెడేల" అనునట్లు రాశికంటె గుణమే ప్రధానము. గుణము కలిగిన రాశియు హెచ్చుగనేని అది యింకను శ్రేష్ఠమె.

ఒకశతకమును రచించి మయూరుఁడు గొప్పకవియని అనిపించుకొనెను. ఒక "మెలిజీ"వల్లనే థామస్ గ్రే యను ఆంగ్లేయకవి ప్రఖ్యాతుఁడయ్యెను. 'భాషో' అనుజపాను కవి కొన్ని 'హొక్కు' పద్యములను (మన ద్విపదకంటెను చిన్నవి) వ్రాసి ప్రసిద్ధుఁడాయెను. ఖయ్యాము ఒకపద్యము వ్రాయకుండినను తనకీర్తి విజ్ఞాన ప్రపంచమున శాశ్వతముగ నుండదగియుండెడు: ఆతనికీర్తియంతయు రుబాయతుపై నాధారపడియున్నది. 'సత్కవికాంతాసద్యస్త్రీ రాజ్యేన కి'మ్మనెడు భర్తృహరిసుభాషితమున ఎంతగభీరసత్యమిమిడియున్నది! పురాతనపాంథశాలయగు నీప్రపంచమున బహరాం జమిషీదులవంటి పాదుషాలెందఱో కొన్నియేండ్లు కాలూని, గతించిరి. రాజ్యముల హద్దులు మాఱినవి. ప్రపంచబహిఃస్వరూపమే మాఱినది. అట్లయ్యును కవితాప్రాణితమైన ఖయ్యాము యశశ్చంద్రికలు నేఁడు నానాదేశములు వ్యాపించి హృదయాహ్లాదకరములై విలసిల్లుచున్నవి.

ఒకటీరెండు విషయములఁదప్ప తక్కిన యన్నిటియందు ఖయ్యాముతో సరిపోల్చ తగినవాఁడు ఆంధ్రకవులలో ఒక్క వేమనయే యగపడుచున్నాఁడు. ఖయ్యాము భోగి, వేమన యోగి. ఖయ్యాము శాస్త్రోపాసకుడు, వేమన ఆత్మసాధకుఁడు. ఆయనది రక్తిమార్గము, ఈయనది విరక్తిమార్గము

పారసీక పండితులు ఖయ్యాము నవగణించినట్లే ఆంధ్రపండితులును వేమన్నను కవిగ లెక్కింపలేదు. ఏలయన, వేమన అష్టాదశ వర్ణనములు గలిగి నాయికా నాయకుల శృంగార చేష్టలకు ఆకరమైన యొక ప్రబంధమును వ్రాసియుండలేదు. రసహీనమయిన శబ్దాలంకారభూయిష్టమయి బంధగర్భ కవిత్వములతో బచ్చైన బొమ్మలవలె కనుపట్టు నిర్జీవకావ్యము రచించిన వానిని సైతము గొప్పకవియని పండితులు సమ్మానింతురు; కాని, నిరాడంబరమయి సహజసౌందర్యము కలిగి సూటిగా ప్రజల హృదయములోనికి ప్రవేశింపఁగల ముచ్చటయైన పద్యములు చెప్పిన కవి వారి దృష్టికి తాళఁడు! ఐననేమి? పూర్వము ప్రబంధకవులు రచించిన

కావ్యము లెన్నియో విస్మృతములయి పోయినవి పోఁగా మిగిలినవి యెన్నియో పుస్తక భాండాగారములందు రామ బాణముల వాతఁబడి అర్థానర్థరూపములతో కొసయూపిరితో బ్రతికియుండఁగా వేమన పద్యములు సజీవములై ఆంధ్రుల హృదయపీఠము నధిష్టించి ప్రమాణీకరింపఁ దగిన సూక్తులై సామెతలై వాడుకలో నుండుటయే వాని యోగ్యతకు ప్రబల నిదర్శనము. సాంఘిక దురాచారములను, కపట గురువుల మత వ్యాపారములను, భక్తుల వేషధారిత్వమును నిర్భయముగ ఖండించుటయందు ఇరువురును మోమోట లేనివారు.

వేమన విరాగియగుటవలన ప్రకృతి సౌందర్యమును వర్ణింపలేదు. ఖయ్యాము భోగలాలసుఁడును రసార్ద్ర హృదయుఁడు నగుటచేత ప్రకృతి రామణీయకమును అద్భుతముగ వర్ణించెను. "రమణీయార్థ ప్రతిపాదక శబ్దము" కావ్యమను సూత్రమున కీతని కవిత్వము ఉదాహరణ ప్రాయముగ నుండును. ఒక్కొక్కప్పుడు అలంకార ప్రియులకు "ఇదియు ఒక కవిత్వమా!" అను సందేహము పొడమునటు "ప్రొద్దుపొడిచినది. పూతేకుల మంచు బొట్లు రాలుచున్నవి." అని పొడిమాటలతో నిరలంకృతముగ ఉన్నది ఉన్నట్లుగా చెప్పును. ఈ నిరాడంబరత్వమె ఖయ్యాము కవిత్వమున నొక విశిష్టగుణమై యలరారుచున్నది.

వేమనయందు గోచరింపని హాస్యప్రియత్వము ఖయ్యామునం దగుపడుచున్నది. ఈ గుణమువలననే జీవితభారము తేలికయయి, దుఃఖము చులుకనయి జీవన ప్రయాసము భరించుట సులభమగుచున్నది. సాధారణముగా ఖయ్యాము అందఱి మహమ్మదీయులవలె మసీదుకు పోయి నమాజుచేసి యెఱుఁగఁడు. ఒకనాఁడు వినోదార్థము మసీదుకు పోయెను. 'నమాజుచేయుటకు రండు' అని ఒక స్నేహితుఁడు పిలిచెను. అందుకు ఖయ్యామిట్లు బదులుచెప్పెను:

మునుపు మసీదు వాకిటను ముచ్చెలు బొంగిలిపోవెఁ; బ్రాఁతవై
చినిఁగెను; నేఁడునున్ మరలఁ జెప్పులకోసము వచ్చినాఁడ; నె
మ్మనము సెడంగ నియ్యెడ నమాజొనరింపఁగరాదు; నీవు వ
చ్చినయెడ వీడిపోయెదవు చెప్పులవోలె నమాజు సైతమున్.

ఖయ్యాము చమత్కారమును హాస్యప్రియత్వమును తెలిసికొనుటకు 28, 30, 47, 81, 96, 115, సంఖ్యలు గల పద్యములు చదువుఁడు.

ఖయ్యాము గతించిన వెనుక ఆయన పద్యములు క్రమ క్రమముగ ప్రజలలో వ్యాపించినవి. తరువాత కొంతకాలమునకు అవియొక సంపుటముగ కూర్పఁబడినవి. ఖయ్యాము పద్యములను గుఱించి అగ్బరు పాదుషా యిట్లు చెప్పెనని 'ఆయిని అగ్బరి' అను గ్రంథమున వ్రాయఁబడియున్నది: "ఖాజా హాఫీజుయొక్క ప్రతిగజలు క్రిందను ఉమ్రఖయ్యాము రుబాయి వ్రాయఁబడవలయును; అట్లు కాదేని (హాఫీజు గజలుతో కూడ ఖయ్యాము రుబాయి చదువమేని) రుచి ననుభవింపకుండ ద్రాక్షసవ మూని నట్లుండును." ఈ మాటలనుబట్టి ఖయ్యాము రుబాయతు ఎంత ప్రజానురంజకమై యుండినదో మన మూహింపవచ్చును.

వేమన పద్యముల సంపుటమువలె రుబాయతుకూడ గలగూరగంప. కథయుండదు. విషయైక్య ముండదు. ప్రతిపద్యమును పూర్వోత్తర నిరపేక్షకమై స్వతంత్రముగ నుండును. ఇందలి పద్యములు విషయమునుబట్టి కాక, పాదాంతాక్షరముల ననుసరించి అకారాదిగా కూర్పబడి యుండును. శిష్యులు ప్రశిష్యులు అభిమానులు రచించిన పద్యములు కాలానుసారముగ వేమన పద్యములలో చేరి షుమారు ఇన్నూటినుండి మూడువేలవఱకు పెరగినటుల ఖయ్యాము రుబాయీలు కూడ నూటయేబది మొదలు వేయివఱకు పెరిగినవి. రుబాయతుయొక్క పురాతనమైన వ్రాతప్రతి 'ఆక్సుఫర్డు'లో బోడ్లీయన్ పుస్తక భాండాగారమున నున్నది. ఆప్రతి

క్రీ. శ. 1460 లో అనగా ఖయ్యాము మరణానంతరము 337 సంవత్సరములకు షిరాజు పట్టణమున వ్రాయఁబడినది. దానిలో 158 రుబాయీలు మాత్రమె కలవు. 1528 లో అనగా ఖయ్యాము గతించిన 404 సంవత్సరములకు వ్రాయఁబడిన మఱియొక ప్రతి ప్యారిసు నగరమునందలి బిబ్లియోతికె నాసియోనాల్ (Bibliotheque Nationale) అను పుస్తక భాండాగారమున నున్నది. దానియందు 349 రుబాయీలు కలవు. ఖయ్యాము మరణానంతరము 500 సంవత్సరములకు వ్రాయఁబడిన మఱియొక ప్రతి బ్రిటిష్ మ్యూజియము లయిబ్రరీలో నున్నది. దానియందు 540 రుబాయీలు కలవు. హిందూదేశమున వ్యాప్తిలోనున్న ప్రతులలో 700 మొదలు 900 రుబాయీలు వఱకుండును. నావద్దనున్న రెండు ప్రతులలో హైదరాబాదులో ప్రకటితమైన దానియందు 692 ను, లాహోరు ప్రతియందు 800 రుబాయీలును కలవు. కాలము గడచు కొలఁది రుబాయీల మొత్తమెట్లు పెరుగుచూ వచ్చినదో పైసంఖ్యలవలన మనము తెలిసికొనవచ్చును.

రుబాయతు ఆవిష్కరణము

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయమున చరిత్రాధ్యాపకుఁడుగా నుండిన ఇ. బి. కోవెల్ అను నతఁడు బోడ్లియన్ లయిబ్రరీలో ఖయ్యాము రుబాయతు ఉన్నదని 1856 లో కనుగొనెను. దానిని గుఱించి 1858 లో 'కలకత్తా రెవ్యూ' యందొక వ్యాసమును ప్రకటించియుండెను. తరువాత ఒక సంవత్సరమునకు ఎడ్వర్డ్ ఫిట్జెరాల్డు (Edward Fitz Gerald) బోడ్లియన్ లయిబ్రరీలోని రుబాయతును డెబ్బదియైదు పద్యములుగా ఇంగ్లీషులోనికి తర్జుమా చేసెను. 1867 లో పారసీక రాజాస్థానమున ఫ్రెంచి రాయబారికి ద్విభాషిగా నుండిన జె. బి. నికొల రుబాయతును ఫ్రెంచి

భాషలోనికి తర్జుమా చేసెను. తరువాత మఱియొక సంవత్సరమునకు ఫిట్జ్గెరాల్డు ఇంకకొన్ని రుబాయీలను ఆంగ్లీకరించి నూటొక్క పద్యములుగల ద్వితీయ సంస్కరణమును ప్రకటించెను. మొట్టమొదట ముద్రింపబడిన తర్జుమా ఎక్కువ వ్యాప్తిలోనికి రాలేదు. ఖరీదు ఒక అణా వఱకు తగ్గింపఁబడినది. అప్పటికిని కొన్ని పుస్తకములు మాత్రమె వెలపోయినవి. ద్వితీయ సంస్కరణము ప్రకటింపఁబడునప్పటికి ఖయ్యాము పేరు పాశ్చాత్యదేశములలో అందు ముఖ్యముగా ఇంగ్లాండున ప్రతిధ్వనింపసాగెను. ఒక అణా వఱకు ఖరీదు తగ్గింపబడిన 36 పుటల గ్రంథము తుట్టతుదకు 16 రూపాయలకు వెలపోయినది. అమెరికా దేశమందు ఈ తర్జుమాను మొరాకో చర్మముతో బైండుచేయించి బైబిలు గ్రంథమువలె నారాధించుచుండిరి. ఉమ్రఖయ్యాము సంఘములు స్థాపింపఁబడినవి. రుబాయతు చదువుట యొక నాగరకాచారమైనది. ఖయ్యాము బ్రతికి యుండిన యెడల తన రుబాయతుకు కలిగిన లోకవ్యాప్తికి తానే ఆశ్చర్యపడి యుండునేమొ!

ఫిట్జ్గెరాల్డు తర్జుమా ప్రజాదరణ పాత్రమయి లక్షలకొలది పుస్తకములు వెలపోవుచుండుటవలన మఱికొందఱు ఆంగ్లేయులు రుబాయతును ఆంగ్లీకరించిరి. కాని కళానైపుణ్యమునందును కవితామాధుర్యమునందును అవి ఫిట్జ్గెరాల్డు తర్జుమాకు సరిరావు. అతని కృతి మక్కికి మక్కి అనువాదము కాక మాతృకయందలి రమణీయములును సున్నితములునైన భావములను ఏర్పఱచి స్వతంత్రముగ సృజింపఁబడిన మనోహర పద్యకావ్యము. కావుననే ఆ పద్యములలో చాలవఱకు, మాతృకలోని ఏ రుబాయీకి ఏ పద్యము వ్రాయఁబడినదో తెలిసికొనుటకు వీలు కాకయున్నది. కొన్ని రుబాయీలలోని భావములను ఏర్చి కూర్చి యొక పద్యముగా వ్రాసితినని ఫిట్జ్గెరాల్డు తన జాబులలో తెలిపియున్నాఁడు. పారసీక కావ్యములలో పునరుక్తులు తప్పతిప్పలుగ నుండును. ఈ దోషము 'సెమిటిక్'

భాషాకావ్యములకు సహజముగ నున్నది ఖురాను ఆంగ్లీకృతికి ఉపోద్ఘాతము రచించిన మార్గోలియత్ (Margoliouth) అను ప్రాచ్యభాషా పండితుఁడు ఇట్లు వ్రాసెను: "సెమిటిక్ మనస్తత్త్వమునకు సహజమగు పునరుక్తిదోషము ఖురానునందు ఉత్ప్రేక్షింపఁబడినది." ఖయ్యాము రుబాయతునందు కూడ ఈ దోషము విచ్చలవిడిగ వ్యాపించినది. కాని, యిందుకు కారణము కలదు. రుబాయతు ఏకధారగా వ్రాయఁబడిన కావ్యము కాదు. అప్పుడప్పుడు వివిధ మనఃస్థితులలో వ్రాయఁబడిన పద్యసముదాయమందు భావసామ్యము గల పద్యములుండుట అసహజము కాదు. భాషాంతరీకరించువారు ఈ లోపమును గుర్తించి భావములను ఏర్చి కూర్చుట అత్యావశ్యకము. ఖయ్యాము రుబాయతు తేనెతెట్టె. ఫిట్జెరాల్డు ఆంగ్లీకరణము తేనెనింపిన గిన్నె.

ఖయ్యాము : యూరపు

పాశ్చాత్త్య దేశములలో, అందు ముఖ్యముగా ఇంగ్లీషు మాతృభాషగానుండు దేశములలో ఖయ్యాము రుబాయతు ఇంతటి యపూర్వవ్యాప్తి నొందుటకు హేతుభూతములైన పరిస్థితుల నారయుదము. పదునెనిమిదవ శతాబ్దిని పాశ్చాత్త్య దేశములందు విజ్ఞానప్రబోధ మంకురించినది. శాస్త్ర వ్యాసంగమును పరిశ్రమల కృషియు ప్రారంభమాయెను. ఆవిరియంత్రము నిర్మింపబడిన వెంట నే పారిశ్రామిక యుగము అవతరించినది. ఫారడే (Farady) అను విద్యుత్తత్త్వ శాస్త్రజ్ఞుఁడు ఈశతాబ్ది అంతమున జన్మించెను. పందొమ్మిదవ శతాబ్దియందు విద్యుచ్ఛక్తి యంత్రములు నిర్మింపఁబడినవి. వానిమూలమున పరిశ్రమలు దినదిన ప్రవర్ధమానములగుచుండెను. డార్విన్, హక్స్లీ, స్పెన్సరు మున్నగు శాస్త్రజ్ఞులుద్భవించి సృష్టితత్త్వ విచారము గావించి పరిణామ సిద్ధాంతమును వెల్లడించిరి. ప్రజల

యందు పరచింతకంటె ఐహిక చింతయే హెచ్చినది. హేతువాదము ప్రబలినతోడనే మూఢవిశ్వాసము నశింపఁజొచ్చెను. ప్రకృతి శాస్త్రములకు విరుద్ధములైన పురాణమతముల పునాదులు సడల నారంభించినవి. సృష్టికర్త యీవిశ్వమును ఆరుదినములలో సృజించి ఏడవనాఁడు విశ్రాంతిగొనెనను బైబిలు సూక్తి హాస్యాస్పద మాయెను. క్రైస్తవ మతముపై విశ్వాసము సన్నగిల్లు చుండెను. విద్యావంతులకు ప్రకృతి శాస్త్రములపై ఆదరణము హెచ్చుచుండెను. స్వర్గ నరకములు భావనా కల్పితము లనియు భౌతికశరీరము నశించిన వెనుక ఆత్మ శేషించునని చెప్పుట ఉత్త కల్లయనియు, దైవమున కారోపింపఁబడిన శక్తులన్నియు ప్రకృతివే యనియు, పరిణామవాదులు బోధించుచుండిరి. ఇట్టి క్రొత్తప్రాఁతల సంధి సమయమున విద్యావంతుల చిత్తములు సంశయ గ్రస్తములయి చంచలములయి అభినవసందేశముకొఱకు నిరీక్షించు చుండినవి. ఇట్టిఅనుకూలసమయమున ఖయ్యామురుబాయతు పాశ్చాత్యవాఙ్మయమున నవతరించినది. దానియందు అభినవ వైజ్ఞానిక భావములు ప్రతిఫలించునట్లు పొడకట్టినవి. కావుననే రుబాయతు కంతటి వ్యాప్తి కలిగినది.

మానవులందు జ్ఞానమంకురించినది మొదలు "నేనెవ్వఁడను? ఎచ్చటనుండి వచ్చితిని? ఎచ్చటకు పోవుచున్నాను? మరణమే నాస్థితికి అంత్యమా లేక మరణానంతర జీవితముకలదా? మానవకోటియందు ఇట్టి వివిధత్వమునకు విపర్యాసమునకు కారణములేమి? సృష్టికర్త యొకఁడున్నాఁడా? ఉండిన ఏయుద్దేశముతో నిట్టి విచిత్రమైన సృష్టిని గావించుచున్నాఁడు? ఒకడు సుఖింపనేల, మఱియొకఁడు దుఃఖింపనేల?" అను నిట్టి ప్రశ్నలు, విచారములు, సంశయములు పొటమరించు చుండెను. నాఁటినుండి నేఁటివఱకు ఇట్టి ప్రశ్నలడుగఁ బడుచున్నవి. సమాధానములు చెప్పఁబడు చున్నవి. ఒక్కొక్క దేశమున ఒక్కొక్క కాలమున ఒక్కొక్క మతమును ఇటువంటి సమస్యల చిక్కు విడఁదీయ ప్రయత్నిం

చినది. అయినను ఈ ప్రశ్నలు సందేహములు అనుదిన నవ్యములై చిరంతనములై వివేకవంతుల బుద్ధిపరిశ్రమకు హేతువులై, నికృత్తములయ్యు రావణుని శిరస్సులవలె మరల మరల పుట్టుచున్నవి. తనపుట్టు పూర్వోత్తరములఁ దెలిసికొను నిచ్ఛ ప్రతిమానవునకు సహజముగ నుండును. ఇట్టి విషయములనే ఖయ్యాము తన రుబాయతున చర్చించి యున్నాఁడు.

ఖయ్యాము మతవిశ్వాసములు.

సూఫీ'మత పరిభాషలో ద్రాక్షాసవము బ్రహ్మానందమునకు సంకేతము. ఖయ్యాము కాలమునాఁటికి సూఫీ'మతము బాగుగ వ్యాపించి యుండెను. సూఫీలు లౌకిక భోగములు త్యజించి దారిద్ర్యము ననుభవించుచు నిరంతరము దైవధ్యాన లగ్నచిత్తులయి ఆత్మపరమాత్మల ఐక్యముకొఱకు పాటుపడు చుందురు. ఎట్టిమత మైనను కొంతకాలమునకు కరుడుకట్టి ఆచారబద్ధమయి అనేక విధములగు కపట వ్యాపారముల కాలవాల మగు చుండును; ఆధ్యాత్మిక సమస్య ఆర్థిక సమస్యగా పరిణమించును. ఖయ్యాము కాలమునాఁటికి సూఫీ' సమాజమునందు వేషధారులు బయలుదేరిరి. వారి స్వయమారోపిత పావనత్వము, వైరాగ్యము వేషధారిత్వముగ మాఱినది. ఖయ్యాము సూఫీ'లను ఎగతాళి చేయుటకో యనునట్లు వారి మత పరిభాషనే గ్రహించి సాంప్రదాయిక సంకేతములను లౌకికార్థమున ప్రయోగించెను. దీనిని తెలిసికొనక కొందఱు ఖయ్యాము రూమీవలె సూఫీ'యని పొరబడిరి. అయిదారు రుబాయీలు చదువగనే ఆతడు వర్ణించిన ద్రాక్షాసవము సాంకేతికము కాదని మనకు స్ఫురించును.

పాశ్చాత్య విమర్శకులు కొందఱు ఖయ్యామును ఎపిక్యూర్ (Epicure) అని పేర్కొనిరి. వాడుకలో ఎపిక్యూర్ అనఁగా పరచింత లేని భోగలాలసుఁడు. ఎపిక్యూరస్ సిద్ధాంతములు ఒకటి రెండు విషయము

లలో తప్ప ఖయ్యాము నమ్మకములకంటె భిన్నముగ నుండును: "శరీరము భౌతికము. ఆత్మ భౌతికమైన సూక్ష్మశరీరము. నీటిలో కరఁగిన ఉప్పు నీటియందంతయు వ్యాపించి యుండునటుల సూక్ష్మశరీరము (ఆత్మ) దేహమున వ్యాపించి యుండును. దేహముతోడ ఆత్మయు నశించును. మరణానంతర జీవితములేదు. సంతోషమె జీవితప్రయోజనము. ఇంద్రియ గోచరమగు ప్రపంచమె యదార్థమైనది. ప్రత్యక్ష ప్రమాణమె గ్రాహ్యము. మనశ్శరీరములకు ప్రతికూలములైన విషయములను తొలఁగించుటయె సంతోషము. సృష్టిప్రకృతి కార్యము. విధి యనునదిలేదు. మానవుని యదృష్టము తన చేతిలోనున్నది" అని ఎపిక్యురస్ చెప్పెను. అతఁడు అనుమాన ప్రమాణము నమ్మనందువలన జ్యోతిశ్శాస్త్రము (Astronomy) అబద్ధమని భ్రమపడెను.

ఎపిక్యురసు, ఖయ్యాముల భావములు చాలవఱకు పరస్పర విరుద్ధములు. ఎపిక్యురసు నిరీశ్వరవాది, ఖయ్యాము ఈశ్వరవాది. అతఁడు విధి లేదని చెప్పను, ఇతఁడు మన సుఖదుఃఖములు విధి నిర్ణీతములని సిద్ధాంతీకరించును. అతఁడు ఖగోళశాస్త్రము కల్పిత మనును, ఇతడు గొప్ప జ్యోతిశ్శాస్త్రజ్ఞుఁడు. మరణానంతర జీవితములేదను విశ్వాసము ఇరువురకు సమానమె. ఖయ్యాము ఎపిక్యురస్ సిద్ధాంతముల నొకటి రెండు తప్ప అన్నిటిని అంగీకరింపలేదు.

ఒక్క ఈశ్వరుని విషయమునను తప్ప చార్వాక మతమునకును ఖయ్యాము మతమునకును ఏలాటి భేదముండదు. ప్రబోధ చంద్రోదయ నాటకమున ద్వితీయాంకమున మహామోహునకు చార్వాకునకు జరిగిన సంభాషణమునందు చార్వాకమతము వివరింపఁబడినది. బ్రహ్మశ్రీ వడ్డాది సుబ్బరాయకవిగారి ఆంధ్రీకరణమునుండి ఉదాహరణము గ్రహింపఁబడినది. "సర్వదా లోకాయతమే శాస్త్రమనందగినది; దానియందు ప్రత్యక్ష

మొక్కటియే ప్రమాణము. పృథివ్యప్తేజో వాయువులె తత్త్వములని, అర్థకామములే పురుషార్థములని, భూతములే జ్ఞానజనకములని పరలోక మన్నది సున్నయని మరణమే మోక్షమని.........వాచస్పతి......... తచ్ఛాస్త్రమును.........రచించిన వాఁడయ్యెను." చార్వాకుల అభిప్రాయములతో సరిపోవు భావములుగల పద్యము లెన్నియో "పానశాల" యందున్నవి.

ఖయ్యాము మతము చిత్రమైనది. ఆత్మ ఈశ్వరాంశము కావున ఈశ్వర వాదులందఱు ఆత్మయున్నదని నమ్మెదరు. నిరీశ్వరవాదులు ఆత్మ శరీరమువలె నశించునని చెప్పుదురు; ఖయ్యాము మాత్రమె ఈశ్వరుఁడు న్నాఁడనియు, ఆత్మలేదనియు చెప్పియున్నాఁడు. "దేవుఁడే సృష్టికర్త. కుమ్మరి కుండలు చేయునట్లు ఈశ్వరుఁడు లోకమును సృజించును. కుండ పగిలినవెనుక మన్ను మంటిలో కలసిపోవునట్లు ప్రాణము పోయినవెనుక శరీరము భూమిలోజీర్ణించును. ఆమృత్తిక మరల వేఱొక శరీరనిర్మాణమునకు వినియోగపడును. ఆత్మ కలదను నమ్మకములేదు కావున ఖయ్యాము భౌతిక పునరావృత్తిని మాత్రమిట్లు చెప్పెను.

జలజల మంజులార్పుటుల జాల్కొను నీ సెలయేటి కోవలన్
మొలచిన లేఁతపచ్చికల మోటుగఁగాలిడఁబోకు, దేవదూ
తల రుచిరాధర ప్రకృతి దాల్చెనొ సుందర మందగామినీ
లలిత శరీర మృత్కణములం జిగిరించెనొ యేమొ కోమలీ!

ఇట్టినమ్మకము ఆంగ్లేయకవియగు షెల్లీకికూడ ఉండినట్లుతోఁచుచున్నది.

There is not one atom of yon earth
But once was living man,
Nor the minutest drop of rain
That hangeth in its thinnest cloud,
But flowed in human vein.

మానవులొనరించు కార్యములకు తాము బాధ్యులు కారు. ఏలయన దేవుఁడే శరీరమును మనస్సును సృజించెను. మన మొనర్చు ప్రతికార్యమునకును మనస్సే ప్రేరకము. కావున, పాపకార్యము లొనర్చితిమని దేవుఁడు మనలనెట్లు శిక్షింపఁగలఁడు? అట్టి మనస్సు నాతఁడేల సృజింపవలయును? "కుండసొట్టపోయిన తప్పెవరిది? కుమ్మరిదా, కుండదా? అని ఖయ్యాము ప్రశ్నించును. పాపముచేసితినని అనుతాపము నొందకుము. దేవుఁడు తన తప్పును తానే దిద్దుకొని నిన్ను మన్నించునని ధైర్యముచెప్పి యూరడించును.

సృష్టి కాలబద్ధము. విధి యనివార్యము. గతము కన్నులఁగట్టిగా, భవిష్యదర్థము సంశయాంధ సంవృతము. వర్తమాన కాలమొక్కటియే అవశ్యభోగ్యము. కావున,

ఆమనిలేఁతమబ్బులు ప్రియంబుగ రాగవతీ కపోలముల్
తేమగిలంగఁ దుంపురులు తియ్యని వేళల లేచిరమ్ము చా
నా, మధురాసవంబుఁ దమినానఁగ; నేఁడు విహారభూమి శో
భామయమైన యీగడిక పచ్చగిలుంగద రేపు పీఁపయిన్.

అనియు "మిత్రా, రారమ్ము, వఖింప్ర, మీయాదను వ్యర్థంబైన రాదెన్నడున్" అనియు మనల ప్రబోధించును.

స్వర్గనరకములు లేవు; మానవునకు ఆనందదాయకములగు వస్తువులే స్వర్గముననుండునట్లు ఊహింపఁబడుచున్నవి. వానిని ఈ లోకమునందే ననుభవింపుము, అని ఖయ్యాము చెప్పును. సృష్టికర్త యగు దేవుఁడు కరుణామయుఁడా? అట్లయిన లోకమున కనుపట్టు దుఃఖమునకును, దౌర్జన్యమునకు విపర్యాసమునకు కారణమేమి?

తన చేచేత నొనర్చినట్టి యొకపాత్రన్ భగ్నముంజేయ నే
మనుజుండైనఁ దలంపఁ; డంగములు నిర్మాణంబుగావించి మో
హనరూపంబులు మోవిఁదేనె యెదలో నత్యంతరాగంబుఁ గూ
ర్చిన దేవుండు మతేలయిట్లు నిజసృష్టిం గూల్చు నున్మత్తుఁడై?

ఈ అకారణ ధ్వంసమునకు దేవుఁడేల పూనుకొనును? ఈ సందేహము ఖయ్యామును బాధించుచుండెను. ఆతనికి సందేహము కలిగినేగాని తన్నివృత్తి గోచరింపదు.

ధారుణినుండి యుచ్ఛశని దాఁకఁ గలట్టి కడింది చిక్కులం
బూరితిగా సడల్చితిని: మోసపుటక్కుల బందెగాను; దు
ర్వార నిరోధముల్ గడచివచ్చితి: నయ్యును సాయశక్తులం
బోరి వదల్పకే విసిగిపోయితి మృత్యు రహస్యబంధమున్.

అనుతాపమువలన నేమియు ప్రయోజనములేదు. పూజలు నమాజులవలన నీకష్టములు తొలగిపోవు. ఏలయన:

విషము నమృతంపు మసిబుడ్ల విధికలంబు
ముంచి లోకుల మదుట లిఖించు మొదటఁ;
గరఁగ దఱఁబేద కన్నీటికాల్వ నదియుఁ,
బరమభక్తుని అనుతాపవహ్నిఁ జెడదు.

కాన, నెదిప్రాప్తమైనను గారవించు,
వలయు వలదని యేర్పఱపంగలేవు.

విధి యనివార్య మని ఖయ్యాము మాటికి మాటికి హెచ్చరించుచుండెను. ఖయ్యాము జీవితములోని దుఃఖాంశమునే యూది చెప్పెనని కొందఱు ఆయనను Pessimist అని పేర్కొనిరి. జీవితము సుఖదుఃఖ మిశ్రితము. మీరైనంతవఱకు సంతోషము ననుభవింపుఁడు. మరణ మని

వార్యము; దానికిగా చింతపడకుము. దుఃఖములుకూడ విధి నిబద్ధములు గావున ధైర్యముతో ననుభవింపుము అని ఖయ్యాము చెప్పెను. ప్రకృతి తత్త్వమును గుఱించి తలపోసిన వారు లోకములోని దుఃఖమును మానవ జీవితముయొక్క అస్థిరత్వమును ఎట్లు గుర్తెఱుంగకుందురు ?

కారేరాజులు, రాజ్యముల్ గలుగవే, గర్వోన్నతిం జెందరే
వారేరీ సిరిమూటగట్టుకొని పోవంజాలిరే, యుర్విపై
పేరైనంగలదే...... ....

అని పోతన వాకొనెను.

The boast of heraldry, the pomp of power,
And all that beauty, all that wealth e'er gave
Await alike th' inevitable hour
The paths of glory lead but to the grave.

అని థామస్ గ్రే వచించెను.

అంతములేని యీభువనమంత పురాతన పాంథశాల ; వి
శ్రాంతి గృహంబు; నందు విరుసంజలు రంగుల వాకిళుల్; ధరా
క్రాంతులు పాదుషాలు బహరామ్ జమిషీడులు వేనవేలుగాఁ
గొంతసుఖించి పోయిరెటకో పెఱవారికిఁ జోటొసంగుచున్.

అని ఖయ్యాముకూడ వచించెను. ఇందు సత్యము లేదని యెవరు చెప్పఁగలరు? పానశాల చదువునప్పుడు జీవితము దుఃఖభాజకమని తోఁచుటకంటె సంతోషమయమనియే స్ఫురించును.

ఆంధ్రీకరణము.

పూర్వము ప్రియావియోగ దుఃఖసమ్మూర్ఛితమైన నాచిత్తమును కాళిదాసుని మేఘసందేశము, ఖయ్యాము రుబాయతు సంజీవ నౌషధముల వలె పునరుజ్జీవింపజేసినవి. నామిత్రుఁడు పిశుపాటి వేణుగోపాలు (ఇప్పుడు స్వర్గస్థుడు) హైదరాబాదునుండి ఖయ్యాము రుబాయతును నాకు పంపెను. ఆకాలమున వివక్తమైన సౌధోపరిస్థలము, రుబాయతు, నాకు ఏడుగడగ నుండినవి. 1926 అక్టోబరు నెల 10-వ తేదీనాఁటి రాత్రి ఒంటిఘంట గడచినను నిద్రపట్టక యుండెను, ఏపుస్తకము చదువఁబోయినను మనస్సు దానిపై లగ్నమగుటలేదు. హృదయము కలకపాటి నిరయ సదృశమయి హేయములును ఘోరములునగు భావములకు ఆలవాలమై యుండెను. నాహృదయముతో సరిపోలుటకో అనునట్లు ఆకాశముకూడ మేఘాచ్ఛన్నమై యుండెను. పైమేడపైఁది బయలులో కూర్చుండి దీపము పెట్టుకొని రుబాయతు చదువు చుంటిని' రుబాయతును ఆంధ్రీకరించిన బాగుగ నుండునను ఉద్దేశము కలిగినది. ఒకటి రెండు రుబాయీలు తర్జుమా చేసితిని. అంతలో వానచినుకులు పడ నారంభించెను. పడుకగదిలోనికి పోయి తలుపువేసికొని నిదురపోవ ప్రయత్నించితిని. ప్రయత్నించుకొలఁది నిదుర దూరమగు చుండెను. ఏమి చేయునదిలేక ప్రొద్దుపొడుచువఱకు రుబాయతు తర్జుమా చేయుచుంటిని. తరువాత రెండుదివసములలో నేను గుర్తు పెట్టిన రుబాయీలన్నియు ఆంధ్రీకరించితిని. పానశాల భారతిలో ప్రకటింపఁబడిన యనంతరము మఱికొన్ని రుబాయీల నాంధ్రీకరించి ఇటీవలనే భారతిలో ప్రకటించితిని.

నావద్దనున్న రుబాయతునందు 692 రూబాయీలు కలవు. వాని నన్నిటిని తర్జుమా చేయుట అనావశ్యకము. ఏలయన ఒకే భావము వివిధములుగా పడి, లేక ఇరువది రుబాయీలలో ప్రకటింపఁబడి యుండును.

అవి యన్నియు ఖయ్యాము వ్రాసినవి కావు. ఖయ్యామును అనుకరించి వ్రాసినవారి పద్యములు అందు చేరియున్నవి. అందువలన నేనొక పద్ధతి నవలంబించితిని. ఒకేవిధమైన రుబాయీలను కొన్నిటి నేర్పఱచి, వానిలో మనోహరములైన ఒకటి రెంటిని మాత్రము గ్రహించితిని; మఱికొన్ని రుబాయీలలో ఒకపాదము మాత్రము క్రొత్త భావమును వెల్లడించును. తక్కిన మూడు పాదములు చర్విత చర్వణముగ నుండును. అట్టియెడ రెండుమూడు రుబాయీలు కలిపి ఒకపద్యముగ వ్రాసితిని, అట్లు వ్రాసినవి షుమారు అయిదారు పద్యములు మాత్రమే యుండును.

నా ఆంధ్రీకరణము మూలమునకు టీకవలెనుండదు. తిక్కన శ్రీనాథుఁడు మున్నగు అనువక్తలు వహించిన స్వాతంత్ర్యమును నేనును వహించితిని. అట్లనుటవలన నాతర్జుమా మూలమునకంటె భిన్నముగ నుండునని చెప్పుటకాదు. పారసీక జాతీయములలో ప్రకటింపబడిన భావము తెలుఁగులో అట్లె స్ఫురించుటకు ఆవశ్యకములైన మార్పులను రసపోషణమునకు వలయు కూర్పులను కావించితిని. సహృదయులు నా సేవను ఆదరింతురు గాక!

తెలుఁగుం దోఁటలఁ బచ్చబీళ్ళ ననురక్తిం బానశాలాప్రతి
ష్ఠలు గావించి ఖయాము కావ్యరసభాండంబుల్ గులాబీలు బు
ల్బులిపిట్టల్ మధుపానపాత్రికలు సొంపుల్ గుల్క సాఖీయు, భూ
తల నాకం బొనరింప నిల్పి రసికాంధ్రప్రీతి గావించితిన్.

పెమ్మారెడ్డిపాళెము.
10—8—1934

దువ్వూరి రామిరెడ్డి.



ఖయ్యాము ప్రశంస

ఓయీ ఉమ్రఖయామ, నీవుచని యెన్నోయేండ్లుపూండ్లామె; లేఁ
బ్రాయంపుం జెలి సాఖియున్ ధరణిగర్భంబందు నిద్రించె; గు
ర్తే యాపట్టిక నీ నిషాపురము జీర్ణించెం గదా! నీదు గో
రీయైనన్ సడలున్; రుబాయతొకటే స్మృత్యంకమై నిల్చెడున్.

పంచాంగంబును సంస్కరించు గణితప్రావీణ్యమున్నన్ సలా
మంచున్ సంజరు షాహి ప్రీతిమెయి నీ కర్ధాసనంబిచ్చి మ
న్నించంగల్గియు, గ్రీకుశాస్త్రముల పాండిత్యంబు నార్జించియుం
గాంచంగల్గుదె నేఁటికీర్తి కవివే గాకుండినన్ ఖయ్యమా?

ఎందఱులేరు జోస్యులు? మఱెందరు నీవలె హేతువాదులై
మ్రందిరి? వారి పుట్టువుల మాటయె లోక మెఱుంగఁబోదు; నీ
వందనవాటికన్ గఱికనట్లులఁ బూఁబొదరిండ్లనీడ మా
కందఱకున్ రసార్ద్ర కవితాసవమిచ్చితి వాసదీఱఁగన్,

నీతత్త్వంబులు మాకుఁ బూజ్యములు కానీ, కాకపోనీ, మఱే
మీ, తత్త్వాలకునేమిగాని, మధురస్మేరాస్యయౌ సాఖి దృ
క్పాతం బైహిక జీవితార్తి పరితప్తస్వాంతులౌ వారికిం
జేతఃప్రీతినొసంగు; మాకదియె యాశీర్వాద మిప్పట్టునన్.

బ్రతుకు టెడారిలో నిసుకబాటలఁ ద్రిమ్మరి నీరువట్టి దుః
స్థితి మరణింపనున్న యొకజీవి కదృష్టపువాఁగువోలె సం
తతముఁ ద్వదీయ దివ్య కవితారస నిర్ఝరిణీ ప్రపాత మ
ద్భుతముగఁ జిత్తతాపమును బోనడచున్ శిశిరాంబుసేచనన్.

తెలుఁగుందోఁటలఁ బచ్చబీళ్ళ ననురక్తిం బానశాలాప్రతి
ష్ఠలు గావించి త్వదీయకావ్యరస భాండంబుల్ గులాబీలు బు
ల్బులిపిట్టల్ మధుపానపాత్రికలు సొంపుల్ గుల్కు సాకీయు భూ
తలనాకం బొనరింప నిల్పి రసికాంధ్రప్రీతి గావించితిన్.

పారసికన్న శ్రావ్యమయి పల్లవ కోమలమై సుధారసం
బూరెడు మాతెనుంగునుడి నొప్పిదమౌనటు నీదు భావముల్
ఏరిచి చేర్చికూరిచితి నింపగు కావ్యము నోఖయాము, నీ
పేరిఁక యావదాంధ్రపృథివీస్థలి శాశ్వతమై తనర్చుతన్.

ఆలరెడు నాణిముత్యముల యాశ్రయగౌరవ మొందిసూత్రముల్
గులుకుమిటారి జవ్వనపు గుబ్బల నాట్యములాడుఁ గాదె యే
కలిమియు లేకయుండియును, ఖయ్యమ, నీ మృదుముగ్ధభావ మం
జులత సమాశ్రయించు కృతి సొంపిలదే రసికార్చనీయమై.

తెల తెలవాఱ, సంజకడఁ, దెమ్మెర కమ్మగవిచ్చు పూల తా
వులఁ బువుతేకులన్ విసరిపోయుత నీదు సమాధిపైని; బు
ల్బులులు గులాబిపూఁబొదలలోఁ జిరకాలము నీదు కీర్తి నిం
పొలయ నుతించుఁగాక! సెలవోయి ఖయాము, సలాము, వచ్చెదన్.



పానశాల

ప్రెమ్మోయీ మదిరాతపస్వి, దిశ లా
లేఖ్యంబుగా మాఱెఁ; బా
త్రమ్మున్ నింపుము గోస్తనీరసమునన్
రాగోదయశ్రీలు పైఁ
గ్రమ్మన్ జీవితభాజనంబు పరిపూ
ర్ణంబౌటకున్ మున్నె; కా
లమ్మో నన్నరవంబు వింటి మధుశా
లన్ మొన్న లేఁబ్రొద్దు వన్.

౨

అరుణుఁడు యామినీవిభవమంతయు గెల్చి జయాంకమట్లు క
ర్బుర రమణీయ కేతనముఁ బూర్వదిశం బయికెత్తె లెమ్ము; ని
ద్దురవిడి తమ్మిపూవులటు తొంగలిఱెప్పల నెత్తిచూచు; నీ
వెఱుఁగవొ తొయ్యలీ, చిరమునియ్యెలఁగన్నులు మూయుకట్టడన్.

౩

పారదమట్లు జీవితము పట్టిన నిల్వదు; శీఘ్రగామి; ద్రా
క్షారసమిమ్ము, తాపమునఁ గందెను జిత్తము; జాగరూకసం
చారము నిద్రదొలఁతు వశంబయి రూపఱు; యౌవనంపుటం
గారము నీటఁ జల్లవడుఁ; గన్నుల నెత్తుము, లెమ్ము నెచ్చెలీ.

౪

పొలముల పూలగాలి వలపుల్ కలఁబోయుచు వీచె; గాజు గి
న్నెలఁ జిఱుచేదుపానకము నింపుము; నశ్వరమైన ఈస్థితిం,
దెలియుమ యీక్షణం బెరవుదెచ్చిన సొమ్మని; జాఱఁబుచ్చినం
గలికి, మఱెప్పుడిట్టితఱి క్రమ్మఱ రాదు; నిజమ్ము; నమ్ముమా!

౫

కనుఁగొమ్మా నినుదోలె రాగవతియై కాంతిల్లెఁ బూర్వాశ, మో
మున నీలాలకరేఖ లొత్తుచు, నిశాభుక్తావశేషాసవం
బును సీసాలకు నింపి యొక్కనరకంబున్ ముంచియందిమ్ము; ద
క్కని యారేపటి మాటలేటి కనుభోగ్యంబైన నేఁడుండఁగన్.

౬

తరుణార్కుండు సువర్ణవాగురులచేతం బాదుషాహో దివం
భర హర్మ్యోపరి గర్భగోళ శిఖరవ్రాతంబు బంధించె; వా
సర కైఖుస్రువు రక్తిమాసవము నాశాపాత్రిఁ బూరించె; ని
త్తఱి ఘోషించె మునాదియెల్లరకుఁ బ్రాతఃపానగూఢార్థముల్.

౭

విరియు గులాబిపూలు తన ప్రేయసులౌట మెగంబు లన్యులె
వ్వరుఁగనరంచుఁ జిన్కువలిపంపుముసుంగుల దాఁచె మేఘుఁ; డా
విరిగొను కెంపుపానకము వేగమ గిన్నెలనింపు; జీవితాం
బరమున నొక్కతార గనుమాపెను లెమ్మని కూయుఁ బుల్గులున్.

౮

చేవల్ చచ్చిన కోరికల్ మరల ముజ్జీవింప నవ్యాబ్దశో
భావాల్లభ్యము వచ్చె; భోగులకు సేవ్యంబయ్యెఁ గుల్యాజల
స్రావంబుల్ వను; లొత్తెఁ గొమ్మలను మూసాశ్వేతహస్తప్రభల్;
ఈ విశ్వంభర క్రీస్తునూర్పులఁ బువర్జృంభించె నాఁ గాంతిలున్.

౯

చెలియ, గులాబిమోముపయిఁ జిందె నగాదిహిమాంబుశీకరం
బులు; ప్రమదాంఘ్రిచిహ్నములు పొల్చె హృదంతరశాద్వలంబునం;
దలఁచెదవేల విన్నటివెతల్; మఱి నేఁడు ముదంబుగూర్ప, ర
మ్మెలమిని బచ్చబైల పెలయేటి తటాలఁ బచారుసేయఁగన్.

౧౦

ఎఱుఁగవె కాలవల్లి మనయిద్దఱి మృత్యువు లల్లుఁగొయ్యఁగాఁ
బెరుగు; గుడారమౌను మనవేడ్కకు నీభువనంబు; జంటగాఁ
గరముల వారుణీభరిత కాంచనపాత్రిక లందికొన్న న
ద్దిర! మనచేతఁ జిక్కువడదే చిరకాలపుసత్య మంగనా!

౧౧

చెలులను బంధులన్ మధురశీధువు నామనితోఁట వీడి యూ
హలు నెగఁబ్రాకఁ జాలని రహస్యపుఁ జోటికిఁ బోదువీవు; నేఁ
బలికెదఁ దెల్పరాని యొకభావము; సంధ్యలఁ దూలి రాలుపూ
వులు కృశియించుఁగాని విరఁబూయవు క్రమ్మఱ; నమ్మమో సఖీ.

౧౨

కాల మహర్నిశంబనెడు కత్తెరతో భవ దాయురంబర
శ్రీలహరించు; మోముపయిఁజిల్కను దుమ్ముదుమార; మేలొకో
జాలిపడంగ? నీక్షణము సంతసమందుము; నీవువోదు; వీ
రేలుఁ బవళ్ళు మున్నటు చరించు నిరంతర మండలాకృతిన్.

౧౩

ఆమని లేఁతమబ్బులు ప్రియంబుగ రాగవతీకపోలముల్
తేమగిలంగఁ దుంపురులు తియ్యనివేళల లేచిరమ్ము చా
వా, మధురాసవంబుఁ దమినానఁగ; నేఁడు విహారభూమి శో
భామయమైన యీగఱిక పచ్చగిలుంగద రేపు నీపయిన్ :

౧౪

అల బహరాముగోరి మధువానిన సుందర భోగమందిరం
బుల మృగరాజు నేఁడు భయమున్విడి క్రుమ్మరు; జంబుకంబు పి
ల్లలఁగను; వన్యరాసభములన్ మృగయారతిఁ బట్టినట్టి భూ
తలపతి గోరి పట్టువడెఁ దానొకగోరి, నెఱుంగుదే చెలీ.

౧౫

అయయో! యెందఱిమానవోత్తముల కంఠాంకూరముల్ ద్రుంచె ని
ర్దయమౌ కాలము; యౌవనంబు, తను సౌందర్యంబు లావణ్య, మ
వ్యయమై నిల్చునె? యెన్ని యెన్ని కసుగాయల్ రాలె నీనేల; నా
రయలేదో విరఁబూయకే యురలి వ్యర్థంబైన లేమొగ్గలన్.

౧౬

నీవూ నేనను తారతమ్య మిహమందేగాని భూగర్భ ర
త్నావాసంబున లేదు; దుర్జనుఁడు పుణ్యాత్ముండు భిక్షార్థియున్
శ్రీవాల్లభ్య ధురంధరుండు నొకచో శ్రేణిన్ సుఖాసీనులై
యావిందున్ భుజియింతు; రంతఁగసలే మామృత్తికన్ భేదముల్.

౧౭

కాలిడినంత గ్రుచ్చుకొనుకంటకముల్ ప్రియురాలిమోమునన్
వ్రేలిన ముద్దుముంగురులొ! బిత్తరికన్బొమ లౌనొయేమొ! రా
జాలయ భగ్నగోళశిఖరావళిఁ గన్నులఁ గట్టు నిష్టకా
మాలలు పూర్వభూభుజుల మస్తములౌనొ! పజీరు వ్రేళులో!

౧౮

జలజల మంజులార్భటుల జాల్కొను నీ సెలయేటికోవలన్
మొలచిన లేఁతపచ్చికల మోటుగఁ గాలిడఁబోకు, దేవదూ
తల రుచిరాధర ప్రకృతిఁ దాల్చెనొ! సుందర మందగామినీ
లలిత శరీరమృత్కణములం జిగిరించెనొ యేమొ కోమలీ!

౧౯

పొలమున నేత్రపర్వముగఁ బూచిన రాగవతీ సుమంబు శో
భల విలసిల్లెఁ బూర్వనరపాలుర రక్తకణాలనుండి; యే
చెలియ నిగారపుం దళుకు చెక్కిలనేలిన పుట్టుమచ్చపై
వెలసెనొ నీలకాంత కనువిందొనరించును బూలరెమ్మలన్.

౨౦

గతము గతంబె, యెన్నటికిఁ గన్నులఁగట్టదు; సంశయాంధ సం
వృతము భవిష్యదర్థము; వివేకవతీ, యొక వర్తమానమే
సతత మవశ్యభోగ్యమగు సంపద; రమ్ము విషాదపాత్ర కీ
మతమునఁ దావులేదు; క్షణమాత్ర వహింపుము పానపాత్రికన్

౨౧

ప్రాతెడువాఁగు నీరమటు, పైఁబయి వీఁచు నెడారిగాలి నా
జాతె మఱొక్కరోజు వరుసన్ మనయిద్దఱి జీవితంబులన్;
ఊరుపు మేవసుండువఱ కుమ్మలికంగొన, రూపహీనమై
యారయరాని 'రేపు' నకు, నంతమునొందిన 'నిన్న' కున్ సఖీ.

KESAVARAO

౨౨

పరిశుష్కంబగు జీవనంబు రస సంపన్నంబు గావించు ని
ర్జర పానీయము వారుణీరసముఁ బాత్రన్నింపి యందిమ్మ యా
తురదీఱం జవిగొందు; జీవితము వాతూలంబులో దివ్వె! చె
చ్చెఱఁ గానిమ్ము; గతించుఁ బ్రాయమదిగో శీఘ్రంబుగం బ్రేయసీ.

౨౩

సమశీతోష్ణత హాయినించె; సుఖసంస్పర్శంబుగన్ గంధవా
హము వీతెంచె; గులాబితోఁటపయి సాయంకాల చిత్రాబ్దముల్
ప్రమదాశ్రుల్ చిలికించె; బుల్బులియు 'నీర క్తాస్యముల్ ద్రాక్షసా
రమునం గెంపిలఁ జేయుఁ' డంచుఁ జవులూరంబల్కెఁ రోజాలకున్.

౨౪

నలుదిక్కుల్ కమనీయచంద్రికల సుస్నాతంబులై దోఁచెఁ; జి
త్త లతాంతంబును బూచె; ద్రాక్షరసపాత్రం జేతికందిమ్మ యో
లలనా, వింటిని కాలసూక్తి: ఫలమెల్లం గాల్చు నిర్ఘాతచం
చలయౌ మృత్యువు ధాన్యశాలకిపుడే సంధించె నంగారమున్.

౨౫

ఈ మధుమాసశర్వరుల నిందుశిలా రమణీయవేదిఁ గాం
తామణిఁ గూడి రాగవతినా వహియింపుము పానపాత్ర నా
రామమునందు; నీ వెఱుఁగరాక లయింతు; వనాదికాల హిం
సా మలిన ప్రవృత్తి మధుసారమునం గడుగంగఁ జెల్లదే.

౨౬

జిలిబిలి కమ్మగప్పురపుఁ జిన్నెల వెన్నెలగుత్తి తావులం
జిలుకుచుఁ జైత్రయామవతి చీరచెఱంగునఁ బూతఁబూచె; నె
చ్చెలి, యిటువంటికాలమిఁకఁ జిక్కదు; భోగ్యముమద్య; మెన్ని ల
క్షల సమలీనిశాప్రియుఁడు కాంతిలునో మన గోరిమిట్టలన్.

౨౭

జీవితసార్థవాహము విచిత్రగతిం బయనించు; నందులో
నీ వొకచెప్పపాటయిన నెయ్యురతో సుఖముందువేని మో
దావహ మంతకన్నఁ గలదా? మధుపాత్రిక నందియిమ్ము సా
ఖీ, వివరించెదేల తలకెంపని రేపును? రేయి జాఱెడిన్.

౨౮

యామిని నొక్కపాత్ర మధువానెద; రెంటను భాగ్యవంతుఁడన్
నామతమున్ వివేకమును నాలుగిటన్ విడియాకులిత్తు; నా
పై మది యుండిలేదను తపస్వి యవస్థ మునింగితేలి ద్రా
క్షామణి ముద్దుకూఁతురివి శయ్యకుఁ దార్చెద లేఁతవెన్నెలన్.

౨౯

మనమునఁ దెల్వియున్నపుడు మాటువడుం బ్రమదంబు; మేనెఱుం
గనియటు కైపుసేయఁ దుదిఁ గాంచువివేకము; వీనిరెంటిమ
ధ్యను జెలువౌ నవస్థయె సుఖాస్పదజీవిత; మట్టిజీవితం
బునకు గులామునై వెతలఁబుత్తు దినాలు ఖులాసగా సఖీ.

౩౦

ప్రతిదినముం దలంచెదను రాత్రులయం దనుతాపమొంద; సం
తత మధుపాన భోగపరతన్ మఱునాఁటికి మార్చికొందు; నీ
వితముగఁ గొన్నినాళ్ల కడవెళ్ళ వసంతమువచ్చె నిప్పు డా
తత సుమనోభరంబుఁ దలఁదాలిచి; నే వగపిల్లు టెట్లొకో!

౩౧

తారాశుక్తులు రాల్చినట్టి జిగిముత్యాలట్లు పూఁతేకులన్
జాఱెన్ సన్నని మంచుతుంపురులు: వాసంతోదయశ్రీకిఁ గాం
తారత్నం బనువైన నెచ్చెలిగ నుద్యానంబునం దోఁచె మి
త్రా, రారమ్మ సుఖింపు, మీయదను వ్యర్థం బైన రాదెన్నఁడున్.

౩౨

విరులను బచ్చపూరి కనువిందొనరించి సుదంబుఁ గూర్చు ని
త్విషిఁ, బరికింపు మందమును; దప్పక యింకొక నాలుగైదువా
సరముల మంటిపాఁ గలయు. సఖి. సుమంబులఁ గోసికొమ్మ; బం
గరు సరకంబునన్ మదిరఁ గమ్మగ నానుము నిర్విచారతన్.

౩౩

విరహా రహస్యవేదనలు వీడుఁ దమంతన రేపొమాపొ; నిన్
మఱవ దదృష్టరేఖ; మధుమాసము; కాలముగూడివచ్చె; సుం
దరి హృదయానుసారిణి వనంబున నీకయి వేచియుండ నీ
తరుణమునన్ సుఖింపక వృథా పరచింతనలేల మర్త్యుఁడా?

౩౪

మన ప్రియజీవితంబు కుసుమంబుల పోలికఁ జంచలంబుగా
వునఁ బువులట్లు కాలమును బుత్తము నవ్వుల నాటపాటలన్;
గానగానఁబాఱు కాలువలకోవలఁ దియ్యని పానమాని జీ
వన భరణ ప్రయాన మొకప్రక్కకు రుప్పదమోసి ప్రేయసీ.

౩౫

కమ్మని పిల్ల తెమ్మెరల కౌఁగిళులం బులకించి వాసనల్
చిమ్ము గులాబి; బుల్బులి హసించుసుమంబుల రామణీయకం
బిమ్ముగఁ గ్రోలి మైమఱచు; నేలవిలంబము ? పాత్రనింప రా
రమ్ము లతాంగి, యిద్దఱము రాలకపూర్వమె పూలపోలికన్.

౩౬

ముదిరిన కెంపువన్నె మధుపూరము దప్ప మతేమిగాని యీ
యదమున నంటబోఁకుఁడని హాయిగ బుల్బులిపాడుఁ; బూఁబొదల్
మృదుల సుమాధరంబులను మెల్లగ విచ్చి వచించు "రండి, మా
సదనములందు విందులయి సంతసమొందుఁడు మూఁడునా"ళ్ళనన్.

౩౭

వలపుఁబొలంతి, యీ ప్రకృతి వన్యపథంబులఁ బూలపండువుం
జలుప నుపక్రమించెఁ విరసంబగు శుష్క విరక్తిమార్గముల్
పలుకకు; మూఁడునాళ్ళ మురిపంబుగదా మనజీవితంబు; పా
యలువడి పాఱు నిర్ఝరమునంటివ పూఁబొదరిండ్లఁ జూచితే!

౩౮

ఆసవపూర్ణమౌ కలశ, మామిషఖండము, వెన్నరొట్టె, ది
వ్యాసమరూప యౌవనగుణాలయ వీణియ మీటుచున్ దినా
యాసముఁ దీర్చు నిర్జనవనాంతర సీమల నబ్బెనేని వ
హ్వా! సులతాను భోగవిభవంబులఁ గోరెడిమూర్ఖుఁడుండునే!

౩౯

పచ్చబయళ్లు, నేటిదరిపట్టులు, నొక్కక్షణంబు శ్రాంతియున్.
అచ్చరవంటి నెచ్చెలి, రసాంకితకావ్యముఁ గెంపుపానకం
బిచ్చగ నామనిన్ దొరకెనేని మసీదులు గుళ్ళు దాస్యమున్
మెచ్చక ముక్తులై సుఖముమీఱఁ జరింతురు జాగరూకులున్.

౪౦

తలఁపన్ లౌకిక కార్యకల్పనల గంతవ్యంబు శూన్యత్వ; మీ
వు లయంబొందిననల్లెయౌదు; వసువుల్ వో నాటకున్ మున్నెమం
జుల వల్లీనిలయంబులం జెలుల మోజుల్ దీర్చి ఖయ్యామ; త
ల్లలనామండల భుక్తశేష రసమున్ ధన్యుండవై గ్రోలుమా.

౪౧

వాదులం మాని నాసరస వారుణిపానము, దానితో మహా
మ్మోదము సమస్తరాజ్యరమ వోలదు! వేణువినోదగీతి దా
వీదు గళస్వనంబటుల విశ్వరసోదయ హేతువయ్యె శా
తోదరి, నేఁటి సమ్మదము నోడకు రేపను జూదపాటలోన్.

౪౨

కను మెపుడో యకాండముగఁ గాలము నీవయి దొమ్మిపోటు సే
యవియపుడే గులాబిజిగులారెడు ద్రాక్షరసంబు నానుమా;
తనువు నశించి దుమ్ముగుట తథ్యము; నీవు పసిండిముద్దవా
జను లొకసారి పూడ్చి మఱుసారి వినుం బెకలించి యెత్తఁగన్?

౪౩

చెలియరో, నిన్ను నన్ను విరచించిన యప్పుడు సృష్టికర్త మున్
దల లిఖియించెనేమొ సురఁద్రావి సుఖింపఁగనాకు: హృత్తటం
బులు దెగిపోవు ప్రేమరసపూరము గిన్నెలనింప నీకు; నా
లుఫలియింప మద్యకలశంబును నీవుఁ జిరంబు వెల్గుతన్.

౪౪

కౌసరునిర్ఝరంబు సురకాంతలు నాకమునందు సుందరం
చాసపడంగ నేల చెలియా? తొలిసంజల నీవు వోయు ద్రా
క్షాసవ మా నదీజలము నంతటి కన్నను దీపుగాదె! నీ
దాసులు పాదుషాలను వదంతియె చాలదె రూపుదెల్పఁగన్.

౪౫

చానా, నీసరసాస్యబింబమునకున్ జమ్షీదుపాత్రంబు దీ
టౌనే? నీపద మార్గమందు మృతి పూర్ణాయుష్యలాభంబుకం
టే నేటౌగద! కోటిబాలరవులే నీపాదరాగంబునన్
స్నానంబాడ, మదీయజీవితము భాస్వద్ధామ మౌటబ్రమే!

౭౬

వనిత, యనుంగు ముంగురులపైఁ జెయివైచితి నంచు నూరకే
కనలెదవేమొ; నాయెడఁద కట్టువడెన్ నెలవంకయుచ్చులం;
జెనఁటి తమాషకై యురులఁ జేయిడ; నాహృదయంబునేవె కో
రినయటు బుజ్జగింప బెదరించెదవేల తుటారి చూపులన్.

౭౭

అమృతరసాయనోష్ఠి, స్ఫటికాసవపాత్రము నాకుమాఱు నీ
సుమరదనచ్ఛదంబున నసూయ రగుల్కొన ముద్దువెట్టెఁ; బం
తము మెయి దాని నెత్తురును ద్రావకయుండిన నన్ను ఉగ్రముఖ
య్యమ యని పిల్వఁబోకు, తగవౌనె పరాంగన మోవిముట్టఁగన్.

౭౮

చెలియ, మనోహరప్రణయ శీతలతన్ సుఖియించు నామనం
బలమటతోఁ దపించు నకటా! భవదీయ వియోగకీలలన్;
దెలియదొ, సాఖియార్తులకుఁ దియ్యని మందని; ప్రాణముల్ త్వదం
ఘ్రుల విడిపింతు; రమ్మ, బ్రదుకున్ విలఁబట్టెద నిట్టియాసలన్.

౭౯

వలపులదివ్వె, నీ మృదుల పాద లతాంతము ముద్దుగొందు; న
న్యుల మధురాధరంబులయినం దులఁదూఁగవు దానితోడ; రా
త్రుల సహవాసకామినయి రోసియువిన్ గనలేక భగ్నవాం
ఛలఁ జివురించు లజ్జ పెలుచం బవలెల్లను బుత్తు దీనతన్,

౫౦

చెలియరా, నీవియోగమునఁ జిత్తము చీకి కృశించె; నీవు నే
వలనికిఁ బోయినఁ విడువఁ బయ్యెదకొంగు; నిరంతరంబు ని
న్వలచినవార లెందఱొ వనారిలి కూలిరి నీవు పోవ; నేఁ
డెలమి దొలంక వచ్చితివి; ఎందఱు నీబలిపీఠిఁ జత్తురో!

౫౧

లలనా, కోమలమైన నీతనువు నేలఁ లీనమైపోయి య
వ్వల నానావిధ భాండభాండికల రూపంబెత్తుఁ; దత్త్వజ్ఞులీ
చల వృత్తంబును నమ్మఁబోరు; నిరయస్వర్గానుసంధానక
ర్మల చిత్తంబుఁ బురాతనాసవమునఁ స్నానంబు గావింపుమా,

౫౨

అంతములేని యీభువనమంత పురాతనపాంథశాల; వి
శ్రాంతి గృహంబు; నందు నిరుసంజలు రంగుల వాకిళుల్; ధరా
క్రాంతులు పాదుషాలు బహరామ్ జమిషీడులు వేనవేలుగాఁ
గొంత సుఖించి పోయిరెటకో పెఱవారికిఁ జోటొసంగుచుఁ,

౫౩

అంబరం బొక చిత్రదీపంబు; రవియు
దీపపుఁ శెమ్మె, లోకంబు తెరపటంబు;
నీడబొమ్మలు మనుజులు; నిఖిలమునకుఁ
గాలచక్రంబు విన్నేత; గతి యనాది.

౨౪

ఆదిమధ్యాంత రహితమై యలరుచుండు
కాలయవనిక భేదింపఁ గలమె మనము?
ఇటకు నెందుండివచ్చె నింకెటకుఁ బోవుఁ
బ్రాణి యను ప్రశ్న కెవ్వాఁడు బదులు సెప్పు?

౨౫

కానలేము కాలపు మర్మమేను నీవు;
ఆ జిలుగు వ్రాఁత చదువ సాధ్యంబెమనకు?
తెరవెనుక నేను నీవను పొరపుగలదు;
ఆ విభేదము తెరయెత్త నంతరించు.

౨౬

అణుజునై యెగిరితి రహస్యాంబరమునఁ;
చిన్న పెద్దల శుశ్రూషవేత్తనైతిఁ;
గాని, లోగుట్టుదెలుపు నొక్కనిని గనను;
మఱలివచ్చితిఁ బోయిన మార్గమందె.

౨౭

సతముఁ దత్త్వవిచారంబు సలిపిసలిపి
మూలసూత్రంబు నెవరైన ముట్టినారె?
నేఁడు విన్నట్లు; రేపును నేఁటియట్లు;
అందనిఫలంబు చేచాఁప నందుటెట్లు?

౧౮

అఖిల శాస్త్ర పురాణ తత్త్వాబ్ధు లీఁది
పరమ విజ్ఞానదీపమౌ పండితుండు
కాళరాత్రిని మార్గంబు గానలేక
యల్ల మామూలుకథఁ జెప్పి యంతరించు!

౧౯

జీవితంబెల్ల బహుశాస్త్ర సేవలందుఁ
గడిపితి, రహస్యములు చాల గ్రాహ్యమయ్యె;
నిప్పుడు వివేకనేత్రంబు విప్పిచూడఁ
దెలిసికొంటి నాకేమియుఁ దెలియదంచు.

౨౦

మనకు ముందేఁగినట్టి యా మాన్యులెల్లఁ
ప్రబలగర్వాంధనిద్రావిబద్ధు లైరి;
నెలఁత, మధు వాని నావల్ల నిజము వినుము:
వారు చెప్పిన చదువెల్ల వట్టి కల్ల!

౨౧

వే నొకత త్త్వవేత్త నవి పలుఁబయినిన్పిరి కాని వారు; నా
మానసవృత్తి వార లణుమాత్ర మెఱింగిన నట్టులందురే?
కాని, మతేమి దేవుఁ డెఱుఁగండె మనంబు; వ్యధాకులాయమౌ
ఈ విలయంబుఁ జేరితి; గ్రహింప నసాధ్యము జన్మమర్మముల్.

౬౨

పూవుఁ జెక్కడ అందంబు దావి రంగు
నిక్కనీటును గలుగ వర్ణింపనేల;
బోధపడదేమొ యైహిక భోగశాల
సృష్టికర్త యిట్టేల చిత్రించె నన్ను!

౬౩

ఏమిప్రయోజనంబు గన నిష్టములేనిదె నన్నుఁదెచ్చె; నిం
కేమి యశంబు గౌరవము హెచ్చును నన్ సమయింప; దైవలీ
లామహిమోన్నతిన్ మదిఁదలంప నసాధ్యము; రాకపోకలే
లా? మన జీవితంబునకు లాభము కేవలజీవితంబెకా!

౬౪

లలనరో, మున్ను నస్థితిజలంబున "నే"నను విత్తునాటి, య
వ్వలఁ బరి వేదనాగ్నిశిఖఁ బ్రాణము వోసెను; గాలిపోల్కని
య్యలసకలంబుఁ గ్రుమ్మరుదు; నెచ్చటి మృత్తికతోడఁజేసెఁ గ్రం
తల కిరవైన యీతనువుఁ? దాఁకినఁ దప్పిన మన్నుదుమ్మగున్.

౬౫

ఇలకు రాకపోకల నాకు స్వేచ్ఛయున్న
రాకయుందును; వచ్చినఁ బోకయుందు;
పీలుపడునేని యీపాటునేలయందు
ఉనికి పుట్టువు చావు లేకున్న మేలు.

౬౬

అయయో! మూలధనంబు హస్తగళితంబౌచుండె నానాఁటికిన్;
వ్యయమైపోయిరి మానవుల్ మరణశయ్యాసుప్తులై; తన్మృతా
లయ వృత్తాంత మెఱుంగ గోరి వయసెల్లన్ వేచుచేకాని యా
రయ లేనైతి దివంబునుం డిటకు యాత్రిల్ సేయు దేశాటులన్.

౬౭

తన చేచేత నొనర్చినట్టి యొకపాత్రన్ భగ్నముం జేయ నే
మనుజుండైనఁ దలంపఁ: డంగములు నిర్మాణంబు గావించి మో
హన రూపంబులు, మోవిఁదేనె యెదలో నత్యంతరాగంబుఁ గూ
ర్చినదేవుండు మఱేల యిట్లు నిజసృష్టిం గూల్చు నున్మత్తుఁడై?

౬౮

ధారుణినుండి యుచ్చశనిదాఁకఁ గలట్టి కడింది చిక్కులం
బూచితిఁగా సడల్చితిని; మోసపుటక్కుల బందెగాను; దు
ర్వార నిరోధముల్ గడచివచ్చితి; నయ్యును, స్వాయశక్తులం
బోరి వదల్పకే విసిగిపోయితి, మృత్యురహస్య బంధమున్.

౬౯

మానవులైనవా రెపుడొ మ్రిందుట నిశ్చిత మౌట బాగదా
దైనను బల్లియైన నమమౌను; సితాసిత పక్షమధ్య యా
త్రా నియతిం జిరంబుగ సుధాకరుఁడున్ మన మట్టిమీఁద ము
గ్ధానన, సంచరించు; మధువానుము; మానుము తక్కుచింతలన్.

౭౦

సమయపుఁ బాత్రి లోఁతుఁగన శక్యముగాదు; జగంబు దుర్జన
త్వముపయి నూనియుండుమగువా, వగపేటికొమద్యముండఁగన్,
గుములకు వెల్లఁబోకు విషకుండిక మృత్యువు దెచ్చియీయిఁ; గా
లముబడి నీవునేను సకలప్రజ యాదుచిఁ జూడఁగా వలెన్.

౭౧

మరణభయంబు నాకు నణుమాత్రములేదు; మదీయ జీవ సం
భరణభయంబె మిక్కుటము; ప్రాణము దైవము నొద్ద వడ్డి బే
హారమున కప్పుగొంటి; ఋణమంతయు నిమ్మని తల్పు దట్టినన్
సరసర హేమనిష్కముల సంచులు ముందఱ విప్పిపోసెదన్.

౭౨

కాలము దోషసంకులవికారముఁ జూపకపూర్వమే సుహృ
త్పాళిఁ గూడిమాడి జరుపందగు వెన్నెల పానగోష్ఠి; చం
డాలయముండు ద్వారముకడన్ నిలుచుండినయప్డు ఔష్పపా
టాలము సేయునే? గుటికేఁడైన జలంబును ద్రావనిచ్చునే?

౭౩

పరమొ గిరమ్మొ దావితలపై నొక దోసెఁడు మన్నుచల్లి సుం
దరి మెఱుగుంగపోలములు దాఁచిన ముద్దులు దొంగిలించి సం
బరముగ శీధువానుము; సమాజుల పూజలుఁ జేయనేల? యె
వ్వరయిన వచ్చినారె మృతివాటిక కేఁగిన పూర్వ యాత్రికుల్?

౭౪

మాటికి మాటికిం దెలివిమాలి తలంతువు స్వర్గమంచు; న
చ్చోటఁ నిలింపకామినులుఁ, జొక్కపుటాసవముల్, గులాబిపూఁ
దోఁటలు నుండునన్న భ్రమతో మనకేటికొ యవ్వియయ్యెడన్
నీటిలఁ; జేతివెన్న విడి నేతికిఁ బోదురు మూఢమానవుల్.

౭౫

కొందఱు దేవకన్యకల కూటమి పండుగ యంద్రుగాని నే
నందు మధూళి పానమె ప్రియంబని; తీరనియప్పుబేర మిం
కెందుకు? ముందుచేత గ్రహియింపుము రొక్కముఁ; తూర్యరావమా
నందముఁ గొబ్బదవ్వుల వినంబడినం; దడవేల మిత్రమా?

౭౬

ఎవఁడో భగ్నమనోరథుం డిహమునే హేయంబుగానెంచి భా
వ వినోదంబుగ నందనంబు, దివి, రంభాభోగ మూహించుకొ
న్న విధానంబగుపట్టు; వెళుల ఝరీనాదంబు, ప్రత్యూషవై
భవముల్ సంధ్యల రక్తికన్నఁ గలదే స్వర్గంబు యోచింపఁగన్?

౭౭

అలవడ దస్తినాస్తుల యథార్థత, నాకము సత్యమన్న పె
ద్దలనుడి యొప్పుకొన్నను, బదంపడి నమ్మకమేమి యందఱా
స్థలమున కేఁగువారలని? చచ్చిన నెవ్వరి కెవ్వరో! వృథా
పలుకు లిఁకేల భూతలము స్వర్గమొనర్పుమ సాకీ, పాత్రికన్.

౭౮

చకచకలాడు ద్రాక్షఫలసారము వేణురవంబు. గానముఁ
వికటమునఁ నిలింపరమణీమణిఁ బోలిన యెమ్మెలాఁడి ! నా
కిఁక మఱియేమిలోటు ? సగమెత్తియు వ్రాలెడికన్నుదమ్ములఁ
సకియ, జయింపనే సమయ సంకటముల్ త్రుటిలోన వారెవా !

౭౯

నాదు యశోవగుంఠనమునం గనుపట్టెను జిల్లుచీలికల్ ;
పైదలి, యెనఁగాని మధుపానము మానను ప్రాణ ముండఁగఁ;
ఆ దరిబేసు లాసవము నమ్మి మఱేమి యమూల్యవస్తు సం
పాదన సేయువాఁడొ విసుమానము నొందుదు వారి చేతకుఁ.

౮౦

నిరతముఁ బానమత్తులము, నీతులు గీతులఁ దెల్పఁబూన కో
విరసుఁడ, పానపాత్రి నులివెచ్చని ద్రాక్షరసంబుదప్ప మా
సరసపు గోష్ఠి వేఱొక విచారములేదు. ప్రియాంగనా మనో
హర మధురాధరామృతము నానుటొ, యాసవ మానుటోగదా ;

౮౧

వారుణి నానుచుండఁ బ్రతిపక్షులు పల్కిరి: "వద్దు ఛీ ! మతా
చారవిరోధి పానకలశం" బని; యయ్యది సత్యమేని వ
హ్వారె! మతాపకృద్రుధిరపానముఁ జేసెద; ధర్మశత్రుసం
హారము శాస్త్రసమ్మతము నౌనని చెప్పరె పండితోత్తముల్ !

౮౨

త్రావము జాహిదీలమని దంబముగొట్టెదవేల ? యంతక
న్నా విపరీతకృత్యము లొనర్తువు నిత్యము; మాయవేషముల్
భావములోని కల్మషముఁ బాపునె ? మానవసంఘ రక్తముం
ద్రావెదవీవు; ద్రాక్షఫలరక్తము మాకు రుచించు నెప్పుడున్.

౮౩

చిరిగిన బొంతలం దొడిగి సిద్ధుల మంచవివేకలోకమున్
మొఱఁగి చరించు దుర్జనుల మోసముకంటెను మేలుగాదె యో
గురువర, కామినీ ప్రణయగోష్ఠుల నాసవసేవ; త్రావినన్
నిరయము దప్పదన్న, మఱి నీ సురలోకము పాడుగాదొకో ?

౮౪

గురువ, సలాము, దైవమునకున్ మము వీడుము; మీకు మౌనమే
పరమ హితంబు; అజ్ఞతను బల్కక యుండినఁ జాలు; మేము గ్రు
మ్మరునది సత్పథంబు గనుమా, నయనార్తుఁడవౌట దారి వ
క్రముగఁ దోఁచుఁ; గన్నులకుఁ గాటుకవెట్టుము, చూపు మేలగున్,

౮౫

తెలివ కడాని బొమ్మెఱగుదిండున మే నరమోపి పూవుఁజ
ప్పరములఁ గూరుచుండి మధుపాన వినోద విపంచికా రవ
స్ఫురిత ముదాత్ములైనవె రుచుల్ వచియింపఁగవచ్చుఁగాని, నే
ర్చిరె యలరెంటికిం జెడిన రేవళు లందు మజా వెఱుంగఁగన్.

౧౬

కనుఁగొను; శబ్ద రూప రస గంధములన్ సుఖమైనస్పర్శ మో
హనమగు నీ ప్రపంచము ననంతముగా సృజియించి ధాత చే
సెనె శిలతోడ మానవుని చిత్తము? సద్హృదయంబులేనిచో
జనులఁ బరస్పరప్రణయ సఖ్యము మందున కైనఁజిక్కునే?

౧౭

కలపయు మట్టి ఱాల నిడి కట్టిన దేవళమందు నీకు నే
ఫలము లభించు? ప్రేమరస భావయుతుండవయేని కామినిన్
వలపుము; ప్రాణహీనమగు బండలు వేయిటికన్న శ్రేష్ఠమై
యలరుఁగదా మనుష్యహృదయంబు ప్రతి ప్రణయానురక్తులన్,

౧౮

దేవ, నీవులేని గుడిఁ బ్రార్థించుకంటెఁ
బానశాలను సత్యంబు పలుక మేలు;
సృష్టి కాద్యంతములు నీవె; స్రష్టవీవె;
పాలముంచ నీటను ముంచఁ బ్రభువు నీవె.

౧౯

కొందఱు ధర్మమున్ మతముఁ గూర్చి నిరంతము చింతసేయ నిం
కెందఱొ సత్యసంశయము లేర్పఱుపం దలదిమ్ము గాంచ, నా
సందున మాటు వీడి "యిఁకఁ జాలును రెండు వెడంగులార, మీ
కందును నిందు లేదు పథ" మంచు మునాది వచించువారికిన్.

౯౦

మునుపు మసీదు వాకిటను ముచ్చెలు దొంగిలిపోతిఁ; బ్రాతవై
చినిఁగెను; నేఁడునున్ మరలఁ జెప్పులకోసము వచ్చినాఁడ; నె
మ్మనము చెడంగ నియ్యెడ నమాజొనరింపఁగరాను; నీవు చ
చ్చినయెడ వీడిపోయెదవు చెప్పులువోలె నమాజు సైతమున్.

౯౧

సలలితగోస్తనీఫలరసంబును గ్రోలెడువారు, దేవళం
బుల నిశియెల్లఁ బ్రార్థనలఁ బుచ్చెడువారు, జలప్రవాహవీ
చులఁ బడి మున్గినారు; పొడిచోటి కొకండును జేరఁ; డొక్కఁడే
యలరుఁ బ్రబుద్ధుఁడై; మిగతయందఱు మత్తులు పెద్దనిద్దురన్.

౯౨

మితిచెడ, సృష్టివేళఁ దనుమృత్తిక నెవ్వఁడు మేళవించె; జీ
విత సిచయంబునం బడుగుపేకల నన్నియుఁ బట్టు గల్పె; దు
ష్కృతులను బుణ్యకార్యములఁ జేయఁ లిఖించెను నొష్ట, వాఁడె మ
త్కృతులకు మూలకారణము; కీడును మేలును వాని చేఁతలే.

౯౩

పాపముఁ జేసితంచుఁ దలఁపం బనియేమి ఖయామ? దుఃఖ సం
తాపము నిష్ఫలంబగు; వృథా వగపిల్లుట మాను; మెవ్వఁడుం
బాపము సేయకున్నఁ దన మన్నన యెందుకు? కల్మషాత్ములన్
"రేపు" క్షమించుఁ; బాపము హరించును దైవము; సంతసింపుమా.

౧౪

ఎవ్వఁడు తప్పుసేయఁ డిల నెట్టుల జీవిక సాగఁ జేయఁడేన్;
అవ్వలఁ బాపి వీఁడనుచు నక్రమశిక్ష విధింతు వయ్య ! యీ
రవ్వయు రచ్చ యేల యపరాధుల మిద్దఱ మౌట; నీకు నా
కెవ్విధమైన భేదము రహించునొ కా స్తవచింపు మీశ్వరా ?

౧౫

మునునే నస్థితి నిద్రనుండ నిలకుం బోఁదోలి దుఃఖంబులం,
దను సౌఖ్యంబుల నందఁజేసి మరలం దర్జింతు వౌరౌర ! పా
పిని శిక్షింతు వటంచు; నీ చతురతల్ వేనోళ్ళఁ గీర్తింతు రీ
వినయార్తుల్; మఱి శిక్షకర్తఁవవు నీవేకావె లోకేశ్వరా ?

౧౬

కరుణావార్ధివి నీవు, నే నిఁకను దుష్కర్మంబు వర్జించి ని
ర్భరవైరాగ్యముఁ బూన నీవు కృపఁజూపంబాత్రులెవ్వారు ? నీ
బిరుదుల్ నిల్పుట కే నొనర్చితిని నిర్భీతిన్ సమస్తాఘముల్;
నరకం బంటకయున్న నీలగునె పశ్చాత్తాపముం బొందఁగన్,

౧౭

నీవు కృపాంబురాశివఁట! నిక్కమయేని ఇరాముఁతోటకుం
బోవఁగనీక పాపిజనముల్ మరలించుటయేల? భక్తులం
గావఁగ వత్తువేని కృపగాదది, బేహర; మింద నున్న మీ
ఉ-పుల కన్నఁ, బాల్వలయునా పసిపాప కటన్న సామెతా!

౯౮

అంబరు ముంగురుల్ నొసలి యంచుల వ్రేలఁగఁ జూచినంత మో
హం బొసకొల్పు కోమల లతాంగినిఁ గల్పనచేసి నీకు న్యా
యంబె మఱెవ్వరున్ మొగమునారయరాదని యాజ్ఞవెట్టఁ; బూ
పంబును జేతికిచ్చి తినవద్దని చెప్పుట యేల దైవమా?

౯౯

మనుజుని వారుణిం బ్రణయమాధురి సుందరిఁ జేసి భామినం
దనమున కంపినాఁడవు; మనంబగుఁ బ్రేరక మెల్లకర్మకున్;
వెనుక నదేల మాతలను వేసెద వీ యపదూఱు? నీవె శా
సన మపరాధియున్ మఱి విచారణకర్తయుఁ; జిత్రమీశ్వరా!

౧౦౦

అలరె విమర్శనంబు! కనవయ్యె వివేకము; సర్వశాస్త్రముల్
దెలిసిన పండితోత్తములనే నిఱుపేదలఁ జేసినాఁడ; వం
జలివి బ్రసాదమై పిడుగు జాఱును భక్తుల; కింతయేల? దు
ష్టులకు సుఖంబు సంపదలు చొప్పడు, నింపగునీకుఁ బాపముల్.

౧౦౧

నెలఁతా, దేవునికట్లు నాకును జగన్నిర్మాణమర్మక్రియల్
గలవేన్, దుర్విషమప్రచారి యగు లోకంబున్ యథేచ్ఛామతిం
జెఱువంబోనటు సంస్కరించి నవసృష్టింగూర్తు సన్మార్గవ
ర్తులు ప్రాజ్ఞుల్ భువి సర్వసంపదల సంతోషంబుగన్ వర్ధిలన్.

౧౦౨

ఈ విషవృక్షలోకమును నింకొకరీతిఁ బునః సృజింపుమం
చే వినతిన్ వచింతు; నది యిష్టమయేని రచించు చెచ్చెరన్;
దేవ, మదీయ నామమును దెప్పునఁ బట్టికఁ గొట్టివేతువో,
నావయసున్ శతాధిక మనన్ సవరింతువొ చూడఁగావలెన్.

౧౦౩

కోరిక లన్నియుం గుడుపుగూరవు. సౌఖ్యము దుఃఖమెప్పు డం
గూరురసంబుఁ జేఁదటుఁ గూడియెయుండు. గులాబి కంటకాం
కూరము లంటియుంట మనసుం బరివర్జ్యమె? అంపకోఁతలం
జీరికలౌట దువ్వెనయుఁ జేకొను జవ్వని తావిముంగురుల్.

౧౦౪

ధనము నలక్ష్యభావమునఁ దత్త్వవిదుండు నుపేక్షచేసినం
దినగతిలేని పేదలకు, దివ్యవనంబగు నిజ్జగంబు బం
ధనమగుఁ; బైఁడిసంచుల మదంబున విప్పి గులాబి నవ్వఁగం
బనవును నీలకాంత వని బాలలుచాఁపుచు నుత్తచేతులన్.

౧౦౫

కనుల హిమాంబు బాష్పములుగా వచించె గులాబి, ముద్దు మో
మును నగుపోయగంబుఁ దలపోయక, నన్ను సుగంధకారి కా
చునకట యన్న, బుల్బులియు, సుందరి, సామెతవింటె; నేఁడువిం
దును నొకయేఁడుకుందు; విధిదుష్టమవార్యమటంచుఁ బల్కెడిన్.

౧౦౬

కాలశరాసనోత్పతితకాండము తీక్ష్ణము; తచ్ఛిలీముఖ
జ్వాలల మాడకే మనుము; వాడనిపుంటను జొడుఁ జిల్లు దు
ష్కాలము నీకు నోటఁ బులకండము బాదముఁ బెట్టవచ్చినన్
నాలుకఁ జాఁపఁబోకు మొకనాఁ డయినన్, విషదిగ్ధ మద్దియున్.

౧౦౭

విధి నిబద్ధములై వచ్చు వెడలి పోవు
నఖిల సుఖదుఃఖములు నీ కయాచితముగ;
జడియఁ బోకు రుస్తుముజాలు శత్రుఁడైన,
తాయి సఖుఁడైన విందులఁ దలఁపఁబోకు.

౧౦౮

రెండుదినములకొకతూరి యెండురొట్టె
బోసిముంతెఁడు చలినీళ్ళు పుట్టునేని
ఏల నినుఁబోలువానికిఁ గేలుమోడ్పు ?
నొకనికి గులామవై యెందు కూడిగింప ?

౧౦౯

విషము నమృతంపు మసిబుడ్ల విధి కలంబు
ముంచి లోకుల నుదుట లిఖించు మొదటఁ;
గరఁగ దఱుఁబేద కన్నీటి కాల్వనదియుఁ,
చిరమభక్తుని యనుతాప వహ్నిఁ జెడదు.

౧౧౦

కాన నెదిప్రాప్తమైనను గారవించు,
వలయు వలదని యేర్పఱపంగ లేవు;
అంబరంబును నీకు సహాయపడదు,
తానె తలక్రిందుగా వ్రేలుఁ; దడవు నిలదు.

౧౧౧

ఇల చదరంగ; మందు జనులెల్లరు పావు; లహస్సులున్ నిశల్
దెలుపును నల్పుగళ్ళు; కదలించును రాజును బంటుఁ దక్కు పా
వుల విధియాటకాఁడు; పలుపోకలఁ ద్రిప్పును గళ్ళమార్చు, న
వ్వల నొకటొక్కటిం జదిపివైచు నగాధ సమాధిపేటికన్.

౧౧౨

జ్ఞానపటాలయమ్ము నొడికమ్ముగఁ గుట్టు ఖయాము నేఁడు దుః
ఖానలదగ్ధుఁ డయ్యె; యముఁడన్ బెనుకత్తెర జీవితంపు బి
ఱ్ఱాను గుడారుమోకుఁ దెగనొత్తెఁ; బ్రపంచపుసంతలోన దు
గ్గానికి నమ్మె నిన్నుఁ బలుగాకిదలాలి విధాయి, యయ్యయో!

౧౧౩

మనమున కెక్కినట్టి యభిమానులు మిత్రులుఁ జెల్లినారు; యౌ
వన మధుమాసముం గుసుమభారము రాలిచిపోయె; జీవితం
బను సరకంబునందు నడుగంటె మధూళియు; నేదినంబు వ
చ్చెనొ మఱియెప్పుడేఁగెనొ దిసింపదు హర్షవిహంగమిప్పుడున్.

౧౧౪

పూవులకారు రాకలకుఁ బోయెడి సీతులకున్ రసోజ్జ్వల
జ్జీవిత కావ్య పత్రములఁ జెచ్చెఱఁద్రిప్పితి; శోకసర్పద
ష్టావిలమౌ హృదంతరము వాసవమున్ బ్రతియోగ మొక్కఁడే
కావ సమర్థ; మింక ముదికాయము లేఁతగిలంగఁ ద్రావెదన్.

౧౧౫

విమల మనంబుతోడ మధువిక్రయశాలకుఁ బోతి విన్నరే
యి; మధురవాణి, సాఖి, హృదయేశ్వరి పాత్రిక నింపితెచ్చి త్రా
వు మనిన వద్దటంచు సరిపుచ్చితిఁ; గ్రమ్మఱ "నాదు ప్రేమపై
రమణుఁడ, యానవెట్టితిని ర" మ్మనఁ దెమ్మని యానతిన్ బలే!

౧౧౬

ఆసవ కుండికం బెదవులానఁగఁ బట్టినయప్డు దీర్ఘ ని
శ్వాసముతో వచించెఁ దనసంగతి: "నాకును నీకుఁ బోలె రో
జా సుమనోధరంబు వికసన్నవహాసము లుండె; జీవముం
బాసిన మానవుల్ మగిడివత్తురె? పీడకు నాదుసఖ్యమున్."

౧౧౭

అకూజాయును నన్నుఁబోలె ప్రణయవ్యామోహముం జెంది కాం
తాకమ్రాలక శృంఖలావలయ బద్ధంబయ్యెఁ గాఁబోలు మున్;
నాకుందోఁచుఁ దదీయకంధరను లగ్నంబైన చేకొండె యో
షాకంఠ ప్రియదోప గూహనమునన్ వంసక్తమంచున్ సఖీ.

౧౧౮

నిన్నటిరోజు కుమ్మరిని నేఁగనుఁగొంటి బజారువీథిలో
మన్నొక ముద్దఁజేసి మదమం జెడఁద్రొక్కుచు నుండ. వానితోఁ
దిన్నగ మందలించె నది దీనత "మెల్లఁగ నల్లఁ ద్రొక్కుమో
యన్న, యెఱుంగవే నను ? నొకప్పుడు నీవలె నందగాఁడనే!"

౧౧౯

మానగదోయి, యెందనుక మానవమృత్తికఁ దెచ్చి ముంతలున్
జానలుఁజేసెదీవు; మఱవందగ దందఱు నల్లెయౌట; య
జ్ఞానముచే నిజంబెఱుఁగఁ జాలవు; నేను గ్రహించితిన్: ఫరీ
దూను శిరంబుఁ గాంచుమ యదో! దరిబేసి కరంబు దగ్గఱన్,

౧౨౦

పొలుపుగ మాట నేర్చినవి మూగవి కుండలు రెండువేల లో
పల నొకమూలనుండి యిటువల్కె ననుంగని "కుంభకారులన్
నిలిచినవారు, మమ్ముఁ బురవీథులనమ్మిన వారలేరి ? యే
తలమున కేఁగినారలు ?. వదంతి యెదేనియు విన్నఁదెల్పుమా."

౧౨౧

ఎందుకుఁజూచినన్ గొనకయేఁగెదు? చక్కని గిండిగానొ, న
న్నందఱు వ్రేలుచూపి పరిహాసముచేయుదు; రైపు నాది గా
దిందుఁ, గులాలశిల్పి నను నిట్లొనరించె; రచించు నప్పుడుం
దందరలాడె నేమొ చెయి తాఁవుడుమత్తున, నొక్క సొట్టగన్,

౧౨౨

ఓరీకుమ్మరి, పిల్పువచ్చె; వినుమా యొక్కింత నాకోర్కె; నా
గోరీమృత్తికఁ బానపాత్రి లిటికల్ కూజాలు జాడీలు సొం
పారం దీరిచి యమ్మవోయి మదిరాపణ్యంబులన్; గోస్తనీ
సారస్పర్శఁ బునఃప్రబోధితుఁడనై సత్యంబుఁ జాటించెదన్.

౧౨౩

కడుగుఁడు నాశవంబుఁ దడిగా మధుధారల; ద్రాక్షపుల్లలం
బుడకలు పెట్టెయల్లి ననుబూడిచి పెట్టుఁడు; శీధుబిందులన్
పడిసెడి నాదుమృత్తికల వాసన గుర్తగుమీకు; "రేపు" నన్
బడయుదురాసవాలయము వాకిటనో, చెలి కాలిధూళినో!

౧౨౪

ఉత్తమోత్తమ గురుల శిష్యుండ నైతి,
గురువునైతిని సచ్ఛిష్య కోటులకును;
మరణశయ్య నంత్యార్థము మందలింతు;
ధూళి జనియించితిని; గాలిఁదేలి పోదు!

౧౨౫

ఖయ్యామా నీ గుడారము గగనసీమ
కవల నాటియు, మౌనమభ్యాసమయ్యె,
ఊఁదివేయు సమయసాఖి యున్కిపాత్రి
కమ్మ నీర్పుగ్గలటు వేయి ఖయ్యములను.

KESAVA RAO

వివరణము

పదము.

దౌలతు—ప్రాభవము.

సరకము—పానపాత్ర.

కైఖుస్రువు—కయానీవంశీయుఁడైన ఒక సుప్రసిద్ధ పాదుషా.

మూసాస్వేతహస్త ప్రభల్—మూసాప్రవక్త (Moses) చేతులకు తెల్లకుష్టువు పొడలుండెననియు, అవి చాల రమ్యముగ నుండినవనియు చెప్పుదురు. కొమ్మలలో మూసా చేతులవలె పూలు పూచెనని భావము.

మునాది—రేపుమాపులు మసీదునందు గొంతెత్తి దైవప్రార్థన చేయు నతఁడు.

రాగవతి—ఇదియొక పూలమొక్క: దీనిని ఇంగ్లీషులో Tulip అని అందరు.

బహరాముగోరి—పూర్వ పారసీకరాజు; గోర్ అనఁగా అడవిగాడిద, అతఁడు అడవిగాడిదలను వేఁటాడుచుండినందువలన ఆపేరు వచ్చినది. గోర్‌ను పట్టినయతఁడు గోర్‌లో పట్టుపడెను అది చమత్కారము. ఇచ్చట గోర్ అను పదము శ్లేషింపఁబడినది గోర్ అనఁగా సమాధియనియు అర్థముగలదు.

వజీరు—మంత్రి.

19. నీలకాంత – ఇదియొక పూలమొక్క. పారసిలో 'బనఫ్‌షా' అనియు ఇంగ్లీషులో Voilet అనియు పేర్కొందురు.

23. బుల్బులి – వసంత ఋతువున పాడుచుండు ఒక చిన్నపిట్ట. ఆకారమునందు కాకపోయినను కూతయందు, కవులచే వర్ణింపఁబడుటయందు అది మన కోయిలకు సరిపోలును.

నీరక్తాస్యముల్ – నెత్తురు లేక పాలిపోయిన మొగములు.

26. సమలు – సంవత్సరములు.

27. సాఖి – పాత్రివాహిక.

28. ద్రాక్షామణి ముద్దుకూఁతురు – ద్రాక్షాసవము.

41. మహమ్మూదు – మహమ్మదు గజ్నవి. ఈతని రాజ్యకాలమున పారసీకదేశము సకల భోగ భాగ్యము ల నోలలాడుచుండినది. ఇతఁడు వాఙ్మయ పోషకుఁడు: సోమనాథ దేవాలయమును ఈతఁడే విధ్వంస మొనర్చెను.

దావీదు – ఈతఁడు యాకూబు పుత్రుఁడు. సుప్రసిద్ధుఁడైన గాయకుఁడు; బైబిలులోని (Psalms) కీర్తనలు రచించెను.

44. కౌసరు – స్వర్గమున ప్రవహించు తేనె వాఁక.

45. జంషీదు పాత్రము – ఈ పాత్రములో చూచిన భూతభవిష్యద్వర్తమానములు దెలియవచ్చును. ఇది జంషీదను పూర్వ పారసీక ప్రభువువద్ద నుండెనని ప్రతీతి.

46. నెలవంక యుచ్చులు – సాఖినొసలు నెలవంక. ముంగురులు అది పన్నిన ఉచ్చులు. ఆఉచ్చులలో (ఖయ్యాము) హృదయము పట్టుబడియున్నది. అక్కరలేనిదే ఎవడుగాని తమాషాకుగా ఉచ్చులలో చేయిపెట్టడు. నా హృదయము వానిలో చిక్కుపడి ఉన్నది గావున దానివి ఓదార్చుటకు నేను చెయివేసితిని. నీవు బెదరించుట యెందుకు అని చమత్కారము.

53. చిత్రదీపము — మాజిక్ ల్యాంటర్న్.

56. అణుజా — డేగ.

68. ఉచ్చశని — ఇచ్చట ఉచ్చశనియనఁగా తులాశనికాఁడు. గ్రహకక్ష్యావృత్తములలో శనికక్ష్యావృత్తము చాల యెత్తున నుండును ఒకరాశిని చంద్రుఁడు షుమారు రెండున్నర దినములో దాఁటుచుండగా, ఆ రాశినే శని దాఁటుటకు రెండున్నర సంవత్సరము పట్టును. ఇందువల్లనే శని కక్ష్యావృత్తము యొక్క వైశాల్యము మనకు బోధపడును.

69. బాగదాదు — బల్ఖ — ఇవి పారసీకములోని పట్టణములు. బాగదాదు ఉమయ్యాడ్ వంశీయ కలీఫాలకు ముఖ్యపట్టణము. బల్ఖమందు ఉమ్యాము తన బాల్యము గడపెను.

88. జాహిది — భక్తుఁడు.

97. ఇరాముతోఁట — పారసీకుల నందనవనము.

103. అంగూరురసము — ద్రాక్షాసవము.

107. రుస్తుముజాలు — జాలుకుమారుఁడైన రుస్తుము — ఈతఁడు భీమునివంటి బలశాలి.

తాయి — హాతింతాయి — ఇతడు గొప్పదాత; అతిథి సత్కారమునందు పేరువడసినవాఁడు.

111. పావులు — ఆటకాయలు.

112. పటాలయము — డేరా.

119. ఫరీదూన్ — పూర్వ పారసీక ప్రభువు.

దరిబేసి — దరిద్రుఁడు. ఒకతెగ ఫకీరు.

122. ఇటికలు — సారాయి బుంగలపయి ఇటికరాళ్లు మూతపెట్టు ఆచారము పారసీక దేశమున సామాన్యమై యుండినది.

రానున్న గ్రంథములు

సాదీ మహాకవి రచించిన

"గులిస్తాన్"

మరియు

"బోస్తాన్"

అను పారసీ ప్రబంధములకు

తెనుగు అనువాదములు.

"గులాబితోట"

మరియు

"పండ్లతోట"

అనువక్త

కవికోకల దువ్వూరి రామిరెడ్డి

కవికోకిల దువ్వూరి రామిరెడ్డిగారు నవంబరు 9 వ తేదీ 1895 లో నెల్లూరు జిల్లాలోని గూడూరున జన్మించారు. వీరు తమ జీవితమంతయు గడపినది పెమ్మారెడ్డిపాళెంలోనె. వీరి స్కూలు జీవితం చాల కొద్ది. చిన్నప్పటినుండి వీరికి విజ్ఞానశాస్త్రం అంటె మక్కువ. వీరు పందొమ్మిదవ సంవత్సరమున కవి అయ్యారు. కవిగాకపూర్వం వీరు చిత్రలేఖనం, శిల్పములు తయారుచేస్తుండెవారు. వీరు స్వయంకృషితోనే ఇంగ్లీషు, ఫ్రెంచి, బెంగాలీ, సంస్కృతము, జర్మన్, పెర్షియన్, ఉరుదు, తమిళంలో పాండిత్యం సంపాదించారు. వీరు చిత్రకారులుగా, సినిమా డైరెక్టరుగా, శిల్పకారుడుగా మనకు పరిచయమయ్యారు.

వీరు కొన్ని ఖండకావ్యములను యింగ్లీషులోకి తర్జుమాచేసి "Voice of the Reed" అనే పేరుతో ప్రచురించారు. అది యితర దేశాలలోకూడ అందరి మన్ననల నందుకొన్నది. Samadarsana అనే గ్రంథంలో Dr. James H. Cousins గారు రెడ్డిగారు మనదేశం లోని ముగ్గురు భాషాకవుల్లో ఒకరని పేర్కొన్నారు. వీరు 1947 సెప్టెంబరు 11-వ తేదీన పరమపదించారు.

పత్రితకేశము

కవికోకిల

దువ్వూరి రామిరెడ్డి

కవికోకిల పబ్లికేషన్స్
నెల్లూరు

అన్ని హక్కులు :
దువ్వూరి వేణుగోపాలరెడ్డివి

అరుణా ప్రెస్, నెల్లూరు

పలితకేశము

కవి-రవి

[పద్యకావ్యములు]

కవికోకిల
దువ్వూరి రామిరెడ్డి

ప్రథమ ముద్రణము : 1946
ద్వితీయ ముద్రణము : 1952

మూల్యం: రూపాయి పావలా

అర్పణము

మరవగారాని తొలుప్రేమ మరవజేసి
చీకటింట గప్పఁబడ వ్యో సెమ్మొ దెలిపి
వలపుచితిభూతి మల్లికావల్లి నాటి
బ్రతుకుబాటల పుష్పాళిపరచి, మరల
జీవితాశలు రెక్కొని చేవగిల్ల
భగ్నహృత్పాత్ర సంధించి ప్రణయమధుప్ర
అంచుపొరలగ నింపిన అన్నపూర్ణ
కర్పణమొనర్తు నీకృతి నమలరక్తి.

పలిత కేశము

పలితకేశము

" వ్రేళ్ల కస్పంబు చినుటయు, వేగులేచి
చేనుచెట్లు విచారింపు చింత లేక
పాయసము బోని, గడ్డంబు పాపదుకొనగ
కొర మొసరించుకొననైన ఓరలేదె?

తలపయి దువ్వెర మెపలిన
పాలకువ గనుపింప చెపుడు; పూర్ణంబుగ ద్రం
కుల గూరియున్న దుస్తులు
వెలుగుం గనదోవు పెండ్లిపిలుపులనాడుకా.

పగలు పొద్దస్తమానము పడకపైన
బుస్తకము లిరుప్రక్కల బొరలు చుండ
జదువు చదువని యొండెద్ది నరకుగొనక
తలుపు బిగియించుకొన్న నాతరమె పిలువ?

ఏది యెటు లున్న, దినగండ మింక నొకటి :
పిలువ వచ్చిన గొంతుక నులిమివేయు
నంత కోపంబు సన్యాసులైన మేలు ;
ఎంత పొరపాటు సంసారియింట బుట్ట ?

అమృతత్త్వము మీయందు నలరెనేమొ!
మానవవ్యూహ మొక్కింత మతిని బడెనొ?
నాగరకజీవనము కొన్నినాళ్లనుండి
వదలితిరి; లేక మి మ్మది వదలెనొక్కొ?

కవులు సౌందర్యరసపిపాసువు లటంచు
జెప్పుదురె మీ లోకప్పుడు చిత్తములర;
అట్టి రమణీయతాప్రీతి యట్టితలపు
లెటుల నావిరియైపోయె నింతలోన? ”

అని తన యభిరుచి దెల్పుచు
అని యనవటు నన్ను దాకనాడుచు గోపం
బున కెడమీయని చిరునగ
పెనరిచి నను విగతబాణు నొనరిచె సతియున్.

కని గ్రంథంబుల నోటుబుక్కుల దిరస్కారంబు సూచింప చి
గ్గున నెక్కుమ్మడి సందిటన్ జవిరి ప్రోగుంబెట్టి మేజాపయిన్;
వినయాచ్ఛాదనరక్షితంబగు దురావేశంబు వీక్షించి స్త్రీ
జననైజంబు బ్రతిక్రియారహితచేష్టా నైపుణిన్ మెచ్చితిన్.

పలితకేశము

పసుపునొందునో యమునకు నింతల నంతల బారసల్లి నా
హాయిగ గాలివిస్ఫులులు హాసకరుంటకు సంతసించుచుం
గామిని నిరయుఁగా ఋతుపుత్రిని నవ్వుచు పర్వ్వతంబు దా
న ముసు సిద్ధపెట్టి యునపేని కవంగుడు ' పేవు ' కంపఁగా.

తరంపము నష్టమున గాలు, నతిపరాయువు
లన్నియు సహేతుకములుగ నాత్మఁదోచె;
మరుసు గష్టంబుపై బెట్టి మునుగు వెర
వెరముచుంటిని; బావులు తిరుగుచుండె.

హరింపోయెడు బాటసారి యుతర ధ్యానంబునం దుండ, గా
ఢ్ఢారఁగా మెల్లమరితి నాపునము స్వేచ్ఛాప్రపూర్వకం బెక్క వి
క్వారంబుల్ కడపుట్టుచుండగ హరాద్భంగంబు చేకూరె; గ
న్నారం గాంచితి వెల్లనైన యొక కేశాంకూరముఁ మీసలఁగా.

భరముగ గుండెలో నెగిరి పడ్డటు లయ్యెను; బవ్వసంపు బం
గరు కల లెల్ల రెక్క లెడుగం బరతెంచెడు పక్షిరాజముల్
కరణి గులాయమున్ విడుచు కన్నుల గట్టె; క్షణంబునన్ మహో
హరమగు జీవితాంబరము సంబుదకక్మలమై కనంబడెఁగా.

పలితకేశము

విరియు రేకుల మంచుతుంపురులు జార
ప్రొద్దుపొడుపున బలిగ్రాగు పూవునందు
జీడపురు వెండు చేరిన జాడ తోచె
మనమున వెల్లవెంట్రుక మోసుగాంచ.

మున్ను ఎన్నెన్ని మార్లు మోమోటు లేక
కత్తిరించితి మీసంబు; కలుగ వెట్టి
మార్పు లాంపోకసంబులు మానసమున
అది నిరర్థకపరభృత మనుచునుంటి.

ఒక్కొకప్పుడు ఎందుకు నోపనట్టి
యల్పవస్తువె ప్రముఖమౌ నడనుబట్టి;
నల్లవెంట్రుక మొట్టిక తెల్లనౌట
సకలమానవ దుర్వార శత్రువయ్యె.

చెలి యది గాంచి నం బరిహసించునొయేమొ! జపాకుసుమాంతరో
జ్జ్వలమధురాధరాంచల లసన్మృదుహాసము ముంపగించునో!
యలకువ చూపి వచ్చె ముసలాత డటన్న నిరాకృతిఁ ససం
ఝాలకనసేయునో యనుచు స్రుక్కనిమేషము, ధైర్యమూనితిఁ.

పలితకేశము

ఏమి పాపమొచ్చె నెఱుఁగక యిన్నినాళ్ళు
ఆలుమగలము దాంపత్య మనుభవింప
బాసకములోన యమకట్లు వచ్చినావె
తెల్లవెండ్రుక, నీతస్సదియ్య, నేఁడు.

దానిని గాంచినయంతనె
మానసమున ద్వేషవహ్ని మండెఁగాన నే
దానిని జేతం గత్తెర
ఖూనిసేయంగ బోవఁ గసాయినిభంగిన్.

“ ఆకుమఱుంగు పండుటల నక్షులకుం గనరాక యొంటివై
నా కనుఁబ్రామి మాటున మనం దలకొంటివె యిన్నినాళ్ళు; నా
సాకతమైన నెంచవు; విచారము లేక వధింతు ” నంచు నే
వాకొని కత్తిరింప, నది పాయక లోపలఁజిక్కి వ్రేలుచున్.

నను గని “ యోవెడంగ, యిది న్యాయమె యొంటరినైన నన్ను లో
గనికర మేమి లేక చిఱు కత్తెర నొత్తితి వంత బోయెనే ?
దినదిన జృంభమాణమయి తేజు దొలంకెడు మచ్ఛరీర ప
ల్లిని మొదలంట గోసి వెడలింపగ సాధ్యమె యెట్టివానికిన్ ?

నేడుఛేదించితివి, రేపు చూడు నన్ను
వెలువిధంబున మోసెత్తి తొంగిజూతు ;
బ్రతివిజనులకు గాలంబువేయుమన్న
ప్రశ్నగుర్తును, బదులేమి పలుకగలవు ?

శత్రువునుగాను ,మానవమిత్రుడౌదు;
సత్య మెఱుగ, దమోనష్ఠ చక్షులైన
వారికి వెలుంగు జూప సవ్యాజనరుణు
గాగడా పట్టుచుందును గాలినెదుతి, "

అని యిటు ప్రేలెడు వెంట్రుక
తునుకం గని యంటి " సోని, తోరపుగర్వం
బున దేవదూత వీవే
యనుకొని రక్షించుమాట లాడెద వరరె!

కొలదియెఱుగని యుద్ధతి I. గొర్రెతోక
యెంతయెదిగిన లొడితెడే ! యింకనైన
బుద్ధితో నేరువాగక పోదువేని
పరువు దక్కును; లేక, దెప్పరము దక్కు. "

అనుచు దిరస్కరింప దవమైన పసంబున జిన్నపోక ఱె
క్కని యిది పల్కె: “ మిమ్ము నప గూఢముగాని కవిసులౌదు; మీ
రనుటు నేను నల్పతరమైన, సమం బరిమార్పలేని మీ
ఘనతయు బుద్ధి వైభవవికాసము లంతకు నెక్కువేగదా ?

మాటకున్ మాట తప్పంబు పుడులువాటు;
నుడుకుమాటల నేమి ప్రయోజనంబు?
కాలసమ్రాట్టు నిత్యకైంకర్యమందు
మెలగుచుందుము ఘనులము మేము కామె? ”

కనివిని యెరుగని వెంట్రుక
మొనవిక్కను డంబరంబు మురకించుటలున్
వినివిని యచ్చెరువందుచు
బనిపోవక యుంటి రిచ్చపడిన విధానన్.

“కనుమోయీ, యిల రాజ్యభోగములు సౌ
ఖ్యంబుల్ గృహారామముల్
ధనధాన్యంబులు బంధుమిత్రులును గాం
తాపుత్ర సౌభాగ్యముల్.

పాసరన్, సర్వము శాశ్వతం బని తృషా
లోలాంతరంగంబునన్
దినముల్ పుచ్చెదు మూఢమానవునకున్
దీపంబు సందిచ్చెదన్.

చెలువలు ప్రేముడింగదుసు చిక్కని కౌగిళులన్ సుఖించి ని
చ్చలు మధురాధ రామృత రసంబున మత్తిలి యౌవనంబు ని
శ్చల మని యెంచి కామపరిచర్య యొనర్చుచు భావికాల చిం
తలు తలపెట్టబోని పశుతత్త్వుని నిద్దుర లేప వచ్చితిన్

కాలరథప్రచార మొక క్షణనిమేషము నాగ బోదు భూ
పాలుని యాజ్ఞనుం, బరమభక్తుని మ్రొక్కుకు, దిక్కులేని చం
డాలుని కంటినీటి కెరటాలకు; గాల మమూల్య మోయి, యా
కాలుడు రాకమున్నె వెదుకందగు విస్మృత జీవితార్థముల్.

ధనధాన్యంబులు కూడబెట్టి కుడువన్ దానంబు సేయన్ మనం
బున రాకున్కి శ్రమంబె నీకు దుదకుం బ్రోగౌను; నిట్లెందరో
ధనికుల్ దాచిన పెన్నిధుల్ పరులచేతం జిక్కి భోగింపరే ?
తిను, వెచ్చింపుము, దానమిమ్ము ప్రమిదన్ దీపాంకురంబుండగన్.

ధనము గలవార లెందఱొ
మని చచ్చిరిగాని వారి మాటయు గలదే ?
జనహిత కార్యంబులకై
తను ధనము లొసంగ గీర్తి తనరదె చిరమై ?

గడియారంబున టక్కుటక్కుమని వేగం గొట్టు శబ్దంబు వెం
బడి నాయుష్యము ఒక్కటొక్కటిగ సోపానంబులన్ డిగ్గు; నే
త్రములన్ శక్తియు సన్నగిల్లె; జరసందేశంబు రానున్న దో
బడుగా, యాపదినాశకంబైన విడకే పాథేయ మార్జింపుమా.

పరులను గొరుగొట్టి పలుపాపముల న్నిరతం బొనర్చి ని
ష్కరుణముగా పసిదుబ్రిలను గారియవెట్టి ధనంబు గూర్చి కొ
ప్పెరలకు నింపి చూచుకొని ప్రీతి సహింతువు; వారసుల్ నిరం
తరమును నీదుచావునకు దైవము వేడుదురోయి లుబ్ధుడా.

అర్జనంబున కెపుడు వ్యయంబె లెక్క
వ్యయమునకు మంచి వినియోగమౌట లెక్క;
అది యిదియు లేని యధమ నిరర్థ జీవి
పుట్టి చచ్చిన లాభంబు కట్టిరాదు.

ఎందరు నెందరో మహితు లిలయిల బుట్టియు గిట్టినారు; వా
రందఱ పాదలాంఛనము లంకితమయ్యె యశఃపథంబునన్;
ఇందుకనన్ సగంబు గతియించెను జీవిత; మే మొనర్పకే
ముగ్గించిన నేమి నిల్చును ధరం బెసుదోసెడు బూది పప్పునన్ ?

ధనము గడింపవచ్చు, సతతంబు సుఖింపగవచ్చు, జీవితం
బున నివియే సమస్త మనదోలునె? యిందుల గాటిగేటు దా
టిన గౌరవమౌన దెయ్యది? గడించినజ్ఞానమె యాత్మ సంటి ప
చ్చును బరలోకమందయిన; జొప్పరివై చరియింప మేలగున్.

దైనికావశ్యకంబులు తక్కువైన
జ్ఞానసంపాదనమునకు గాల మబ్బు;
పూరిగుడిసెల నివసించి పూర్వఋషులు
ఉపనిషచ్ఛాస్త్రముల బ్రజ కొసగలేదె?

ఆసలు పెంచి తీర్చుకొన నర్థము నెట్టులొ సంగ్రహించు నా
యాసముతోడ జీవితము నంతయు బుత్తువు; నీదుచర్య వ్యా
ఖ్యానము లేని యంత్రగతి యౌ; జననంబును బెండ్లి బిడ్డలున్
గ్రాసనివాస; మంత దుదగాంచు జరిత్రము మృత్యుపూర్తిగన్

దినమున కొక్కపూటయిన తిండికి లేక దరిద్రమానవుల్
పనరుచు నుండ నీధనము వాసనకట్టు బిగించికట్టి యే
యనుభవ మొందబోయెదవొ? యందర బీదల వేఁడియూర్పులం
దనరు దవాగ్ని నీబ్రతుకు దగ్ధముసేయదె యొక్కపెట్టునన్?

తేటనీరము పైపెత్తె, దిగెను జిడ్డు
అడుగునకు; నెల్లకాలంబు నటుల నుండ;
ఎంచుమించుల నరిదిద్ద నెప్పుడైన
విశ్వవిప్లవశక్తి యావిర్భవించు.

కాల మెన్నడు నొకరీతి గడవబోదు
తారుమారులు సహజంబు ధరణియందు;
అతిగ మెక్కి యజీర్తిని అడలువాని
మెసవుటకు లేనివా డాక్రమింపవచ్చు.

ఎందరెందరో నరపాలు రేలినారు
మినరు ఫారోహు కనుబొమ్మ మెరయుచుంటి;
సీజరుని బట్టతల నొంటి జేరియుంటి
కైసరులదాయిమీసాల గడలుకొంటి.

నాటినుండియు నేటికి నాకు దెలియ
నట్టి రాజులు రాజ్యంబు లవని లేవు;
అరసినంతకు నొక్కసత్యంబు గలదు
జనుల బాధించు నృపుని రాజ్యంబు గూలు.

ఈ ప్రబోధమెల్ల నితరులకే యని
యనకు, నీకు సైత మన్వయించు;
బరహితోపదేశ పాండిత్య మని యెంతు
వేని, దాన నాకు హాని లేదు.

పది పదునాల్గు వర్షముల పాటు కలంబును ముట్టకే సుఖా
స్పదమును నిర్విచారమగు వ్యర్థపు సోమరి జీవితంబు నీ
కొదవెను; నేనుగూడ మొనయొత్తితి; నిద్దుర మేలుకొమ్ము; నీ
యెద జిగిరించు భావముల కిమ్ము మనోహరరూపసంపదల్.

ఒకవేళం బదునైదువత్సరములన్ యుష్మద్ఘురీపూర మిం
కక యున్నం బదివేలు; గాలిజయలం గంపించు దీపంబుగా
దొకొ జీవాత్మ; యవజ్ఞచేసి యవకాశోత్సాహముల్ కాలహిం
నకు గాల్ చాపితి, వింకనైన గవితాసాంగత్యముం గోరుమా.

పలిత కేశము నన్నిట్లు పలుకరించి
మరణభయము ప్రపర్శించి మందలింప
నిట్టులంటిని నవ్వుచు: "నెంతపెద్ద
వేత్త వైతివె నీబూది పెన్నగలయ!

జనన మొందిన ప్రాణికి జావు నిజము;
చావు చావని భయ పెట్టలేవు నన్ను;
జావకే యుండినన్ శిలాశాశ్వతముగ
వాతముత్రాత లెచ్చట దాగినారు?

మరణము భౌతికంబయిన మారుపు; దానికి జింతయేల? యీ
శ్వర ధనధాన్యభోగవిసరంబుల బంధుల నాలుబిడ్డలం
చిరముగ వీడలేని యొపతీపులు వాంఛలు సందడింప ని
ర్భరమయి తోచు మృత్యుపరిరంభము సత్యమెరుంగకుండుటన్.

ఐన ననురాగసూత్రాల నలవికొలది
లాగినను ద్రెస్సిపోవక సాగుచుండు;
కణ్వునంతటివానికి గరగె మనసు
అత్తవారింటికి గుమారి నంపునపుడు.

బాతు జలమున నీదియు బక్షములకు
అంబుబిందువు లెపుడైన సంటుకొనవు;
కార్యమధ్యస్థుడయ్యు నిష్కామకర్ము
డంటి యంటక యాశల నతకరించు.

నేను మరణింప బోనోయి, మేనె మడియు;
అదియు మొదలంట నాశనమగుట లేదు;
మొదటి యణుయోగమున మార్పులొదవె;
నంతె; కాటిబూడిద సత్తువ గరిక పొచలు.

హిమశిలను నీరు నావిరి యిమిడియుండు
పగిది స్థూలాంగమున సూక్ష్మభాగ ముమరు;
దృశ్యమూర్తి నశింప నదృశ్యమూర్తి
మిగిలియుండును, మననుతో దగిలియుండు.

నాట్యరంగబునం దెర నడుమ దింపి
మరల నెత్తెడునందాక తెరపిరుంద
జరుగు కార్యములన్ని ప్రేక్షకులకంట
బడనియటు మరణోత్తరాశ్వాన మలరు.

‘మరణభయంబు నాకు నణుమాత్రము లేదు; మదీయజీవనం
భరణభయంబె యెక్కు’ డని పల్కెనుఉమ్రఖయాము, దానిలో
బరమయథార్థభావము ప్రపంచితమయ్యె; జగత్సమస్యలం
బురి విడదీయలేక కనుమూసిన నయ్యవి వీడిపోవునే?

ఇష్ట ముండియొ లేకయో యే నియతినొ
చెదరిపడినార మైహికజీవితమున;
పరిసరంబుల కలవాటుపడకయున్న
నిల జనించినఫలము గ్రహింపగలమె?

అన్నమోరామచంద్ర యం చడలువాడు
పరసుఖంబుల జూప సంబరముపడునొ?
ప్రాణికోటుల కన్న మావశ్యకంబు;
గాలిపిడికెళ్ల నెవ్వరి కడుపు నిండు?

పుట్టిపెరిగితి; మొకకొంత పోయె వయసు;
ఈప్రపంచానుభూతి యంతెంతొ కలిగె;
ఎన్నొ మాతాతముత్తాత లెరుగనట్టి
యంత్ర తంత్రము లక్కరయయ్యె నేడు.

ఫోను రేడియో కారు విమానములును
దేశకాలదూరత్వ సంస్థితుల మార్చె;
మున్ను కూపస్థమండూకము లగ నున్న
యఖిలజాతుల భావైక్య మవతరించె.

రామరావణరణము, కౌరవుల పోరు
సర్వనాశకముగ నేడు జరుగుచున్న
రూసుజర్మనుసమర నిర్యాననమున
గడలిలో నీటిబుడగలకరణి దోచు.

ఇట్టి వెన్నెన్నొ యనుభూతు లిలనుగలిగె;
బాల్యముననుండి యలవాటుపడుచువచ్చె;
జచ్చి పరలోకమున గ్రొత్త జన్మమెత్త
నలవరచుకొందు నచటిమర్యాద లిటులె.

పరము సత్యంబె యైనను బరముకొరకు
నిహసుఖంబుల బలియీయ నేల చెపుమ
పరము లేదని ఖయ్యాము పల్కెగాని
అట్టి యవకాశ మే నెన్న డవగణింప.

ఇహపరంబులరెంట గ్రహింపగలుగు
నఖిలసుఖదుఃఖముల నేను అనుభవించి
పుట్టెదను మళ్లి మా మాతృభూమియైన
భారతాఖండమండలభవ్యసీమ.

జాతి ముకుళితభావవిషప్రయుక్తి
స్వార్థపరతంత్రమైయున్న సమయమందు
మరణభీతి దుర్వారమై మల్లడించు;
గర్వ్యదాన్యంబు స్వాభావికముగ బోచు.

ఉపనిషత్సారసందేశ ముజ్జ్వలాసి
కఠినధారాతళత్తళల్ గలసి పారు
సమృతగీతస్రవంతి రూపందుకొన్న
ఆర్యభువి మృత్యుభీతి నింద్యంబుగాదె?

ఇప్పుడప్పుడె ముక్తి నే నిచ్ఛగింప;
ఎన్నికోటుల యేండ్లో యీపృథివి ప్రబలు;
వేయిమార్లైన జన్మింప వీలుపడిన
బ్రతితడవ గోరుకొందు నీ పావనోర్విఁ.

అన్నికోట్ల ప్రజలు బద్ధులై శ్రమింప
నేనుమాత్రము ముక్తి వాంఛింపనేమి?
అవయవంబులు కొన్ని దేహంబునందు
బ్రమద మొందునె మిగతవి బాధపడగ?"

అని పలుకగ విని వెంట్రుక
నను బరిహాసంబుచేసి నవ్వుచు ననియెం:
"గనుగొంటి నీదుకోర్కెలు;
మనుజుడు స్వర్గంబుగోర మానునటోయీ?

యజ్ఞములు చేసి కర్మల నాచరించి
సురపతిని దృప్తిపరచిన సోమయాజు
లెల్ల రంభాదిభోగినీపల్లవాధ
రా పరీరంభ కాంక్షులై రారె దివికి?

తరళకిసాలకల్పకలతాసుమజాలము రాల్చు పుష్పవృష్టిం
బొరలుచు స్వర్ణదీజలజపుంజములం జెరలాడి శీతశీ
కర పరిసేచనంబుగొని కమ్మనితెమ్మెర వేగుపొద్దులన్
నెరసెదు నాకలోకరమణీలజనీశ్రమతాపహారియై.

దురమున గోపుతూపు వెనుదూయుగ బాయగ లాగి వాని గ్రు
మ్మర నరి నేయు బాహుబలమాన్యులుశూరులుయుద్ధభూములన్
మరణము నొంది నిర్జరవిమానములన్ దివి జేరి జారిణీ
పురమున వాడవాడలను బొంచుదు రచ్చరపూవుబోండ్లకై.

గాంగసైకతముల దెరగంటిచెలులు
కాముకులగూడి చరియింత్రు కమలషండ
మండితోత్తుంగవీచిప్రకాండపటలి
శిశిరశీకరమౌక్తికశ్రీలు చల్ల.

అమరవనాంబుజాకరమునందు దిగంబరలైన యప్సరో
రమణులు క్రీడసల్పుచు దరంగములం జెరలాడగన్ సమీ
పమున మెలంగు కాంతు లగపట్టు సరోరుహిణీకదంబ మ
ధ్యమున మొరంగి పుష్పనిచయంబుల గప్పెనరా రభిన్నతన్.

పొలుపుగ బూలు పాలవలపుల్ చిలికించుచు రెమ్మరెమ్మలన్
బలుకొన, నల్లిబిల్లిగొని వల్లిక లల్లులు వెట్టుటన్ రహః
స్థలు లయి, ప్రేయసీప్రణయదాస్యము గోరెడి వల్లభాళికిన్
నెలవులుగా సరోవరమునీట రహించు లతాంతరీపముల్.

అంచబోటి సరస్తీరమందు మంప
మందగమనంబునం బోవు చంద మరసి
యచ్చరనెలంత నడకయొయ్యార మరసి
యుంచు మించుల దేల్పతే కేగు బ్రియుడు.

చల్లవెన్నెల గాయు ప్రశాంతనిశల
బాలతేపలపై నెక్కి పూవుబోండ్లు
కాముకులు తెడ్లువేయ గంగాస్రవంతి
జలవిహార మొనర్తురు చెలువ మొలయ.

ఉంగరాల్దిరిగి లే బంగారునొసలిపై
    దొరలు కస్తూరి ముంగురుల తీరు,
కాటుకచీకటిం గలసి రెట్టించిన
    కడగంటి చూపుల కమ్మదనము,
పరికిణీ వలిపెంబుపయి వెల్లివిరిసెడు
    నొడలిచాయల దేటపడిన సొబగు,
చిగురాకువాతెర యొగబోయు కెంజాయ
    చెక్కుల బ్రతిఫలించిన పసందు

చెలువ మొందొందు వలరాచములికిగాగ
గాముకజిగీషతో రంభ కదలినపుడు
ఒక్కక్షణమైన బరికించియుందువేని
మరల భువి బుట్టు మాటలుమానుకొనవె.

హరిణి, మనోహరి, చంచల
హరిణస్ఫుటనేత్రి, నందనారామమునం
దిరుగుచు బూవులుగోయుచు
మురియుచు హరియించు పటిసిముచ్చులమనముల్.

పలుకుపలుకున దేనియ లొలుకుచుండ
నవ్వునవ్వున మాధురి నివ్వటిల్ల
జూపుచూపున వలరాజు తూపులేయ
గులుకులాడి తిలోత్తమ వలపు జూపు.

జరిపుతాణీపైట జలతారుపావడ
కుచ్చెళ్లు గుబురులై గునిసియాడ,
చెండంటి పరుగెత్తు చిడిముడిపాటులో
నేరపయ్యెద కాపుదారి నడల,

తలవెంట్రుకలు వీడి యెలమేటి తెరలట్లు
తరగలై గాలిలో దెరలుచుండ,
చిరుచెమ్మటలు ముత్తెసరులఁపోలిక చెక్కు
టద్దంబులకు వింత యంద మొసగ,

కాముకుల గుండెనే చెండుగా నొనర్చి
యాడుచున్నయా యూర్వశి యనునిమేష
భిన్నభిన్నాంగభంగుల జెన్నుచూపి
కొల్లగొను నెట్టిసంయమియుల్లమైన.

శాపానుగ్రహశక్తుని
కోపోద్దీపిత మనస్కు ఘోరసమాధి
వ్యాపృతు విశ్వామిత్రుని
లోపరుచుకొనెఁ క్షణంబులో మేనకయున్.

ఎర్రగుట్టిన గాలంబు నేసి చేప
లాగు రీతి ఘృతాచి విలాసవీచి
ఎర్రవాతెరతరితీపుటెరను జూపి
యనువృకాండ్రు యొడందల నపహరించు.

గోచి బిగియించి తపసులై కూరుచుండి
పవన పర్ణాంబు భక్షులై బ్రతుకు మునులె
యచ్చరల మోహవాగురలందు జిక్కి
కలుచవారక నిర్ముక్తి గాంచినారె?

నీవన నెంత, నాకరమణీమణి యొక్కతె యోరచూపులం
జెవిరితో గపోలముల జిట్టకముల్ పచరించి నొక్కమో
హావిలమై హృదంతరము, అంగము కాకరకాయచందమై
చేవ ధొలంగి వే పయటచెంగును బట్టవె? రంగు చూపవే?

అమృతము పానముసేయుట
అమరులకున్ క్షుత్పిపాస లడగు నతంబుం
గమనీయభోగ మొదవును;
కుమిలి జరామరణబాధ గుందరు వారుణ్.

అరు ఋతుదశ లేకమై యలరుచుండు;
రేలు కలనాళ్లు వెన్నెల పాలు చిలుకు;
దుఃఖ మన మందుకేనియు దొరకదచట;
అంతరము లేని ప్రణయసౌఖ్యంబు లొదవు".

అని యేమేమో వర్ణిం
పను గుటకలు మ్రింగుచున్న పండిన నెరకం
గనియుంటి: ''నీవు పూపం
చిన యాజీవితము నాకు జీపరగొలిపెఞ్.

ము_క్తివాంఛింతుగాని యామొగముమొత్తు
అమరపురి జేతికర్రతోనైన నంట;
వలపు పస్తులు, కడుపుకొందలము గన్న
చెనటి కవిగాడు వాని సృజించియుండు.

ఆ కవికి వివేకింప లోకానుభవము
లేక యుంట యథార్థమౌ; లేకయున్న
ఏకతానంబునఞ్ మార్పులేవి లేని
యుట్టి కొరగానిబ్రతుకున కాసపడునె?

దుఃఖముండక సౌఖ్యంబు దోచుటెట్లు?
కాంతి యెటు లూహ్య మౌను చీకటులులేక?
తారతమ్యము కనుగొన దరమె మనకు
దుడకు సరిపోల్చ రెండువస్తువులు లేక?

ప లి త కే శ ము

భూపతుల కోశములు కొల్లపోవ ధనము
గాంచి, మేకల జంపి యజ్ఞము లొనర్చి
నేయి త్రాపక పంటపాత్సేయు టెల్ల
దండులంజెల పడుకల బంటుకొనెనె?

యుద్ధమున జచ్చి వచ్చిన యోధు లచట
గత్తి డాలు శవాలుతో గంటుమెరసి
వేల్పు చెలులిండ్లు ముట్టడివేయ, వృద్ధ
సోమయాజుల కవకాశ మేమి యుండు?

హూసుజర్మనుదురమున గోనయాక
శత్రుసోల్దారి నెక్కని నెరుగబోము;
అచట గోటానుకోట్లుగా నంతరించి
స్వర్గమునకు వచ్చెదరొ యచ్చరలకొరకు?

నెలలకాలము రణభూమి నిలచి యుండి.
ఆడుమోమును గలనైన నరయనట్టి
మొరకసోల్దారిమూక నాముద్దుబోడు
లారుగురు ఎంత యెంతని యరసికొంద్రదు?

అలరులపుప్పొడిం బొరలి యల్లన గమ్మని తావు లీనుచుꣳ
మెలగెడు గాంగశీకరసమీరము వారి నిశాపరిశ్రమల్
పొలియ జరించు నంటి; వికబోటుల తాపము దీర్ప గాద్రవే
యు లయకరుండు రెక్కల నహర్నిశముం గదలింప రావలెꣳ.

భరములై తోచు నిట్టియుపద్రవముల
దెచ్చిపెట్టిన హిట్లరు దిట్టిపోసి
పడుక తప్పించుకొనెడు నుపాయములను
అరయుచుందురుపో వేల్పులటతివ లిపుడు.

అమరపురీవిహారముల నచ్చటి తోటల నాటపాటలꣳ
రమణుల యందచందముల రమ్యములౌ జలజాకరంబులꣳ
విమల వియర్ఝురీ చలిత వీచుల, సైకతవీథులꣳ మనో
జ్ఞముగ వచించినాడ; వవి కంటివె క్రొత్తలె భూతలంబునꣳ?

పుడమిపయి సౌఖ్యములులేని పూర్వకాల
మందు సృజియింపబడియె సురాలయంబు;
దాని నేటి ప్రపంచంబుతోన బోల్ప
బ్రాబడినరీతి గన్పట్టు బ్రభదొలంగి.

నీవు నోరూరునట్లు వర్ణించినట్టి
వాసవపురీసుఖంబు మ్రవాసుబీచి
యినుకపరవుల బన్నుంత నెదవొరంగు
హాయికంటెను గమనీయమగునె చెప్పుమ.

కరము విశాలమై మెరుగు గారెడు తారుపథంబు క్రేవలం
దరువులు, పూలుపూచిన లతావలయంబులు, తోటమాలి క
త్తెర మెదలించునేర్పుమెయి దీర్చిన పూవులచెట్ల రూపముల్
పరగును దర్శనీయముగ బ్రక్క విహారము సేయువారికిన్.

కురులను దువ్వి యల్లికల క్రొవ్వెదచుట్ట రచించి, పూవులం
దురిమి, మొగంబునన్ వలచు ధూళులనద్ది, హిమం బలంది, చం
దురతిలకంబు దిద్దికొని, తొంగలి రెప్పల యోర గాటుకం
బరిమి, కరాచిచీరలపనం దొలయం జరియింత్రుకోమలుల్.

హరువుగ బాహుమూలముల కవ్వల నంతముపొందు 'బ్లౌజు' త
త్పరిసర మోహనప్రకృతి దాపక చూప, నిగారిపైటచెం
గరవిరి చన్నుచట్ట నగమందున నెక్కొని పిన్ను బాధతో
దెరలకయుండ బూటునడ తీరున వత్తురు కొంద రంగనల్

జలజకర్ణిక జుట్టు కింజల్కము లటు
వెనుక జుంజురువెంట్రుకల్ గునిసియాడ
ఆడుమగతనంబులు నేకమైన పడుచు
వెడలు దెరచాపలెత్తిన పడవవోలె.

ఛాంకృతులతోడ మోటార్లు వచ్చి నిలువ
సొగసునరకులు బీచికి దిగుమతియగు;
ముసలిమగని రక్షణము వెక్కసముగొలుప
ఓర విడివడి మున్నేగు యువతి యొకతె.

అరుణుడు పశ్చిమాద్రిశిఖరాంతరుడైన రథాంగయుగ్మముల్
విరహమునం బరస్పరము వేచుచు రోసెడిభంగి బ్రేయసుల్
తిరుగుచు గుర్తుపట్టుల బదేపదిచూచి నెలంత రాని జా
డెరుగక దారిబోవు పెరయింతుల జూతురు కాంతకోసమై.

మృగల వరియించు చదువరి మగువలకును
యువతులం గోరు విద్యార్థి యువకులకును
వలపు పందేరములు పంచు తలపుతోడ
రతిమగండు విహరించు మద్రాసుబీచి.

అలి రెల్ల్రప్రాయపుంగొమెరె లాప్తుల పొంతల బీచి కాఫిహో
టలి నుపవిష్టులై తినుబెడంగుతెరం గరకంట జూచి క
ప్పుల నెలకొన్న కాఫి యల పూవులవిల్తుని మావిగుత్తులన్
జలజల నుట్టు తేనియల జా లని క్రోలుదు రచ్చటన్ యువల్

మినమినలాడు వర్ణముల మీనము లా జలజంతుశాల గూ
ర్చిన పెనుగాజుకొప్పెరల జెన్నొలయం జరియింప, దమ్మిగాం
చ సచటి కేగినట్టి యెలనాగల చీరల వర్ణసంపదల్
తనువుల బింబితం బయి ప్రతారణచేసె ననంగ సొంపిలున్.

కాలేజివిడుదల గాంచుటే తడవుగా
నలవోక నరుగు విద్యార్థితుటుము,

పగలెల్ల లేఖినీ బాంధవ్యమున బుచ్చి
యూరడవచ్చు నుద్యోగిజనము,

అలుబిడ్డలకు దోడయి రేడియో విన
నల్లన నేగు గృహస్థుగణము,

పట్నంబు వచ్చిన పనులెల్ల ముగిసిన
హాయిగా దిరుగు పరాయిజనము,

కదలితరగల తుంపురుతడిని మోచి
మేన జందన మలదు తెమ్మెరలు వీవ
చిగురుటినుకల బన్నుండి సాగియుచుండ
అమరలోకసుఖంబేల యానపడఁగ?

గాలికిం జెలరేగి లోలమై కెరటాలు
తుంపురుముత్యాలు తొలకరింప,
దెరచాప లెత్తిన తేపలు రాయంచ
లంతలై యలల ద్రుళ్లింతలాడ,
సంజకెంజాయలు జంపుగా బింబించి
రుధిరాబ్ధి గగనసారూప్య మంద,
దెలుపారి తూర్పు మిన్నులువడ్డపట్టున
శీతాంశుబింబంబు జేవురింప,

పగటి షరునన మెలమెల్ల బిగివి నడల
జల్లవెన్నెల తెల్లెడ నల్లుకొనగ
నవ్వరనవాద పరివర్తనంబు గాంచి
టీచి మోహనదృశ్యమై గోచరించు.

చంద్రబింబమునుండి యీ జలధితటము
వరకు వజ్రాలరస్తాను పరిచి రనగ
భంగముల బండువెన్నెల ప్రతిఫలింప
గడలి కొక క్రొత్తయందంబు గడలుకొనును.

తారకల తోరణంబులు బారుదీర్చి
దారి కిరువంకలం గట్టినారొ యనగ,
జారువిద్యుత్ప్రదీపకాస్తంభరాజి
కృత్రిమసుధాంశుకాంతి రహింపజేయు.

ధరపయి నూత్న నాగరకతావిభవంబులు యంత్రసృష్టి య
బ్బురముగ వృద్ధిచెంద, నెటుపుట్టెనొ యట్టులె స్వర్గ ముండెఁ న
త్వరముగ దానిలో నభినవంబగు మార్పులు సేయకున్న నా
క రమ ధరామనోహరతకంటె గృశించు గ్రమక్రమంబుగన్."

"ఇన్ని డంబాలు గొట్టితి వింతసేపు
జర మృతిని బాపు నమృతసరంపుటూట
కల్పతరువు చింతామణి గలదె మీకు?"
అనుచు వెంట్రుక ప్రశ్నింప, నంటి నేను.

కడలితరగల తుంపురుతడిని మోచి
మేన జందన మలదు తెమ్మెరలు వీవ
చిగురుటినుకల బన్నుండి సొగియుచుండ
అమరలోకసుఖంబేల యాసపడగ?

గాలికిం జెలరేగి లోలమై కెరటాలు
తుంపురుముత్యాలు తొలకరింప,
దెరచాప లెత్తిన తేపలు రాయంచ
లంతలై యలల ద్రుళ్లింతలాడ,
సంజకెంజాయలు జంపుగా బింబించి
రుధిరాబ్ధి గగనసారూప్య మంద,
దెలుపారి తూర్పు మిన్నులువడ్డపట్టున
శీతాంశుబింబంబు జేవురింప,

పగటి వరుసన మెలమెల్ల బిగివి సడల
జల్లవెన్నెల లెల్లెడ నల్లుకొనగ
నవ్యరసవాద పరివర్తనంబు గాంచి
బీచి మోహనదృశ్యమై గోచరించు.

చంద్రబింబమునుండి యీ జలధితటము
వరకు వజ్రాలరస్తాను పరిచి రనగ
భంగముల బండువెన్నెల ప్రతిఫలింప
గడలి కొక క్రొత్తయందంబు గడలుకొనును.

తారకల తోరణంబులు బారుదీర్చి
దారి కిరువంకలం గట్టినారొ యనగ,
చారువిద్యుత్ప్రదీపకాస్తంభరాజి
కృత్రిమసుధాంశుకాంతి రహింపజేయు.

ధరపయి నూత్న నాగరకతావిభవంబులు యంత్రసృష్టి య
బ్బురముగ వృద్ధిచెంద, నెటుపుట్టెనొ యట్టులె స్వర్గ ముండె; న
త్వరముగ దానిలో నభినవంబగు మార్పులు సేయకున్న నా
క రమ ధరామనోహరతకంటె గృశించు గ్రమక్రమంబుగన్."

"ఇన్ని డంబాలు గొట్టితి వింతసేపు
జర మృతిని బాపు నమృతసరంపుటూట
కల్పతరువు చింతామణి గలదె మీకు?"
అనుచు వెంట్రుక ప్రశ్నింప, నంటి నేను.

"అప్పుడొక్క విశ్వామిత్రు డవనియందు
సృష్టికిం బ్రతిసృష్టిరచించెనంట ;
నేడు జరుగు గృత్రిమసృష్టి నేర్పుమెయిని
సకలదేశ రసాయనశాలలందు.

శాస్త్రవిజ్ఞాన మద్భుతసరణి బెరుగ
మానవు డొనర్పలేని దేదేని గలదె ?
మచ్చుక్రోవుల జీవాణుమార్గ మరసి
చేతనము గొన్ని యేండ్ల సృజింపగలరు.

స్వర్గము నధఃకరించి మీచౌటినేల
జుక్కలంటగ బైకెత్త జోద్యమయ్యె ;
వాక మొల్లవయేని యానరక మొకటె
మిగిలియుండు ; నదే నీకు తగినతావు.

జ్ఞప్తి చేసితి వన్నట్లె సమయమునకు,
వాంఛ గలదోసి నాకును ; స్వర్గమందు
నిష్క్రియాజీవితముకంటె నిరయమందు
సత్యమార్గ ప్రచార సంసక్తి మేలు.

ఇచటి పల్లెరుగాయలు, నిచటినూనె
యిచటి మొనళులు పాములు వృశ్చికములు
ఎప్పు డెట్టుల నచ్చోటి కేగె నన్న
విషయపరిశీలనము చేయ వేఁడ్కగలదు.

అదియే కాదు, మహాకఠోరతరశిక్షాఖిలదౌష్ట్యంబునం
జుదుమై కష్టములొందు నానరకవాసుల్ స్వప్నబంధంబులం
జిదుమఁ లేక నిరాశులై యమభటోత్సేకంబు సైరించి యా
పదలం బొందెడువార లాత్మబలవిస్ఫారంబు నిద్రించుటఁ.

మధ్యయుగ నిరంకుశచోర మండలేశ
వికృత శిక్షాస్మృతిప్రతిబింబ మైన
నరక రాజ్యంబు, ప్రజలు విజ్ఞానకాంతి
బడయువరకు బునాదులు సడలకుండు

ఆత్మకృత మోహనంబున నంధు లగుచు
దరళ పౌరాణికాశయతంతుజాల
జాలమున జిక్కి వెలువడు వీలులేక
పసిడికాయను బురుగట్లు పట్టువడిరి.

నరకమున కేగి యచటి మానవుల కొక్క
చిరరహస్యంబు జెప్పిన, జిదుగుబొదల
నిప్పు పడి నాలుకలు చాపి నెరయునట్లు
ఒక్క క్షణమున విప్లవం బుద్భవించు.

కాలుడను భీకరాకృతి కల్పితంబు;
భావమాతృక, మదిగాలి ప్రతిమసుమ్ము;
పిట్టల నదల్ప జేలలో బెట్టినట్టి
గడ్డిబొమ్మకు మనుజులు కలగనేల?

కాల మనుమాట కొకరూపు కట్టిపెట్టె
వైదిక కవీశు; డది యెంతొ వండయయ్యె;
మరి పురాణయుగంబున మల్ల డించి
సర్వభీకరు డయ్యె బ్రబన్న ముఖుడు."

అని విని వెంట్రుక యిట్లనె:
"విన నయ్యెను వెర్రిమొర్రి వేదాంతంబుల్;
మనుజులకు నిటు వచించిన
మనమున విప్లవము రాక మానునె చెపుమా.

స్వర్గనరకంబు లొక్కట బాడుపడిన
దానధర్మము సేయు నుత్సాహ ముడుగు ;
ప్రజలలో బాపభీతి యభావమైన
న్యాయసత్యంబులకు నాశ్రయంబు తొలగు.

అదిగొ బూచి నిద్రింపరో రన్న యనుచు
జనని చిచ్చిగొట్టిన బిడ్డ కనుమొగుడ్చు ;
ఊగ తెలిసి పెద్ద పెరుగ వా డుదరిపడునె ?
చంటిపాపల వెరపులు శాశ్వతములె ?

ప్రజల భయపెట్టి కపటతంత్రములచేత
బసుల బోలెడుపగిది నిర్బంధధర్మ
దాస్యమున ద్రోయుకంటె సత్యంబు తెలిపి
స్వేచ్ఛతో ధర్మమొనరింపజేయు మేలు. ”

నాపలుకులు విని వేంకట్రుక
రాపాడ కనిష్టమైన రాజీపడియెన్ ;
“ ఈ పెడచారుల నోరులకు
నీ పుణ్యము, తెలుపబోకు నిష్ఠుర మొదవున్. ”

అని వచించెడునంతలో నతివ వచ్చి
" అరరె ! యిదియేమి యింకను బురుసుబెట్టి
గడ్డమును దుద్దుచున్నారు గంటయైన ;
దెల్లగాగిన వేన్నీళ్లు చల్లపడియె.

గొరుగుకొనవలయు విషయము
మరచితి ; రన్నట్లె మీకు మతిభ్రమియించుఁగా ;
విరమించి పగటికలలను
గొరుగుకొనుండయ్యమీకు గోటినమస్సుల్. "

బరబర జంకక గొంకక
పరివాపనముం బొనర్చి పదపద మంటిం ;
జిరునవ్వు నవ్వె యింతటి
త్వరయా యని యెత్తిపొడిచె దరుణియు నన్నుఁగా.

[భారతిలో ప్రకటితము 1942.]

కపి - రపి

కను లటు లెత్తి నే గిటికికమ్ముల నందుల జూడ, దూప్పకొం
డను నవమోహనాంబుధ పటంబులపై లిఖియించికొన్న నూ
తనజలవర్ణచిత్రముల దర్శనశాల నమర్చి, చూడరం
డనుచు రసజ్ఞులం బిలుచు నర్కుడు రమ్యపికార్పటీ మిషన్.

కరుణాపాత్రుడ వీవు భాస్కరుడ, యొక్కండుం బ్రదీయార్ద్ర క
ర్బుర వర్ణాంకిత చిత్రశిల్పముల సొంపున్ నిల్పి వీక్షింప ; దం
బరమార్గంబున గ్రుంకు మెట్టపయికిన్ మార్పించు నీశాల ; న
గ్గిరి నేయకుడొ యేవరూధినియొ కాంక్షించుం గళాస్పృష్టలన్.

అనుదినముం బ్రదోషసమయంబున బ్రొద్దున వేయిచేతులం
బనిగొని వర్ణవర్తికలు వ్యర్థముగా క్షణభిన్నరూప క
ల్పనల నలౌకికాకృతుల బంకజమిత్ర, యయాచితంబుగం
బొనరిచి నీ యపూర్వకళపోడిమి జుల్కనసేయ పాడియే ?

అడుగకమున్న, లభ్యమగునద్ది యమూల్యమె యయ్యు దానినిం
బొడగనినన్ నిరాదరము పుట్టక తప్పదు ; చిత్రశాల పె
న్నడిగొనునాళ్ల మూయుము ; గనంబడు నక్కర, లేనివాడు ; ని
మ్మడియగు బ్రేమయున్ విరహమధ్యమయేని స్వభావసిద్ధమై.

అని పచరింప నేను, రుచిరారుణమూర్తి పసిండి క్రాగుమూ
నసు బురణింప వేళల లసన్మృదుహాసముతోడ బల్కె నో
మనుజుడ, స్వార్థతత్పరుల మానస మెప్పుడు లాభకాంక్షతో
బెనగొను ; త్యాగజీవనము విస్మృతమయ్యె ధరాతలంబునన్.

మనుజున కింత గర్వ ! మొక మర్త్యుడ వీవు ; అనంతసృష్టి ని
మనుగడ నీవు నెంత ? అణుమాత్రము బోల ; నమేయతారకా
గణభరితాంబరంబున కఖండ జగత్తున నేను చక్రవ
ర్తిని ; గ్రహముల్ నిరంతర పరిభ్రమణంబున నన్ను గొల్చెడున్.

నేను లేకున్న భువన మంధీకృతంబు ;
చేతన ప్రపంచమునకు జేటుమూడు ;
చంద్రుడాది గ్రహంబులు సరణిదప్పు ;
ఇరుసువిరిగిన బండినా నొరగు జగతి.

ఈయనంతసృష్టికి మోద మెసగజేయ
వ్రాయుచున్నాడ నాలేఖ్యపటము లెపుడు ;
కౌతుకముగూర్చు నిష్కామకర్మ నాది ;
అట్టి నాకు నీ కనికర మవసరంబె ?

చీకటిరేయి గొండపయి జేరి యొకంత వగణ్యతారకా
నీకము వ్రేలు శాంతమగు నింగిని జూడుము, నిన్ను జూచుకొ
మ్మోకవి, నీ యణుత్వ మటు నూహకు దట్టు ; ననంతరంబు గ
ర్వాకులచిత్తవృత్తి కిసుమంతయు గారణ ముండ దెన్నఁడున్.

నీటిపురువులు చేపలు నిఖిలజలచ
రంబులును జెట్టుచేమలు ప్రబలఖేచ
రములు మృగములు సృష్టియై ప్రాతవడిన
పిదప మనుజుండు పొడసూపె బృథ్వియందు.

జలజహితుండు ఈగతి బ్రసంగవశంబున బల్కె గోపసం
జ్వలనము రేగి మానవయశంబె తృణీకృతమైనయట్లు లో
దలచి యిటంటి : నీకు నిది ధర్మమె మా నరజాతియున్నతిన్
మలినపడంగ దూరెదవు : మానవు డాద్యుడు గాడె జీవులన్.

తిరుపతికొండ నెక్కి పురిదిక్కున జూచిన గ్రింది గుళ్లు గో
పురములు బొమ్మరిండ్లటు లపూర్వనవాకృతి దోచు ; మింటిపై
నిరతము సంచరించుటను నీ కగపటు హిమాలయం బిలం
బరిచిన మల్లుదుప్పటముభంగి ; మనుష్యుల మాట చెప్పనా !

సత్యమొ, గ్రహనక్షత్రచక్రమునకు
అక్షదండంబ వౌట యోయరుణకిరణ ;
అయిననుం గాలిచెండంత యగ్నిగోళ
మటుల గన్పింతు నీవు మాయకులకును.

కేతుగ్రస్తుడ వౌదువు ;
పాతరలాడెదవు మింట బరతంత్రుడవై ;
నీతున రజుకుం జిక్కెదు ;
యాతాయాతశ్రమార్తి నడలెద వెపుడుక్.

గురిగింజసామెతయ్యేను
నరసృష్టినిగూర్చి నీవు నాకు వచింపక్;
నరి ! శిల్పి వగుటకంటెను
చరితాధ్యాపకుడ వౌట చక్కగ నుండుక్.

మనసున కజీర్తి హెచ్చిన దినమునందు
వెర్రికలల చిత్రంబుల వేయు దొర !
నీకును రవీంద్రసత్కవి నేర్పినాడొ ?
లేక నేర్చినొ నీ చిత్రలేఖనంబు ?

నా పలుకులు విని సూర్యుడు
కోపము రానీక లోన గొందలపడకే,
పాపము! కుర్రడు నజ్ఞుడు
తాపమునకు దగడటన్న తలపు దొలంకన్.

ముసిముసినవ్వు దొంతరలు మోమున, గన్నుల నెల్లిదంబునుం
గనిమనగంగ నాపయి నొకానొక హేయపు జూపువైచి, మా
నినుల నమస్తతత్త్వమును నీ వలనం గనుగొంటి నోయి, వె
క్కసమును బ్రీతి మెప్పు నుడికారము నింపుయు మారు, గాలికిన్.

క్షణమునకుమున్ను నా శిల్పకౌశలంబు
పొగడి మెచ్చితి వింతలో దెగడు టేల?
యూషభక్తులు సత్యంబు ముట్టలేరు
మనసు ఊసరవిల్లి మీ మానవులకు.

సన్ను వేపింపదలచెనో, కన్నుగుట్టి
వేడ్క చూడంగ వలచెనో వైరితరణి
కొరివికట్టెను ఎదలోన గులికినట్లు
హత్యసేయంగ బోయినయట్లు పలికె.

కట్టకడసృష్టి నరు డన్న గనలనేల ?
యింక నొక సత్యసూక్తిని ఎరుగుమోయి,
వేనవేలేండ్లక్రిందట విపినచరము
లైన కోతుల సంతతి యవని జనము.

శీతవాతోష్ణములు మార్పుచెందు కతన
బ్రకృతి సర్వంబు కాలానుబద్ధసరణి
మనము కనరానియటు రూపుమారుచుండు ;
అట్టి పరిణామఫలమె నీయట్టి నరుడు.

తలుపుగుబ్బకు మోచేయి తట్టుకొనగ
గనులు పచ్చగ బోయెడి కరణి దోప
పిడు గడిచినట్టు లీ మాట వినినయంత
గొంతసేపు నిశ్చేష్టత గూరుచుంటి.

మతి యొకయింత తెప్పిరిలి మాంద్యమువాయ, నెడంద యగ్నిప
ర్వతశిఖరంబునా బొగలువారుచు మంటలుగ్రక్క, సూర్యుడుౘ
వెత యిసుమంతలేక నను వింతగ జూచి హసింప, బెట్టురోల్
బ్రుతిశిఖిపైన జారినటు రోషము తాపము మల్లడింపగౘ.

ఇను డనియును ఘనుడనియును
దినమణి యని సర్వసాక్షి దేవుండని నా
మనమున దలపక మానవ
ఘనతన్ నిలబెట్ట బలుకగడగితి నిటులన్.

గౌరవ మిచ్చి పుచ్చుకొనగావలెగాని యదెంత మీకు మా
వారు ఋణస్థులైన నొకపాటి ప్రియంబును జూప కిట్టి స్వ
త్కారము లాడి మాయశము గార్కొనజేయుదె? తిన్నయింటి కం
గారముగొల్పు నీచుతవు; గాముల రే డెటు లైతొ వింతయౌ.

నీకుశలంబు పెంపొందవ నిత్యము సంజ ద్వివర్ణపూరుషుల్
ప్రాకటభక్తి మ్రొక్కెదరు; భవ్యుడ వంచును విష్ణువంచు న
త్యాకృతి వంచు వేదబుధు లంచితరీతి నుతించుటెల్ల ని
న్నాకమలాప్త! దాని కివి యౌనె కృతజ్ఞతచూపు మార్గముల్,

బురదంబడ్డ చిరత్నరత్నమునకుం బోబోదు మూల్యంబు; ని
ష్కారుణావృత్తిసమస్తమానవమహాసంఘంబు దూషించినం
దరుగంబోదు తదీయగౌరవము; నీదౌష్ట్యంబు లోకంబునన్
స్థిరమౌకంటె మరేమి లాభములు సిద్ధించున్ మృషావాఙ్నిధీ?

నిన్నును నన్నును లోకము
లన్నియు సృజియించినట్టి యంబుజనాభుం
డిన్నరరూపము నొందిన
దన్నయె నీ కెరుకపడని సంగతి దోచున్.

ధర్మ మడుగంటి దుర్నీతి దౌష్ట్య మొకట
గలసి లోకంబు పాపపంకిలము గాగ
ధర్మసంస్థాపనార్థంబు దైవశక్తి
మానవాకృతి గైకొను మాట వినవె?

తన రూపమునకు బ్రతికృతి
యన మనుజుని సృష్టిచేసె నాదిమదేవుం
డని యెంతు; బ్రాణికోటుల
మనుజుడు మేదోవిశేషమాన్యుడు గాడె?

బుద్ధుడును క్రీస్తు మహమదు మొదలుగాగ
నెంద రాచార్యులో జన్మమంది రిలను
అట్టి మహనీయు లందరు నధమమైన
కోతిసంతతి యని చెప్ప గొంకు లేదె?

మునుపటినుండి మానవసమూహము గాంచిన యున్నతస్థితుల్
పొనరిచినట్టి కార్యము లపూర్వమనోబలసిద్ధులుం, జీవం
తనమగు దేశనాగరికతల్ బహుశాస్త్రసమార్జనంబు జె
ప్పిన బదియేండ్లు పట్టు; బృథివిం గల దంతయు జెప్ప సాధ్యమే ?

వీనికి మూలకారకులు విశ్రుతబుద్ధివివేకపూర్ణవి
ద్యానిలయుల్ సమర్థులు సువారగుణాఢ్యులు పూజ్యులైన మా
మానవులేగదా, తెలివిమాలి వచించితి వింతసేపు నో
భానుడ, చాలుచాలు, నిక బల్కకు మేల వృథాప్రయాసముల్?

అన విని భాస్కరుండు మదియందు గలంగక నిండుకుండనా
దొనకక యెత్తిపోటులకు దుందుడు కొందక కన్నబిడ్డ వా
కొను పలుకుల్ సహించు జనకుండటు మన్ననచేసి పల్కె నో
మనుజకుమార, సంక్షుభితమానస మారయులేదు సత్యమున్.

అన, సూర్యుని శాంతంబున
కును నా మిడిమిట్టి పాటుకును లో సిగ్గుం
గొని వెరగుచెంది శాంతిలి
వినయము యత్నమున గాంచి వింటిని దుదకున్.

తాతకు దగ్గులు నేర్పెడు
రీతిగ భూలోకచరిత ప్రేలితివరరే!
మీ తాతాతండ్రుల క
జ్ఞాతము లౌ విషయముల ప్రసక్తియొనర్తున్.

ధరణి ముప్పదివేల వత్సరములపుడు
వచలె మనుజు డాటవికజీవనము మొదల;
నాటినుండియు నేటికి నాగరికత
లెన్ని, రాజ్యంబు లెన్ని మోసెత్తి నమసె!

అదియె యొక గొప్పగా జెప్పనేలనీవు
బిందు వంతౌను విశ్వజీవితపయోధి;
వృత్తమును నాదు పుట్టుపూర్వోత్తరముల
వయసు విన్న నీ వాశ్చర్యపడుదు వేమొ.

కూపస్థంబగు మండుకంబునకు దిక్కూలంకషాంభోధివే
లాపర్యంత జలావకాశమును దెల్పన్ దుర్లభం బౌను; న
ట్లాపద్మ ప్రభవాండసంచరణ నిత్యానిత్య యాదృచ్ఛిక
వ్యాపారంబు లెరుంగనీకు దరమే పల్మారు బోధించినన్?

అరయన్ నీకు స్వదేశ, మంత బరదేశానీక, మాపైని సా
గరవేలావలయాకృతోర్విని గనంగావచ్చు; నాదృష్టి దు
స్తరవేధోండకటాహమంతటను సంసర్పించు; నట్లౌట ని
ద్ధరకున్ దృష్టుల జీవితంబుల విభేదంబుల్ నిరంతంబులౌ.

నావయ సెంతో తెలియునె?
నా విని, తల యడ్డమూప, నవ్వెను రవియున్
మీవయసు దెల్పి యవ్వల
జీవితముంగూడ నాకు జెప్పుడ యనినన్.

చెప్ప దేలికయయ్యె నీచిత్రగాథ
విన్నవారలు నమ్ముట యున్న వింత;
కాని, సర్వంబు జరిగిన కథయె దప్ప
అవగింజంత యతుఁకియైన లేదు.

ఎపుడు పుట్టితివో గాని యెరుగజాల
మూడువందలకోటుల యేడులపుడు
ఊగదెలిసె నన్ను జ్ఞాపక మున్న; దింత
బ్రతుకవచ్చు ద్విశతకోటివత్సరములు.

మున్ను నీ వంత పొగడిన భూతధాత్రి
పుట్టినాకన్నులెదుటనే పూర్వమందు;
ఎవతెయో యను సందేహ మేల నీకు?
కంఠలో గంత నా నయగారిపుత్రి;

సుడిగాలి యొక్క పెట్టున
పడినన్నొక యన్యలోకవాసుల నడుమం
బడ రువ్వినట్టులయి నా
యొడలెల్లను గంపమొంది యూప్పుచునుంటిన్

తెరగన్నులు తెరనేరును
విరవిర తడియూరు నాల్క వెరగుమనంబై,
వెరపుగొని పూర్వధైర్యము
తరుగన్ వినయంబులోన దందడిగొనగన్.

జలజాతాప్తుని భక్తినమ్రమగు వీక్షామాల సేవించి యం
జలిబద్ధుండనుగా వచించితిని: ఓ స్వామీ, జగత్సాక్షి, చం
చలచిత్తంబున బ్రేలుచుండిన ననున్ సంభ్రాంతు మన్నించి నా
కలుషంబున్ హరియింపుమంచు గరుణంగాంక్షించి ప్రార్థించితిన్.

అజ్ఞానతిమిరనష్ట
ప్రజ్ఞుడవై యల దివాంధభావంబున మీ
విజ్ఞానరొచిరుదయ మ
వజ్ఞత నరికట్టి హాస్యపాత్రుడ నైతిన్.

అని నే నీవిధి విన్నవింప గరుణాహాసంబు నెమ్మోమునం
దొనకన్, నీ వెపుడైన నామతము పొందుం బాడియుంగందు వం
చనుకొందుం, దడవేల, నాచరిత నెయ్యంబార వర్ణించెదన్
వినవోయీ, యని చెప్పసాగె హృదయావిర్భూత చిత్రంబుగన్.

జనకజనయిత్రి భావముల్ నమత గలసి
యర్ధనారీశ్వరం బైన యాదిశక్తి
ప్రకృతి పురుషసమ్మేళన భవ్యమూర్తి
విశ్వజనని వర్ధిల్లు దుర్వీక్ష్యకాంతి.

ఆ మహామాత యగ్నిగోళాండములను
పెట్టె, నం దొక్కటొకటియు బ్రదిలి భాను
బింబములు పుట్టి యాకాశవీధి కెగసె;
అనుజు లందరలో నేన యల్పతనుడ.

అన్నల నొక్కడొక్కడు మహాప్ఫుతశక్తిసమున్నతాత్ముడై
మిన్నున సర్వసంపదల మీరుచు రాజ్యములేల, నీవు ఈ
తెన్నున బొల్లుగింజవయి దేనికి నెక్కకయుండ గాంచి నా
కన్నులు కాయగాచె గొడుకాయని తల్లి నడించు మాటికిన్.

అది యటులుండ, నాయొడలియందు వికారపు నల్లమచ్చలుం
బొదలిన జూచి "యమ్మకడుపుం జెడబుట్టినవాడవంచు" న
న్నదవదపెట్టి కాలొడిసి యంతనె గిర్రని త్రిప్పిత్రిప్పియుం
జదలున బైకిబో విసరె జండసమీరము రేగి చుట్టగన్.

ఆదుర్వారమహాగ్రదిక్ప్రళయవాతాలోల కాదంబినీ
ప్రాదుర్భూత తమఃపరంపర దిశాభాగంబులంగప్పె; న
ల్కాదండంబులు బాణవేగమున రాలంజొచ్చె; నక్షత్ర ధూ
ళీ దిగ్భ్రాంతి చెలంగె; నింగి రొదగొల్పెం గ్రిందుమీదైనటుల్.

మననాతీత మనోజవంబున నభోమార్గంబునం బోవుచో
మును నం దాకిన తారకల్ పగిలి దుమ్ముం ధూళిగా రేగి నా
వెనువెంటం బరతెంచ, జాడవడియెన్ విన్వీధి న్స్వర్గంగ మ
త్తనునంతాపము వాప శీతజలపాతంబై సమీపించెనాన్.

అప్పటి నామనేనుభవ మద్భుత మేమని చెప్పవచ్చు! నే
నుప్పర మేగునప్పుడు నుడూత్కర మెయ్యన గ్రిందజారున
ట్లొప్పెను; బోవబోవ బయి సోరల గ్రింద నమేయగోళముల్
గప్పిన యంతరాళము వికస్వరమై కనువిందొనర్చెడుఁ.

వారణము వారిమగ్న కుంభస్థలంబు
నెత్త, వలయుంబు క్రమవృద్ధి నొత్తినటుల
బైకి జనుచుండ, మిన్నులు వడ్డచోటి
పరిధి, వామనరూపంబుపగిది నెదిగె.

పుష్కలావర్తకంబులు పొదలినట్లు
తారకాధూళి మొత్తమై తనర, నందు
సుడితుపానులు లోలోన నుడిసి రేగి
ప్రథిత నటరాజ తాండవ భ్రాంతి గొలుపు.

తేలెడు తెట్టెలౌ పగడదీవు లనఁ మెలమెల్ల దారకా
జాలము లేడకో చనెడు జాడ గనంబడు; దోకచుక్కలు
ద్వేలరయంబునఁ గగనవీథి గ్రమించి నటన్మయూరపిం
ఛాలయ పుచ్ఛవిభ్రమము లన్నిదెసల్ ప్రసరింపజేసెడిఁ.

తెలుపు పసుపును నెఱపు లేమొలక నీలి
రంగులం బొల్చు తారలు నింగి వ్రేల,
మాపు, బహువర్ణ విద్యు(త్ప్రదీపికలసు
అందగిలు పెండ్లిపందిరి యనగ దోచు.

ప్రళయవాత నిరంతరావర్తమందు
డోకచుక్క దగుల్కొని తొలగలేక
తిరిగె నన వారకారాశి దిరుగుచుండె
నుల్కలం గురిపించుచు నుప్పరమున.

పంక నిర్మగ్నమయి లేవ వలనుపడక
ధూమ్ర బృహదశ్వ మొక్కటి దోచె మింట;
దాని దప్పింప క్షణమైన దడవులేక
యతుల జవమున బైపైకి నరుగుచుంటి.

నిలువక కొంతకాల మటు నే బయి కేగుచు నుంటిగాని యు
జ్జ్వలదుడుఖండమండలనిబంధమునం బడి చిక్కుకొంటి; ఆ
స్థలము పరిక్రమింప బలదర్పము చాలమి గొంతకాల మా
కులపడి దారిచేయుటకు గుమ్మరిసారెగతిజ్ భ్రమించితిజ్.

పరిసరధూళి మేఘములు పాయలుగా బరికీర్ణమౌచు లో
బిరివిడి మత్తనుభ్రమణ వృత్తమునం బడి భీషణాగ్నికిం
గరగి మదీయదేహమును గ్రుచ్చుకొనంగ, దవాది రాశి దు
ర్భరమయి యన్నలట్లు బలవంతుడనై యభివృద్ధి నొందితిన్.

ఇట్టు లుండగ నాకన్న నెన్ని రెట్లొ
ఘనతరం బగు తార నాకడకు రాగ
మించు భయమున మేను కుంచించి యొదిగి
గతుకులో బడ్డ బండినా గదలిపోతి.

బొదబొదగా లొదలొదగా
కదలెడు నాదేహమందు గణితలు పుట్టెన్;
ముదిరి యవి పెద్దవాయెను;
కుదుటును మెయి తూకువాని గునుకుచు నుంటిన్.

భ్రమణ విస్తారవేగ దుర్వారహతికి
గణిత లెల్ల వృంతచ్యుతి గాంచి చెదరి
బహుళదూరంబునం బడి భ్రమయుచుండె;
అకమును జక్రమటు నన్ను నాశ్రయించి.

అందు నొక్కటి మీసృష్టి యౌ గుమార;
కాని, వానికి నొక పెద్ద కణిత పుట్టె;
అదియు గాలక్రమంబున ముదిరి, వీడి,
సోమబింబంబునా భువిచుట్టు దిరుగు.

ఇవి యెల్లన్ వచియింప గొన్ని నిమిషాలే యైన, నెన్నెన్ని కో
ట్లవు వర్షంబులు చెల్లె దద్విషయముల్ సాంతంబుగా సృష్టికాన్;
కవి, నీభావవిహారఖేలనము విఖ్యాతంబుగా సాగ గొ
త్తవివిశ్వాద్భుత దృశ్యమార్గములు మోదస్ఫూర్తిసూచించితిన్.

మాటాడ దలచియును నా
నోటను దడి లేక యడ్డునుడివిన నేమో
లోటగు ననుకొని వెరగుం
పాటున రవిజీవితంబు బాయక వింటిన్.

విని యిటు లంటి: నోప్రభువ, విస్మయచిత్తుడ నైతి మీచరి
త్రను విని; విశ్వదర్శనము తన్మయతం గలిగించి నామనం
బున నవవిజ్ఞతాంకురము మోసిడజేసెను; మూఢభక్తివ
ర్తిని త్రుటిమాత్రి సత్యపరిధిన్ నిలబెట్టితి వయ్య భాస్కరా.

ఐనను సంశయములు నా
మానసమున నంకురించె; మనవి యొనర్తున్;
భానుం డొకడే యని యా
మానితుడున్ మీరె యని భ్రమం గొనియుంటిన్.

మీమాటలు విన్నంతట
వ్యామోహము కొంత దొలగె, నైననుగానీ
వ్యోమము గాలించిన ది
క్సీమల బరసూర్యు డెవడు చిక్కడు దృష్టిన్.

నీదు సందేహమున గొంత నిజము గలదు;
ఈ ప్రపంచమునకు నేన యినుడ నౌదు;
తక్క భాస్కరు లూహింప దరముగాని
దూరమున నుంట జుక్కలై తోచుచుంద్రు.

వారిచుట్టును గ్రహములు భ్రమయుచున్నె?
వారలకు నిట్టి ధరణులు ప్రజలు గలరె?
అంద రర్కుల గుప్పిలో నణచుకొన్న
విశ్వకర్తర మది యెంత విస్తృతంబొ!

చాల సూర్యు లేకాకులై సంచరింత్రు;
కొందరను జుట్టి గ్రహము లందందు దిరుగు;
ఉష్ణ మనుకూలసిద్ధమై యొప్పుఁకతన
ప్రస్తుతము ధాత్రి గొనసాగు ప్రాణిసృష్టి.

వసుధ నంతట నెందరు ప్రజలు గలరొ
అన్ని తారక లొప్పారు నాకసమున;
ప్రాత తారలు వల్లారి భస్మమైన
క్రొత్త తారలు పుట్టు నేకోణమందొ.

విశ్వవైశాల్య మింతని విశదపరుప
వలనుపడబోదు నావంటివానికైన;
నిఖిల సౌరకుటుంబముల్ నియతి లేక
చెదర జల్లిన విధమున గుదిరియుండు.

అరయ, నిరువదిలక్షల యంతరిప
విశ్వములు గ్రాలు బ్రహ్మాండ విపులకుక్షి;
నందు నొక దీవి నారాజ్యమౌ గుమార,
యితర దీవుల కిట్టులే యినులు గలరు.

మనకు దగ్గరగా నున్న యినుని రశ్మి
ధరణి జేరంగ నైదేండ్లు జరుగవలయు ;
దూరతములైన సూర్యుల దొరగు కాంతి
ప్రాకు బదునాల్గుకోట్ల వర్షముల నిలకు.

ఎనిమిది నిమిషంబులలో
ననయము మత్కాంతి భూమి కరుగుచునుండున్ ;
గనుగొనుమ పోల్చి యెంతటి
ఘనవిస్తృతి గలదొ విశ్వకర్పరమునకున్.

ధరణికన్న నే దశలక్షల తరము లెచ్చు ;
మరియు నాకంటె దశలక్షతరము లెచ్చు
గలుగు నెన్నెన్నొ తారలు గలవు చదల ;
ఆనఁ గొనయు లేని యీసృష్టి కంతు లేదు.

ఇది యెట్లు సంభవించును ?
మొదలుం దుది లేని దొకటి మొనయునె ? శంకా
స్పదమగు మీమాటలు; స
య్యది యెటు లూహింపవచ్చు నన, రవి యనియెన్.

* కాంతి ఒక సెకండునకు ౧౮౬౦౦౦ మైళ్ళదూరము ప్రసరించును.

దాఁగల్ పుట్టును, చచ్చి భస్మమగు; దద్భస్మంబె వేరొక్క యా
కారంబుం గొని నూత్నజీవనముతో గంపించు; గల్లోలినీ
పూరం బింకియు బాష్పమై జలదమై పూరించు వర్షంబు; నీ
దారిఁ విశ్వ మనంతరజ్జువటు నిత్యంబై భ్రమించుంగదా.

స్థితియు రూపంబు మారును జేటు లేదు
అసలు వస్తువునకు నెప్పు డరయుమోయి;
మంటిగోడ వాన గరంగి మన్నునాగ
అదియె పరగృహనిర్మాణ మందు నొదవు.

సృష్టిలేని క్షణంబు నూహింపలేము;
విలయ ముండని త్రుటిని భావింపలేము;
ప్రతినిమేషము భిన్నాంబుపూర మూగుచు
బారు జీవనది యగు విశ్వంబు నఖుడ.

భానుకుటుంబములకు నా
భానుల కటు తప్పకుండ ప్రళయము గల్గుఁ;
గాని, యిటు విశ్వమంతకు
నేనాడును లేదు విలయ; మిది సత్యంబౌ.

అన విని గర్వలేశము హృదంతరమందు జరింప, లోన నే
ననుకొనుచుంటి : సూర్యుని నియంతృత రాజ్యము విశ్వవీథిలో
అణురజమంత యౌ ననుచు; నంత వసుంధర జ్ఞప్తిరాగ సి
గ్గున దల వంచి నాతలపు గూఢముగా సవరించి పల్కితిన్.

ఇంతటి సత్యప్రియులను
ఇంతటి నిర్గర్వమతుల నెందును గన, మీ
స్వాంతంబున గాంతాళము
చింతాకంతయును లేక చెప్పితి రిటులన్.

నాకన్నన్ మహనీయులైన రవు లున్నా రన్న మీమాటకున్,
నాకుం జోద్యము గల్గె; నన్యరవి యౌన్నత్యంబు నిప్పైక్రతవ
ప్రాకామ్యంబున వర్ణనల్ సలుపు స్వార్థత్యాగసంపత్తి మీ
ధీకారుణ్యము గౌరవంబు దెలుపుం దెల్లంబుగన్ భాస్కరా.

పలుమరు నీరజాతహితు బ్రస్తుతియించి, యనంతరంబు మీ
వలన ననంతవిశ్వపరిపాలనగు ప్తసమస్త ధర్మముల్
వెలితి దొలంగ వింటి బహువిజ్ఞత చేకురె; నైనగాని మా
యిల మిము వీడి యవ్వల నెటెట్టుల నుండెనో చెప్ప వేడెదన్.

తమకు ముద్దుల కూతురు ధరణిదేవి
చిన్నదయ్యును వయసులో జిన్నదయ్యు
ప్రాణికోటుల భరియించు భవ్యవృత్తి
మహితయౌచు జెలంగు మా మాతృభూమి.

అని నే విన్నప మాచరింప విని నెయ్యంబార సూర్యుండు నీ
ఘనవిజ్ఞాన తృషాపనోదముగ వక్కాణింతు భూదేవి గాం
చిన మార్పుల్ పరిణామనంచరణ నిశ్రేణీవిశేషంబులన్
వినవేయీ కవితాతపస్వి, యని గావించెం గథారంభమున్.

ధరణి యిన్నూరుకోట్ల వత్సరములపుడు
గండరించెను నామేనినుండి వీడి;
నెత్తురుం గండ లోకటౌట నెలవుకొనియె
చంద్రి యత్యుష్ణతత్త్వంబు తనయయందు.

విధివశంబున దనువులు వేరుపడియు
ప్రేమసూత్రాలు తెగవు మాహృదయములను;
మచ్ఛరీవభరాకృష్యమాణ యగుచు
అవని నాచుట్టు దిరుగు జక్రానువృత్తి.

ఈవిధి నెక్కువత్పుతము లేగిన నైకొను నగ్నికీలలుం
దీవరమైన క్రొంబొగలు దిక్కుల దాపము రేపు వేండ్రముం
జావ, గ్రమక్రమంబుగ బ్రశాంతత నొంది, తటాక మెండ బై
పై వడబారి కర్దమము పక్కులుగట్టెడుపోల్కి జూపడెన్.

లోలోనం బరితప్తమై ద్రవము కల్లోలించి యుత్క్షిప్తమై
రాలం, గన్నుల పండువై తనరె ధారాయంత్రనాళోద్గిర
త్తాలోత్తాల జలప్రకాండ మన; దద్ధారాతసంబుల్ పయిన్
జాలుల్వారి పటించి గట్టిపడి రాచట్టుల్గ మున్నేర్పడెన్.

దినదినము గల్లు భూకంపతీవ్రతలకు
బైని బెరడులు పెటలి లోపలకు గ్రుంగి
కాకకు గరంగి క్రమ్మర గల్లుగట్టె;
అట్టి కల్లులె గిరులకు నడుగులందు.

తొలుసృష్టి బండ లెట్లగు?
జలమని కొందరు వచింత్రు; సత్యం బేదో
పలుకుమ యని నే వేడిన
జలజాతాప్తుండు సంతసంబున నుడివెన్.

అతిగ దీండ్రించు వేడిమి నవని కాగ
నీర మచ్చోట నెట్టుల నిలువ నేర్చు?
బాష్పరూపంబుగా నభోభాగమందు
నంతరము లేక యెల్లెడ నాక్రమించు.

జరిగె బెక్కేఁడు; లుష్ణాతిశయము కొంత
తొలగె; నావిరి తడివారి తొలకరింప
అంతరాగ్నికి దప్తమౌ నవని బడిన
యంబుబిందులు చుయ్యని యావిరయ్యె.

గుంట మిట్టలు గండులు గుట్టలునుగ
ధరణి యెల్లను విషమమై పరుగుచుండె;
అగ్నిపర్వత శిఖరంబు లచ్చటచట
గడుపులో మంటలను వెళ్లఁగక్కుచుండె.

కరగిన శిలాద్రవంబు ఉప్పరము జిమ్మ
లోన గొన్ని తలంబులు లొత్తలగుచు
పైన గట్టిన రాచట్టు పగిలి క్రుంగి
వెడలుపైన పల్లంబులు గడలుకొనియె.

నిన్న జూచిన తలములు నేడు చూడ
గనుగొనగరానియటు మార్పుగాంచియుండు;
క్షణముక్షణమును భిన్నవికారములను
జెందుచుండెను ధాత్రి విచిత్రగతుల.

మొయిలుగట్టెను; వానలు మొదలువెట్టె
ధరణిపయి దాటిమానెత్తువాక నెరసి
అవిరిం బొగ గాలి కుయ్యాలలూగి
మత్కరాంశుప్రసారంబు మరుగువెట్టె.

అంతట నాదిమప్రకృతి యాకులభౌతికఖేలనంబు దు
ర్దాంతముగా జెలంగె; జలదప్రళయం బన వానపట్టె; ది
గ్దంతుల కుంభముల్ పగులదన్నెడునట్టుల వజ్రపాతముల్
ఇంతకు నంతకుం బ్రబలె; హెచ్చె సమీరవిహారదర్పముల్.

వాననీటను బల్లాలు పర్రిలెల్ల
నిండి వారిధులయ్యె; ఆనీటియందు
అవని గల యుప్పు ధాతులోహములు గలసి
యొక యపూర్వరసాయనయోగ మొదవె.

శ్యామలోహిత కిరణ సంస్పర్శనముల
జలధియోరల క్షారపుష్పంబు పూచె;
మంచునీటను ఆపూత మాగి కరగి
జిగురుసురుగుల పొర యొండు సృష్టియయ్యె.

అందుల నణుప్రమాణములైన సూక్ష్మ
జీవు లెన్నెన్ని ప్రభవించి చెదరిపోయె;
అలలపై దేలి యంచుల కరిగె గొన్ని
అడుగుభాగంబు మరికొన్ని యాశ్రయించె.

అనవిని నే బ్రశ్నించితి
వనజాప్త, యిదెట్లు సాధ్యపడునో! జీవం
బెనయునది సూక్ష్మమయ్యును
జనియించునె యెందు మృతరసాయనశక్తిన్.

చేతనాచేతనవిచారసిద్ధి గన్న
సత్యవిధులకు దీన సంశయము లేదు;
కాని, మనుజుల కింక నాజ్ఞానరశ్మి
కలుగ; దొకవేళ నికముందు గలుగవచ్చు.

అట్టులైనమ దేవుని కాటవిడుపు
నిచ్చి పంపించవచ్చు నోయినుడ! సృష్టి
యాదిశక్తికృతం బని యంటి వపుడు;
ఇటు రసాయనశక్తి యిందేల వచ్చె?

ఆదిశక్తి యన్నను దైవమన్న నొకటె;
మాటభేదమె యసలులో మార్పు లేదు;
ప్రకృతిపురుషులు క్షీరనీరంబులటుల
గలిసి, యవిభాజ్యులై యైక్య మొలసియుంద్రు.

ప్రకృతిపురుషు లన్నను రెండు వ్యక్తులటుల
వేరుగాదోయి యొకవాని భిన్నదిశలె;
ఆదిశక్తి యటంటి మున్నట్టిదాని;
అయిన, నిపుడేమి తల్లక్రిందు లరసి నీవు!

* కాలావకాశములు ము
న్నేలిక భిన్నంబులయ్యు నుత్తమశాస్త్ర
జ్వాలాతప్తమయి కరగి
మేళకమయి యొక్కటౌచు మెలగవె నేడుఁ?

* కాలావకాశములు – Time and Space.

దైవమన సృష్టిబాహ్యమై తనర దెపుడు;
అణువునందును బ్రహ్మాండమందు నేక
సరణి నాశక్తి వ్యాపించి సర్వసృష్టి
హేతువయి నిత్యవిశ్వసంసృతిని నడపు.

అటు రసాయనక్రియలకు నడుగుబందు
అణువె యౌటను లేదె యం దాదిశక్తి?
కార్యకారణబంధంబు గడవరాని
సృష్టిసూత్రంబు; నిత్యమై చెలగునోయి.

తన రూపమునకు బ్రతికృతి
యన మనుజుని సృష్టిచేసె నాదిమదేవుం
డని పలికి తీవు; మనుజుడు
తన రూపమె యంటగట్టె దైవంబునకున్.

పిల్లి యూహించు దేవుని బిల్లియటుల
పక్కకున్ దేవుడుండిన నక్కరూపె;
అన్ని రూపంబు లెత్తెడి యాదిశక్తి
కొక్కరూపమె ప్రియమయి యుండనేల?

అని యిటు సూర్యుడాడిన దదర్థము చక్కగ బోధగాక నా
మనము కలంగి రేగి విసుమానము సంశయ మూప్పతిల్లె; దే
వుని విషయంబు లెందు దుదిపోవవు, రావణు కొష్టమట్లు ని
త్యనవములై చిరంతనములై కనసౌ నెవరెన్ని చెప్పినన్.

పొద గదలు తీవ లాగిన.
మొదలిడ నీచర్చ యింక ముగియక సాగుం;
గదలెడు దరణియు, నూరక
వదలక శేషంబు వినుట భావ్య మటంచున్.

ప్రథమమున సూక్ష్మజీవులు ప్రబలె నంచు
నంటి రామీద నేమయ్యో నానతిండు;
చిత్రచిత్రంబుగా నొప్పు సృష్టిచరిత
వినవలతు నన్ను సూర్యుండు విచిచెనంత.

జననంబు మాతృకార్యము
తనుభంగము సంతువృద్ధి తత్క్షణమందే
కొనసాగు సూక్ష్మజీవుల
కనయము; నిటు లక్షలేడు లరిగినపిదపన్.

పరిసరంబులు భేదంబుబట్టి వాని
యందు ప్రత్యేకతలు కొన్ని వ్యక్తమయ్యె
అంచు నున్నవి పచ్చని యణువులయ్యె;
క్రింద నున్నవి వేరె యాకృతులు వడసె.

అంచుల బచ్చని యణువుల
సంచయములు చేరి బూజు జాలకపుటు వ్యా
పించి చిరుపాచి పట్టిన
సంచున బయినీట విరివి సాగుచునుండెన్.

మిగత యణువులు కంటికి దగులునటుల
గృములుగా మారి పరిణామ మెనయుచుండె;
జీవనస్పర్ధ సామాన్యచేష్ట యౌట
బలము గలయవి దుర్బలములను మెసవు.

కదలినీగ మింకను ధాతుకలిత మయ్యె;
శీతవాతోష్ణపరిసరస్థితులు మారె?
అనువుపడని బహుప్రాణు లంతరించె;
అన్యజీవులు మార్పుల ననుసరించె.

నాచుతీవల గొమ్మలు ననలువెట్టి
వనధితరుజాతులై మున్ను పరిణమించె;
అడుగుబురదను సున్నంబు గడలుకొనుట
పగడతీగలు గుల్లజీవములు పుట్టె.

ఉదధి యప్పుడు గాధమై యుండుకతన
వర్షఋతువుల బెల్లుబ్బి పైకి బార
బ్రిక్కపడియలు గుంటలు పర్రలందు
బ్రాణికోటులు నాచుతీవలును జేరె.

అంత గాలానుసరణి నిరస్థికములు
పలుతెరగులైన జలచరములు జనించె;
జల్లిచేపల పీతలు సలిలవృశ్చి
కములు నత్తలు జలగలు గండరించె.

పడియలలోనడప్ప బెరపట్టుల వృక్షము లేవి లేవు; మీ
పుడమియు ఖచ్చువారక యపూర్వమరుస్థలమట్లు చూపడెం;
బొడవుగ దాటిబోదెలటు పుట్టియుఁ బ్రమాకులు, పూలుపండ్లు చొ
చ్పడవు; తరుప్రకాండముల బాచియొ యాకులుగా జిగిర్చెడుఁ.

జల మింకిన పడియలలో
నిలిచిన ఘూజములు కొన్నినెలలు పడివడక
అలవాటుపరచుకొని య
వ్వల నిర్జలభూమి మొలచి వర్ధిలుచుండెన్.

జలనిధి బుట్టె వెన్నెముకచట్టము గల్గిన చేప, లవ్వియే
యిల గల సర్వజంతువుల సృష్టికి మూలమటన్న, వింతగా
దలచి యిటంటు; సోతరణి, తథ్యమె? పూర్వము మానవావళుల్
కలిగిరి కోతిసంతతులుగా నని చెప్పిరి రిందు కేమనన్.

వినుమోయీ, సర్వంబును
వినుటకు మున్నేల యింత వేగిరపడగన్;
గనుగొందు వీవె చేపలు
వననిధి విడి బయలుప్రాకివచ్చినవిధమున్.

పడియల నీర మింకి వడబారిన పంకము నందు గూరికొం
చదుగున నుండి గాలికయి యౌదల లెత్తుచు బిల్చుచుంట నే
ర్పడె దమ దేహమందు నిరుప్రక్కల నూపిరితిత్తు; లాపయిం
బొడమెను వానిసంతతుల బూర్వముకంటెను గొన్నిభేదముల్.

గాలిపీల్చుట పాడినేల గదలుచుంట
ఎండవేడికి దాళుట యెగిరిపడుట
నలవరుచుకొన్న నూత్నమత్స్యముల నంతు
బయట నీటను నడయాడ వలతు లయ్యె

ఆక్కరనుబట్టి రెక్కలయందు మార్పు
గలిగి లక్షల యేండ్లకు గాళులౌట
జలచరత్వము నానాట సమసిపోయి
భూచరత్వము నమకూడి పాదతె నపియు.

ఇలపయి వింతవింతల మహీజము లుద్భవమయ్యె; బోదెలం
గలిగె బెరళ్ళు; నాకు లొడికమ్ముల గొమ్మల నిమ్మడించె; భూ
స్థలిని అరణ్యముల్ బలిసె; దామరతంపరగాగ పోమ లీ
గలు పురుగుల్ చిటారములు కాటుకచీమలు పుట్టివెల్వడెజా.

బయట నీట జరించెడు పాము తేలు
కప్ప తాబేటిజాతులు కానిపించె;
నవియు గొన్నేండ్లకు నరణ్య మాశ్రయించె;
జలధిజీవులు మెట్టవానంబు గాంచె.

తొండలు బల్లులు నలికిచు
తండంబులు ఉద్భవించి తరములు మారెన్;
మెండుకొనె కొండచిలువలు
కొండొక యాసురమృగంబు గోచరమయ్యెన్.

దంతి కెనిమిది బారల గొంతుక్రోవి
యంత నిడుపైన వాలంబు నతుకుపెట్టి
నెట్టు లుండునొ యట్టి యాకృతిని గల్గి
యాబృహజ్జంతు వెనగు జలాశయముల.

వాలము త్రిప్పికొట్ట బెనుపర్రల నీరము పైకి లేచి మే
ఘాలయమంటి వర్షమటు లచ్చటి రాలును; తోక మోపి మున్
గాళుల నెత్తి యున్నతపు గంధర జూపిన జెట్టుపైని ప
త్రాలను నోటికందు; వనరా జన నాసురజంతు వేలెడిన్.

కాననమందు నాసురమృగంబు మరొక్కటి గానిపించ లో
నూనిన కోపవహ్ని వెలి కూర్చెడునో యన రోజి రొప్పుచున్
దానిబయిం బడం దరలు, దాకొని రెండు పరస్పరంబు నే
త్రాననముల్ రయంబున నఖాగ్రములన్ క్షతివార జీల్చుచున్.

తోకతోకలగించి తునుపంగమెలివెట్టి
యన్యోన్యబలశక్తులరయలాగు;
లాగి పట్టునడల్చి వేగంబపయినిక్కి
యొండొండు గొంతుక లొడసికొరకు;
కొరికి లోదనియక కుయివెట్టి గర్జించి
పొట్టలో దలపెట్టి నెట్టిపొడుచు;
పొడిచి క్రిందకునొక్కి పొర్లింప నదిలేచి
తొక గిర్రని త్రిప్పి తుక్కు రేపు;

రాతితిప్పల దొరగు నిర్ఝరములట్లు
కాయమున నెత్తురూటలు గారుచుండ
అలసి సొలసి యం దొక్కటి యంతరించు;
ఇంకొకటి తెప్పిరిలి వన మేలుచుండు.

గాలికి నెండకుం దరుచుగా జడివెట్టిన నీటి ధాటికిన్
రాల గరంగు ధూళి కుధలంబుల బేరిన బంకమన్ను జం
బాలపు గాగ నెల్లెడల బారి కుజవ్రజ మున్న పల్లవున్
నేలలు నిండ నందు రమణీయసుమంబులు పూచె వల్లులన్.

ఎగురగల పాము లుడుతలు వృద్ధిచెందె;
పలువిధములైన గబ్బిళములు జనించె;
అవల నీకలు రెక్కలు నంకురించి
గగనచరపక్షిజాలము కానిపించె.

నిసువులకు జన్నుగుడిపెడు
పసరంబులు కరితురంగవర్గంబులు ముం
గిసలుఁ జింకలు సింగము
లెసెగెను, వచియింప నలవియే యవి యెల్లఁ?

విపినచరమర్కటంబులు వేనవేలు
తెగలుగా నయ్యె బరిసరస్థితుల బట్టి;
ఆకృతుల లావుపొడుగుల నాచరణల
నలవడియె భేదగతులు కాలానుసరణి.

వానిలో వాలహీనములైన నాల్గు
జాతులు క్రమక్రమంబుగ జననమొందె;
అందు నొక జాతి వానర మవయవముల
బోలికల మానవునకు దాపునకు వచ్చు.

ఆ నవీనవానరసంఘ మన్నికడల
కేగి తెగలుగ విడివడి వృద్ధిగాంచె;
నందు నొకతెగసంతతి యవని నేడు
సంచరించెడు మానవజాతు లెల్ల.

వానరమునుండి యాదిమమానవుండు
పరిణమించుట కొక కోటివత్సరములు
పట్టె; ప్రారంభమాయెను వాని నాగ
రకత ముప్పదివెల వర్షముల నాడు.

ఆది చేతనాణువు జన్మమైనదాది
నూటపదికోట్ల యేడులు దాటిపోయె,
యేకమూలమునుండి యనేకరూప
వర్గములు భూతధాత్రిని బరిణమింప.

కలవిషయంబు లెల్ల సరిగా వివరించిన నెంతకాలమో
వలయును; నిందు నందు నొక పట్టును సూక్ష్మముగా వచించితిం;
దెలియుమ యన్న భాస్కరుడు, తృప్తుడనౌచు గృతజ్ఞతామతిం
దెలుప నమస్కృతుల్ నలిపితిజ క్షమియింపు డటన్న రీతిగ౯.

[భారతిలో ప్రకటితము: 1943]